
లై 1989.



జూలై - 1989

మాసపత్రిక

వెల:
7 రూ.



పాఠకులకు ఏజెంటు మిత్రులకు మనవి

ఇటీవలి కాలంలో దేశంలోని పత్రికలు ఎదుర్కొంటున్న గడ్డు పరిస్థితి మీకు తెలుసు. న్యూస్ ప్రింట్ ధర పెరిగిన కారణంగా 'జ్యోతి' మాస పత్రిక వెల పెంచక తప్పడం లేదు. ఈ కారణంగా 'జ్యోతి' మాస పత్రికను ఈనెల నుంచి 7 రూ॥లకు పెంచుతున్నామని తెలియ జేస్తున్నాం

అలాగే అతి త్వరలో 'జ్యోతి' వారపత్రికను ప్రారంభిస్తున్న కారణంగా 'జ్యోతి' మాస పత్రికను పాత సైజులోనే తీసుకొస్తున్నాం. మీ సహకారం కోరుతూ

— బిజినెస్ మనేజర్

ఇందులో

కథలు

రాచకొండ దశరథరామయ్య — 'మృత్యుస్పర్శ'
శారదా అశోకవర్ధన్ — టీకప్పులో తుఫాన్
సిద్ధం పెదబాబు — గలగలల గోల
బుద్ధరాజు సన్యాసిరాజు — పిచ్చుక
'శ్రావణ్' — రూపాయికో నమస్కారం
గిరిజా నారాయణ్ — పెళ్ళికథ
భార్గవీ.పి.రావు — ముత్యాలు
సంగంబండ జగన్నాథరెడ్డి — దేవుడు

సీరియల్స్ :.

దంతూరి పండరీనాథ్ — 'బ్లూమూన్',
వీరభద్రరావు పమ్మి — జటాయువు
కె.ఉషారాణి — చాంపేయమాల

చాగంటి సోమయాజులు
గెస్ట్ ఎడిటోరియల్, ఇంటర్వ్యూ

ఇంకా....
హరి పురుషోత్తమరావు — చిత్రల'హరి'
నారాయణస్వామి — కవిత

పర్సనల్ ఎఫైర్, పావురాలు, మహిళలకోసం సరికొత్త శీర్షిక 'తిలకం', ఇంకా ఎన్నో కార్టూన్లు, మరెన్నో జోకులు.....

మినీ నవల – పార్టు 3
దేవినేని ఉష — మిస్టరీ'

ముఖచిత్రం : విశ్వామిత్ర గెటప్‌లో ఎన్.టి.ఆర్.

జ్యోతి

ఇంటింటి మాసపత్రిక
సంచిక 7; సంపుటి 27
జూలై 1989

ఎడిటర్ :
దాట్ల నారాయణ మూర్తి రాజు

వ్యవస్థాపకులు :
వి.వి.రాఘవయ్య,

1971 - 1989 జనవరి వరకూ
సంపాదకులు :
లీలావతీ రాఘవయ్య.

చీఫ్ ఎడ్వయిజర్ :
మోహన్.



TYPE SETTING : MICROFLO, HYD.
COVER PRINTING & PROCESSED BY
INTERNATIONAL PRINTERS, HYD.
COVER SCANNING : SATYAM PPOCESS

గెస్ట్ ఎడిటోరియల్

మనిషిలో మంచీ, చెడూ అంతర్గతంగా ఉంటాయి. మనమంతా నాగరికుల క్రింద లెక్క. మనలో ఉన్న చెడుని అణిచి పెట్టి, పైకి ఉబకకుండా, మనం చాలా మంచివాళ్ళమనే భ్రాంతిని సమాజంలో కలుగ చేస్తూ ఉంటాం.

చెడుని 'చెడు' అని మనకు తెలుసు. పత్రికలు మనలో ఉన్న ఈ చెడుని ప్రకటింపచేసి తద్వారా 'సొమ్ము' చేసుకుంటున్నాయి. మనకు ప్రబలమైన కావేశం ఉన్నవారిని చంపెయ్యాలన్నంత ఆగ్రహం అంతర్గతంగా ఉంటుంది. క్రిమినల్ స్వభావం జీవితంలో ఆ పని ఎంత మాత్రం చెయ్యం. సామాన్యుడు వాస్తవంగా మంచి పక్షానికే మొగ్గుతాడు. చెడు స్వభావాన్ని చంపుకోడానికే ప్రయత్నిస్తాడు. కథలో చెడు కనబడితే ఆసక్తిగా చదువుతాం. తద్వారా ఉపశమనం పొందుతాం కానీ నాగరికులం.

మంచిగా ఉన్నట్లు ప్రవర్తిస్తాం గదా, అలాగే మంచికి తప్పకుండా స్పందిస్తాం. ఈనాడు చెడు ప్రవృత్తికి కాక మంచి ప్రవృత్తినే తీసుకొని కొన్ని పత్రికలూ రచనలు వేస్తున్నాయి. అనాదిగా వాటికి చలామణి బాగానే ఉంది. ఉదాహరణకు ఆంధ్ర ప్రభ, వారపత్రిక, అశ్లీలము, సెక్సు పరమైన తదితర జిమ్మిక్ రచనలు లేకుండానే పాఠకుల మన్ననలు అందుకుంటున్నవి. ఈనాడు పత్రికలలో పడుతున్న కథలు

చాగంటి సోమయాజులు

పాఠకులు చదివి బాగులేవని తమకు తాము నిర్ణయించుకొని అవతల పారేస్తున్నారు. తిరిగి చదవడంలేదు.కథల పుస్తకాలు చెల్లవని ఒక అపప్రథ ఉంది. కానీ కథలు మాత్రమే వేస్తూ నడుపుతున్న 'విపుల'కు పాఠకుల ఆమోదం ఉంది. దీనికి కారణం బహు బాషల్నించీ సేకరించి కాస్త మంచి కథల్ని వేయడమే విపుల నెలనెలా చెల్లుతున్న కథల పుస్తకం.

పాఠకులలో 'స్థాయి' పెరిగినవారున్నారు. వారికి ఉత్తమ రచనల అవసరం ఉంది పత్రికలు వారి దృష్టితో నడిపితే పాఠకలోకం కొని తప్పకుండా చదువుతారు. మార్పు మనిషికి లక్షణం. ఉత్తమైన సాహిత్యం చదివితే మనిషిలో సముచితమైన మార్పు వస్తుంది.

చెడు మీద ఆధారపడి, చెడును మాత్రమే ప్రోత్సహిస్తున్న పత్రికలు, పత్రికల సామాజిక బాధ్యతని విస్మరిస్తున్నాయి. మంచికన్నా, చెడు వెంటనే పట్టుకొంటుంది. అందుచేత వీళ్ళు సమాజంలో నేర ప్రవృత్తినీ, సెక్స్ వైపరీత్యాల్ని, అ శాస్త్రీయ దృక్పధాన్ని, మూఢనమ్మకాలని పెంచుకున్నారు. మంచిని పెంచినా, ప్రజలు ఆమోదిస్తారని వీళ్ళకు తెలియకుండా ఉంది. పత్రికలన్నీ మంచిని పెంచితే ప్రజల్లో మంచి ప్రవృత్తి పెరుగుతుంది. చట్టరీత్యా పత్రికలకు స్వేచ్ఛ ఉంది. ఆ స్వేచ్ఛని దుర్వినియోగం చేస్తున్నారు మంచిని పెంచుతున్న పత్రికలు కొన్ని ఉండటం శ్రేయస్కరంగా ఉంది. వాటి ప్రభావం వల్ల మిగతా సన్మార్గానికి వస్తాయని ఆశించచ్చు.

'కళా'కారుడు,
చలసాని ప్రసాదరావు
గెస్ట్ ఎడిటోరియల్
ఇంటర్వ్యూ
అతి త్వరలో...



(ప్ర)ముఖ చిత్రం

విశ్వామిత్ర సమాసం వేదకాలం నాటిది. నిజానికిది 'విశ్వామిత్ర' కావాలి. కాని వ్యాకరణ సూత్రాలకు అతీతంగా ఏర్పడే అతి కొద్ది సమాసాల్లో 'విశ్వామిత్ర' ఒకటే (పురుషామృగ కూడా అలాంటిదేనట) ఇది వ్యాకరణంలోను, భాషలోను అధికారమున్న పండితులను, అడిగి తెలుసుకున్న విషయం. 'విశ్వామిత్ర' సమాసంలాగే 'విశ్వామిత్ర' (ముందు బ్రహ్మర్షి అనే మాట కూడా ఉంది. ఇది వివాదాస్పదమే) చలన చిత్రం కూడా అనేక ప్రమాణాలనూ, పరిధులనూ, అతిక్రమించడం విశేషమె.

అధికారంలో ఉన్న ఏ రాజకీయ నాయకుడూ గతంలో ఇలాంటి కార్యకలాపాలలో పాల్గొన్న దాఖలా లేదు. ఎన్.టి.ఆర్. అంతటి వాడే ఎమ్.జి.ఆర్. (అంతకంటే ఎక్కువేమో కూడా). ఆయన కూడా ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆర్భాటంగా ఒక చిత్ర ప్రారంభోత్సవం జరిగింది. కానీ అంతటితోనే ఆగిపోయింది.


మూడు గంటలు నడిచే విశ్వామిత్ర సినిమాలో పట్టుమని పధి నిమిషాలపాటు కూడా కనబడని మేనక వేషం గురించి ఎన్నో ఊరింపులు, ఊహాలు నెలల తరబడి జరగడం మరో విశేషం. అన్నట్టు మీనాక్షీ శేషాద్రిని ఇకపై మేనకా శేషాద్రి అనొచ్చునని ఒక పత్రికా రచయిత ఛలోక్తి (?) విసిరాడు.

'బ్రహ్మర్షి విశ్వామిత్ర' సెట్లోకి నేషనల్ ఫ్రంట్ నాయకులంతా తరలి రావడం ఒక వార్త కాగా, రాష్ట్ర సమస్యలను పట్టించుకోకుండా మేనకతో నృత్యం చేయడానికి ముఖ్యమంత్రి తహతహ లాడుతున్నాడని రాజీవ్‌గాంధీ తన ఎన్నికల ప్రచారానికి అనధికారంగా శ్రీకారం చుట్టడం కూడా విశేషమే.

రాష్ట్ర మంత్రి మండలి సభ్యుడు మాత్రమేకాక అఖిల భారత ('అంతర్గోళ' అంటే నష్టమేమి ?) ఎన్.టి.ఆర్. అభిమాన సంఘపు వ్యవస్థాపకాధ్యక్షుడు కూడా అయిన శ్రీపతి రాజేశ్వర్‌గారు చేసిన పబ్లిసిటీగూడ - పోస్టర్లు, బానర్లు, స్వాగత ద్వారాలు వగైరా – విశేషమే. క్షమించాలి. నేషనల్ ఫ్రంట్ నాయకులను కూడా ఆ అభిమాన సంఘ సభ్యులుగా రాజేశ్వర్‌గారు గుర్తించారని ఇప్పుడే బోధపడుతోంది.

విశ్వామిత్రుడు బ్రహ్మర్షి కావడానికి చేసిన తపస్సు కంటే బ్రహ్మర్షి విశ్వామిత్ర తీయడానికి ముఖ్యమంత్రి చేసిన తపస్సు మాత్రం తక్కువేం కాదు. లక్ష్యం నోట్లకా? ఓట్లకా? మొదటిది ఖాయం. రెండోది.... మనం ఊహించ వద్దు

ఇది రాచకొండ దశరధరామయ్య కథ





మృత్యుస్పర్శ !

రాజు అద్దాల ఛాంబర్ లోంచి బయటకు వచ్చాడు మూర్తి. మూర్తి బయటకు వచ్చేటపుడు తలుపు కీచ్రుమన చప్పుడయింది. మూర్తిని అసహనంగా ఉంది. చిన్న చప్పుడు ను సైతం తట్టుకోలేకుండా ఉన్నాడు ఇప్పుడు అతనికి కావలసిందల్లా అంబాసిడర్ బూట్ల చప్పుడు.

రాజు ఎప్పుడు అంబాసిడర్ బూట్లే తొడుగుతాడు. డబ్బున్నా లేకపోయినా పరపతి ఉన్నా అడుక్కు తింటున్నా రాజు రాజాధి రాజులాగే బ్రతుకుతుంటాడు. అదిగో ఆ రాజుతోనే మూర్తికి పని పడింది. బ్యాంకు కష్టమర్లు ఎవరూ ఆ మాట నమ్మరు. మూర్తి లక్ష్మి బ్యాంకు మానేజర్. లక్ష్మి బ్యాంకులో తన కార్య సాధన కోసం అతడు రాజులాంటి దివాలా కోరు మనిషితో పొత్తు పెట్టుకున్నాడంటే ఎవ్వరూ నమ్మరు. కానీ మూర్తికి తప్పదు.

ఇంటి దొంగను ఈశ్వరుడైనా పట్టలేడు. అయినప్పటటికీ తను పనిచేస్తున్న బ్యాంకును తానే మోసగించబోతూ రిస్క్ తీసుకోవడం. ఎందుకని మూర్తి కాస్త దూరమే వెళ్ళాడు. అందుకే రాజులాంటి వాడిని ఆశ్రయించడం.

నిజానికి రాజు చేయవలసిందల్లా వెరి సింపుల్. అతడి పేరు మీద ఓ సేఫ్టీ లాకరు లక్ష్మి బాంకులో తీసుకోవాలి. అంతే! తరువాత వ్యవహారమంతా మూర్తే చూసుకుంటాడు.

మూర్తిని అంబాసీడరు బూట్ల టకటకలు స్పృహలోకి తెచ్చాయి.

తలతిప్పి చూశాడు మూర్తి.

రాజు బూట్ల టకటక చప్పుడు చేసుకుంటూ పోర్టికో లోంచి బాంకు భవనంలోకి అడుగు పెట్టాడు.

"రా.... నీ కోసమే చూస్తున్నాను" అంటూ భుజం మీద చేయి వేసి రాజును తన ఛాంబర్‌లోకి తీసుకు వెళ్ళాడు మూర్తి. ఇద్దరూ

అక్క కడుపులో తమ్ముని జననం

వినడానికి నమ్మ శక్యం కాకపోవచ్చు. కానీ రోమ్‌లో ఓ అమ్మాయి తన సోదరునికి జన్మనిచ్చింది. ఓ మహిళకు కేవలం ఆడపిల్లలే జన్మించేవారు. డాక్టర్ల సహాయంతో ఆవిడ తన భర్త శుక్రకణాలను 20 ఏళ్ళ తన కూతురి గర్భంలోకి పంపే ఏర్పాటు చేసింది. ఆ కూతురు ఓ మగ పిల్లవాణ్ణి కన్నది. ఈ చర్య రోమ్‌లో పెద్ద దుమారాన్ని లేపింది. ఆ సోదరి కడుపులో సోదరుడు పుట్టడం దిగ జారిన నైతిక విలువలకు పరాకాష్ఠ అని పలువురు గగ్గోలు పెడుతున్నారు.

— ఎమ్

కుర్చీల్లో సెటిలయ్యారు.

"ఏం తీసుకుంటావ్?" అడిగాడు మూర్తి.

"పదివేలు!" అంటూ కుర్చీలో వెనక్కి వాలాడు రాజు.

"టూ మచ్! నీ పేరు మీద లాకరు తీసుకుందకు పదివేలా బాంకు మానేజరు నయ్యుండి మరో మార్గం వెతుక్కోలేననుకున్నావా! రాజు భుజాలు చరుచుకున్నాడు.

"నువ్వు వెర్రివాడివి కాదు. నువ్వే నా పని చేసుకో గలిగితే నా సాయం ఎందుకు తీసుకుంటావ్! అంటే నాకు కొన్ని లక్షల రూపాయల బెనిఫిట్ కలగవచ్చు! అఫ్‌కోర్స్! కలగక పోనూ వచ్చు.

బట్ ఐ డోంట్ బాదర్! నాక్కావలసిందల్లా సింపుల్‌గా ఓ పదివేలు."

మూర్తికి మండుకొచ్చింది.

"రాజును నమ్మితే వాడేమిటీలా అడ్డదిడ్డంగా మాట్లాడుతాడు. అఫ్ట్రాల్! ఒక లాకరును అతడి పేరు మీద తీసుకోవడానికి పదివేలా! అది తను పనిచేసే బాంకులో! తన మేనేజర్ షిప్ కింద ఎంత అవమానం. వాళ్ళే చిన్న సహాయం కోరేసరికి వాడెంత ఎడ్వాంటేజ్ తీసుకుంటున్నాడు!"

"ఏమిటాలోచిస్తున్నావ్! నా కపతల అర్జంటు పనుంది."

అన్నాడు రాజు.

మూర్తికి ఊపిరి సలపలేదు.

ఆల్‌రైట్ పదివేలిస్తాను అయితే ఆ తరువాత నువ్వు ఏ విషయంలోనూ కలుగ చేసుకో కూడదు. కలుగ చేసుకుంటే —"

"నాకు తెల్సు మూర్తి మరో పదివేలు ఖర్చు పెట్టి నా అడ్రస్ లేకుండా చేస్తావ్!"

"వెరీగుడ్!"

టేబులు డ్రాయరు తెరిచాడు మూర్తి. పూర్తి చేసిన అప్లికేషన్ ఫారాలు రాజుకందించాడు.

మూర్తి పెటమన్నచోటల్లా రాజు సంతకాలు చేశాడు.

మూర్తి గాద్రేజ్ సేఫ్‌లోంచి ఓ పాకెట్ తెరచి ఓ తాళంచెవి రాజు కందించాడు. తాళంచెవి మీద నెంబరు తొమ్మిది అని రాసుంది.

"లక్కీ నంబర్!" నవ్వాడు మూర్తి.

"ఎవరికీ? నాకు పదివేలే! నీకెంతో."

"స్టాప్ దట్ నాన్సెన్స్! లాభమో నష్టమో ఆలోచించవలసింది నేను"

రాజు వెకిలిగా నవ్వాడు.

మూర్తి డ్రాయర్ సొరుగులోంచి ఓ వంద రూపాయల కట్ట తీసి రాజుకందించి "లెక్క పెట్టు అన్నాడు.

"అక్కర్లేదు..... నిన్ను నమ్ముతాను !"

"నమ్మకమక్కర్లేదు... ఇలాంటి వ్యవహారాల్లో ఒకరి నమ్మకంతో వేరొకరికి పనేంటి. నేను మాత్రం ఈ క్షణం నుండి నిన్ను నమ్మను !"

రాజు ఆ మాటలు వింటూ మౌనంగా తలూపాడు. కరెన్సీ నోట్లు లెక్క పెట్టి ఫాంటు జేబులో ఉంచుకున్నాడు.

"ఒక్కసారి లాకర్ తెరిచి చూడు" అన్నాడు మూర్తి.

కాలింగ్ బెల్ నొక్కి బోయ్‌ని పిలిచాడు.

"లాకరు నేనెందుకు తెరవడం ?" లేవబోయాడు రాజు.

ఫర్వాలేదు నువ్వు అప్పుడప్పుడూ వచ్చి నాలుగైదుసార్లు లాకర్ ఆపరేట్ చెయ్యాలి. ఆ తరువాత లాకర్ విషయం మరచిపోవాలి. పద !" అంటూ బయల్దేర దీశాడు.

రాజు కాదనలేదు.

బోయ్ లాకర్ రూము తలుపు తెరిచాడు.

మూర్తి తనదగ్గరున్న మాస్టర్ కీ లాకర్ నెంబరు తొమ్మిదితో పెట్టి తిప్పాడు. రాజు తనదగ్గరున్న తాళం కూడా లాకరుకున్న రెండవ హోల్‌లో పెట్టి తిప్పాడు. లాకరు తలుపు తెరుచుకుంది. ఆ విధంగా రెండు తాళాలూ ఆపరేట్ చెయ్యకపోతే ఏ బ్యాంకు లాకర్లూ తెరుచుకోవు. ఆ విషయం రాజుకు తెలుసు.

మూర్తి లాకరు రూంలోంచి బయటకు వచ్చి తన ఛాంబర్‌లోకి వెళ్ళి కూచున్నాడు. అయిదు నిమిషాల తర్వాత రాజు కూడా బయటకొచ్చి మూర్తికి సాల్యూట్‌చేసి పోర్టికోలోకి బూట్ల చప్పుడు చేసుకుంటూ వెళ్ళిపోయాడు.

లాకరు నెంబరు తొమ్మిది తాళం చెవిని సరండరు చేసి సంతకాలు పెట్టి వెళ్ళిపోయాడు రాజు.

లాకరు తీసుకోవడానికి లాకరు తిరిగి బాంకు వారికి అప్ప చెప్పడానికి మధ్య వ్యవధి ఓ నెలరోజులు మాత్రమే ఈ నెలరోజుల్లోనూ రాజు లాకరులో వేసిందీ లేదు. తీసిందీ లేదు. లాకరు అద్దె క్రింద ఓ వందరూపాయలు మాత్రం ఖర్చయింది.

రాజు వెళ్ళిపోయేముందు మూర్తి ఛాంబర్‌లోకి ఎవరో పెద్ద మనిషి ప్రవేశించాడు.

రాజు ఆ వ్యక్తిని ఎగాదిగా చూసి మనసులోనే చిన్నగా నవ్వుకున్నాడు. ఆ తర్వాత మూర్తి దగ్గర శెలవు తీసుకుని బయటకు వెళ్ళిపోయాడు.

"గుడ్ మార్నింగ్ మిస్టర్ సీతాపతీ నిన్న మీరు వచ్చిన సమయానికి బాంకులో లేను. మా ఏజెంట్ చెప్పాడు. ఇంతకీ తమరే పని మీద వచ్చారు. చెప్పండి సార్!" వినయంగా అడిగాడు మూర్తి.

"నాకో లాకరు కావాలి!" అన్నాడు సీతాపతి.

"అది మాత్రం దానికి తమరు రావాలా సార్!"

"ఎవరైనా రావల్సిందే కదా! నాకు ఉమ్మడి పేర్లు మీద ఉంటూ ఎవరైనా ఆపరేట్ చేసే విధానంలో ఓ లాకరు కావాలి."

"ఎవరెవరు?"

నేను, నా భార్య !"

"ఓ తప్పకుండా ఆ విధంగానే ఏర్పాటు చేస్తాను."

"ఇద్దరికె రెండు తాళం చెవులు కావాలి."

సారీ మిస్టర్ సీతాపతీ. బాంకు వారు ఒకే తాళం చెవిస్తారు. మాస్టరు 'కీ' నా దగ్గరుంటుంది. మీరు సంతకాలు చేసి మీలో ఎవరొచ్చినా సరే లాకర్ ఆపరేట్ చేసుకోవచ్చు. అయితే నాకు మీ ఇద్దరితోనూ ముఖ పరిచయముండాలి."

"తప్పకుండా"

మూర్తి అతనికి లాకరు నెంబరు తొమ్మిది ఏర్పాటు చేశాడు. ఆ రోజు సాయంకాలం సీతాపతి భార్య కోటేశ్వరి బాంకుకు వచ్చి తనను తాను పరిచయం చేసుకుంది.

"మీరొక్కరే వచ్చారు. మీరూ సీతాపతిగారితో కలిసి రావలసింది. మిమ్మల్ని ఆయనే స్వయంగా నాకు పరిచయం చేయడం అవసరం." అన్నాడు మూర్తి.

"లేకపోతే మీ బ్యాంకు రూల్సు ఒప్పవా ?" ప్రశ్నించింది కోటేశ్వరి.

మూర్తి అవునన్నట్లు గా తలూపాడు.

అరగంట తర్వాత సీతాపతితో కల్సి వచ్చింది.

"సారీ మీకు ట్రబులిచ్చినట్లున్నాను." నొచ్చుకున్నట్లుగా అన్నాడు మూర్తి.

"ఫర్వాలేదు. మీనియమాలు మీవి. వాటిని గౌరవించడం మా ధర్మం." అంది కోటేశ్వరి.

భోజనం ఇలా చెయ్యండి

మనం రకరకాల పాత్రల్లో భోజనం చేస్తాం కానీ ఇత్తడి కంచంలో ఆహారం తీసుకోవడం వల్ల చర్మరోగం, వాతం మొదలైనవి కలగకుండా నిరోధిస్తుంది. వేడి, పయిత్యం రాకుండా కాపాడుతుంది. రాగి పాత్రల్లో భోజనం చేయడం వల్ల వేడి, పయిత్యం, కఫం పోగొడుతుంది. గుండె, గర్భంలోని రోగాలతోపాటు, విషాహరణం కూడా జరుగుతుంది. కళ్ళకు కూడా చాలా మంచిది.

వెండిపాత్రలో భోజనం చేయడంవల్ల మూత్ర రోగాలన్నీ సర్వమణిగిపోతాయి. వాతం, పయిత్యాలు పోతాయి. బంగారు పాత్రలో భోజనం చేయడంవల్ల దేహారోగ్యంతో ఏవారోగ్యంతో పాటు జుత్తు బాగా బలంగా ఉంటుంది.

పి.కృష్ణాధిశేషు.

కోటీశ్వరికి తొమ్మిదో నెంబరు లాకరు తాను అందించాడు మూర్తి.

కోటీశ్వరి "లక్కీ నంబర్!" అంటూ తాళం చెవి అందుకుంది. ఆ మా వింటూనే చిన్నగా నవ్వాడు మూర్తి.

కోటీశ్వరి, సీతాపతీ ఇద్దరూ శలవు తీసుకొని బయటకు వెళ్ళిపోయారు.

మూర్తి ఛాంబర్‌లోంచి బయటకు చూశాడు.

కోటీశ్వరి, సీతాపతి వేరే కార్లు డ్రైవ్ చేసుకుంటూ వెళ్ళిపోయారు.

మూర్తి చిటికె వేశాడు. 'భార్యాభర్తలిద్దరిమధ్యా మాటా మంతన లేదు. కానీ వాళ్ళకో ఉమ్మడి లాకరు కావలసి వచ్చింది. ఎందుకబ్బా' మూర్తి ఆలోచించడం మొదలు పెట్టాడు. వాళ్ళిద్దరి మధ్యా ఏకాభిప్రాయం లేకపోవడం తనకెంత వరకూ లాభకరమో బేరీజు వేసుకోవడంలో నిమగ్నమైపోయాడు.

"ఈ బేరీజులోకి రాజుగాడిని రాకుండా చూసుకోవాలి. రాజు అనే కౌన్ కిస్కా తన బ్యాంకులో తొమ్మిదో నెంబరు లాకరు తీసుకున్నట్లు, అందుకోసం సీలు ఓపెన్ చేసి తొమ్మిదో నెంబరు లాకరు తాళం ఇచ్చినట్లు సాక్ష్యం సృష్టించడానికి తనకు పదివేల రూపాయలు ఖర్చయ్యాయి." అనుకుంటూ టెలిఫోన్ డైరక్టరీ తెరిచి సీతాపతి నెంబర్ వెతికాడు మేనేజర్ మూర్తి సూలువుగానే దొరికింది ఫోన్ నెంబరు.

రింగ్ చేశాడు మూర్తి.

కొన్ని క్షణాల తర్వాత రిసీవరెత్తినట్టు చప్పుడయ్యింది.

బ్యాంకు మేనేజరు మూర్తిని మాట్లాడుతున్నాను." అన్నాడు మూర్తి.

అవతలివైపు కొన్ని క్షణాలు నిశ్శబ్దం రిసీవర్‌ను ఎవరికో అందించినట్టయ్యింది.

"ఎవరు ?" అని కాబోలు రిసీవరు అందుకొనే వాళ్ళు అడుగు తున్నట్టున్నారు.

అలా అడిగిన గొంతు ఆడగొంతే.

"ష్‌ష్‌... మూర్తి అని లక్ష్మీ బాంకు మానేజర్! నువ్వు మాట్లాడు...." ఆమె రిసీవరుకి చెయ్యి అడ్డం పెట్టక పోవడంతో అంతకు ముందు ఆమెకు రిసీవరందించిన మొగవాడి గొంతు వినిపించింది మూర్తికి.

ఆ మగ గొంతు గుర్తు పట్టడం మూర్తికి ఏమంత కష్టం కాలేదు.

ఆ గొంతు రాజుది.

* * *

"నువు వస్తావని నాకు తెల్సు!" నవ్వాడు రాజు.

"మూర్తి నుదురు చిట్లించాడు. రాజు తనకు అడుగడుగునా అడ్డం పడేలాగా ఉన్నాడు. వాడిని రంగంలోకి లాక్కు వచ్చిందీ తానే ఎంత పొరపాటు పని చేశాడో తల్చుకుంటే మూర్తికి తనమీద తనకే కోపం ముంచుకు వస్తోంది.

"సీతాపతిగారు నీకెలా తెలుసు!" అడిగాడు మూర్తి.

"సీతాపతిగారేమిటి! సీతాపతిగాడు.".

"ఆయన పెద్ద మనిషని నా నమ్మకం! బ్యాంకు వ్యవహారాల్లో అలాంటి పెద్ద మనిషి కష్టమర్ అయి ఉండటం మంచిదనుకుంటాను."

"వాడు పెద్ద మనిషా! వాడిని పెద్ద మనిషన్నందుకు నువ్వు త్వరలో చింతిస్తావ్!"

"మూర్తి వికారంగా నవ్వి ఆ మాట కొస్తే సీతాపతి నీకంటే పెద్దమనిషై ఉంటాడు!" అన్నాడు.

"పెద్ద మనిషంటే నీ దృష్టిలో డబ్బున్న మనిషేకదా!"

"నా దృష్టిలో కాదు. బ్యాంకు దృష్టిలో!"

"వాడిదగ్గర నయాపైసాస్తి లేదు!"

"నాన్సెన్స్ ఆస్తి లేనివాడు కారెలా మెయిన్ టెయిన్ చేస్తున్నాడు నువ్వు చెప్పు!"

"వెరీగుడ్!"

"అసలు నీకూ వాళ్ళకూ సంబంధం ఏమిటి?"

"కోటీశ్వరి నాకు దూరపు బంధువు"

"ఈ జిట్....."

"నమ్మూ నమ్మకపో.... !"

"వాళ్ళింట్లో చేరి నువ్వే చేస్తుంటావ్?"

"పెద్ద గుర్రానికి పళ్ళు తోముతుంటాను. ఏమిటా ప్రశ్న! మూర్తి, నువ్వు బాంకులో పనిచేస్తున్నావన్నమాటే కాని నీ కసలు తలకాయ లేదనుకో. ఆవిడ తాలూకా ఆస్తి వ్యవహారాలు నేను చూస్తుంటాను."

"కోటీశ్వరికి ఆస్తి ఉంది. ఆల్‌రైట్ అది సీతాపతిది కాదా!"

"సీతాపతి రకరకాల కంపెనీల్లో షేర్స్ కొని దివాలా తీశాడు. వేకపోతు గాంభీర్యంతో ఇదంతా కప్పి పుచ్చి ఇప్పుడు కొత్త పథకం వేస్తున్నాడు."

"ఏమిటా కొత్త పథకం!"

అది తెలిస్తే ఇంకేం!"

ఇంత వరకూ వచ్చాక ఇక దాచి ఉంచడం మూర్తి వల్ల సాధ్యం కాలేదు. సేఫ్టీ లాకరు కావాలని సీతాపతి వచ్చిన సంగతి చెప్పాడు.

"వాడి బొంద లాకర్లో ఏం దాస్తాడు. తిరుపతి వెళ్ళి వచ్చి ఆ తల నీలాలు దాచుకోవాలి అదైనా తిరుపతి దేవస్థానం వాళ్ళు వస్తే!"

మూర్తి గుటక వేశాడు.

"రాజు నాటకమాడటం లేదు కదా!

బికారిగాడికి లాకరెందుకు?

మూర్తికి కళ్ళముందు తళుక్కుమంది.

లాకర్ సీతాపతి ఒక్కడి పేరు మీద లేదు జాయింటుగా కోటీశ్వరి పేరు కూడా ఉంది. కోటీశ్వరి ఆస్తి ఏ రూపంలో ఉంది! రాజును అడిగితేనో–

వద్దు ఇప్పటికే వాడికి ఓవర్ అడ్వాన్టేజ్ ఇచ్చాడు.

బేరర్ వచ్చాడు.

రాజు సైగ చేయబట్టే వచ్చాడు బేరర్. అతడిని కొంత సేపటి వరకూ రావద్దని రాజే చెప్పాడు.

ఫుల్ బోటిల్ విస్కీ ఆర్డరిచ్చాడు రాజు.

మూర్తి ఇంకా ఆలోచనల్లో కొట్టు మిట్టాడుతున్నాడు.

విస్కీ, సోడా బాటిల్స్ వచ్చాయి.

"ఫుడ్ ఏం తెమ్మంటారు సర్!" అడిగాడు

బేరర్.

"రెండు చికెన్ బిర్యానీ...."

"వద్దు రాజూ.... లైట్‌గా ప్రిప్పు చాలు. మూర్తికి భయంగా ఉంది. రాజగాడి గుప్పిట్లోకి వెళ్ళిపోవడంలేదు కదా తాను !"

"ఏమో.... వాడు తన దగ్గర పదివేలు కొట్టేశాడు. అందుకే ఈ పార్టీ చేస్తున్నాడేమో—

"కమాన్ మూర్తీ చెయ్యి కలుపు !"

"ఎందుకు రాజూ !"

"సీతాపతిగాడు లాకర్ తీసుకోవడంలో మర్మమర్థమయింది. అదీ భార్యాభర్తలిద్దరి పేరు మీద ఉంది కదూ !"

"నీకెలా తెలుసు !"

"ఊహించాను"

"మూర్తి మరలా గుటక వేశాడు.

రాజా నమ్మకద్రోహి! కోటీశ్వరి చేరదీసినందుకు ఆమెకే టోపీ వేస్తున్నాడు.

"ఎలా ఊహించానో చెబుతాను" అటు ముందుకు వాలి అతడి చెవులో గుసగుసలాడాడు.

మూర్తి కళ్ళు పెద్దవయ్యాయి.
రాజా ఘటికుడు.

లాకర్ నంబరు తొమ్మిదికి ఓ డూప్లికేట్ తాళం తయారు చేయించమన్నాడు. పూర్ ఫెలో! ఆ పని తనిది వరకే చేశాడు.

ఎందుకొచ్చిన గొడవ !

తలూపితే పోయిందికదా !

"వెరీగుడ్.... అదే గనక వీలైతే మనకన్నా అదృష్ట వంతులు మరింకెవరుండరు. లాకర్ రెండు తాళాలు మన దగ్గరే ఉంటాయి. టైం చూసి చెబుతాను ఆ తర్వాత...." అంటూ కన్ను గీటాడు రాజా.


ఈసారి మూర్తి నోరావులించాడు.

ఇద్దరూ బాటిల్ మీద దాడి చేశారు.


బిరియానీ సుఖంగా గొంతు దిగుతోంది.

జ్యోతిష్య ఫలితాలు —1

మిగతా 81 పేజీలో



పక్కింటివారితో కలహ ప్రసంగాలు జరగవచ్చు.



న్ బ్లూ మూ న్ బ్లూ మూ న్ బ్లూ మూ న్ బ్లూ మూ న్ బ్లూ మూ



పిశాచి కోరికల కోరల్లో ఓ అనామకురాలు బలై
పోయింది.ఆకాశంలోఅగ్గి తీగల్లాంటి మెరుపులు

దంతూరి పండరినాథ్


అదృశ్యమైపోయాయి.
ప్రశాంతతలా ప్రకృతి



ముగ్గులో ఉన్న బొమ్మకేసి ధూపం చూపెడుతూ మంత్రోచ్చారణ పూర్తి చేశాడు దొజా.

చంద్ర గ్రహణం విడవటానికి ఇంకా నలభై సెకండ్లుంది. బొమ్మనుద్దేశిస్తూ బిగ్గరగా అన్నాడు దొజా.

ప్రళయం తర్వాత
నిశ్శబ్దంగా ఉంది.



"సంపూర్ణ చంద్రగ్రహణం సమయంలో మహాపిశాచి షికోహాతో ప్రథమ సమాగమం నీకు జరిగిపోయింది. అంటే ఈ క్షణం నుండి నువ్వు షికోహాకి అత్యంత ఆప్తురాలివి. షికోహా ఆజ్ఞానుసారం నడుచుకోవాలి. ఇరవై నాలుగు గంటల్లో షికోహాని ప్రత్యక్షంగా భరించగలిగే విధంగా నీ భౌతిక శరీరంలో మార్పులొస్తాయి. నీ దేహం, ప్రాణం, రక్తం అన్ని షికోహాకే అంకితం నిన్ను 'బొమ్మకట్టు' నుండి విడుదల చేస్తున్నాను."

మంత్రోచ్చారణ చేస్తూ బొమ్మని అరచేతుల్లో పట్టుకొని సెలయేటి ప్రవాహంలోకి నడిచి మొలలోతు నీళ్లల్లో నిలబడ్డాడు. కళ్ళు మూసుకొని మనసులో అనుకున్నాడు.

"తల్లీ! నువ్వెవరో నాకు తెలియదు. నిస్సహాయుడనై ఇలా చేసినలదుకు నన్ను క్షమించు. నేను చేయగలిగిన ఒక్క సహాయం మాత్రం చేశాను. దేహం, ప్రాణం, రక్తం..... అన్నానేగానీ మనసు అనలేదు.

ముందు బొమ్మను దాటనున్న నల్ల బొట్టు నది గీశాడు. తర్వాత ఆ బొమ్మని నీళ్లల్లో ముంచి అరచేతులతో గట్టిగా నొక్కాడు. మట్టి కరిగి నీళ్లల్లో కొట్టుకు పోతూంటే అతని చేతులు రక్తార్ణవ మయ్యాయి. చేతులు శుభ్రంగా కడుగుకొని వచ్చాడు.

చంద్రగ్రహణం విడువసాగింది.

సన్నటి చంద్రుని మొదటి కిరణం భూమిని చేరిన మరుక్షణం మహావృక్షం కూకటివ్రేళ్ళతో సహ భూమినుండి పెకలింపబడి నేలమీద కూలింది.

దౌజా కళ్ళు చిట్లించి చూశాడు. ఏకోహ ఆయన వరకూ ఆవహించిన వృక్షం నేలమీద క్రమంగా నిప్పు ఎరుపు రంగులోకి మారుతోంది చూస్తూండగానే మంటలు వ్యాపించి అంతటి ఘహ వృక్షం కాలి భస్మమయింది.

"ద.... వ్.... వ్.... జా !....." గాలిచప్పుడులో కలిసిపోయిన నిశ్శబ్దపు పిలుపు.

దౌజా నిశ్చయంగా నిలబడ్డాడు. అతని మెదడులో ఏకోహ మాటల ప్రకంపనాలు వినబడుతున్నాయి.

"నువ్వు.... నా కోరిక తీర్చలేదు.... నా.... బ.... ట్టీ... నువ్వు.... ఇంకా... నా... బానిసవి. ప్రపంచంలో... ఏమూలనున్నా.... నీకు నా ఆజ్ఞలు.... అందుతూనే ఉంటాయి.".

"వద్దు... ఏకోహ !..... నాకీ బానిసత్వం వద్దు" దౌజా కంఠం భయంతో కంపించింది.

అతని మాటలకి సమాధానం లభించలేదు.

ఒకసారి చుట్టూ చూశాడు.

నిండు చంద్రుడి వెన్నెల్లో అతని చుట్టూఉన్న ప్రకృతి, ఓ నిర్జీవ చిత్రంగా. చలన రహితంగా ఉంది.

దౌజా తన ఎడమ చేయి చూపుడు వేలును ఓ బండరాయి మీద పెట్టాడు. అతని కళ్ళల్లో తెగింపు కనబడుతోంది. మొలలో ఉన్న కత్తిని తీసిఒక్క వేటు వేశాడు. చూపుడు వేలుకొన ఎగిరిపోయి దూరంగా పొదల్లో పడింది. దాన్నతను పట్టించుకోలేదు. తెగిన వేలిని పరీక్షగా చూశాడు ఒక్క చుక్క రక్తంకూడా రావటంలేదు. వేలు తెగిన చోట మాంసం, ఎముక తెల్లగా కనిపిస్తున్నాయి. "అంటే.... తనకింకా విముక్తి కలగలేదు.

"ఏకోహ !" చేతులు పైకెత్తి నిస్సహాయంగా అరిచాడు.

"ఏకోహ !!"

"..... ....."

"ఏకోహ !!!"

సమాధానం రాలేదు.

నీరసంగా రోదిస్తూ నేలమీద కూలిపోయాడు దౌజా.

"నాకీ బానిసత్వం వద్దు. చంపెయ్.... ఒక్కసారిగా చంపెయ్.... లేదా నన్నయినా చావనీ...

చేతుల్లో ముఖం దాచుకొని ఏడవసాగాడు.

అతని ఎడమ చేయి మీద అప్పుడే తెగిన చూపుడు వేలే కాక... ఎప్పుడో నరకబడిన ఇంకో రెండు

వేళ్ళు మొండిగా కనిపిస్తున్నాయి.

* * *

మర్నాడు....

ఉదయం పదకొండు గంటలు.

రైలు హైదరాబాదు స్టేషనులో వచ్చి ఆగింది. అందులో నుండి మొదట దిగిన వ్యక్తి శశిధర్.

గుంపులు గుంపులుగా ఉన్న జనాన్ని తోసుకుంటూ టెలిఫోన్ బూత్‌లోకి వెళ్ళాడు.

ఓ నెంబరుకు డయల్ చేసి అవతలవైపు వినిపిస్తున్న 'బెల్'ని అసహనంగా వింటూ నిలబడ్డాడు.

సునిశితంగా పరీక్షించే కళ్ళు, పెద్ద నుదురు, కొనదేరిన ముక్కు, వల్చటి పెదాలు, వసువు బట్టల్లో ఐదడుగుల తొమ్మిది అంగుళాల బలమైన శరీరం....

"కేతా నర్సింగ్ హోమ్" వినిపించింది లేడీ ఆపరేటర్ గొంతు.

"ఐవాంట్ డాక్టర్ కేతా ఇమ్మీడియట్లీ."

"సారీ...... ఆమె రౌండ్స్‌లో ఉన్నారు."

"ఎక్కడున్నా సరే, కనెక్టనివ్వండి."

"ఈజిట్ పర్సనల్ ?".

"ఎస్....".

"అలా అయితే ఆమె పర్సనల్‌గానే వచ్చి కలుసుకోమంటారు. పేషంట్సు దగ్గర ఉన్నప్పుడు 'డిస్టర్బ్' చేయటం ఆమెకిష్టం ఉండదు.

"ఇటీజ్ ఎమర్జెన్సీ"


"అంటే.... ఎవరైనా సీరియస్‌గా ఉన్నారా ?"

"అవును" అసహనంగా అన్నాడు.

"దెన్ వెయిట్‌సర్".

అర నిమిషం తర్వాత వినిపించింది.

"హలో" సన్నటి గొంతు.



అనగనగా ఓ భవనం...

1910..... బ్రిటీషువాళ్ళు మన దేశాన్ని పాలిస్తున్న రోజులవి.

సేఠ్ బోర్జీ రుస్తుంజీ అనే నగల వర్తకుడు సూరత్ నుండీ కరాచీ వచ్చాడు.

కరాచీలో 'విక్టోరియా రోడ్'లో ఓ సమాధి ఉంది. దాని చుట్టూ ఉన్న ఖాళీ స్థలం మీద అతని దృష్టి పడింది. ఏటా ఓసారి అక్కడ జరిగే జాతరకి వందలాది భక్తులు వచ్చేవాళ్ళు. అక్కడో బ్రహ్మాండమయిన భవనం కట్టాలన్న ఆలోచన వచ్చింది రుస్తుమ్‌జీకి. అక్కడున్న బిచ్చగాళ్ళనందరినీ బలవంతంగా ఖాళీ చేయించి భవన నిర్మాణానికి పూనుకున్నాడు. అతని చర్యని తీవ్రంగా నిరసించిన వ్యక్తి సుల్తాన్ అనే 'మోళీ', 'నువ్వు సర్వనాశనం అవుతావు. దేవుని జాగా కొనటానికి నువ్వెవడివి ?'' అని వెళ్ళిపోయాడు.

1925లో పునాదులు వేశారు. పునాదులుతవ్వుతుంటే నల్ల తాచులు, తెల్లపాములూ బుస్సుమంటూ ఎగిరేవి. పాము కాట్లతో చాలామంది కూలీలు మరణించారు. పై కప్పు వేయగానే గోడలు కూలిపోయాయి. ఏ ఆధారం లేని పైకప్పు అలాగే గాల్లోనిలబడింది. పుర్రెలూ, ఎముకలూ పైనుండి రాలిపడటం పరిగెత్తే పనివాళ్ళలో 18మంది మరణించారు.

సేఠ్‌కు పట్టుదల పెరిగి తన నల్గురు కొడుకుల సహాయంతో భవన నిర్మాణం పూర్తిగావించాడు. ఒక కొడుకు భవనం పైనుండి జారిపడి మరణించాడు. ఒక కొడుకు కారు ప్రమాదంలో, సేఠ్‌జీ మరో ప్రమాదంలో మరణించాడు మూడో కొడుకు పిచ్చెక్కి బజారుపాలయ్యాడు. చిన్న కొడుకు విషం తాగి మరణించాడు.

సరిగ్గా ఈ సమయంలో బ్రిటీషు అధికారులు పాకిస్తాన్‌కి రావటం జరిగింది.

''దెయ్యం లేదు. గియ్యం లేదు. ఈ భవనం మేం కొంటాం'' అన్నాడు బ్రిటీషు అధికారి విన్సెంట్ రాబర్ట్ సేఠ్‌జీ భార్య భవనం వాళ్ళకి అమ్మేసి డబ్బు తీసుకొని వెళ్ళిపోయింది.

కరాచీలో బ్రిటీషు అధికారులంతా ఓ విందులో సరదాగా ఉన్నారు. ఆ విందునేర్పాటు చేసిన ''విన్సెంట్'' తన అత్యంత సన్నిహితులైన ముగ్గురు స్నేహితులతో భయంభయంగా చెప్పాడు. రోజూ అర్ధ రాత్రి ఈ భవనంలో ఏవో తిట్లూ, అరుపులూ వినిపిస్తాయి ఒక నల్లకుక్క పైపైకి వస్తున్నట్లు కనిపిస్తుంది. తరిమేయటానికి చేతులెత్తితే మరో కుక్క వస్తుంది. అలా ఎన్నో కుక్కలు వస్తున్నాయి. అంతేకాదు.... ఇక్కడో 'పీరు' (దెయ్యం) ఉంది. రాత్రంతా తాగుతూ ఉంటుంది.

బాగా తెలిసిన వ్యక్తి కాబట్టి విన్సెంట్ మాటల్ని వాళ్ళు ఒంత తేలిగ్గా తీసుకోలేదు. ఆ పీరుని బయటికి తీస్తాం సముద్రంలో పారేస్తాం. పాతిపెట్టేస్తాం అని ఊరడించారు.

విందుఅయి అంతా వెళ్ళిపోయాక అర్ధరాత్రయ్యేసరికి విన్సెంట్‌కి కుక్కలు తరుముతున్నట్లు అనిపించటం మానలేదు. కుక్కలూ.... రక్షించండీ... రక్షించండీ.... అంటూ పరుగులెత్తేవాడు. కానీ కుక్కలు మాత్రం ఎవరికీ కనిపించేవి కాదు.

ఒక రాత్రి అలాగే పరుగెత్తుతూ ఒక నూతిలో పడ్డాడు. ఖుర్రబద్ధలయి ఎముకలు విరిగి చనిపోయాడు.

అధికారులంతా అతడేదో భ్రమలో పడ్డాడని సరిపెట్టుకున్నారు.

రెండు వారాల తర్వాత బ్రహ్మాండమయిన తుఫాను వచ్చి కరాచీలో విపరీతమయిన వర్షం కురిసింది. లైట్లు ఆరిపోయాయి అప్పుడా

భవనంలోని మొదటి గదిలో ''విలియం స్మిత్'' ఉన్నాడు. బంత్రోతు ఎన్నిసార్లు వెలిగించినా అగ్గిపుల్ల ఆరిపోవటమో లేదా వత్తి కాలిపోవటమో జరిగింది.... కానీ పెట్రోమాక్స్ వెలగలేదు. బంత్రోతు మీద విసుక్కుంటూ స్మిత్ తనే ప్రయత్నించాడు. వెలిగించలేకపోయాడు. చివరికి అతి ప్రయత్నం మీద వెలిగించాడు. బ్రహ్మాండమయిన శబ్దంతో పెట్రోమాక్స్ లైటు పేలిపోయి రెండు ముక్కలయింది. కిరోసిను ఇల్లంతా చెల్లాచెదురుగా పడింది. మంటలు.... ఇల్లంటుకుంది బయట వర్షం కురుస్తున్నా ఆరని మంటల్లో స్మిత్ కాలిపోయాడు. ఫైరింజన్లు వచ్చేసరికి అతని శవం మిగిలింది.

విన్సెంట్ బావిలోపడి మరణించాడు.



దెయ్యాలున్నాయని చెప్తున్న ఓ కథ.

స్మిత్ మంటలకాహుతయ్యాడు. ఎడ్మండ్ బార్కర్‌కి విపరీతమయిన పీడకలలు వచ్చేవి. ఈ సంఘటనతో ఎక్కడలేని భయం పుట్టుకొచ్చింది. నిద్రాహారాలు మాని నిమ్మరసం, సోడానీళ్ళు తాగుతూ బ్రతికేవాడు. ఒక రోజు సోడా మూత తీస్తుండే అది ఎగిరి వచ్చి బార్కర్ నుదుటికి బలంగా తగిలింది. తలపగిలి అక్కడికక్కడే మరణించాడు.

విన్సెంట్ అతని ఇద్దరు మిత్రులూ ఇలా మరణించారు. మూడవమిత్రుడు 'హెల్సింగ్' లండన్‌కి విమానంలో బయలుదేరాడు. 'రావుల్ పిండి – ముర్రే' ల మధ్య విమానం ఓ గుట్ట కు తగిలి నేల కూలింది. ముప్పయి మంది మరణించరు. అందులో 'హెల్సింగ్' కూడ ఒకడు.

వీళ్ళ అకాల మరణం తర్వాత కరాచిలో సంచలనం ప్రారంభమయింది. ఆ భవనంపైపు కెళ్ళటానికి జనం భయపడ్డారు. రాత్రి పూట కుక్కల అరుపులు వినిపించేవి. చిత్రవిచిత్రమయిన చావులు కనిపించేవి. చనిపోయిన కూలీలూ, ఆ భవన స్వంతదారూ (ఒకప్పుడు) ఖాన్ బహదూర్ చరిత్ర కూడా ఈ దెయ్యం కథని బలపరిచాయి.

1960లో పాకిస్తాన్‌కి రాయబారిగా వచ్చిన అమెరికా సెనేటర్, ఎడ్వర్డ్ హ్యూబర్ట్‌కి మతం మీద, దేవుని మీదా విశ్వాసం అధికంగా ఉండేది. ఈ భవన చరిత్రని తెలుసుకోవటానికే ప్రయత్నించాడు.

ఒకరోజు భవనం చుట్టూ తిరుగుతూ ఉంటే అక్కడున్న సిద్ధుల సమాధి అతని దృష్టినాకర్షించింది. దాన్ని బాగు చేయించి, పైకప్పు వేయించాలని నిర్ణయించుకొని ఒక ఇంజనీరును పిలిపించాడు. సమాధికి ఎటువంటి హానీ కలుగకుండా ఇస్లాం సంప్రదాయ ప్రకారం నిర్మాణం చేపట్టాడు. పునాదులు తీస్తూండగానే 20మంది కూలీలు చనిపోయారు.

''పీరుకి'' ఆగ్రహం వచ్చిందని మానుకున్నా, క్రిష్టియన్ ఫాదరీల మాట నమ్మి తిరిగి నిర్మాణం సాగించాడు ఎంతో జననష్టంతో నిర్మాణం పూర్తయింది.

మరికొద్ది రోజుల్లో భవన ప్రారంభోత్సవానికి అమెరికా వైస్ ప్రెసిడెంట్ జాన్సన్ విచ్చేస్తున్నారు.

ఆ భవనంలో అధికారుల భార్యలిద్దరూ ఓ చోట కూర్చుని కబుర్లు చెప్పుకుంటూంటే తెల్లటి పొడుగాటి గౌను వేసుకున్న ''పీరు'

వాళ్ళకు కనిపించింది. వెళ్ళిపొమ్మని బెదిరించి మాయమైపోయింది. వాళ్ళు మూర్ఛపోయారు. 'సెక్యూరిటీ గార్డ్స్'కి ఈ విషయం చెప్తే అసలెవరూ అటు వెళ్ళే అవకాశం లేదని కొట్టి పారేశారు.

1961, జూలై 15,

ప్రత్యేక విమానంలో జాన్సన్ అమెరికానుండి వచ్చి కరాచీలో దిగాను. అప్పటి పాకిస్తాన్ ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ తోవెళ్ళి భవనం ప్రారంభోత్సవం చేశారు.

విందు కార్యక్రమం మొదలయింది. అప్పటివరకూ అక్కడే ఉన్న జాన్సన్ 'ఎస్కార్ట్' (అంగరక్షకుడు) 'శామ్యూల్' కనబడకుండా పోయాడు. అందరూ వెతికారు. ఎక్కడా కనబడలేదు. తీవ్రంగా గాలించటం మొదలయింది

జాన్సన్ ఎడ్వర్డ్‌తో కలిసి భవనం చూడటానికి బయలుదేరాడు. 'సమాధి దగ్గరకొచ్చి ఇదేమిటి?' అని అడిగాడు జాన్సన్. ఎడ్వర్డ్ 'పీరు' గురించి అక్కడ జరుగుతున్న అకాల మరణాలగురించి వివరంగా చెప్పాడు.

మరికొంత ముందుకు నడిచేసరికి ఓ గదిలోనుండి మూలుగులు వినిపించాయి. ఇద్దరూ అటూవెళ్ళారు. గదికి బయట తాళంవేసుంది. లోపలినుండి వినిపిస్తున్నది. తన అంగ రక్షకుడు 'శామ్యూల్' గొంతు అని గుర్తు పట్టాడు జాన్సన్. తాళం తెరిపించే ప్రయత్నం చేశాడు. వెయ్యి తాళం చెవుల్తో కూడా తాళం తెరుచుకోలేదు. చివరికి తలుపులు బద్ధలుకొట్టి లోపల ప్రవేశించాడు. అప్పటికే అతడు స్పృహతప్పి పడిపోయాడు. రెండు రోజులు డాక్టర్లు ఎంతో కష్టపడ్డాక శామ్యూల్‌కి స్పృహ వచ్చింది. కానీ మాట్లాడటానికి రాలేదు. ఓ పేపరు మీద జరిగింది రాశిచ్చాడు.

"ఏర్పాట్లన్నీ సక్రమంగా ఉన్నాయో లేదో తెలుసుకోవటానికి భవనంలోని ఒక్కోగదీ పరీక్షిస్తుంటే ఓ గదిలో కుర్చీలూ టేబుళ్ళూ గాలిలో తేలుతూ కనిపించాయి. ఆశ్చర్యంతో చూస్తున్నారు. ఇంతలోనే ఒక తెల్ల గౌను తొడుక్కున్న రూపం కనిపించింది. కళ్ళు తప్ప శరీరంలో మరే భాగం కనిపించలేదు కళ్ళకి తెల్ల గుడ్డ చుట్టుకున్నాడు. మెడలో పొడవాటి రుద్రాక్షమాల వుంది. కోపంగా నాకేసి చూస్తూ వచ్చాడు.

"నిన్నెవరు లోపలికి రానిచ్చారు ?" అంటూ నన్ను గట్టిగా తోశాడు కింద పడ్డాను. దక్షిణం వైపు గోడ రెండుగా చీలిపోయింది. నేను లేచి అతన్ని పట్టుకునే ప్రయత్నం చేశాను. ఆ గోడ లోపల అతడు అదృశ్యమయ్యాడు.

దాన్ని చదివిన జాన్సన్ మొహంలో ఆందోళన స్పష్టంగా కనిపించింది. చిటికెలో అణుబాంబును సంధించగలిగే అమెరికా వైస్ ప్రెసిడెంట్ ఆ గోడవైపు భయంగా చూశాడు.

అక్కడ గోడ పగిలిన చిహ్నాలు కాదు కదా, సున్నం పెచ్చు ఊడిన జాడలు కూడా లేవు. జాన్సన్ ఆయూబ్‌ఖాన్‌తో కూర్చుండి 'పీరూ' విషయం చర్చించాడు. ఎవరెవరో ఏవే ఛెప్పారు అందులో 'జోసఫ్ అనే వ్యక్తి తన 22వ ఏట జరిగిన అనుభవం ఒకటి చెప్పాడు. తను 'మద్రాసు' రెజిమెంటులో ఉండగా విజయనగరం వెళ్ళాననీ, అక్కడ కోట బయట ముఖ ద్వారం దగ్గర ఇలాగే ఓ సమాధి ఉందని చెప్పాడు. అయితే ఇటువంటి ఘాతుకాలు జరక్కుండా ఓ సన్యాసి చేత 'రక్షరేఖ' గీయించారని భారతదేశం నుండి అలాంటి సన్యాసిని ఒకరిని పిలిపిస్తే మంచిదని సలహా ఇచ్చాడు

'పాకిస్తాన్‌లో అవి సాధ్యంకాదు' అన్నాడు అయూబ్‌ఖాన్.

దాదాపు 90 లక్షల రూపాయల ఖర్చుతో కట్టించిన భవనం పగలటం, అమెరికా రాయబారికి ఇష్టంలేదు. అందులోనే ఉండిపోయింది : రాయబారి కార్యాలయం రోజూ ఓ సమయంలో 'పీరూ' రావటం ఆఫీసులో పనిచేసే వాళ్ళంతా హాహాకారాలు చెయ్యటం సాధారణ విషయమయిపోయింది.

పాకిస్తాన్ రాజధాని 'కరాచీ' నుండి ఇస్లామాబాదుకి మారటంవల్ల అమెరికా రాయబారి కార్యాలయం కూడా మారింది. ఆ భవనం మాత్రం ఇప్పటికీ ఖాళీగానే ఉంది. ఈనాటికి కూడా ఆ 'పీరు' రాత్రీ పగలు ఆ భవనంలో తిరగటం కనిపిస్తూ ఉంటుంది.

"ఈజిట్ డాక్టర్ కేతా ?"

"డాక్టర్ మిస్ కేతా అని అడగలేరా ?"

"ఆంటీ !...."

"షట్ !.... ఎవరు మాట్లాడేది ?"

"నేనాంటీ.... శశిధర్‌ని".

"ఓ".... కొత్త పెళ్ళికొడుక్కు స్వాగతం. బిజీ అవటంవల్ల పెళ్ళికి రాలేకపోయాను. సారి... సాయంత్రం రిసెప్షనుందిగా.... వస్తాలే ఎప్పుడొచ్చారంతా ?"

"ఇప్పుడే రైలు దిగాము ఐ వాంట్ యువర్ హెల్ప్."

"చెప్పు".

"వెంటనే స్టేషనుకి అంబులెన్స్ పంపిస్తావా ?"

"ఎందుకు ? ఊరేగింపుకి అది పనికిరాదే !....".

"నో.... సమ్‌థింగ్ ఎమర్జెన్సీ....

"ఓహ్ !.... అయామ్‌సారీ వెయిట్ ఓ క్షణం తర్వాత అడిగింది వాటీజ్ ద ప్రాబ్లమ్ ?".

"హైమ పరిస్థితి బాగాలేదు."

"ఏమైంది ?"

"ఆమెకు.... ఆమెకు.... హెవీ బ్లీడింగ్...."

"ఎనీ యాక్సిడెంట్ ?"

"నో....".

"పీరియడ్సేమో ?".

"తెలీదు."

"ఇంతకీ హైమ ఎవరు ?"

"హైమ.... నా భార్య."

"ఓహ్ ! సారీ ఎగైన్.... నిన్ననేగా పెళ్ళయింది. పీరియడ్స్ కాకపోవచ్చు. నథింగ్ టు వర్రీ....." చిన్న నవ్వు '(ట్రైన్‌లోనే ఫస్ట్ నైట్ జరిగిపోయిందేమిటి.....".

"నోనో... అలాంటిదేం కాదు. స్పృహలేకుండా ఉందింకా."

".... ....."

"హలో !"

"ఎప్పట్నుండీ ?" ఆమె కంఠం సీరియస్‌గా ఉందిప్పుడు."

"మాకు తెల్సి.... ఉదయం నాలుగు గంటల నుండి".

"అంటే గత ఏడుగంటలుగానా ? !"

"అవును".

"మైగాడ్..... అంబులెన్స్ ఈపాటికి బయలుదేరి ఉంటుంది. అక్కడికి రావటానికి పది నిమిషాలు పట్టొచ్చు. ఓకే...."

"ఓకే.... ఆంటీ....".

ఫోన్ పెట్టేసి కంపార్ట్‌మెంటువైపు పరిగెత్తాడు.

కేతా నర్సింగ్ హోమ్

సిటీలో ఉన్న అతికొద్ది లీడింగ్ నర్సింగ్ హోమ్స్‌లో అదొకటి. నాలుగంతస్తుల భవనం కంప్యూటరైజెడ్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ ఆధునిక ఆపరేషను పరికరాలు.... స్కానింగ్ ఎక్విప్‌మెంట్స్.... ఎయిర్‌కండీషన్డ్ రూములు... అలాగని అది కేవలం ధనవంతులకోసం కట్టింది కాదు. వర్సుకు తగ్గట్టు అందరికీ అందుబాటులో ఉండేలా వసతులు ఏర్పాటు చేయబడ్డాయి.

ఆపరేషన్ థియేటర్లో ప్రథమ చికిత్స అనంతరం హైమని స్ట్రెచర్ మీద తీసుకు వచ్చి 'రూం నెంబర్ పదమూడు'లో మంచంపైకి తరలించారు. 'ఇంటెన్సివ్ కేర్ రూమ్స్'లో అదొకటి.

హైమకి ఇంకా స్పృహ రాలేదు.

పక్కనే స్టూలు మీద కూర్చున్న శశిధర్ భార్యకేసి కన్నార్పకుండా దిగులుతో చూస్తున్నాడు.

'ఏమైంది హైమకి? అందంగా ఆరోగ్యంగా ఉండే హైమ ఎందుకు హఠాత్తుగా ఇలా అయిపోయింది? కలకాలం కలిసి జీవించటానికి అగ్నిసాక్షిగా పెళ్ళి చేసుకున్న తొలిరోజే... ఏమిటి వైపరీత్యం? హైమా!.... ఒక్కసారి కళ్ళు తెరవ్వు!.... నీకేం ఫర్వాలేదు. నేనున్నానుగా మనది ప్రేమ వివాహం కాకపోవచ్చు.... ఒక్క క్షణం కూడా మాట్లాడుకొని ఉండకపోవచ్చు.... నిన్ను చూసిన మొదటి క్షణం ఎంతో ఆత్మీయురాలిగా అనిపించావు. తా తాళి కట్టిన మరుక్షణం నుండీ నీ బాధ్యత నాదయ్యింది. నీకేం కాకుండా కాపాడుకోవటానికి నేనున్నాను హైమా!....'

ఆ నిమిషంలో....

తన కన్సల్టింగ్ రూమ్‌లో కూర్చుని హైమ రిపోర్ట్స్ పరిశీలిస్తోంది డాక్టర్ మిస్ కేతా.

ఆమెకు ఏభై రెండేళ్ళుంటాయి. సగం నెరిసిన బాబ్డ్ హెయిర్. అనుభవంతో మెరిసే పెద్ద కళ్ళు. కళ్ళకింద వయసు తెచ్చిపెట్టిన ముడతలు. పల్చటి లిప్‌స్టిక్ వేసుకున్న దళసరి పెదాలు. లేత ఎరుపు రంగు ఆర్గండీ సారీ.... మాచింగ్ స్లీవ్‌లెస్ జాకెట్టు. చూడటానికి హుందాగా కనిపించినా ఎప్పుడూ గంభీరంగా ఉండడంలో ఎప్పుడూ 'కర్టెసీ' కోసం నవ్వాలో బాగా తెలిసిన మనిషి అందుకే అంత పెద్ద నర్సింగ్ హోమ్‌కి యజమానురాలు కాగలిగింది.

ఆమె ఎదురుగా 'హైమ' బావ్మ కూర్చునుంది.

"అమ్మాయి పరిస్థితి గురించి మీరేం కంగారు పడకండి. పోతే..... ఇదంతా ఎలా జరిగింది?" అంది

సరికొత్త జీనత్ అమన్



తల్లి అయిన తర్వాత జీనత్ అమన్ ఇపుడు చలన చిత్రాల్లోను, టి.వి చిత్రాల్లోనూ కొత్త తరహా పాత్రల్లో నటించాలని ఆతురతతో ఉంది.

జీనత్ ఇపుడు వివేక్‌వాస్వానీ దర్శకత్వం వహించి నిర్మిస్తున్న చిత్రం 'గవాహీ'లో నాయికగా నటిస్తున్నది. ఇందులో తనది విభిన్న తరహా నాయిక పాత్ర అంటున్నది. జీనత్ —

ఈ చిత్రంలో జీనత్‌తో సహా వివేక్ వాస్వాని, తనూజ, విక్రమ్ గోఖలే మొదలైన కళాకారులు నటిస్తున్నారు.

— నాథ్

డాక్టర్.

"నాకేం తెలీదమ్మా ఉదయం నాలుగు గంటల కనుకుంటాను కిటికీలోంచి చల్లగాలి విపరీతంగా వస్తోంటే మెలుకువ వచ్చింది. కిటికీ తలుపు వేద్దామని లేచాను. అంతే!... ఎదురుగా అమ్మాయి...." మాటలు పెగల్లేదు.

"రక్తంతో తడిసిన చీరతో కనిపించిందా?".

"అవును.... అవును...." అందేకాని అప్పుడు హైమ పడున్న తీరుమాత్రం ఆమె ఎప్పుడూ మర్చిపోదు. మొదట ఆశ్చర్యపోయింది. తర్వాత తేరుకుని గబగబా వెళ్ళి చీర సర్దబోయింది. అప్పుడు చేతికంటిన రక్తం చూసి నిశ్చేష్టురాలయ్యింది. అలాగే చీర సర్దుతూ హైమను లేపే ప్రయత్నం చేసింది. వాలిపోతున్న వళ్ళు. ఎటుతిప్పితే అటు వాలిపోయిన మెడ.... తను బిగ్గరగా పిలుస్తూ లేపే ప్రయత్నం చేస్తూంటే అప్పుడు లేచారంతా.

"ఇంతకుముందెప్పుడైనా ఇలా జరిగిందా?".

"లేదు" కాసేపాగి మళ్ళీ అంది ఇప్పుడు అమ్మాయికి 'ఆ' టైముకూడా కాదు.

"మీరు పడుకున్న 'కూపే'లో ఇంకెవరున్నారు?

"శశిధర్, వాళ్ళమ్మగారు."

"కూపేలోపల 'బోల్టులు' అవీ సరిగ్గా ఉన్నాయా?".

"ఉన్నాయి. నేనే మొదట బోల్టు తీసి బయటకొచ్చాను."

మరో పదినిమిషాలు మాట్లాడాక పంపిస్తూ అంది "ఒకసారి శశిధర్‌ని పంపించండి."

ఆమె వెళ్ళిపోగానే హైమ 'రిపోర్ట్స్'కేసి మరోసారి చూసింది సాలోచనగా. అలా చూడటం అప్పటికే ఆరోసారి.

'ఓ ఆరోగ్యమయిన మనిషి టెంపరేచరు 98.5° (ఫారన్ హీట్) ఉండాలి. 106° వరకు పెరిగిందంటే ఆ పరిస్థితిలో మనిషి దాదాపు చచ్చిపోతాడు. కానీ హైమ టెంపరేచరు 108° ఉంది. అలాగే బి.పి. నార్మల్‌గా 120/80 ఉండాలి. 150/90 అంటే చాలా ఎక్కువ. ట్రీట్‌మెంట్ లేకుండా బ్రతికే అవకాశం తక్కువ. అలాంటిది హైమ బి.పి. 200/130 ఉంది. నాడి నిమిషానికి 80 సార్లు కొట్టుకోవాలి. 100 సార్లు కొట్టుకొట్టుకొంటే అబ్ నార్మల్ అలాంటిది హైమ నాడి నిమిషానికి 130 సార్లు కొట్టుకొంటోంది. గుండె సగటున నిమిషానికి 72 సార్లు కొట్టుకోవాలి. అలాంటిది 106 సార్లు కొట్టుకొంటోంది.

కింద డాక్టర్ రాసిన నోట్ కనిపిస్తోంది.

నోట్: ధర్మామీటరు, స్టెతస్కోపు, బి.పి ఎక్విప్‌మెంటు అన్నీ బాగానే పనిచేస్తున్నాయి. 'ఎవిరీథింగ్ ఎబ్‌నార్మల్!'.

అలా రాయటంలో ఆశ్చర్యమనిపించలేదు డాక్టర్ కేతాకి కానీ ఆశ్చర్యపరచిన విషయం ఒక్కటే.... పేషంట్ ఇంకా బ్రతికే ఉండటం!

తలుపు తట్టటం వినిపించటంతో తలపైకెత్తి చూసింది.

శశిధర్ తలుపు తెరుచుకొని లోపలికొచ్చి ఎదురుగా కూర్చుంటూ అడిగాడు. 'హైమకేమయింది ఆంటీ?'.

కళ్ళద్దాల్లోంచి విస్మయంగా చూసిందతన్ని "నీకే తెలియాలి".

"నాకెలా తెలుస్తుంది?" అంతే విస్మయంగా అడిగాడు.

"నీకేంతెలీదూ?"

"......" అయోమయంగా చూశాడు

"సరే, కాసేపట్లో ఆమెకు స్పృహ రావచ్చు. అప్పుడు తెలుస్తుంది."

"కాని స్పృహపోవటానికి కారణమేమిటి ?".

"హెవీబ్లీడింగ్"

"దానికి కారణం ?"

"వీక్‌నెస్ కావచ్చు, లేదా పీరియడ్స్ కావచ్చు.... లేదా...." అర్థోక్తిగా ఆగింది.

"హైమ చాలా హెల్తీగా ఉంది. వీక్‌నెస్ ప్రసక్తి లేదు. పీరియడ్స్ కాదని బామ్మ చెప్పింది."

"ఇంకో కారణం కావచ్చు".

"ఏమిటీ ?".

"హైమకి స్పృహ వచ్చాకగాని తెలియదు."

"మీరేదో దాస్తున్నారు. నాకు నిజం కావాలి"

"కొత్తగా దాయాల్సిందేమీ లేదు శశీ !.... అనునయంగా అతని భుజం తట్టింది."

"ఆపరేషన్ థియేటర్‌లో క్లినికల్‌గా మీకేం తెలియలేదా"


"వెల్ !.... ఆమెకు విపరీతమయిన రక్తస్రావం జరిగింది. పల్సురేటు, బి.పి., టెంపరేచరు చాలా 'ఎబ్‌నార్మల్'గా ఉన్నాయి. ఎంత అసాధారణంగా ఉన్నాయంటే.... అటువంటి పరిస్థితుల్లో మామూలుగా ఏమనిషీ బ్రతకటం అంటూ జరగదు. నీ భార్య ఇంకా బ్రతికే ఉన్నందుకు సంతోషించు. వీటన్నింటికీ కారణాలు మా మెడికల్ ప్రొఫెషన్‌లో లేవు. చికిత్స మొదలయ్యింది. కాబట్టి ఆమె కోలుకుంటుందని ఆశించుదాం.

చాలా ?...

"..... ...."

"శశీ ! నువ్వు తెలివైన వాడివి అయితే తెలివి ఒకటే సరిపోదు. సన్నీ ! మనిషికి ఆత్మ నిగ్రహంకూడా కావాలి." లేచి నిలబడుతూ అంది. నేను రౌండ్సుకెళుతున్నాను. ఆమెకు స్పృహ రాగానే నర్స్ నాకు కబురు చేస్తుంది. తెల్లకోటు అందుకొని బయటకు నడచిందామె.

అడుగులో అడుగు వేసుకుంటూ హైమ ఉన్న గదికేసి నడిచాడు శశిధర్.



డాక్టర్ కేతాతో శశిధర్‌కి చనువుతోపాటు అనిర్వచనీయమైన 'ఇంటిమెసీ' ఉండటానికి కారణం ఉంది. ఆమె వాళ్ళ ఫ్యామిలీ డాక్టరు'గా మొదట్నుండీ.... అంటే ఆమె ఇరవై మూడేళ్ళ క్రితం గర్భిణీలకు 'డెలివరీ' చేయటానికి స్వయంగా పేషంట్ల ఇళ్ళల్లోకెళ్ళటం దగ్గర్నుండీ తెలుసు. తన తల్లికి పురుడు పోసినప్పుడు... తనీలోకంలోకి ఆమె చేతులమీదుగానే వచ్చాడని తెలుసు. ఇద్దరు మనుషుల మధ్య 'ఇంటిమెసీ' పెరగటానికి కారణాలెన్నయినా ఉండవచ్చు. వాళ్ళిద్దరి మధ్యాల్దరి మధ్యా 'ఇంటిమెసీ'కి కారణం మాత్రం ఇదే. ఆమెకళ్ళముందు అతడు ఓ కొడుకులా పెరిగాడు. అతని కళ్ళముందు ఆమె ఓ తల్లిలా వృద్ధురాలవుతోంది.

* * *

డాక్టర్ కేతా ఒక్కో పేషంటునీ పరీక్షిస్తూ నర్సులకి సూచనలిస్తూ ముందుకు సాగుతోంది. కానీ ఆమె మెదడులో ఓ భాగం హైమగురించి, శశిధర్ గురించి ఆలోచనలు గజిబిజిగా తిరుగుతున్నాయి. "నొ డౌట్.... శశి నిగ్రహం కోల్పోయి "శోభనం" రైల్లోనే జరిపేశాడు. కానీ అలాంటిదేమీ లేదంటాడేం ఇలా జరిగినందుకు భయపడి అంటున్నాడేమో ! పక్కనే బామ్మ, అమ్మ ఉన్నారన్న ఇంగిత జ్ఞానమయినా లేకుండా ఉద్రేకంలో అలా చేసినందుకు సిగ్గు పడుతున్నాడేమో ! పోనీ, అది సహజ ప్రవృత్తి అనుకున్న శశిధర్ అలాంటి వాడనటానికి మనసొప్పుకోవటంలేదు. తనకు తెలిసిన శశి అలాంటివాడు కాకపోవచ్చు. కానీ.... ప్రపంచంలో నూటికి తొంభై మందికి రెండు వ్యక్తిత్వాలుంటాయి. ప్రపంచానికి చూపేందుకు ఒకటి. నిజం వేరొకటి. శశీ ఆ తొంభై మందిలో ఒకడు కాడని నమ్మకమేమిటి తనెంతమందికి ట్రీట్‌మెంట్ ఇవ్వట్లేదూ. గంభీరంగా, గౌరవంగా కనపడే ఎంతోమందిలో కనిపించే మొదటి బలహీనత 'సెక్స్' శశికూడా ఆ బలహీనతకు ఇంతలా దిగజారిపోతాడని తనెప్పుడూ ఊహించలేదు. జరిగిందేదో జరిగిపోయింది. కానీ.... సెటప్లో 'ఫస్ట్ ఎయిడ్' చేస్తున్నప్పుడు కనిపించిన దృశ్యం మర్చిపోలేకుండా ఉంది. కానీ.... అంత సుకుమారత్వం స్త్రీకి, అంతమొరటుతనం పురుషుడికి కూడా అసాధ్యమేమో !.... ఏమో !! గాడ్ నోస్ !!!

* * *

సాయంత్రం ఆరు గంటలు.

ఇంటెన్సివ్ కేర్ యూనిట్ నుండీ అందరినీ బయటికి పంపించి హైమని మరోసారి పరీక్షించింది డాక్టర్ కేతా పల్సురేటు, బి.పి. టెంపరేచరు తగ్గుముఖం పట్టాయి. బ్లీడింగ్ కూడా చాలా వరకు తగ్గింది. ఊహించిన దానికంటే త్వరగా హైమ కోలుకోవటం ఆమెకు తృప్తినిచ్చింది. కానీ.... హైమకింకా స్పృహరాలేదు. కనురెప్పలు వేలితో పైకి లేపి పెన్ టార్చ్ ఫోకస్ చేసింది కనుగుడ్లు నిర్జీవంగా ఉన్నాయి. కదలలేదు. ఫోకస్‌ని అటూ ఇటూ కదిపింది. అయినా కనుగుడ్లు కదల లేదు.

"షట్ !" అసహనంగా అంది "నర్స్ ! వెంటనే న్యూరోసర్జన్‌ని, ఫిజీషియన్‌ని పిలిపించు. క్విక్ !".

ఐదు నిమిషాల్లో ఇద్దరూ వచ్చారు. కొన్ని పరీక్షల తర్వాత బ్రెయిన్ స్కానింగ్ కోసం రికమెండ్ చేశారు.

ఏంచేయాలో నర్స్‌కి చెప్తోంది డాక్టర్ కేతా. శశిధర్ ఈ హడావుడినంతా అయిదాళ్ళ12 నామయధింగా చూస్తున్నాడు.

"ఏమైందాంటీ ?" బేలగా అడిగాడు.

"బ్రెయిన్ స్కానింగ్ రిపోర్ట్స్ వచ్చాక కానీ చెప్పలేను."

"ఎనీథింగ్ డేంజరస్ ?"

"అవును, 'అంది కోపంగా' నువ్వు చేసిన ఘనకార్యం అలాంటికదా మరి !"

"నేనేం చేశానాంటీ ?"

"అవన్నీ మాట్లాడే సమయం నాకు లేదు. నీ భార్య.... నీ యిష్టం...." ముందుపోతున్న ఇద్దరు డాక్టర్లని కలుసుకోవటానికి వడివడిగా నడిచిపోయింది.

అవాక్కయినిలబడ్డాడు శశిధర్.

అతనికి కొద్దిదూరంలో నిలబడ్డ బొమ్మ ఇదేం వినబడనట్టు కిటికీలో నుండి బయటికి చూస్తోంది.

స్ట్రెచర్ మీద హైమని 'స్కానింగ్ సెంటరు'కి తీసుకెళ్తుంటే వెంట నడిచాడు.

అతని మనసుని డాక్టర్ అన్న మాటలు కలిచివేస్తున్నాయి. '...నీ భార్య... నీ యిష్టం.... నువ్వు చేసిన ఘనకార్యం అలాంటిదికదా మరి!... నీ భార్య... నీ ఇష్టం..."

అరచేత్తో నుదురు తుడుచుకున్నాడు. నడుస్తూ ఆలోచిస్తున్నాడు... 'అలా అనటంలో డాక్టర్ కేతా ఉద్దేశ్యం ఏమై ఉంటుంది.???'

రాత్రి తొమ్మిది గంటలు.

హైమ బ్రెయిన్ స్కానింగ్ పూర్తయింది. సాధారణంగా 'రిపోర్ట్స్' తయారుచేసి పంపటానికి చాలా సమయం పడుతుంది. కానీ డాక్టర్ కేతా 'ఫాలో చేయటంవల్ల రెండు గంటల్లో 'ప్రోసెస్ పూర్తి చేసి న్యూరో సర్జన్‌కి రిపోర్టు అందించటానికి ఏర్పాటు జరిగింది.

నర్స్ గంటకోసారి హైమను పరీక్షించి టెంపరేచరు పల్స్ రీడింగ్ మొదలైనవి ఛార్ట్‌మీద రాయాల్సి ఉంది. కానీ, స్కానింగ్ సెంటర్లో ఉన్న మూడు గంటలూ నర్సు ఆపని చేయలేకపోయింది. తిరిగి రాగానే వెంటనే అవన్నీ నోట్ చేయడానికి పూనుకుంది.

థర్మామీటరు రీడింగ్ చూసి నిశ్చేష్టురాలయిపోయింది. కళ్ళు నులుముకొని మరోసారి చూసింది. పల్స్ రీడింగు కోసం ట్రై చేసింది. బి.పి., శ్వాస, హార్ట్ బీటింగ్.... ఒక్కొక్కటి చూస్తున్నకొద్దీ ఆమెలో కంగారు అధికమయింది.

"ఏమైంది ?" అయోమయంగా అడిగాడు శశిధర్.

అతన్ని పట్టించుకోకుండా ఫోన్ దగ్గరకి పరిగెత్తింది.

"కనెక్ట్ మి టు డాక్టర్ మిస్ కేతా.... ఎమర్జెన్సీ.".

అరనిమిషం తరువాత డాక్టర్ స్వరం వినిపించింది.

"మేడమ్ ! ఇంటెన్సివ్ కేర్‌లో ఉన్న పేషంట్ పరిస్థితి సీరియస్‌గా ఉంది.

"వాటీజ్ ది ప్రాబ్లమ్ ?".



చారుహాసన్ మాట

నువ్వుగనక ముప్ఫయికోట్లమంది ఈ దేశంలోని ప్రజల్ని సంతృప్తి పరచగలిగితే నువ్వు ప్రధాన మంత్రివి అవుతావ్. నువ్వుగనక ఈ దేశంలోని అయిదుకోట్లమంది ప్రజల్ని సంతృప్తి పరిస్తే నువ్వో "సూపర్‌స్టార్"వి అవుతావు. నువ్వు గనక పదిమంది జ్యూరీ సభ్యుల్ని గనకానంద పరిస్తే నువ్వు జాతీయ అవార్డు గెల్చుకుంటావు.

"ఎవిరీథింగ్ ఈజ్ అబ్‌నార్మల్".

" ఆఫ్‌కోర్స్ ఆ విషయం పొద్దున్నే గమనించాను కానీ వచ్చేటప్పటికి బాగా కంట్రోలయిందిగా..... మళ్ళీ టెంపరేచర్ పెరిగిందా ?".

"కాదు మేడమ్ ! టెంపరేచరు బాగా పడిపోయింది. ఎంత ఉంది ?.

"టెంపరేచరు 94' ఫారన్ హీట్. బి.పి. 90/40, పల్స్ రేట్ 30/40......, హార్ట్ బీటింగ్ 30 పర్ మినిట్....

"ఆర్ యు ఆల్‌రైట్ ?.."

"అంత తక్కువ రీడింగ్స్‌లో మనుషులు సజీవంగా ఉండరని తెలుసు మేడం.... బట్ ఇటీజ్ ఫాక్ట్".

"సరే వస్తున్నా ఎందుకయినా మంచిది. న్యూరో సర్జన్‌నీ ఫిజిషియన్‌నీ , డ్యూటీ డాక్టర్ని పిలిపించు. ఆక్సిజన్ ఏర్పాటు చేయి."

"మేడమ్ !"

"యస్"

"ఆవిడ శ్వాస సాధారణంగా ఉంది. ఎగశ్వాస లాంటివేంలేవు. ఆక్సిజన్ అవసరం లేదనుకుంటా."

"ఇటువంటి పరిస్థితిలో కూడానా?"

"హలో మేడమ్."

"నర్స్..." కూల్‌గా పిలిచింది.

"యస్ మేడమ్"

"నువ్వు సరిగ్గా చెప్పలేక పోతున్నావా లేక నేనే సరిగ్గా వినలేకపోతున్నానో తెలియటంలేదు

"నోనో మేడమ్, అలాంటిదేంకాదు.

"దెన్... మెడికల్ ప్రొఫెషన్ కోసం మనిషి శారీరక [illegible] ఉంటుంది. డోంట్ వర్రీ.... ఈ పేషంటు విషయం మొదట్నుంచీ అయోమయంగానే ఉంది [illegible]

ఫోన్ పెట్టేసి డ్రస్సింగ్ రూమ్‌లోకెళ్ళింది.

ఫోన్ పక్కనేఉన్న అలారం గడియారంలో సమయం తొమ్మిది.... ఏభైఏను చూపెడుతోంది.

హైమకి స్పృహ తప్పి అప్పటికి ఇరవై ఒక్క గంటలు దాటిపోయింది. 'రాజా' చెప్పినట్టు 'షికోహా'ని ప్రత్యక్షంగా భరించగలిగే విధంగా ఆమె భౌతిక శరీరంలో మార్పులు పూర్తికావటానికి ఇంకా 3గంటల వ్యవధి ఉంది.

డాక్టర్ కేతా నర్సింగ్ హోమ్‌కి వచ్చేసరికి న్యూరో సర్జన్ ఫిజిషియన్ హైమను పరీక్షిస్తున్నారు. డ్యూటీ డాక్టరు టెన్షన్‌తో చూస్తున్నాడు. ఆశ్చర్యపోతూ ఆలోచిస్తోంది కేతా.

నర్స్ చెప్పింది నిజం నిరంతరం శరీరంలో జరగాల్సిన విధులు ఏమాత్రం అవకతవకలయినా ఆరోగ్యం చెడిపోతుంది. మరణాలు కూడా సంభవిస్తాయి అలాంటిది హైమ శారీరక పరిస్థితి ఓ ప్రాణాన్ని నిలుపుకొనే మానవ భౌతిక ధర్మానికి విరుద్ధంగా ఉన్నా, ఆమె జీవించే ఉంది. హాయిగా నిద్రపోతున్నట్లు పడుకునుంది. కోమాలో ఉన్నా జీవించే ఉన్నందుకు సంతోషించాల్సిందే !

కానీ ఇదేలా సాధ్యం ఇప్పుడు మనిషి శారీరక శాస్త్రాన్ని తిరిగి రాయటానికెవరు దొరుకుతారు ?

ఆమెలో ఈ ఆలోచనలెంత సీరియస్‌గా కదులుతున్నాయో అంత సీరియస్‌గా నవ్వుకొంది. 'ప్రపంచంలో ఎన్ని వింతలు జరగటంలేదు అందులో ఇదొకటేమో ! ఏనీవే, చాలా అరుదైన నాకు.... ఎప్పుడూ జరగని సంఘటన. రేపే నగరంలోని ప్రముఖ డాక్టర్లనందర్నీ పిలిపించి హైమని చూపెట్టాలి వీలయితే 'ప్రెస్'ని కూడా పిలవాలి.

డాక్టర్లమధ్య చర్చలు, తర్జన భర్జనలు చాలాసేపు సాగాయి వాళ్ళక్కడున్న రెండు గంటలూ చాలాసార్లు హైమను పరీక్షించారు ఫలితాల్లో మార్పులేదు. 'బ్రెయిన్ స్కానింగ్' రిపోర్ట్స్‌ని సాధ్యమయినంత వేగంగా తెప్పించింది డాక్టర్ కేతా.

రిపోర్ట్స్ పరీక్షించి 'క్వయిట్ నార్మల్' అన్నాడు న్యూరోసర్జన్.

"ఇ.ఇ.జి., కూడా తీయించటం మంచిది" అని రికమెండ్ చేశాడు ఫిజీషియన్.

నర్సుకి, డ్యూటీ డాక్టరికి ఇన్‌స్ట్రక్షన్స్ ఇస్తోంది డాక్టర్ కేతా.

అప్పటివరకూ బయట కూర్చున్న శశిధర్‌ని పిలిచి చెప్పింది. "బ్రెయిన్ స్కానింగ్ రిపోర్ట్స్ ప్రకారం హైమ బ్రెయిన్ అంతా నార్మల్‌గా ఉంది. ఈమె శరీరం తీరు మాత్రం మెడికల్ ప్రొఫెషన్‌కి అంతుబట్టనివిధంగా ఉంది. ముందు ముందు ఎలా ఉంటుందో, ఎలాంటి పరిణామాలకి దారి తీస్తుందో ఇప్పుడప్పుడే చెప్పటం కష్టం. ఇంకా కొన్ని పరీక్షలకోసం 'లాబ్'కి పంపిస్తున్నాను. బహుశ రేపు పొద్దున పరీక్షలు మొదలవ్వచ్చు."

"హైమకి స్పృహ ఎప్పుడు వస్తుంది ?" దీనంగా అడిగింది బామ్మ.

"ఇదివరకైతే స్పృహ వస్తుందీ అన్న నమ్మకం నాలో ఉండేది. ఇప్పుడా నమ్మకం లేదు. పూర్తిగా 'కోమా'లో ఉంది హైమ. 'ట్రీట్‌మెంట్' మానవద్దు వేరే మందులు రాశాను. వాడండి."

"ప్రిస్క్రిప్షను' శశిధర్ చేతికందించింది. 'సారీ శశీ !.... నా సాధ్యమైనంత ప్రయత్నం చేస్తున్నాను తర్వాత భారం భగవంతునిది." జాలిగా చూస్తున్న డాక్టర్ చూపులని అర్థం చేసుకోవటానికి ప్రయత్నం చేస్తున్నాడు శశిధర్."

"ఎందుకు జరిగింది ఆంటీ ?"

"నాకు తెలీదు" అంటూ నర్సుని పిలిచి చెప్పింది. "ఏదైనా ఎమర్జెన్సీ ఉంటే నేరుగా నాకే ఫోన్ చేయి. ఏ సమయంలోనైనా సరే...... సంకోచించవద్దు"

అప్పటికే మిగతా డాక్టర్లు వెళ్ళిపోయారు.



"మీకా శ్రమ అవసరం లేదు ఆంటీ.... నేను హైమని మరో డాక్టరు దగ్గరకి తీసికెళ్తాను" నిశ్చయంగా అన్నాడు శశిధర్.

"ఎందుకూ ?" విస్మయంగా అడిగింది.

"నగరంలో చాలామంది డాక్టర్లున్నారు. చాలా నర్సింగ్ హోమ్‌లున్నాయి. అయినా ఇక్కడికే ఎందుకు తెచ్చానో తెల్సా ?" కోపంగా అన్నాడు. "ఇదో గొప్ప నర్సింగ్ హోమ్ అని కాదు. ఇక్కడ 'లేటెస్ట్ ఎక్విప్‌మెంట్స్' ఉన్నాయని కాదు. మీరున్నారని.... కేవలం మీరున్నారని....".

"ష !.... నెమ్మదిగా మాట్లాడు." అతని చేయి పట్టుకొని బయటికి తీసికెళ్ళింది. "ఇప్పుడేమయిందని ? నా ట్రీట్‌మెంట్‌లో ఏమైనా లోపం కనిపిస్తోందా ?"

"డబ్బు పారేస్తే ట్రీట్‌మెంట్ ఇచ్చే వాళ్ళు కోటి మంది దొరుకుతారు. ఇప్పుడు..... ఈ క్షణంలో హైమని నేను తీసికెళ్తున్నాను."

"ఆర్యూ మ్యాడ్ !..... ఈ పరిస్థితిలో ఆమెను డిశ్చార్జి చేయటానికి ఓ డాక్టరుగా నేను పర్మిట్ చేయను."

"హెల్ విత్ యువర్ పర్మిషన్" కోపంగా అన్నాడు "ఏదో బ్లీడింగ్ అయి స్పృహ తప్పిన నా భార్యని తెచ్చి ఇక్కడ చేరిస్తే ఏవేవో పరీక్షలు చేశారు ఏవేవో మందులు, ఇంజక్షన్లూ ఇచ్చారు. వాటి ఫలితంగా ఇప్పుడామె పూర్తిగా 'కోమా'లోకెళ్ళిపోయింది. ఇదేనా.... ఇదేనా మీరిచ్చే ట్రీట్‌మెంట్..... అమాయక జనాన్ని ఇలా దోచుకునే మీకంటే..... అడుక్కుతినే ముష్టివాడు నయం....."

"శశీ !....." ఆందోళనగా చూసింది. "నువ్వేనా ఇలా మాట్లాడుతున్నది.

"డాక్టర్ల అసమర్థత వల్ల భార్య చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతూంటే ఏ భర్తయినా ఇలాగే మాట్లాడుతాడు డాక్టర్ 'మిస్' కేతా !.... అయినా పెళ్ళి పెటాకులేని మీకు భార్యా భర్తల అనుబంధం గురించి చెప్పటం......"

"శశీ !....." అతని మాట పూర్తికాకుండానే ఆమె చేయి గాల్లో లేచింది. ఆమె నిగ్రహించుకోవటంలో అరక్షణం ఆలస్యమైనా విసురుగా అతని చెంపని తాకేది.

"ఆపారేం ?.... కొట్టండి."

క్షణంపాటు అతని కళ్ళల్లోకి చూసింది ఎత్తిన చేతిని దించుతూ కళ్ళు తుడుచుకుంది.

"శశీ !" రుద్ధకంఠంతో అంది." అతని భుజంమ్మీద ఆప్యాయంగా చేయి వేసింది. "నీ మనస్సులో ఏముందో చెప్పు సన్నీ. ఐ లవ్ యూ మై బోయ్..."

ఇద్దరి మధ్యా కాసేపు మౌనం.....

"శశీ !..... ఒకటడుగుతాను. నిజం చెప్తావా ?"

"మీతో ఏ అబద్ధమైనా చెప్పే అవసరం నాకేముంది ?"

"ట్రైన్‌లో మీరంతా పడుకున్నాక హైమని ఎప్పుడు చూశావ్ ?"

"పొద్దున్న బామ్మ హడావిడి చేస్తోంటే లేచి చూశాను."

"అలాకాదు. కొత్తగా పెళ్ళయ్యింది కదా ! మధ్యలో ఎప్పుడూ చూడాలనిపించలేదా ?"

"అనిపించింది." తలొంచుకొని చెప్పాడు. "రాత్రి దాదాపు పదకొండు గంటలకి మెలకువ వచ్చింది. అప్పుడు చూశాను. నిద్రపోతోంది."

"ఆ తర్వాత ఏం చేశావ్ ?"

"ఆమెవైపే చూస్తూ చాలా సేపు పడుకున్నాను. తర్వాత ఎప్పుడో నిద్ర ముంచుకు వచ్చింది. అంతే! మళ్ళీ ఉదయం లేచాను."

"చెప్పినదంతా నిజమేనా ?"

క్షణం తర్వాత తలెత్తకుండా అన్నాడు. " ఆంటీ! మీరు డాక్టరు కదూ ! ఓ స్త్రీ మానభంగం జరిగితే దాన్ని 'క్లినికల్'గా సర్టిఫై చేస్తారు. అవునా ?".

"అవును.... ఏం ?"

"అలాగే ఓ పురుషుడు గత ఇరవై నాలుగు గంటల్లో 'ఇంటర్ కోర్సు'లో పాల్గొన్నదీ లేనిదీ ధృవీకరించే పరీక్షలేమైనా ఉన్నా ?"

"యూ ఆర్ టాకింగ్ నాన్సెన్స్......"

"అవసరమయింది కాబట్టి అడగక తప్పలేదు. మీ మనసులో ఏముందో అర్థం చేసుకోలేనంత అమాయకుణ్ణి కాదు ఆంటీ. నేను చెప్పేది నిజం అని నిరూపించుకోవాలంటే.... ఆ పరీక్షలు తప్పవేమో !...."

"మాటలు బాగానే నేర్చావ్. మనం తీరిగ్గామాట్లాడుకోవచ్చు కానీ, ముందు ఆ మందులు తీసుకురా. హైమకి అత్యవసరం. "నవ్వుతూ అంది నీ మీద నాకు నమ్మకం ఉంది."

"హైమకేమయింది ?" అతని స్వరంలో మార్పులేదు.

"రేపు చెప్తా నువ్వు ముందు వెళ్ళి మందులు తీసుకురా."

క్షణం అసహనంగా కదిలి వెళ్ళిపోయాడు. అతన్నే చూస్తూ అనుకుంది డాక్టర్ కేతా 'ఏమని చెప్పాలి రేపు, శశీ! నీ భార్య అతి దారుణంగా 'రేప్' చేయబడిందని తను చెప్పగలదా? చెప్తే శశి భరించగలడా ?" "మళ్ళీ అనుకుంది. కారు వైపు నడుస్తూ "అసలు అంత ఘోరంగా 'రేప్' చేసే అవకాశం ఆ చిన్న 'కూపే'లో ఎలా సాధ్యం అదీ.... భర్త, బామ్మ, అత్తయ్య పక్కనే పడుకున్న స్త్రీని..... హైమ విషయంలో ప్రతిదీ మిష్టరీగానే వుంది."

రైల్వే స్టేషను దగ్గర రెండు మెడికల్ షాపులు రాత్రి, పగలు కూడా తెరిచే వుంటాయి. కారు తీసుకొని అటు వెళ్ళాడు శశిధర్.



టి.వీ. చిత్రాల వహీదా

చిత్ర సీమలో తనదంటూ ఒక ప్రత్యేకతను నిలుపుకొని విభిన్న పాత్రల్లోనూ విశిష్ట స్థానాన్ని సంపాదించుకున్న వహీదా రహమాన్ 'కథాసాగర్' టి.వి. చిత్రంలో గొప్ప పాత్రను పోషించింది. కాగా వహీదా రహమాన్ మళ్ళీ టి.వి. చిత్రాల వైపే మొగ్గు చూపుతున్నది.

వహీదా రహమాన్ ఇప్పుడు 'స్వయం' అనే టి.వి. చిత్రంలో అత్యంత ప్రధానమైన పాత్రను పోషిస్తున్నది. ఈ చిత్రంలో వహీదా రహమాన్‌తోపాటు ఇలా అరుణ్, సోనీ రాజధాన్ కూడా నటిస్తున్నారు.

— నాధ్

నర్స్ హైమకి కొత్త బ్లడ్ బోటిల్ అరేంజ్ చేసి సూదిని కుడిచేతి నరంలోకి గుచ్చింది. రక్తం సరిగ్గా ఎక్కేట్టు 'అడ్జస్ట్' చేసి బయటకెళ్తూ బామ్మతో అంది.

" 'ఇ.ఇ.జి.' లాబ్‌లో ఫోన్ లేదు. వెళ్ళి అక్కడ రిజిష్టర్‌లో హైమకి 'టెస్ట్' చేయాలని రాసి వస్తాను. అలా అయితే పెందరాలే పనవుతుంది."

"అలాగేనమ్మా" అంది బామ్మ.

ఉదయం నాలుగు గంటల నుండీ నిద్రాహారాలు సరిగ్గా లేని ఆ వృద్ధురాలు బాగా అలిసిపోయి వుంది. అలా తల వాల్చగానే నిద్ర పట్టేసింది.

డ్యూటీ డాక్టర్ మరో గదిలో ఉన్నారు.

సరిగ్గా అప్పుడు పక్క గడియారం పన్నెండు గంటలు కొట్టింది.

హైమకి స్పృహ పోయి దాదాపు ఇరవై నాలుగు గంటలైంది.

అంటే [illegible] చెప్పినట్లు 'షాక్'ని భరించేందుకు అనుగుణంగా ఆమె భౌతిక శరీరమిప్పుడు సిద్ధంగా [illegible]

చుట్టూ నిశ్శబ్దం.

నర్సులు రొటీన్ కార్యక్రమాల్లో ఉన్నారు.

నిద్ర పట్టని పేషంట్ల దగ్గులు, మూల్గులు అప్పుడప్పుడూ సన్నగా వినిపిస్తున్నాయి.

అప్పటిదాకా ప్రశాంతంగా ఉన్న ఆ గది వాతావరణంలో చిన్న కదలిక.


గాలిలో కలిసిపోయే నిశ్శబ్దపు పిలుపు

"హ..... య్...... య్..... మా !....."

ఉలిక్కిపడ్డట్టు హైమ కళ్ళు హఠాత్తుగా తెరుచుకున్నాయి. బాటిల్లో నుండి ఒక్కో చుక్క రక్తం ఆమె నరాల్లోకి ప్రవహిస్తోంది.

(ఇంకా ఉంది)

పెళ్ళికథ



ఇది గిరిజా నారాయణ్ కథ

శ్రీనివాస్ తన కూతురు పెళ్ళికి రమ్మని నన్ను పిలిచి నప్పుడే వారితో అన్నాను. "ఎందుకురా ఇంత ఆర్భాటం? ఎంచక్కా ఏ గుళ్ళోనో దండలు మార్చేస్తే అది పెళ్ళికాదా లేక రిజిష్టరు మారేజీ చేస్తే సరిపోదా?" అని ఆ మాటలు వాణ్ణి కించ పరచడానికి అన్నవి కాదు. కేవలం వాడి ఆర్ధిక పరిస్థితి దృష్టిలో ఉంచుకొని అన్నవి మాత్రమే. కానీ వారికి నా మాటలు అంత రుచించినట్టు కనబడలేదు. ముఖం అదోలా పెట్టాడు. ఇక వాడితో వాదనకు దిగి వాణ్ణి బాధ పెట్టడం ఇష్టంలేక వాడిచ్చిన శుభలేఖ అందుకొని వాణ్ణి పంపించేశాను.

శ్రీనివాస్ నాకు ఆప్త మిత్రుడు. నేను వాడు, జగన్నాథం చిన్నప్పట్నించీ కలిసి మెలిసిగా తిరిగాం, చదువుకొన్నాం, ఆడుకొన్నాం. శ్రీనివాస్ మధ్య తరగతి కుటుంబీకుడైన తన మొదటి కూతురు పెళ్ళి ఎంతో ఆడంబరంగా, సంబరంగా, శాస్త్రోక్తంగా జరుపుకోవాలని తహతహలాడడం సహజమే. నా స్నేహితుడు జగన్నాథాన్ని కలిసి పెళ్ళికి రమ్మని బలవంతం చేసి బయల్దేర తీశాను. ఇద్దరం రేపల్లె వెళ్ళి బస్సెక్కాం.

నిజానికి శాస్త్రోక్తం అంటూ ఈనాడు జరిపే పెళ్ళిళ్ళ విషయానికి వస్తే నా అభిప్రాయం కొంత ఎబ్బెట్టుగానే ఉంటుంది. కానీ అది వచ్చి నిజమంటే ఎవ్వరూ కాదనడానికి సాహసించరు.

అసలు పెళ్ళనేది ఓ కాంట్రాక్టు మాత్రమే. చట్టరీత్యా చెప్పుకుంటే పరస్పరం ఒడంబడిక, ఒప్పందం— మాత్రమే వివాహానికి పునాది. అలంబన అవుతాయి. అంతకు మించి తొలినాటికి ఆ నూతన దంపతుల మధ్య ఎక్కువ ఆశించటం అందులోనూ వధువుల్ని కిరోసిన్‌తో తగలబెట్టే ఈ రోజుల్లో ఆశించటం మరీ అతి అవుతుంది. అసలు ప్రేమ లేకుడా కాపురం చేసే భార్యా భర్తల్ని కూడా కోర్టులో ఎరుగుదును నేను. ఏది ఏమైనా వైవాహిక బంధం ఆర్థిక సూత్రాలకు లోబడే నూటి నూరు శాతం ఉంటుందని చెప్పడానికి ఈనాడు కోట్ల ఉదాహరణలు చెప్పవచ్చు. విషయమిది అని ఇదమిత్థంగా తెల్సినా మంత్ర తంత్రాలకు స్థానం కల్పించటం వివేకం అనిపించలేదు.

మంత్రతంత్రాల మాటకొస్తే అదో వ్యాపార మయిపోయింది. మంత్రాలు స్పష్టంగా ఉచ్చరించే బ్రాహ్మలు గడించి చాలా కాలమయింది. ఇటీవల నా స్నేహితుడొకడు ఓ భాషా శాస్త్రవేత్తతో వాళ్ళ పిల్లకి అక్షరాభ్యాసం చేయించాలని బ్రాహ్మణ్ణి వాళ్ళింటికి తీసికెళ్ళి కార్యక్రమం అంతా నిర్వర్తింపచాడు. తీరా ఆభాషా శాస్త్రవేత్త పిల్ల చేత అక్షరాభ్యాసం చేయించి వచ్చేప్పటికి ఆ బ్రాహ్మడు ఆయన్ని —"ఓం నమః శివాయః సిద్ధం నమః —" అని దిద్దించండి చెప్పారుట. "శివాయః ఏమిటి —శివాయ మాత్రమే అని బ్రాహ్మణ్ణి సరిచేయ బోయాడట. ఆ భాషా శాస్త్రవేత్త ఇక ఇద్దరూ వాగ్యుద్ధానికి దిగిపోయారు. యిలానే సంకల్పం చేయించేప్పుడు – సహకుంటుంబంగా అనే తప్పుడు ప్రయోగంతోనో, పెళ్ళిళ్ళప్పుడు —"కన్యాం తుభ్యమహం సంప్రవతే నమః –నమమ" అని ప్రమాణాలప్పుడా – "ధర్మేచ, అర్థేచ, మోక్షేచ, కామేచ" అని వెన్కా ముందు ఆలోచించకుండా చదివేస్తుంటారు. ఇలా జరిగే ఈ కాలంలో శాస్త్రోకంగా పెళ్ళేమిటి, నా ముఖం – అంతా వ్యాపారంగానే.

ఇలా నా ఆలోచనలు పెళ్ళి చుట్టూ పరిపరి విధాలుగా పోతుండగా బస్సు రేపల్లె చేరింది. పెళ్ళి సాయంత్రం ఆరుగంటలకనంగా మధ్యాహ్నం మూడింటికే రేపల్లె చేరాం. పెళ్ళి రైలు పేట లోడవర్తి వారి కల్యాణ మంటపంలో ఆ సరికే పెళ్ళి పందిరి కోటప్పకొండ తిరణాళ్ళలా ఉంది.

"ఒరి నాయనో ఇంతమందిని పిలిచాడేమిటి పెళ్ళికి?" అన్నాడు జగన్నాథం. ఆ జన ప్రవాహాన్ని చూసి విస్తు పోతూ.

"ఉష్ గట్టిగా అరవకు ఎవరైనా వింటే ఏమైనా అనుకుంటారు. ఎంత ఎక్కువమంది పెళ్ళికి వస్తే అంత గొప్ప. వీళ్ళంతా మన శ్రీనివాస్ కూతురు పెళ్ళికి ప్రత్యక్షసాక్షులు. రేపు

ఎటుపోయి ఎటొచ్చినా వీళ్ళంతా వాళ్ళమ్మాయి కాపురం నిలబెడతారా? అన్నాను నేను మెల్లగా.

వెనకాల ఎవరో అమ్మాయి నా మాటలు విన్నట్లుంది కిసుక్కున నవ్వింది. ఇద్దరం కుర్చీలోంచి వెనక్కి తిరిగి ఆ అమ్మాయిని చూశాము. ఎర్రగా బుర్రగా బాగానే ఉంది. కానీ, మమ్మల్నిద్దర్నీ వెర్రి వెంగళప్పల కింద జమకట్టేసినట్టుంది. "పరమానందయ్య శిష్యుల బాపతు." అనుకొని మేం వెనక్కి తిరిగి చూడగానే ఓ వెకిలి చూపు చూసి తుర్రుమంది.

అవతల బ్రాహ్మడు మంత్రాలు అప్పచెప్పేస్తున్నట్లుంది. బెల్లం, జీలకర్ర పెట్టేసినట్లున్నారు. మేళతాళాలు మిన్నంటాయి. ఆ కార్యక్రమం అయ్యాక కాసేపటికి వధూవరులు ఎదురెదురు పీటల మీదనుంచి ప్రక్క ప్రక్కకు వాలారు. తిన్నగా నేను కుర్చీలోంచి లేచి వెళ్ళి బ్రాహ్మడి ప్రక్కన చతికిల పడ్డాను. మా జగన్నాథం బ్రాహ్మడికి రెండోవైపు కూర్చున్నాడు. శ్రీనివాస్ దంపతులిద్దరూ వధూ వరులకు ఎదురెదురుగా కూర్చున్నారు. వాడు మా ఇద్దర్నీ చూసి కళ్ళలోనే సంతోషం వ్యక్త పరిచాడు.

ఇక బ్రాహ్మడు జనతా ఎక్స్‌ప్రెస్‌లా మంత్రాలు గడగడ వల్లిస్తున్నాడు ఆ మంత్రాల్లోపది సార్లు 'సంకల్పం' ఉంటే ఓసారి "సంకల్పం' చేయిస్తున్నాడు మధ్యలో సంకల్పం పూర్తి చేయకుండానే వేరే మంత్రమందుకున్నాడు. వాళ్ళ గోత్రాలూ వీళ్ళకీ వీళ్ళ గోత్రాలూ వాళ్ళకీ మార్చి మార్చి వదిలేస్తున్నాడు. అప్పుడప్పుడూ మంత్రాలు మనస్సులోనే చదువుకొని పైకి కంచు గిన్నెలో రాళ్ళేసి గలగలలాడించినట్లు చదువుతున్నాడు. ఆయన ఓష్టమే ఇష్టం. శ్రీనివాస్ దంపతులు, వధూవరులు నోళ్ళు వెళ్ళబెట్టుకొని దిక్కులు చూస్తున్నారు.

మధ్య మధ్య పెళ్ళికొడుకు మా వైపు చూసి మొఖం దించేసుకుంటున్నాడు. అతణ్ణి ఎక్కడో చూసిన గుర్తు కానీ సరిగ్గా జ్ఞప్తికి వచ్చి చావటంలేదు. ఏదోలే ఎక్కడో తారసపడి ఉంటాడనుకున్నాము. ఏ ఒక్కరికీ మంత్రాల పట్ల ధ్యాస ఉన్నట్లు కనిపించలేదు. ఇక జనం సంగతి చెప్పనక్కరలేదు. పెళ్ళి కొడుకు బదులు పెళ్ళి కూతురు బదులు. అంతలోనే లేపేస్తున్నాడు బ్రాహ్మడు.

ఇంతలో బ్రాహ్మడు గొణగొణ గణగణ ఆపి ఇక మంగళ సూత్రధారణ కార్యక్రమం. ఏవి వాయిద్యాలూ? అంటూ దూరంగా ఉన్న వాళ్ళ వైపు చెయ్యి ఊపాడు. శ్రీనివాస్ భార్య అమ్మాయి బిడెత్తింది. అబ్బాయి లేచి మూడు ముళ్ళు వేశాడు. మేళాలు దుందుభుల్లా మోగాయి. ఫోటోలు రీళ్ళయిపోతున్నాయి. వీడియో కెమేరాలు చక్కగా తిరుగుతున్నాయి. జనం పాటికి జనం అక్కడక్కడ గుంపులు గుంపులుగా చేరి వాళ్ళ కబుర్లలో వాళ్ళు పడ్డారు ఓ వైపు కుర్చీలు తీసేసి పొద్దు పోతుందేమోనని భోజనాలకు పట్టాలు పరుస్తూ విస్తళ్ళు వేసే కార్యక్రమానికి ఉద్యుక్తులవుతున్నారు. మరికొంతమంది.

మావాడు నన్ను తన ప్రక్కనే కూర్చోమన్నాడు. కానీ నాకప్పటికింకా ఆకలిగా లేదు. నువ్వు కూర్చో నేను ప్రక్క వరుసలో కూర్చుంటాలే. ఈలోగా కాస్త పనులేమన్నా వుంటే చూస్తాను" అన్నాడు.

నే వడ్డనలో నెయ్యి అందుకొన్నాను వడ్డన చురుగ్గా సాగుతోంది. అందరూ చకచకా భోజనం చేసి పొట్టకు పట్టి లేస్తున్నారు. మా వాడు ఇంకా కూరలోనే ఉన్నట్టు గమనించి వాడి దగ్గరకు వెళ్ళాను.

అప్పుడు తెలిసింది. వాడు భోజనం ప్రియత్వం వల్ల ఒక్కోటి నింపాదిగా తినటంలో కొన్ని ఐటమ్స్ మిస్సయ్యాయని వాడిలాగా లెక్కకు ఓ పాతిక మంది దాకా తేలారు. వాళ్ళకు మారు వడ్డన వేయమని అడగడానికి పోయిన నేను వడ్డన ఛీఫ్ చెప్పిన సమాధానం విని నివ్వెరపోయాను.

"జనం విరగబడి వచ్చారు. కార్డుకు నల్గురు చొప్పున వస్తే వంటకాలు మారు వడ్డనకెలా సరిపోతాయి చెప్పండి. ముఖ్యమైన వాళ్ళు మగ పెళ్ళివారు కదా! వాళ్ళకు మారు

'జ్యోతి' వెలుగులో మీరు

మీ నిత్య జీవితంలో ఎదురయ్యే సమస్యలకు మీ 'జ్యోతి' జ్యోతిష శాస్త్ర పరంగా సమాధానాలిస్తుంది.

మీ జన్మతేదీ, నెల, సంవత్సరం, సమయం, జన్మస్థలం వివరాలతో మీ సమస్యలను మాకు కార్డు మీద రాయండి. జవాబుతో ప్రచురిస్తాం.

మా చిరునామా : 'జ్యోతి' వెలుగులో మీరు శీర్షికకు
ఎడిటర్, జ్యోతి మాసపత్రిక చిక్కడపల్లి, హైదరాబాద్ - 20

వడ్డన చేస్తాం. మనవైడతను.

జనంలోకి నెయ్యి వడ్డనకు మళ్ళీ ఉపక్రమించాలని ఎవరైనా లడ్డు అడిగితే ఒకడు రేయ్ ఇక్కడ లడ్డొట్రా! అని వెనక్కి తిరిగి అరుస్తాడు. వాడివెనక వాడు అదే మాట పెద్దగా మళ్ళీ అరుస్తాడు. కానీ ఎంతసేపైనా లడ్డులు రావు. ఈ తంతు గమనించి నాలో నేనే నవ్వుకున్నాను. మావాడు నా వైపు తేరి పార చూసి కడుపునోసారి ప్రేమగా నిమురుకొని పెరుగన్నం కూడా తినకుండా అందరితో లేచి వెళ్ళి చెయి కడుక్కున్నాడు అప్పుడు తెల్సింది వాడి భోజన ప్రియత్వం ఎంతటి ప్రమాదం తెచ్చిపెట్టిందో వాడికని.

ఇక రెండోవ్యక్తి మూడో పంక్తి వచ్చేప్పటికి అన్నం కూడా మారు వడ్డనుకు మిగల్లేదు. అన్నం బదులు పులిహోర వడ్డించేసారు. మారు అన్నం అడిగినా "ఇక్కడ అన్నంట" అని కేకేసి ముందుకు వెళ్ళిపోయాడా వ్యక్తి మళ్ళీ తతంగం మామూలే. కానీ అన్నాన్ని ఎవ్వరూ తీసుకురారు బహుశ నేను తక్కువగా పెళ్ళికెళ్లటం వలన కాబోలు నాకు ఇదంతా ఎంతగా తమాషాగా ఉంది.

భోజనాలు అయేప్పటికి రాత్రివదమింది. అసరికే ఎక్కడ సర్దుకొనే వాళ్ళు అక్కడ సర్దుకొన్నారు. ఓ /గంటలో తడవర్తివారి కళ్యాణమండపం రైల్వే విశ్రాంతి గదిలా తయారమింది. మా జగన్నాధం కోసం చూషాను అటుమిటూ వాడు ఎక్కడో ఒరిగినట్లు న్నాడు. దూరంగా పెళ్ళికొడుకు తాలుకు వాళ్ళు ఏవో కబుర్లు చెప్పుకుంటున్నారు. వాళ్ళ కబుర్లను బట్టి వాళ్ళకు ముటిన పెళ్ళి కానుకలు, బట్టలు నాసిరకమైనవని అఘోరిస్తున్నట్లు బోధపడింది నాకు. ఎప్పుడు నిద్రలోకి ఒరిగానో తెలీదు కానీ హఠాత్తుగా ఏవో కేకలు వినపడేప్పటికి ఉలికిపాటుతో లేచి గడియారం వంక చూశాను. సమయం మూడు గంటలవుతున్నది. మొగ పెళ్ళివారు. ఆడ పెళ్ళివారు. కోట్లో కుక్కల్లా అరుచుకొంటున్నారు. ఎందుకన్నది నాకు బోధపడలేదు.

చివరకు ఆ గుంపులో శ్రీనివాసెక్కడున్నాడో వెతికి పట్టుకొని పక్కకులాగి "ఏమిటి విషయం?" అని అడిగాను.

"ఏముందీ? తెల్లవారు జామున ప్యాసింజరుకు వెళ్తామంటే టిఫిన్ చేయించాలని వంట వాళు ముందు చెప్పలేదు. గనుక ససేమిరా చేసన్నారు. వంట రాత్రి నిద్రలేక బడలిక మీద ఆడవాళ్ళు టిఫిన్ చేసినట్లున్నారు. అది కొస్త అయోమంగా తయారైంది. దాంతో మర్యాదలు సరిగ్గా జరగలేని తిట్టి పోస్తున్నారు. అన్నాడు శ్రీనివాస్.

"మరి మధ్యలో 'సూటర్', 'లూనా' అంటారు అదేమిటి?" అని అడిగాను.

"అదా అలకపాన్పు కోరికట. తర్వాత ఇస్తామంటే ఇప్పుడే డబ్బు ఇవ్వాలి అని పట్టుబట్టారు. ఉన్నఫళంగా అంత డబ్బు ఎక్కణ్ణుంచి తీసుకురాను?" వాపోయాడు శ్రీనివాస్ బిక్కమొహం వేసి.

ఇంతలో శ్రీనివాస్ పెళ్ళాం వచ్చి అతణ్ణి లోపలికి పిలిచింది. వాళ్ళిద్దరూ ఏమి మాట్లాడుకున్నారో తెలీదు గాని అప్పటికి ఆ గందరగోళం ముగిసి వాళ్ళు ప్రయాణమయ్యారు గునుస్తూ. తర్వాత మా జగన్నాధం కూడా కూపీ లాగితే తెల్సింది – శ్రీనివాస్ మరదలు తన మెళ్ళో బంగారం గొలుసు తీసి అవసరానికి ఏదో సర్దుబాటు చేసుకోమని చెప్పటంతో ఆ గొలుసునిచ్చి మనవాడు "ల్యూనా" కింద జమకట్టుకోమని సర్ది పుచ్చాడట.

తెల్లవారి కాఫీ, టిఫిను అయ్యాక మేం శ్రీనివాసుని కలిసి మా తిరుగు ప్రయాణం కబురు చెప్పాం. వీడి ముఖంలో కళా కాంతి లేదు. పెళ్ళి పందిరి బోసి పోయినట్లుంది. దిగాలుగా తలూపాడు వెళ్ళిరండన్నట్లు. అక్కణ్ణుంచి బ్యటపడి బస్సెక్కాం. నేను కిటికీ ప్రక్క కూర్చొని బయట దొర్లిపోతున్న పచ్చటి పొలాల్ని చూస్తున్నాను.

హఠాత్తుగా మా జగన్నాధం "ఇవాళ ఆ పెళ్ళికొడుకు మనల్ని చూసి ముఖం చాటు చేసినట్లుందికదూ గమనించావా? వాడు మన రాజమండ్రిలో నన్నయగారి వీధిలో ఉష అనే అమ్మాయిని తెచ్చి కొంతకాలం కాచిన సత్యంలా లేడూ. ఆ అమ్మాయి తర్వాత ఉరేసుకు చచ్చిపోయింది. గుర్తు వచ్చిందా?" అని అన్నాడు నాతో.

నెత్తిన పిడుగు పడ్డట్టయింది. ఒళ్ళు జలదరించింది. వెన్నెముకలోంచి జ్వరం సన్నగా పైకి ప్రాకుతున్నట్లనిపించింది. వెంటనే బస్సు దిగి వెళ్ళి మా శ్రీనివాస్‌కు జరిగిన అన్యాయం గురించి చెబ్దామనిపించింది. ఇంకా ఈ విషయం చెప్పి వాణ్ణి బాధించటం ఎందుకు? దోపిడీ దొంగల్లా రాగలసిన లాంఛనాలూ, బట్టలు, వస్తువులు, ఆభరణాలూ అన్నీ మూట కట్టుకొని మరీ వెళ్ళిపోయారు వాళ్ళు ఇక అమ్మాయి అదృష్టానికి వదిలేయక తప్పదు. భావి జీవితాన్ని అని ఊరుకున్నాను.

మొత్తం మీద నా కెందుకో పెళ్ళితో ఉన్న మనశ్శాంతి పోయింది. తాపీ ధర్మారావుగారు రాసిన 'పెళ్ళి పుట్టు పూర్వోత్తరాలు' చదివితే ఎవ్వరూ ఈనాటి పెళ్ళిళ్ళు సక్రమమని ఆమోదించరు. మార్పు రావాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటారు. కానీ ఆచరణ కొచ్చేసరికి ఎవరికి వారు తమతో ఓ కొత్త సంప్రదాయాన్ని ప్రారంభించటాన్ని ఇష్టపడరు. మరి మార్పు రావాలంటే ఎక్కడ్నుంచీ వస్తుంది?

నిజానికి ఇద్దర్ని కలపడానికి ఇంతమంది. 'అహం' సంతృప్తి – 'పెళ్ళి' అనే తంతుతో కలిగించాలని నియమం సృష్టించిన మహానుభావుడెవరో కాని, అతనికి నా శతకోటి వందనాలు.

ఈ 'శాస్త్రోక్తం' అనే పెళ్ళిళ్ళ పేరిట వేల ఖర్చు తగ్గి ఆడపిల్లల తల్లిదండ్రులు అప్పులపాలు కాకుండ ఎలా రోజులెప్పుడొస్తాయి? ఇది ఈ ఇరవై ఒకటో శతాబ్దంలో సాధ్యమయ్యేదేనా?

ఇవన్నీ యధావిధంగా జరపాలన్నా మా శ్రీనివాస్ పట్టుదల తన తాహతుకు మించిన పనేమీ కాదా? ఈ సత్యం వాడు ఇప్పుడు గుర్తుపడితే మాత్రం జరిగే ప్రయోజనమేముంది?

ఈ ప్రశ్నలు – చివరి క్షణంలో మేము బయల్దేరి వస్తున్నపుడు శ్రీనివాస్ చూసిన దయనీయమైన చూపుల్లో — నన్ను ఎప్పటికీ వెంటాడుతూనే ఉంటాయి. ఈ అనుభవం నాకు కలిగించిన శ్రీనివాస్‌కు, అతని కూతురుకు మాత్రం ఇక ముందైనా శుభం జరగాలని ఓ శ్రేయోభిలాషిగా నేను కోరుకొంటూనే ఉంటాను.

తనకేమీ పట్టనట్టు ముందుకు సాగిపోయే బస్సులో ఆర్ద్రమయిన నా కళ్ళను జేబు రుమాలుతో తుడుచుకొని, కిటికీ వారగా వాలిపోయాను – మానసికంగా అలసిపోయి.

దహిస్తావు జ్వలిస్తావు వెంటాడిస్తావు

మెలమెల్లగా పరుచుకుంటున్న చిరు చీకట్ల పల్చని వెన్నెలపై
నల్లటి నెత్తుటి మరకలా నువ్వు –
మౌన దుఃఖంలో పొగ చూరిపోయిన నీ కళ్ళలో
మసక మసగ్గా కదలాడే నీటి తెరలు
నిరంతరం కురుస్తున్న వానలో
ఎప్పుడూ ఆరని చివికి పోయిన గుడ్డ పీలికలా నువ్వు
ఆరిపోయిన దీపం చుట్టూ పేరుకు పోయిన మసిలా నువ్వు
చల్లారిపోయిన రోటీన్ కాంక్షల్లో
వీధి వీధంతా సుగి నిద్ర లోగిళ్ళలో జోగుతున్నపుడు నీ వొక్కదానివే
గాలికి చెల్లాచెదురయిన గూడు ముందు
నీళ్ళు నడుస్తున్న వంటరి పక్షిలా గుమ్మం ముందు నిలబడతావు
ఆకలికి సొమ్మసిల్లి భుజం మీద వాడిపోయిన పాప
అప్పుడప్పుడూ కదిలితే జో కొట్ట డానికి కూడా సత్తువలేక
సొక్షదీసిన కుక్క అరుపుల నిర్మానుష్య చీకటి వీధి చివర్ల దాకా
దృష్టి సారిస్తావు ఏ రాత్రో తూలుతూ అధికారం కుక్కుతూ
సిద్ధంగా ఉన్న ఆహారం కోసం ధీమాగా వచ్చే క్రూర జంతువులాంటి
వాడికోసం నీవు ఎదురు చూస్తావు— తల్లీ!

ఎన్ని ఆశల ఆకాశాల్ని నీ కనుపాపల్లో వెలిగించుకున్నావో
ఎన్ని వైవాహిక జీవన స్వప్నాలని నీ తొలి యవ్వన పూల కొమ్మలపై
పూయించుకున్నావో నరక ప్రాయమైన బాల్యావశేషాల్నుంచి
బండ చాకిరీల్తో ఊపిరి సలపని ఇరుకు సందుల మధ్య తరగతి
కూపాల్నుంచి
పచ్చ చిగుళ్ళలాంటి నాజూకు చేతి వేళ్ళతో
ఎంత ఆశగా రేపటి తలుపు తట్టావో? తల్లీ!
నీ లేలేత కోరికలని చిదిమేసి వాడు నిన్ను ఛిన్నా భిన్నం చేసాడమ్మా!!
నీ వికసన జీవిత కుసుమాన్ని నలిపేసి
నీ అందమైన నిర్మల నేత్రాల చుట్టూ విషాద చారికలు పులిమి

దహిస్తావు జ్వలిస్తావు వెంటాడిస్తావు

దహిస్తావు జ్వలిస్తావు వెంటాడిస్తావు

నీ బతుకుని మానని గాయం చేసి....
వేలుపోసి వాడి అసమర్థతను కొనుక్కున్న నేరానికి
వాడి అహంకారాన్ని నీ మెళ్ళో తాడుగా వేళ్ళాడదీసి
వాడు నిన్ను నాశనం చేశాడమ్మా! ఒకప్పుడు మంచి ఒడ్డూ పొడుగూ వుండి నీవు
అందరినీ ఆకర్షించే దానివేమో లే ఎండలో తళతళ మెరిసే నవ్వులతో
మిలమిల్లాడే కళ్ళ సగ్గులతో
నీవు ఒకప్పుడు నీ మాటల గలగల్తో మురిపించే దానివేమో ?
భగ్గుమనే సారా కంపుల్తో నీ పెదవులు చిట్లిపోయి
ఉమ్మేయబడ్డ బూతుల మురికాల్వల్లో నీ సిగ్గు లుంగలు చుట్టుకుపోయి

వైతాళికులు

బుసలు కొట్టే పశుకామపు కిట్టల తొక్కిసలాటలోని శరీరం నజ్జునజ్జయి
స్పర్శ కోల్పోయి
ఇప్పుడో పగిలిపోయిన కుండలా తుప్పుపట్టి తూట్లు పడ్డ పాత రేకు డబ్బాలా
చాకిరీ చెదలు తినేసిన ఎండిన ముసలి కట్టెలా నువ్వు....
వాడు నిన్ను కట్టు బానిసను చేశాడమ్మా
నీ రక్త మాంసాలని పిండేసి
వాడి రూపాన్ని నీలో గర్వంగా పెంచుకొంటాడు.
నిన్నొక బొమ్మను చేసి
ఇంట్లో పడుండే నిత్యావసర కారుచౌక వస్తువుని చేసి
నిన్నో పిల్లలు కనే యంత్రాన్ని చేసి
వాడు నిన్ను నిర్దాక్షిణ్యంగా ఆర్పివేశాడమ్మా
ఎంత మోసపోయావు తల్లీ

దహిస్తావు జ్వలిస్తావు వెంటాడిస్తావు

దహిస్తావు జ్వలిస్తావు వెంటాడిస్తావు

భ్రమల మధ్య
సంప్రదాయ బానిసత్వపు సంబంధాల మధ్య
నిర్లక్ష్యాల ఈసడింపుల అసహ్యాల ఎత్తిపొడుపుల మధ్య
తోడు లేక
రాత్రిళ్ళు పీడకలలై
పగళ్ళు మధ్య శిలలై
ఎంత శిధిలమైపోయావమ్మా
తల్లీ
నీవు నన్ను నిరంతరం వెంటాడుతావు.
నీళ్ళు పడుతూ
పిల్లల ఘుడ్డి కడుగుతూ
వాడు నిర్లక్ష్యంగా విడిచేసిన అండర్వేర్లు వుతుకుతూ
ఎప్పుడు చూసినా
నువ్వు నన్ను దహిస్తావు తల్లీ
కోపాన్ని కడుపులోనే మండించుకున్నప్పుడు
పూడుకుపోయిన గొంతుకై
నిన్ను చూస్తున్న దృశ్యం కంట్లో నాళాలు తెగిపోయి
ఉబికి వస్తున్న ఎర్ర జీరవై
నిరంతరం నాలో జ్వలిస్తావు.
నా నిస్సహాయతను
నిన్ను అక్షరంగా తప్ప ఆవిష్కరించలేని
నా అశక్తతనూ
వాడిని చూసి మౌనంగానే బిగుసుకునే చేతులను
ప్రశ్నిస్తూ
కుదుపుతూ
నీవు నన్ను నీడలా వెంబడిస్తావమ్మా !

— నారాయణస్వామి

దహిస్తావు జ్వలిస్తావు వెంటాడిస్తావు

పిచ్చుక



ఇది బుద్ధరాజు సన్యాసిరాజు కథ

ఎక్కడో సంపాదించిన మిలట్రీ రగ్గుని తలమీదుగా నిండా కప్పుకొని, ముంజూరుకో అడుగు దూరంలో మునగదీసుక్కూచుని ఆలోచిస్తున్నాడు వరహాలు

బయట వర్షం ఇంకా పడుతూనే వుంది......
ఆగి ఆగి కొడుతోంది జల్లు......
'ముసురు..... దీనమ్మా... వారం రోజుల్దాకా వదల్లట. మొన్న బస్టాండులో ఎవరో అంటుంటే విన్నాడు. అది గుర్తుకు రాగానే ఒక్కసారి ఒళ్ళు ఝల్లుమంది. అంతలోనే నిస్సత్తువా క్రమించుకుంది వరహాల్ని. 'మరో నాల్రోజులులిలాగే ఉంటే ఇంట్లో గడిచేదేలా ?' ఇదే ఆలోచన ఆయింటి వెన్నులో గూడు కట్టుకున్న పిచ్చుకకూ వచ్చి– 'కిచకిచ' మంది అంతలో మాలచ్చిమి టీ తెచ్చి, వరహాలు ముందుంచి వెళ్ళిపోయింది.

పిచ్చుక గూటి బయటికొచ్చి కిచకిచమంది. అయిదు వేళ్ళకూ అందినన్ని నూకలు తీసి దానికోసం చల్లి, గంజి గాయటానికి నీళ్ళు పెట్టింది మాలచ్చిమి.

* * *

టీతాగి అక్కడే తలుపుకు చేరబడి కూర్చున్నాడు వరహాలు. 'మరోనాల్రోజులిలాగే ఉంటే ఇల్లు గడిచేదెలా ?' పిచ్చుక గూడు వదలి "కిచకిచ'మంటూ చూరుచుట్టూ తిరుగుతోంది.... వరహాలు చుట్టూ ఆలోచనలు.

పెళ్ళిరోజు నెలలోజులు కూడా లేదు.. మాలచ్చిమికొక కోకా, నాకో బనీను లుంగీ కొనుక్కోవాల...." ఆలోచిసూ15 కూచున్న వరహాలు అక్కడనుంచీ కదలడంలేదు....

ఈసారి పిచుక కిచకిచలెక్కువయ్యాయి. ఆలోచనలకీ అంతరాయం కలుగుతుంటే వరహాలుకి చిరాకొస్తోంది.....

"ఇల్లు కారతంది..... గడ్డితెచ్చి కన్నాలు కప్పాల..."

వరహాలెంతకీ లేవకపోవటంతో నిగ్రహం కోల్పోయిన పిచుక భయంతోనే కిచకిచమని విరామం లేకుండా అరుస్తూ వాడికి బారెడు దూరంలో వాలింది, నూకలేరుకోవటానికి. చిర్గ్గా ఉన్న వరహాలు చేత్తో అదిలించాడు. పిచుక అరుస్తూ అక్కడే తిరుగుతోంది.....

మళ్ళీ తరిమాడు....

మళ్ళీ వచ్చింది....

మళ్ళీ తరిమాడు....

మళ్ళీ వచ్చింది.....

వరహాలుకి చిరాకు, కోపం తారస్థాయికి చేరాయి. చూరునున్న వెదురు కర్ర విరచి పిచ్చుక వెనుక పడ్డాడు...

పిచ్చుక అరుస్తూ ఇంటోనే తిరుగుతోంది

కానీ బయటికెళ్ళలేదు.... దాంతో కోపంతో ఊగిపోతూ నులకమంచం వాల్చి, దాని మీదికెక్కి వెదురుతో పిచ్చుక గూడు లాగెయ్యటం మొదలుపెట్టాడు...

రక్షించమన్నట్లు ఆక్రోశిస్తూ మాలచ్చిమి చుట్టూ తిరిగి బయటికెగిరింది పిచ్చుక.

మాలచ్చిమికి మనసంతా బరువెక్కింది. పొయిదగ్గర్నుంచి లేచి ఇంట్లో కెళ్ళింది..... పిచ్చుక ఇంకో పిచ్చుక తోడుగా లోపలికొచ్చింది.... వరహాలు శ్రమపడి మొత్తం గూడు కెలికేశాడు... 'టప్'మని క్రింద పడిపోయింది గూడు. గుండెలో కలుక్కుమంది మాలచ్చిమికి. రెండు పిచ్చుకలూ వెన్నులో నిల్చున్నాయి నిస్సహాయంగా. మాలచ్చిమికి కళ్ళలో నీళ్ళు తిరిగాయి. "ఏంది మావా ఈపని? నోరులేని జీవి నిన్నేం చేసిందని ఇంతపని చేసినావూ? అలిమినీ బలిమి కొడితే, బలిమిని బ్రహ్మదేవుడు కొడతాడంట.... దాని ఉసురు మననకి తగుల్తా ది....." అంది.

"అవునే నీకంతే.... నువ్వు శాస్త్రాలు చెప్తావు. ఇది నా కొంప గుల్ల చేస్తుంది.... తిన్నఇంటి వాసాలు లెక్క బెడతంది.... ఇల్లంతా కన్నాలు బెడతంది..... మనశ్శాంతి లేకుండా చేస్తంది. ఇంకేం జెయ్యాల? నాకు శాస్త్రాలు జెప్పొచ్చావుగానీ, నువ్వెళ్ళి ని పన్జూసుకో. అని వెదు కర్రతో గూడును చుట్టి బయట పారేసి వచ్చి ముసుగేసి కూచున్నాడు మళ్లీ ముంజూరు దగ్గర.

కోపంవస్తే వరహాలు నిజంగా మూర్ఖుడే. మాలచ్చిమి కాదుకదా భగవంతుడు చెప్పినా వినడు. తన గుండెను తీసి బయట పారేసినట్లు మూగగా రోదిస్తోంది పిచుక....

గత్యంతరం లేక మిత్రుని అనుసరిస్తోన్న పిచుక ముంజూరు దగ్గర మునగదీసి కూర్చున్న వరహాల్ని చూసి –

"వీడింట్లో గూడు కట్టుకున్న నన్ను తరిమే బదులు తన గుండెలో గూడు కట్టుకున్న మూర్ఖత్వాన్ని తరిమిఉంటే బాగుండేది కదా...." అనుకొని బయటి వెళ్ళబోతూ ఏదో గుర్తొచ్చి మళ్ళీ వెనక్కి, పొయ్యిదగ్గరికొచ్చి, మాలచ్చిమి పక్కనే వాలి చిన్న గొంతుతో 'కిచకిచ'మంది.

పిచుకను చేతిలోకి తీసుకుని నిమిరింది మాలచ్చిమి.

* * *

ముసురు తెరిపిచ్చి మూడురోజులైంది. బస్టాండులో వరహాలు వళ్ళు తెలియకుండా కష్టపడుతున్నాడు...

"మాలచ్చిమికి పెళ్ళిరోజుకో కోకా, తనకో లుంగీ బనీను, ఇల్లు బాగు చెయ్యటం...." ఓవే తన బాధ్యతలు. పైన ఎండ మండిపోతోంది... కింద కాళ్ళు మంటలెత్తుతున్నాయి. ఎత్తే మూటలు ఎత్తి బస్సుల్లో వేస్తున్నాడు... దించాల్సిన మూటలు బస్సుల్లోంచి దించుతున్నాడు. మూటతో నిచ్చెన దిగుతుండగా వినిపించింది వరహాలుకి.

"ఓయ్... సర్దారు... తొరగా దిగు...." అని కంచెన శాలీ —, కాకీ బట్టల్లోనూ బ్రేకుల్లేకపోవడానికవకాశం ఉండే బ్రిటీషు కంపెనీ సైకిలుతోనూ పోలీసు కారు, పోస్టుమేన్.

ఎవరినో అనుకొని అటూ ఇటూ చూశాడు వరహాలు.

"సాల్లే.... బోడి వెక్కింగూ నువ్వూనూ... డీనమ్మా..... పొద్దుట్నుంచీ సత్తన్నాను. ఈ మునిసిపాలిటీ సుబలేకలు పంచలేక... దిగు... దిగూ....." అన్నాడు. దిగి మూటలు ప్రక్కన బెట్టి వచ్చాడు వరహాలు.

"సర్దారూ అంటే ఎవర్నో అనుకున్నానండీ...." అన్నాడు సంజాయిషీగా.

"ఎవర్నో ఎందుకంటాను, మునిసిపాలిటీ జాగాలో భవంతి కట్టినోడివి, నువ్వు గాకపోతే పపంచకంలో ఎవుడో ఎందుకవుతాడయ్యా... సర్లే.... నాకెందుగ్గానీ ఇక్కడ వేలిముద్రెయ్యి" అన్నాడు. ఐదోక్లాసు చదినవాడికి మూడో

పగ

అంతిమ క్షణాల్లో ఓ భర్త తన భార్యతో "నీ నేను చనిపోయాక మన ఎదురింటి కుమార్‌ని పెళ్ళి చేసుకొమ్మని" భార్యను కోరాడు

భార్య ఆశ్చర్యపోయి "మీరేమంటున్నారో తెలుసా? కుమార్ మీ అగర్భ శత్రువు కదా" అంది.

అవును జీవితాంతం అతని పై పగ తీర్చు కోవాలని ప్రయత్నించి విఫలమయ్యాను. కనీసం చచ్చయినా సాధించాలని" అన్నాడు.

— ఎమ్

క్లాసువాడు లోకువ. మూడో క్లాసు వాడికి మూటలెత్తేవాడు లోకువ! నిజానికి పోస్టుమెన్‌కి వరహాలుకి చివరి రెండు వర్ణాలకంటే పెద్ద తేడా లేదు.

అయినా వరహాలు పోస్టుమేన్‌కి లోకువగా కనబడ్డాడు వాడి కాళ్ళదగ్గరకొచ్చి లెటరు డెలివరి చెయ్యాల్సొచ్చిందని ఫ్రిస్టేజీ ఫీలయ్యాడు....

అదే కసి కింద మారింది....

అందుచేతనే, ఆ లెటర్లో వరహాలు నాశనం ఉందని తెల్సికూడా చెప్పకుండా, బలవంతాన వేలిముద్రేయించుకొని పల్లికిలించుకొని తుర్రుమన్నాడు....

టీ కొట్టు నాయర్ చదివి చెప్పాక గాని తెలియలేదు మూర్ఖుడికి –

అది మునిసిపల్ ఆఫీసునుంచొచ్చిన నోటీసనీ, దాని ప్రకారం తను పద్నాలుగు రోజుల్లోతన ఇల్లు పడగొట్టక పోతే వాళ్ళే ఆపని చేస్తారనీ.

అర్డరిచ్చిన టీ చల్లారిపోయింది....

మూర్ఖుడి జవసత్వాలూ సన్నగిల్లాయి...

మనసులో మాలచ్చిమి మెదిలింది....

బుర్రలో, ఆమె ఆనాడన్న మాటలు గింగిర్లెత్తుతున్నాయి. "అలిమిని బలిమి కొడితే ......"

* * *

పెళ్ళిరోజు రానే వచ్చింది.....

ఆరోజే వాళ్ళ నాలుగో పెళ్ళిరోజు.

అనుకున్నట్టుగానే మాలచ్చిమికొక కోకా, తనకో లుంగీ బనీనూ కొని తెచ్చాడు వరహాలు. కానీ ఇల్లు బాగు చేయించలేదు పొద్దున్నే లేచి మాలచ్చిమి ఇల్లలికి సున్నంతో ముగ్గులు పెడుతుంటే —

"ఎందుకే పిచ్చి సన్నాసీ ఇంతహడావిడి?" అని అన్నాడు.

మాలచ్చిమి తెల్లబోయింది....

అయినా వరహాలు విషయాన్ని దాచి, ముంజూరు దగ్గన్నాడాలోచిస్తూ ....

పన్నెండు కావస్తోంది....


ఇంటెదురుగా తుమ్మచెట్టు కొమ్మకి గూడు వేలాడదీసుకున్న ఆ పిచుక – అదే పిచుక – మామూలుగా మాలచ్చిమి పిలుపుకోసం ఆత్రంగా ఎదురు చూస్తోంది... మాలచ్చిమి వంట చేస్తోంది..

అలవోకగా ముంజూరులోంచి బయటకు చూసిన వరహాలు మొహం వివర్ణమైంది....

వాడికెదురుగా –

చెప్పుల్లేని రెండు జతల కాళ్ళూ,
వాటి మీద ఎత్తికట్టిన లుంగీలూ!
బలమైన రెండు జతల బూట్లూ,
వాటి మీద కాకీ పాంట్లూ !!
మరోజత నిగ నిగలాగే చెప్పులూ,

జ్యోతిష పరిశీలన - 2



మీ అంతస్థు పెరుగుతుంది

వాటి మీద ఖరీదైన పాంట్లు !!!

వరహాలుకి కళ్ళు బైర్లు కమ్మాయి...

మూసుకొని విప్పి మళ్ళీ చూశాడు....

అదే దృశ్యం !

ఈ దృశ్యాన్నీ ఏదో రోజు చూస్తానని తెలుసు వరహాలుకి. కానీ ఈ రోజనుకోలేదు.

"ఎవడ్రా ఇంట్లో ?"

తాటి కమ్మల మీద లాఠీ చప్పుడుతో బాటు కర్కశమైన స్వరం.

వరహాలు చివాల్న లేచి నిగనిగలాడే చెప్పులమీద పడి –

"ఈ ఒక్కరోజు గడువివ్వం"డని వేడుకొన్నాడు....

చెప్పులు వెనక్కి నడిచాయి....

"ఆఁ! ఆఁ! ఒక్కరోజేటి ఖర్మ.... తమరెప్పుడు రమ్మంటే అప్పుడే వత్తాం... మారాజు కొడుకువి గదామరి...."

అని కొంచెం ప్రక్కకి తిరిగి —

"ఎల్లండ్రా... సూత్రా రేమిటి ...., బొటణ్ణిగానీ పెట్టాలా ?" అని హుకుం జారీ చేసింది. ఓ జత బూట్ల మీదున్న ఆకారం. చెప్పుల్లేని రెండు జతల కాళ్ళు చక చక ఎక్కేశాయి పూరింటి మీదకి.

కంటినిండా నీటితో మూగ ప్రేక్షకుడయ్యాడు వరహాలు మాటల గందరగోళం విన్న మాలచ్చిమి బయటికొచ్చి చూసి, నీరుగారిపోయింది. నోట మాట పెగల్లేదు మాలచ్చిమి పిలుపు కోసం పెరటి వేపే చూస్తున్న పిచుక ఇంటి వెన్ను మీద రాబందుల్లాంటి ఇద్దరినీ, వాళ్ళు చేస్తున్న పనినీ చూసి, ఏదో ఘోరం జరుగుతోందని గ్రహించి తుర్రున ఎగిరి వచ్చింది....

విషయం దానికీ అర్థమయ్యింది.

వరహాలు చుట్టూ, మాలచ్చిమి చుట్టూ కిచకిచమంటూ నాలుగుసార్లు తిరిగింది.

వాళ్ళు నిస్తేజంగా చూస్తూ ఊరుకున్నారు.... పై కప్పుమీదికెగిరి వాళ్ళిద్దరి చుట్టూ కిచకిచమంటూ తిరిగింది.... వాళ్ళు అదిలించేశారు....

రెక్కలు అలిసి ఓ ప్రక్కగా వాలి పేద తీర్చుకుంటూ –

"నన్ను తమ గుండెల్లో పెట్టుకొని పెంచుతున్న దేవతా మూర్తులీనాడిలా గూటిని కోల్పోతుంటే నిస్సహాయంగా చూస్తున్నానే తప్ప ఏమీ చేయలేకపోతున్నాను కదా !" అనుకుంది...

వరహాలు వేపు చూసింది....

వాడు వాళ్ళదగ్గర ఏదో ప్రాధేయ పడుతున్నాడు....

మాలచ్చిమి చూసింది....

ఆమె ఏడుస్తూంది.

పిచుక భరించలేకపోయింది...

ఒక నిశ్చయానికొచ్చింది.

ఆవేశం తెచ్చిన బలంతోనూ, వాయు వేగంతోనూ తుర్రున ఎగిరి వెన్ను మీదున్న వారి మొహాన్ని గుద్దింది. వాడికి కళ్ళు బైర్లుకమ్మి, పట్టుతప్పి కిందికి దొర్లి పోయాడు. మళ్ళీ ప్రక్కకి కొంత దూరమెగిరి, ప్రళయ రుద్రుడిలా తిరిగొచ్చి అప్పటికే దిగిపోతున్న రెండో వాడిని గుద్దింది. వాడూ దొర్లిపోయాడు.

ఇటు తిరిగింది.

తన సంకల్పం నెరవేరుతూందని గ్రహించిన పిచుక ద్విగుణీకృతోత్సాహంతో వెనక్కిళ్ళి, కాకీ బట్టల మనుషుల మీదికొస్తోంది – అరుస్తూ, అదే వేగంతో. వాళ్ళప్పటికే కోపంగా ఉన్నారు.

రెండు క్షణాల తరువాత రెండు లాఠీలూ ఒకేసారి గాల్లోకి లేచాయి.

రెండూ గాల్లో కలుసుకున్నాయిగానీ చప్పుడు చెయ్యలేదు. – మధ్యలో పిచ్చుక ఇరుక్కుంది గాబట్టి. ప్రాణాలు గాలిలో కలిసిపోగా, పిడికెడు మాంసం ముద్ద దబ్బున పడింది, నేలమీద.

కెవ్వున కేకేసి కూలిపోయింది మాలచ్చిమి.

త్రుళ్ళి పడ్డాడు వరహాలు – తన గుండె జారి నేలమీద పడినట్టు.

నెమ్మదిగా నడుస్తూ వచ్చి చనిపోయిన పిచ్చుకని రెండు చేతుల్లోకి తీసుకుని గుండెల కదుముకున్నాడు.....

ఆ గుండె ఆవేదనని చూడలేక రెండు కన్నీటి బొట్లు కనుకొలకుల్లో కొచ్చి దాక్కుని, జారి, పారిపోయాయి.

రెచ్చిపోయిన పోలీసులు రెట్టింపయిన క్రోధంతో ఆయింటి కమ్మలు పీకసాగారు.

జ్యోతి ఇంటింటి మాసపత్రిక, జూలై 1989



భీమ్ఖండం

నవ్వే వాళ్ళం ... పడిపడి శైశవంలో
ఆహ్లాదంవల్ల కలిగే స్వచ్ఛమైన
నవ్వుల్నించీ పెరుగుతూ బతుకులో
అవకతవకలూ, అస్తవ్యస్తాలూ
చూసి, వినీ నవ్వే వాళ్ళం.

నందివాడ భీమారావు కలంలోంచి జ్ఞాపకాల కలకలం..

ఒకే స్టేజిలో ఇతరుల అవిటితనం అవయవలోపం చెవుడూ నత్తి నవ్వు పుట్టించేవి. కానీ ఎప్పటికీ మరచిపోలేని స్టేజీ భావకతలు. బలిశాని బలరామయ్య –మాటలు నేర్పిన మాధవయ్య కథ. డొల్లు పుచ్చకాయకథ బూచీలు గిచీలూ కథ. వేనూ పెసరచేనూ కథ. ఒకటేమిటి డజన్ల కొద్దీను కథ. ఎంత ఉత్సాహంగా ఉండేదో భావకథ. చెప్పే తీరు అంత ఉల్లాసంగా ఉండేది. నవ్వే వాళ్ళం పక్కలు నొప్పెట్టేటట్లు. 'ఎప్పుడూ రాని కొంగ బావ, ఏలవస్తివి కొంగబావ. కూర్చో కొంగబావ కూర్చో' కథేంద్రజాలంలో నుంచున్న వాళ్ళం కూర్చునీ, కూర్చున్న వాళ్ళం నుంచునీ విరగబడే వాళ్ళం.

వేంకటేశ్వర్లు మాష్టారు కోపిష్టి కొట్టేవారు ఒకనాడు ఉన్నట్టుండి. 'పాలగుమ్మి సూర్య సత్య వీర వెంకట రామలింగేశ్వరుడూ ఊ ఊ ఊ – What is your name ? అన్నారు. క్లాసంతా గొల్లుమన్నారు కోపిష్టిమేష్టార్నించీ అనుకోని హాస్యపు జల్లు. హెడ్మాష్టారు ప్రేరేప సూర్యనారాయణగారు ఒకసారి అడిగారు తెలుగులో హాస్య రచయితల పేర్లు చెప్పమని. వేం కొంచెం తడుముకుంటే ఆయనే చెప్పారు. ఇంచు మించు అప్పటి హాస్యరచయితలందరూ నరసింహాలేనని. పానుగంటి లక్ష్మీ నరసింహారావు, చిలకమర్తి లక్ష్మీ నరసింహం మొక్కపాటి నరసింహ శాస్త్రి మునిమానిక్యం నరసింహరావుగారూ. మనిషి శరీరం సింహం తలా ఉంటే నవ్వుల పాలు కాకేమిటి? అలా పరిచయమయ్యారు. జంఘాల శాస్త్రి, గణపతి. కాంతం; బారిష్టరు పార్వతీశమూనూ అమాయకత్వంలోంచీ, ఆప్యాయతల్లోంచి వేగంగా మారుతున్న ప్రపంచంలో తెలిసీ తెలియక నించి చిలికే చిరుహాస్యం కాంతం గారిదీ, బారిష్టరు గారిదీ. గణపతిది కొంచెం అమాయకత, కొంచెం మూర్ఖత జంఘాల శాస్త్రి, పానుగంటి వారి ఇతర పాత్రలూ సంఘం దురాచారాల మీద గడసిరి వ్యాఖ్యాతలు, హాస్యం By Product పానుగంటి వారి హాస్య ప్రియత్వం కడంటా ఉండేది. చివరి రోజుల్లో ఒక సభలో ఆయనకు బహుమతి ప్రధానం చేసే సందర్భంలో ఆయన ఉన్న ఒక్క మతియు పోయి నేనేడ్చు చుండ. నాకు బహుమతులేల ?'-అన్నారట కితకితలకి బారిష్టరు పార్వతీశాన్ని ముందు చెప్పి తర్వాత ఎవళ్ళనైనా అని 'హాసితసిత సుశ్లోకుడితడు. సిరిసిరి మువ్వ అన్నాడు శ్రీశ్రీ గొడుగు రైల్లో చెయినుకి తగిలించి పట్టుకుని నుంచునే నిద్దరపోతే, రైలాగడం ఆడవాళ్ళ టోపీ కొనుక్కుని (లండను వెళ్ళే (ప్రయత్నంలో) విషయం తెలిశాక అది వదిలించుకోవడానికి ప్రయత్నిస్తే తిరిగి తిరిగీ తన దగ్గరకే రావడం Situational Humar కి మంచి తార్కాణాలు.

కాలేజీలో చేరుతూనే భమిడిపాటి కామేశ్వరరావుగారి హాస్య సామ్రాజ్యంలో అడుగుపెట్టాం. కాలేజీడే, హాస్టల్‌డేన హాస్య

నాటికలు (ప్రహసనాలు) తప్పకుండా ప్రదర్శించేవారు. Ham (నరసింహం DHam (రంగధామ రావు) పేరి సుబ్బారావు అనే విద్యార్థులు పర్వతాలూ, పానకాలూ, శీనయ్యలాంటి వేషాల్లో అద్భుతంగా నటించి 'బాగు బాగు' అనిపించేవారు ప్రేక్షకుల చేత. ఇవి " " అయినా Moliva కి అనువాదాలు అనుసరణలూ అని తర్వాత్తెలిసినా, మనుషుల్లో స్వల్ప లోపాల్ని, అసూయల్నీ, Controdiction నీ కాలక్షేపంగా చూపి కలకాలం గుర్తుండేటట్లు చేశాయి.

"బూతాడక దొరకు నవ్వు పుట్టదు" గోపాలుడిలా.

ఆరోగ్యకరమైన నవ్వుకి, నవ్వు పుట్టించే ముడిసరుక్కీ కొన్ని లక్షణాలున్నాయి. –అందులోకొన్ని....

సద్యస్ఫూర్తి ( ) ఉండాలి.
వెకిలితనం ససేమిరా పనికిరాదు.
మరీ ఖుల్లా ఉండకూడదు. కొస్త
అలజడి కలగాలి.
ముల్లు బిల్‌కుల్‌మనా
గడుసుతనం మంచి లక్షణం.
తల తిరిగేట్లు చేస్తుంది.

జీవితం లోంచి వచ్చేదే అసలైన హాస్యం సిసలైన బతుకులోంచి వచ్చేదే అద్దం లాంటి హాస్యం

అనుకుంటూ అశ్లీల నాశ్రయించీ లేపోతే చాలా మొరటుగా ఒకళ్ళొకళ్ళ ఆచార వ్యవహారాల్ని పద్ధతుల్ని ఎత్తిపొడచీ, అవహేళన చేసీ అది హాస్యమనుకోవడం కద్దు – జీవితంలోనూ –సాహిత్యం యొక్క అపభ్రంశంలోనునూ. సినిమాల సంగతి సరేసరి.

నవ్వు ఆరోగ్యం. నవ్వాలి. నవ్వు నాలుగు విధాల చేటు. అయినా నవ్వాలి. ఇతరుల భంగపాటున్చూసి నవ్వితే వాళ్ళు బలవంతులైతే పళ్ళూడగొడతారు. కొండొకచో చీరలొలుస్తారు. ఇతరులకీ మనకీ ఆరోగ్యం చెడకుండా నవ్వాలి నవ్వించాలి. సున్నితత్వం ఉండాలి. చురక వేస్తే తగిలినవాడి మొహం కూడా వికసించాలి వాక్చతురతకి. ఎదిరిని చమత్కార బాణం వేసి ఆకట్టుకోవాలి సల్లాప కాని మంచి నిషా, మజా

చేంతాడుతో పోలిక మంచి లక్షణం కాదు – సాధారణంగా.

అధవా తప్పనిసరైతే తాడు కొసని నిప్పురవ్వుండాలి

టపాకాయ ముట్టించేందుకు

ఈ లక్షణాలు కొన్ని ఉన్న బుల్లి కథలు మచ్చుకి

మార్క్ ట్వయిన్ హాస్య ప్రపంచ పితామహుడు తను చనిపోయినట్లు పత్ర వార్తని పత్రికల్లో చూసి "కొద్దిగా అతిశయోక్తి" అనగలిగినవాడు "నేను ప్రపంచాన్ని పెద్దెత్తున మోసం చేశాను మేమిద్దరం, కవలలం. నేను పుడుతూనే చచ్చిపోయాను. అయినా చచ్చిపోయింది నా కవల బ్రాతనీ, నేను బతికున్నాననీ ఇన్ని యేళ్ళుగా ప్రపంచాన్ని నమ్మించి దగా చేశాను." అని అవతల వాళ్ళని ఉక్కిరిబిక్కిరి చేసేయగలడు.

మరోగడసరి ఎంజుహౌస్ 'స్త్రీలనినిబ్బంది పెట్టకపోతే సిగరెట్లు కాల్చుకోవచ్చు అని ఎనౌన్స్ చేస్తే, కాలుస్తున్న సిగార్ ఆర్పేసి అలాంటి ఉంటే నేను స్త్రీలని ఇబ్బంది పెట్టడానికే తయారు. అంటాడు.

నోబెల్ ప్రయిజు పొందిన ప్రపంచ విఖ్యాత సైంటిస్టూ వీధిగుమ్మానికి పాత చెప్పు కట్టాడు. (అలా కడితే రకి రాదని ఒక మూఢ నమ్మకం). ఒక స్నేహితుడొచ్చి "మీరింత గొప్ప సైంటిస్ట్ గదా. ఇలాంటి మూఢ నమ్మకాలున్నాయా మీకు?" అంటే "అబ్బే నాకలాంటి వాటిల్లో విశ్వాసం లేదు. అయితేనేం, నమ్మకం లేకపోయినా ఇది పనిచేస్తుందని నాకు గట్టిగా చెప్పారు." అని సమాధానమిచ్చాడు.

Spooner అనే ప్రొఫెసరుండేవారు అనుకోకుండా అటుదీటు చేసేవారు డౌన్‌ట్రెయిన్‌లో వచ్చానండానికి టౌన్ ట్రెయిన్‌లో వచ్చాననేవారు. అలాంటి అనుకోని Spoonerism భమిడిపాటివారి 'కాలక్షేపంలో ఉంది. తల్లికొడుకుని దంపుళ్ళ వసారాకి పంపిస్తుంది. కొస్త "బియ్యం తెల్లగా" దంచమని చెప్పడానికి బెల్లంముక్క లంచమిస్తుంది. ఆ కాస్తపనీ చేసి పెట్టేందుకు వాడు తిరిగొచ్చాక ఏరా ఏం చెప్పావురా దంపుళ్ళ వాళ్ళకి అంటే "బెల్లం తియ్యగా" దంచమని చెప్పానంటాడు వాడు.


మునిమాణిక్యం నరసింహారావుగారి "శర్మ కాఫీ తాగిన ఘట్టం" చక్కటి సన్నివేశం నగజంట తొలిరోజుల్లో భార్యచేతి కాఫీ తాగాలనే కోరిక, అడ్డంకులు ఎట్టకేలకు సక్సెస్ మా ఫ్రెండు శ్యామల్రావు పరీక్షలు డింకీలు కొడుతూ డిగ్రీలు మార్చి మార్చి ట్రై చేసేవాడు.

అద్దంకం హాస్యం కాదు. గీతలూ హాస్యం కాదంటున్న భీమారావుగారి జ్ఞాపకాల ఆధునిక ఖండం. 'భీమ ఖండం'.

March లోనూ, September లోనూ, ఇంట్లోమటుకు ఇంకా ఇంకా పైకి చదివేస్తున్నాడనుకునేవారు. శాన్నాళ్ళ తర్వాత ఉత్తరం రాశాడు నాకు – అసలు విషయం చెప్పకుండా..... "అమ్మయ్య శర్మ కాఫీ తాగాడు" అని ముని మాణిక్యంగారి రానేసి ఊరుకున్నాడు. శ్యామల్రావు ఒక డిగ్రీ తెచ్చుకున్నాడని తాత్పర్యమన్నమాట.



ఇది వీరభద్రరావు పమ్మి



జటాయువు

సీరియల్



జరిగిన కథ :

రూన్సీరాణి తన భర్త ప్రకాశ రావుని హత్యచేసి అరెస్టవుతుంది. కోర్టులో కేసు నడుస్తుండగా తన కొడుకు రాజేష్‌కి ఈ విషయాలన్నీ తెలియకుండా తన పిన తండ్రి దగ్గరకు పంపిస్తుంది. భర్తే బలాత్కరిస్తుంటే తనని తాను రక్షించుకోడానికి భర్తని చంపిందన్న డిఫెన్స్ వాదనతో ఏకీభవించి కోర్టు ఆమెను విడుదల చేస్తుంది. ఆమెకూడా పినతండ్రిగారి ఊరికి చేరుకుంటుంది. అక్కడే స్థిర నివాసం ఏర్పరచుకొంటుంది. కొన్నాళ్ళకు పినతండ్రి చనిపోయాడు. ఆమెకు వ్యవసాయంలోనూ సాంఘిక కార్యక్రమాల్లోనూ, దయానంద అనే అతను సహాయం చేస్తుంటాడు.

ఆమె పినతల్లి మహాలక్ష్మి మరణిస్తుంది. ఈ విషయం తెలిసి రాజమండ్రిలో చదువుకొంటున్న రాజేష్ ఇంటికి వస్తాడు. గౌరి అనే పనిపిల్ల అతన్ని ఆకర్షిస్తుంది.

రాజేష్ ఓ రాత్రి ఆమెతో గడుపుతాడు.

ఆ విషయం తెల్సిన రూన్సీరాణి ఆమెను పనిలోంచి తీసేసి ఆ వూర్నుంచి పంపేస్తుంది. రాజేష్ తల్లితో గొడవపడతాడు.

ఇక చదవండి

అదేవిటంటే —

నేను చేసుకునే పిల్ల మా అమ్మకి నచ్చాలి. మా అమ్మ ఎవర్ని చేసుకోమంటే వాళ్ళని చేసుకొంటాను. మా అమ్మ ఓ చెట్టుని చూపించి తాళికట్టమంటే ఆ చెట్టుకి కట్టేస్తాను. అని చెప్పాడు దయానంద.

ఆ మాటలు విన్నవాళ్ళంతా ముచ్చట పడ్డారు.

తల్లి మీద అతనికున్న ప్రేమకి, అవ్యాజమైన అనురాగానికి అబ్బుర పడ్డారు.

పిల్లనిస్తామని చెప్పిన వాళ్ళంతా దయానంద తల్లిని తీసికెళ్ళి వాళ్ళ పిల్లల్ని ఆమెకు చూపించారు. ఆమెకి ఓ పిల్ల నచ్చింది. ఆమె పేరు భార్గవి.

"నాన్నా – నాకీ పిల్ల నచ్చిందిరా. ఎందుకు నచ్చిందీ అంటే చెప్పలేను. ఆ పిల్ల ప్రవర్తన నచ్చింది. ఆ పిల్ల మాటతీరూ నచ్చింది. నడవడిక నచ్చింది. ఆ పిల్ల ఇంటి పద్ధతి నచ్చింది.

ఆ కుటుంబం కూడా మనలాగే అష్టకష్టాలూ పడింది. జీవితంలో కష్టాలు పడ్డ వారికి సుఖం విలువ తెలుస్తుంది. అంతేకాదు – కష్టాలు పడ్డవారికి జీవితం బాగుంటుంది. ఇంత మంచి జీవితాన్ని అష్ట కష్టాలుపడి నిర్మించుకున్నామన్న తృప్తి ఉంటుంది. జీవితం మీద విలువ పెరుగుతుంది. ఆ పిల్లనీ – అదే భార్గవిని చేసుకుంటే నువ్వు సుఖపడతావు. నేను సుఖ పడతాను. మన కుటుంబం హాయిగా ఆనందంగా ఉంటుంది. ఆ పిల్లను చేసుకోరా నాన్నా!" అంది దయానంద తల్లి.

దయానంద సరేనన్నాడు.

"పోనీ ఓసారి నువ్వా వెళ్ళి ఆపిల్లను చూడకూడదూ ?" అంది తల్లి.

"అదేమిటమ్మా – నువ్వు చూస్తే నేను చూసినట్టుకదా - - నా సుఖం, ఆనందం కోరుకునే మనిషి నీ కన్నా వేరే ఎవరున్నారు ? ముహూర్తం పెట్టించు. తాళికట్టేస్తాను." అన్నాడు.

ముహూర్తం పెట్టారు.

పెళ్ళిలో – ఇద్దరి మధ్యా తెర....

తెర పక్కనుంచి తొంగి చూడాలని కూడా దయానంద అనుకోలేదు.

తల్లి కుదిర్చిన సంబంధం....

తీరా తెర తీసాకే .....

దయానంద భార్గవిని చూసి దడుసుకున్నాడు. ఆమె మొహం నిండా స్ఫోటకం మచ్చలు. మనిషి నల్లగా భయ పెట్టే కళ్ళతో, టైరు ముక్కల్లాంటి పెదాలతో, అతి భయంకరమైన పెద్ద ముక్కుతో చాలా భయానకంగా కనిపించింది. దయానంద గుండె ఆగిపోయింది.

అతనికి భయం వేసింది. గొంతు తడారిపోయింది. వళ్ళంతా చెమటలు –

అసలు పెళ్ళి పీటల మీద నుంచి లేచిపోయి ఎవరికీ అందనంత దూరం, ఎవరికీ కనబడని చోటుకి పారిపోదామనిపించింది.

అంతలోనే ఏదో నిస్సత్తువ అతన్ని ఆవరించింది. కాళ్ళూ, చేతులూ ఆడటంలేదు.

పురోహితుడు చెప్పినవన్నీ అచేతనంగా చేస్తున్నాడు – తప్ప అతని మెదడు పని చెయ్యడం మానేసింది.

కానీ – అప్పటికే అయిపోయింది.

అంతా అయిపోయింది.

ఆమె నెత్తి మీద జీలకర్ర బెల్లం పెట్టడమయిపోయింది.

శాస్త్ర రీత్యా, సాంప్రదాయ రీత్యా ఆమె అతని పెళ్ళాం......

తన తల్లి అలాంటి పిల్లని తన భార్యగా ఎలా ఎన్నిక చేసిందో అతనికి అర్థం కాలేదు.

మనసులో కూడా తల్లిని నిందించడం అతనికిష్టంలేదు —

"జన్మంతా ఈ మనిషితో కాపురం చెయ్యగలనా ? ఎందుకు భగవంతుడు నాకీ శిక్ష విధించాడు ?" అని తీవ్రంగా ఆలోచించాడు.

పెళ్ళి తంతు జరుగుతున్నంత సేపు అతను మనిషిలా లేడు. శవంలా ఉన్నాడు.

పెళ్ళి తంతు పూర్తయింది.

పెళ్ళి కూతుర్ని చూసిన అతని స్నేహితులు, సన్నిహితులు ఆశ్చర్యపోయారు. "దయానందలాంటి సురద్రూపి ఇలాంటి పిల్లను చేసుకోడమా ?" అనుకొన్నారు.

ఎవరూ ఆమాట అతని ముందు అనడానికి సాహసించలేదు.

మొదటి రాత్రి దయానంద భార్గవి ఒకే గదిలో ఉన్నా ఒక్క మాట మాట్లాడుకోలేదు.....

అతను కటిక నేలమీద నిద్రపోయాడు.

మూడు రాత్రులు అలాగే గడిచాయి. నాలుగో రోజు తన ఊరు వెళ్ళిపోతుంటే మావగారు "పిల్లని ఎప్పుడు పంపమంటావ్ ?" అని అడిగాడు.

"నేను ఉత్తరం రాస్తాను. అప్పుడు పంపుదురుగాని." అన్నాడు.

అన్నాడేగాని పెళ్ళాన్ని పంపమని అతనెప్పుడూ ఉత్తరం రాయలేదు. భార్య, మావగారూ, రాసిన ఉత్తరాలకి జవాబు రాయలేదు.

భార్గవితో కాపురం చెయ్యడం తన కొడుక్కి ఇష్టం లేదన్న విషయం తల్లి గ్రహించింది. ఆమె ఘోరంగా బాధపడింది.

"ఏమో – తన కళ్ళకి ఆ పిల్ల బావున్నట్లే అనిపించింది. ముఖ్యంగా ఆ పిల్ల మాట, నడవడిక నచ్చింది. వాడికీ నచ్చుతుందనుకున్నాను." అనుకుంది.

ముఖ్యంగా తనవల్ల ఓ పిల్ల జీవితం అలా అయిపోయిందని బాధపడింది.

కొన్ని నెలలు ఎదురు చూసి – ఎప్పటికీ అల్లుడి నుంచీ జవాబు రాకపోయే సరికి దయానంద మావగారు భార్గవిని తీసుకొచ్చి దయానంద ఇంట్లో దిగబెట్టి వెళ్ళాడు.

వారం తిరక్కుండా దయానంద ఆమెను పుట్టింటికి పంపేశాడు.

రెండు నెలలు పోయాక భార్గవి మళ్ళీ వచ్చింది. వారం తిరక్కుండా మళ్ళీ పుట్టింటికి పంపేశాడు. ఈ రకంగా నాలుగైదుసార్లు జరిగింది.

తల్లి కొడుకుని ఏదీ అడగలేక పోయింది. కొడుకు తల్లికి ఏమీ చెప్పలేదు. ముసలావిడే లోపల్లోపం కుళ్ళిపోయేది.

అన్నిటికీ మించి –

"అత్తయ్యా – అత్తయ్యా మీరే చేశారు కదా మీరు నన్ను చూసే మీ కొడుకుని ఈ పెళ్ళికి వప్పించారు కదా! ఇప్పుడాయనకి నా పొడ కిట్టడంలేదు – నాతో కనీసం పన్నెత్తి పలకరు. కన్నెత్తి చూడరు. అత్తయ్యా – మరి మీరు నన్ను చూసి ఆయనకి చెప్పకపోతే నాకీ పెళ్ళయ్యేదే కాదు. పోనీ అవి వాహితగా మా నాన్న ఇంట్లోనే ఉండిపోదును. నాకర్మిట్లా కాలిందని సరి పెట్టుకుందును. తీరా ఆయన నన్ను చేసుకుని – ఇప్పుడు నాతో కాపురం చెయ్యడం లేదు. నా బతుకిలా రాలిపోడానికి, నా ఖర్మమిట్లా కాలిపోడానికి మీరే బాధ్యులు. చెప్పండి. నాకేం సమాధానం చెప్తారో చెప్పండి. నన్నేం చెయ్యమంటారో చెప్పండి. ఓ పక్క నా కురూపి తనానికి ఏడవనా – ఆయన నన్ను ఏలు కోవడం లేదని ఏడవనా? చెప్పండి.

అసలు నా బతుకిలా బండలైపోడానికి మీరే కారణం. చేప్పండి. ఏం సమాదానం చేప్తారో చేప్పండి." అని నిలదీసి తనని అడుగుతుందని దయానంద తల్లి కంగారు పడింది.

భార్గవి అలా అడగలేదు. సరికదా ఆవిడ కళ్ళ నీళ్ళు కుక్కుకుంటున్నప్పుడల్లా చూసి "బాధపడకండి అత్తయ్యా – అంతా నాఖర్మ – నా కురూపి తనానికి జాలిపడి – నా బతుక్కు ఆసరా కల్పిద్దామనుకున్నారు.

మరి ఆయనకి నేనంటే ఇష్టంలేదు. ఇందులో ఆయన తప్పులేదు. మీ తప్పూ లేదు. అంతా నా దురదృష్టం. నేను మా యింటికి వెళ్ళిపోతాను. మీ అబ్బాయికి మంచి పిల్లని చూసి పెళ్ళి చెయ్యండి." అంది.

తనవల్ల ఘోరమైన దెబ్బతిన్న భార్గవిలో అంత మంచి తనం చూసి ఆవిడ షాక్ తింది.

ఆ షాక్‌తో గుండె నొప్పి వచ్చింది. గుండె నొప్పి పెరిగి పెద్దదై వికృతమై గుండె పగిలిపోతుందేమో అన్నంత బాధ కలిగింది.

నిజంగానే గుండె పగిలిపోయింది.

ముసలావిడ మరణించింది. ఆ మర్నాడే భార్గవికి విడాకులిస్తానని దయానంద ఆమె తండ్రికి

కబురంపాడు. ఆమెకి కొంత డబ్బు ఇచ్చి కోర్టు ద్వారా విడాకులు తీసుకున్నాడు.

ఈ దేశంలో ఆడదానికి పెళ్ళవడం ఎంత కష్టమో, మగాడికి పెళ్ళవడం అంత సులభం. ఆడదానికి చదువు, అందం, డబ్బు అన్నీ ఉన్నా పెళ్ళి కావాలంటే ఇంకా ఏదో లోటు చూపిస్తారు.

మగాడికైతే అలా కాదు.

కుంటి, గుడ్డి, మూగ, పిచ్చాడు, మూర్ఛరోగి – ఎలాంటి వాడికైనా పెళ్ళవుతుంది.

దయానంద విడాకులు తీసుకున్నాడని తెలిసి ఆడపిల్లల తండ్రులు క్యూలో నిలబడ్డారు. కొందరు కట్నమిస్తామన్నారు. కొందరు. ఆస్తి ఇస్తామన్నారు.

దయానంద ఈసారి స్వయంగా పెళ్ళి కూతుళ్ళని చూడటం మొదలు పెట్టాడు. అలా చూడగా చూడగా –

ఓ పిల్ల అతనికి నచ్చింది. ఆమె పేరు కరుణ. ఆమె అద్భుతమైన సౌందర్యరాశి.

ఆమె నవ్వితే ముత్యాలు – పగడాలూ రాల్తాయి. ఆమె నవ్వకుండా గంభీరంగా ఉంటే రత్నాలు, కెంపులు రాల్తాయి. పొడవైన ఆమె జుట్టు గుట్టలు పడ్డ చీకటిని గుర్తు చేస్తుంది. ఆమె బుగ్గలు తాటి ముంజలంత సుకుమారంగా ఉంటాయి. ఆమె వంటి రంగు అప్పుడే కొండల వెనకాల ఉదయిస్తున్న సూర్యకాంతి పచ్చని చెట్ల మీద పడ్డట్టుగా ఉంటుంది.

ఆమెవంటి మీద నగలు పెట్టుకుంటే ఏ ఆభరణాలూ ధరించ నట్టుగా వంటి రంగులో కలిసిపోతాయి. ఆమె ముక్కు చూస్తే "బ్రహ్మదేవుడికి అలాంటి ముక్కుని తయారు చేయడం కూడా చేతనవుతుందా? అనిపిస్తుంది.

ఆమె నడుస్తుంటే భూదేవి వంగి ఆమె కాళ్ళకి మొక్కు తున్నట్టుగా ఉంటుంది. ఆమె కదలకుండా ఓ చోట నుంచుంటే ఆకాశం చెయ్యెత్తి ఆశీర్వదిస్తున్నట్టుగా ఉంది.

అంత అందం తన స్వంత కాబోతుందని దయానంద మురిసిపోయాడు. తీరా స్వంతమయ్యాక అతని ఆనందానికి గర్వానికీ అతిశయానికీ హద్దులేదు.

మొదటి రాత్రి అతనికి వెన్నెల్లో స్నానం చేస్తూ బచ్చిక బయళ్ళలో షికారు చేస్తున్నట్టు చుక్కల్ని పలకరిస్తున్నట్టు, చందమామని అంది పుచ్చుకున్నట్టు అనిపించింది.

నా కోసం ఇంత అందం ఇలా కాచుకొని ఉంటే – కురూపి భార్గవితో ఎలా కాపురం చేయ్యగల్ను అనిపించింది.

భార్గవి కరుణ ఎడమకాలి చివర వేలి గోటికి పోలదనిపించింది.

అతనికి రాత్రి పగలు –

మెలకువతోను, నిద్రతోను

ఆఫీసులోను, ఇంటిదగ్గర

ఎటువైపు చూసినా ఏమాలోచించినా.

కరుణ – కరుణ – కరుణ.

ఆమె రూపం, అందం అతన్ని కవ్విస్తోంది. నవ్విస్తోంది. ఓ సంవత్సరం హాయిగా ఆనందంగా గడిచింది.

జీవితమంతా అలాగే – సెలయేట్లో వెన్నెల షికారులాగా గడుస్తుందనుకున్నాడు.

తన అదృష్టం నిర్మాత తానే తానే కాదని దయానంద్‌కి అప్పట్లో తేలిసిరాలేదు. –

(ఇంకావుంది)

చిత్రలహరి

మెరీనా బీచినిండా తమిళ సంస్కృతి చరిత్రలకు సంబంధించిన విగ్రహాలున్నాయి. 1967లో డి.యం.కె. మంత్రి వర్గం తొలిసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు

రామబ్రహ్మం సారధ్యం వహించిన 'పత్ని'

చేసింది. ఆ సంవత్సరమే 'ఉళగత్తమిళ్ మహానాడు' ప్రపంచ తమిళ మహానాడు నిర్వహించారు ఒక సాయంత్రం మద్రాసు మామూలుగానే వుంది ఆ మరునాటి ఉదయానికల్లా మౌంట్ రోడ్ (అన్నాసలై)లోనే ట్రాఫిక్ సిగ్నల్స్, మధ్యలో ఉన్న అడ్డకట్టలు అన్నీ . అదృశ్యమైపోయాయి. ఏమిటీ?ఎందుకూ? అని ప్రశ్నలు వేస్తే తేలిందేమిటంటే "మహానాడు సందర్భంగా మెరీనా బీచ్‌లో ప్రతిష్ఠించబోయే విగ్రహాల ప్రయాణానికి ఆ మార్గమంతా స్థిరం చేశారనీ". ఆ దృశ్యాన్ని చూసిన ఆచార్య ఆత్రేయ "ఇలాంటి పని రష్యాలో తప్ప మరెక్కడా సాధ్యంకాదు" అన్నాడు. తిరువళ్ళువర్ మొదలుకొని తమిళ సంస్కృతి పరులందరి విగ్రహాలూ మెరీనా బీచ్‌లో వెలసాయి. ఆ మహానాడు. ఆ విగ్రహప్రతిష్ఠాపనా..... మద్రాసులోనే ఉన్న విశ్వ విఖ్యాత నట సార్వభౌముని (అంటే ఏమిటో నాకు తెలియదు) స్మృతిలో ఉండిపోయాయి. అందుకనే ఆయన పెట్టే సభలకు 'మహానాడు' పేరుగా మారింది. ఆ పంపిణీ మీదే హైదరాబాద్ టాంక్ మీద 32 విగ్రహాలు రెండు ద్వారాలు వెలిశాయి. మెరీనాబీచ్‌లో మొదటి విగ్రహం కణ్ణగిది. ఆమె తమిళ మహాకావ్యం 'శిలప్పదిగారం' నాయిక. తమిళ పంచకావ్యాల్లో లభించేవి రెండు మాత్రమే. మరో కావ్యం పేరు 'మణిమేఖలై'. మణిమేఖలై 'శిలప్పదికారం' కావ్యపు రెండో నాయిక మాధవీకీ, కథానాయకుడు కోవలన్‌కూ పుట్టిన బిడ్డ ఆ కణ్ణగి చరిత్రనే గూడవల్లి రామ బ్రహ్మం 'పత్ని' పేరిట 1942లో చిత్రంగా తీశాడు. 'పత్ని' చిత్రం తీసిన చాలా కాలం తర్వాతకానీ, తమిళులు 'కణ్ణగి' చిత్రాన్ని తీయలేదు రామబ్రహ్మం చేసిన అద్భుత ప్రయోగాల్లో ఇదొకటి. అన్నట్టు తమిళ 'కణ్ణగి' చిత్రంలో కథానాయిక పాత్రధారిణి కన్నాంబ. మధురై నగరాన్ని శపిస్తూ కణ్ణగి చేసిన ఆక్రోశ ప్రకటన ఇప్పటికీ ఆ తరం తమిళ ప్రేక్షకుల చెవుల్లో మార్మోగుతుందంటే ఏమాత్రం అతిశయోక్తి కాదు.

పూంపుహార్ పట్టణంలో ంపన్నుడైన వణిజుని కుమార్తె కణ్ణగి సౌందర్యవంతుడూ, సమర్థుడూ అయిన కోవలన్‌ను ఎంచి అతనికి కుమార్తెనిచ్చి వివాహం జరిపిస్తాడా వణి ప్రముఖుడు. ఆ వివాహ సందర్భంలో పాండ్యరాజు చేయించిన మంజీరాలకంటే [illegible] కణ్ణగికి చేయిస్తాయి. కోవలన్‌కు భార్య కణ్ణగి అంటే ఎంత ఇష్టమో వేశ్య మాధవి అన్నా అంతే ఇష్టం కాలక్రమాన సంపదలు తరిగి అక్కడ ఉండలేక కోవలన్-కణ్ణగి మధురై చేరుకుంటారు. ఒక మంజీరాన్ని అమ్మి ఏదో వ్యాపారం చేసుకుందామనే ఉద్దేశ్యంతో కోవలన్ విపణి వీధికి వెళతాడు పాండ్యరాజు మంజీరాన్నే దొంగిలించాడని నేరమారోపిస్తారు కోవలన్ ఆ గడబిడలో రాజభటుల చేతిలో మరణిస్తాడు. ఈ వార్తవిన్న కణ్ణగి తన వద్దనున్న రెండో మంజీరంతో ఆ పాండ్యరాజు ఆస్థానానికి వెళ్ళి తన మంజీరాన్ని బద్దలుకొట్టి అందులో ఉన్న మణుల సాక్ష్యంతో.... పాండ్యరాజు చేసిన పొరబాటునూ, అన్యాయంగా భర్తను చంపిన నేరాన్ని రుజువు చేస్తుంది. ఆక్రోశంతో 'అన్యాయం నిండిన మధురై నగరం నంచిపోవాలని శపిస్తూ తన ఎడమ వక్షాన్ని పెరికి మధురై పై విసురుతుంది. మధురై దగ్ధమవుతుంది. – స్థూలంగా ఇదీ కథ.

తమిళ కావ్యాలకూ సంస్కృత మర్యాదలకూ సంబంధం లేదు ఎందు చేతనంటే తమిళ కావ్యాలు రచించినవారు బౌద్ధులు, జైనులు, హిందువులుకాదు. అందుకనే 'శిలప్పదికారం' కానీ, 'మణిమేఖలై కానీ సంస్కృత కావ్యాలకూ భిన్నంగా రూపొందినయి. వాటిలోని వర్ణనలు కూడా శుద్ధ ద్రవిడ వాసనతో విరజిమ్ముతూ ఉంటాయి.

ఇక రామబ్రహ్మం సినిమాలో కథానాయిక పాత్రధారిణి రుష్యేంద్రమణి ఆమెగత శతాబ్దాల్లోనూ అనేక పాత్రలు ధరించింది. పతివ్రత కణ్ణగి పాత్రనుంచి వేశ్యమాత వరకూ రకరకాల పాత్రలు ధరించింది. 'జగదేక వీరుని కథ'లో కథానాయకుని తల్లి పాత్ర అందరికీ [illegible] ఉంటుంది. ఆమెకు ఆంధ్ర ప్రభుత్వం ద్రవ్య రూపంగా పారితోషికమిచ్చి సన్మానించింది. రెండో నాయిక మాధవి. మాధవి పాత్ర ధరించిన కాంతామణి తర్వాతి కాలంలో అంత ప్రఖ్యాతంగా నటించిన చిత్రాలున్నట్లు దాఖలా లేదు. కథానాయకుని



(కోవలన్) పాత్ర ధరించింది. ప్రఖ్యాత దర్శకుడు కె.ఎస్.ప్రకాశరావు. ఆయన తీసిన 'ప్రేమనగర్', 'తాసిల్దారుగారి అమ్మాయి' ఈ తరం ప్రేక్షకులకు కూడా బాగా పరిచయమే అయితే ఆయన ప్రాముఖ్యత అంతమాత్రమేకాదు. ఆయన అంతకు పూర్వం 'అపవీరు' చిత్రంలో నటించారు. అదీ రామబ్రహ్మం చిత్రమే అయితే ఆ చిత్రానికి ముందు ప్రకాశరావు ఇన్సూరెన్స్ ఏజంటుగా ఉండేవారు. ఆ

రోజుల్లో ఇన్సూర్యెన్సు ఏజంటు అంటే "పాలసీదారు చావుకోరేవాడ'నే మూఢ విశ్వాసం వుండేది. అలాంటి పరిస్థితుల్లో కూడా ఆయన శాస్త్రీయంగా భీమా విధానపు ప్రాథమిక లక్ష్యాన్ని వివరించి.... బాగా వ్యాపారం చేస్తుండేవారు. ఇప్పటి ప్రమాణాల ప్రకారం చూసినా ఆ రోజుల్లో ఆయన ఆదాయం ఎకుఘవే. సన్నిహిత మిత్రులు కూడా అసూయపడేంత (నెలకు 1500 రూపాయలు - 1939-40 ప్రాంతాల్లో) ఉండేది. తప్పిపోయింది. కానీ అదే రోజుల్లో ఆయన ఒకటీ రెండు, హిందీ చిత్రాల్లోకూడా కథా నాయకుడుగా బుక్ అయ్యాడు. అరోజుల్లోనే ఆయనకు ప్రస్తుతం ప్రఖ్యాత దర్శక నిర్మాత ఎల్.వి.ప్రసాద్‌గారు బొంబాయిలో పరిచయమయ్యారు. తర్వాతి కాలంలో 1946లో విడుదలైన 'గృహప్రవేశం' చిత్రానికి ప్రసాదుగారు దర్శకుడు కావడానికి ఆ పరిచయమే కారణం అదో పెద్ద కథ. ఎప్పటికైనా ప్రసాద్‌గారో, ప్రకాశరావుగారో ఆ కథ చెబితే న్యాయంగా ఉంటుంది ప్రకాశరావుగారు 'పత్ని' సినిమా తరువాత.... కాలక్రమాన ఒక వ్యవస్థగా, ఒక సంస్థగా రూపొందారు. 'గృహప్రవేశం' చిత్రానికి అనధికార నిర్మాతగా, 'ద్రోహి' చిత్రానికి ప్రత్యక్ష నిర్మాతగా, 'మొదటిరాత్రి' నుంచి దర్శక నిర్మాతగా ఆయన తెలుగు సినిమాను ఒకటి రెండుసార్లు..... మంచిదారిలో పెట్టడానికి ప్రయత్నించాడు. ఆయన తీసిన 'దీక్ష' ఒక బాలుని చుట్టూ అల్లిన కథ (శరత్ నవల) 'రాముని బుద్ధిమంతనము). 'ద్రోహి' సినిమాలో స్వాతంత్ర్యపు, లక్ష్యలక్షణాలను ప్రశ్నించడం జరిగింది.. ప్రకాశరావు సంస్థ ప్రకాశ్ ప్రొడక్షన్స్ అనేకమంది భావి దర్శకులకు క్రీడా స్థలం. ఆదుర్తి సుబ్బారావ్, వి.మధుసూదన రావుల మొదటి ప్రయోగాలు ఆ సంస్థలోనే జరిగాయి అన్నట్టు ప్రకాశరావు తీసిన 'బాలానందం'లో అందరూ బాలబాలికలే నటించార్ను. అంతకు ముందెప్పుడో సి.పుల్లయ్యగారు 'భక్తధృవ' 'అనసూయ' చిత్రాలలో కూడా అంతే. ప్రకాశరావు చేతికింద దర్శకులుగా రూపొందిన వారనేకులు. (రాఘవేంద్రరావు, బాపయ్య, మురళీ మోహనరావు వగైరాలు). ప్రకాశరావు బహుముఖ ప్రజ్ఞలు కలవాడు. రోజువారీ పత్రికలు కూడా చదవడం అలవాటు లేని సినిమా ప్రపంచంలో లోకాన్ని గురించి ప్రతిక్షణం తెలుసుకునే బహుకొద్దిమందిలో ప్రకాశరావు ఒకరు. బ్రిడ్జి ఆటలో దక్షిణాది ప్రముఖులలో కొద్దిమందిలో ఆయనొకరు మానసిక వ్యాయామంగా ప్రసిద్ధి చెందిన ఒక పాశ్చాత్య విధానాన్ని ఆయన ప్రాక్టీసు చేశాడు. సినిమాకు సంబంధించినంత వరకూ..... ఆయనలాగా పేపరు వర్కు చేసే దర్శకులు అరుదు.

ఇక గూడవల్లి రామబ్రహ్మం. ఆయన్ను గురించి ఎంత చెప్పాలి? రామబ్రహ్మం వృత్తిరిత్యా పత్రికారచయిత. రాజకీయ పరిజ్ఞానం అధికమైన మోతాదులో సాధించినవాడు, రాయ్ మార్గానుయాయి. నిజానికి రాయ్ మద్రాసు వస్తే రామబ్రహ్మానికి అతిథి. రామ బ్రహ్మం ఆధ్వర్యంలో ఒక చరిత్ర గ్రంథం వెలువడాల్సింది. అన్నట్టు గిడుగు రామ మూర్తి పంతులుగారు 'కడపటి సందేశం' ఇచ్చింది రామబ్రహ్మంగారి 'ప్రజామిత్ర' కార్యాలయంలోనే 'ప్రజామిత్ర' కార్యాలయమానాడు మేధావుల సంఘమస్థానం. 'మాలపిల్ల'కు చలం, రైతుబిడ్డకు గోపీచంద్ రచయితలంటే రామబ్రహ్మం అభిరుచి అర్థం అవుతుంది. తాపీ ఆయనకు మంచి మిత్రుడు. 'మాలపిల్ల' తర్వాత ఆయన చిత్రాలు అంత విజయవంతం కాలేదు. అందుకనే 'మాయలోకం' (లేక గాంభోజరాజు కథ) తీశాడు. అది బ్రహ్మాండంగా విజయవంతమైంది. ఏ సామాజిక లక్ష్యమూలేని 'మాయలోకం' తెచ్చిపెట్టిన డబ్బును చూసి ఆయన క్షోభ పడ్డాడని కొడవటిగంటి, కపిల గోపతి చెప్పారు. ఈతరం దర్శక నిర్మాతలకు ఈ విషయం విడ్డూరంగా ఉండచ్చు. కాని ఆ తరం దర్శకులకు ప్రేక్షకుల పట్ల, దేశంపట్ల కొంత బాధ్యతా, కొంత గౌరవం ఉండేది ఆఖిరు విషయం. 1938లోనే బసవరాజు అప్పారావుగారి గీతాలన్నీ గూడవల్లి రామ బ్రహ్మం 'సినిమా హక్కుల నిమిత్త' కొనేశారు. ఎవరు వాడుకున్నా అభ్యంతరం లేదని కూడా ప్రకటించారు. "పది రూపాయలు సంపాదించడం కంటే ఒక మిత్రుని సంపాదించడం మంచిది" – ఇది ఆయన జీవితత్వం.... అని ప్రకాశరావు చెప్పారు. అలాంటి కూడవల్లి రామబ్రహ్మం ఎన్నో కలలు గని తీద్దామనుకున్న 'పలనాటి యుద్ధం' ఒక సెట్ మాత్రమే పనిచేసి.... రోగ గ్రస్థుడై ఆ చిత్రాన్ని పూర్తి చేయకుండానే మరణించాడు.

'పత్ని' చిత్రంలో కొన్ని దృశ్యాలు [illegible]తమైన కావ్యలక్షణాలు [illegible]రించుచున్నాయి. కోగలన్ మంజీరాన్ని అమ్మడానికి బయలుదేరినప్పుడు ఆబోతు ఎదురై కొయిదువ్వడం కణ్ణగి శాపక్రోధానికి తలించిన యోగ నిష్ఠలో ఉన్న శివుడు ఉరాటుగా మూడోకన్ను తెరవడం, ఆ కంటిలో నుంచి అగ్నిదేవుడు జ్వాలలను మధురై నగరంపై విసరడం.... దృశ్యమానంగా ఉంటాయి. ఈనాటి చిత్రాలు 'వేగంగా' ఉంటాయని అంటూ ఉంటారు. అది అర్థంలేని భావన. ఎందుకనంటే 1930కి ముందు తీసిన



హరి పురుషోత్తమరావు

ఛార్లీ చాప్లిన్ చిత్రాలను ప్రతి ఆదివారం చూపిస్తున్నారు. టి.వి.లో చూస్తే మనకర్థమయ్యే సూత్రం ఒకటే. 'చిత్రవేగం' అనేబంధ సూత్రం ఉండదు. ఒకోచిత్రానికి ఒకోవేగం ఉంటుంది, ఉండాలి. అది కథనూ, కథనాన్నీ పురస్కరించుకొని ఉంటుంది కానీ 'వేగం' అనేది సంపూర్ణ సమగ్ర భావనకాదు. 'పత్ని' సినిమాలో ఆ 'వేగం' స్పష్టంగా కనబడుతుంది. మన ప్రేక్షకులు సినిమా పరిభాష తెలుసుకొని మంచి సినిమాలను చూసే అలవాటు నేర్పరచుకోవాలంటే 'రొడ్డ' కొట్టుడు మాటలను మరచిపోవాలి.

"కనవోయి, కనవోయి
కడుదీన సంఘమోయి
తినతిండిలేని తల్లి తన పిల్లనమ్మజూచె
కనలేని దేశమాత
గర్భాన.... చిచ్చులేచె

ఈ పాట 1989 లో కూడా సమకాలీనంగా ఉంది కాదూ? అయితే ఇటువంటి పాటలు ఇప్పుడు సినిమాలలో వినబడవు. ఇది ఎప్పటిదో., ఏ సినిమాలదో... చెప్పుకుంటారా?

చిత్రలహరి

యువరచయిత(త్రి)లకు

"జ్యోతి" వారపత్రిక 1/4 డమ్మీ సైజులో అతి త్వరలో వస్తున్న కారణంగా, జ్యోతి మాస పత్రికను పాత సైజుకి మార్పు చేశాం ఇక నుంచీ ప్రతీ నెల "జ్యోతి" మాసపత్రికతోపాటు విడిగా పాత పద్ధతిలో ఒక 'నవలిక'ను ప్రత్యేకంగా అందజేయడానికి నిర్ణయించాం ప్రచురించిన 'నవలిక'కు 1000 రూపాయలు పారితోషికం అందజేయడం జరుగుతుంది. సబ్జక్టు విషయంలో నిర్ణయం మీదే.


మరో గమనిక :

కొత్తరచయిత(త్రి)లు పంపే 'నవలిక'లతో సబ్జక్టు బాగుండి చిత్రీకరణ, శైలి విధానం బాగులేని పక్షంలో ఆ మినీ నవలలను 'జ్యోతి' సంపాదక వర్గం 'మళ్ళీ' రాసి ప్రచురిస్తుందని తెలియజేస్తున్నాం.

మినీ నవల, ఎనభై పేజీలు దాటి వంద పేజీలకు మించరాదు. అరఠావుకి ఒక ప్రక్కనే వ్రాయాలి.

మీ 'నవలిక'లను ఈ క్రింది చిరునామాకు స్వంత అడ్రసుగల కవరును జతచేసి పంపండి.

మా చిరునామా :
ఎడిటర్, జ్యోతి
(ఇంటింటి మాస పత్రిక).
చిక్కడ పల్లి,
హైదరాబాద్ – 20



— దేవినేని ఉష



మినీ మిస్టరీ నవలిక

గత సంచిక తరువాయి

"ఆరోజు ఈ ఫోటోలో ఉన్న వ్యక్తి ఏ బస్ అయినా దిగాడేమో ఎక్కాడేమో చెప్పగలవా!" రాజేంద్ర ఫోటో అతని కళ్లముందు పెట్టాడు.

అతను ఆ ఫోటో తేరిపారచూశాడు.

"ఇతను లాస్ట్ బస్ దిగాడు సార్!"

భార్గవ మొహం సంతోషంతో నిండిపోయింది.

"ఎలా చెప్పగలవు నీవు అంత జ్ఞాపకశక్తి ఉందా!" అతన్ని ప్రశ్నించాడు.

"అవును సార్ నేను ఎవరినైనా ఒకసారి చూస్తే మళ్లీ ఎప్పటికీ మర్చిపోను. చిన్ననాటి నుండి నాకు ఆ అలవాటు ఉంది" గర్వంగా అన్నాడు అతను.

"బస్ దిగి ఊళ్లోకి వెళ్లాడా! లేదా బస్ ఎక్కి వెళ్లిపోయాడా!"

"ఊళ్లోకే వెళ్లాడు" అంటూ ఆరోజు తను చూసిన రాజేంద్ర గురించి చెప్పారు అతను.

వింటున్న భార్గవ నిటారుగా అయ్యాడు.

అతని మొహం దిగ్భ్రాంతిగా మారిపోయింది.

"నువ్వు చెప్పింది నిజమేనా!" అతన్ని పట్టిపట్టి చూస్తూ అడిగాడు.

"భలే వారుసార్. అసలు మీరు ఎవరో నాకు తెలియదు మీలాంటి కొత్తవాళ్లకు అబద్ధం చెప్పాల్సిన అవసరం నాకేం ఉంది?"

అతని మాటలు నిజమే అనిపించింది భార్గవకు.

అతను చెప్పిన మాటలు వింటూంటే ఈ కేస్ తేలిపోవటానికి ఎన్నో రోజులు పట్టదు అనిపిస్తోంది.

జేబులోనుండి పదిరూపాయల నోటుతీసి అతనికి ఇచ్చాడు.

"సార్ మీరు తిన్న వేరుశనగ కాయలు అర్థరూపాయివి. దానికోసం పదిరూపాయల చిల్లర నేను ఎక్కడ తేను" అన్నాడు.

భార్గవ అతని భుజం తట్టాడు.

"ఫరవాలేదు ఉంచు" అంటూ.

అప్పటికి ఇక ఈ ఊళ్లో ఉండటం అనవసరం అనిపించింది.

హైదరాబాద్ వచ్చేశాడు.

కళ్యాణ సుందరంగారి ఫోన్ నెంబర్ టెలిఫోన్ డైరెక్టరీ అంతా వెదికి పట్టుకున్నాడు.

ఆ నెంబర్‌కు రింగ్ చేశాడు.

అవతల ఎవరో ఫోన్ ఎత్తారు.

చంద్రను పిలవమని కోరాడు.

చంద్ర లైన్‌లోకి వచ్చింది.

ఆమెను హోటల్ అయోధ్య దగ్గరకు రమ్మని చెప్పి ఫోన్ పెట్టేశాడు.

నాలుగు గంటలు అయ్యేసరికి హోటల్ అయోధ్య దగ్గరకు వచ్చింది చంద్ర.

ఇద్దరూ హోటల్ లోపలకు వెళ్లి ఫామిలీ రూమ్‌లో కూర్చున్నారు.

మధ్యాహ్నం టైమ్ కాబట్టి ఎక్కువగా జనం లేరు.

ఫామిలీ రూం ఖాళీగా ఉంది.

"చంద్రా నీ మీద హత్యాప్ర

యత్నం జరిగిందని అన్నావుకదా" అడిగాడు.

"అవును చెప్పాను కదా! అది వరకూ రూమ్ తలుపులు తీసుకుని పడుకునే దాన్ని. ఇప్పుడలా కాదు. డోర్ లాక్ చేసుకుని పడుకుంటున్నాను."

"మీ అమ్మ దగ్గర పడుకోవచ్చుగా!"

"మైగాడ్! ఆవిడ దగ్గర పడుకుంటే నిద్రపోనివ్వదు. ఏదో ఒకటి మాట్లాడుతూ చంపుకుతింటుంది."

"సరే అయితే అందులో ఉన్న తీసలు మిష్టరీ నేను విడగొట్టగలనేమో అని ప్రయత్నిస్తాను."

చంద్ర కళ్లు మెరిశాయి.

"థాంక్స్! మీరు అందుకు ప్రయత్నిస్తే నేను తప్పక హెల్ప్ చేస్తాను."

"అయితే కొన్ని రోజులు కనీసం నీమీద మళ్లీ హత్యాప్రయత్నం జరిగే వరకైనా నన్ను రాత్రుళ్లు నీ గదిలో పడుకోనిస్తావా ఇఫ్ యూ డోంట్ మైండ్!" అడిగాడు.

చంద్ర మొహం ఎర్రబడిపోయింది.

పెళ్లికాని వాళ్లు. ఇద్దరూ ఒక గదిలో పడుకోవటం అంటే పెద్ద సాహసం చేయటమే అవుతుంది. అదీగాక ఇంట్లో ఎవరికైనా తెలిస్తే తన పరువుపోతుంది. ఛీవాట్లు పెడతారు అని చంద్రకు తెలుసు.

ఆమెలో చెలరేగే భావాలు గ్రహించాడు.

"చంద్రా! నేను నీ రూమ్‌లో పడుకున్నా హంతకుడి వేటలో ఉంటాను తప్ప నీకేం హాని తలపెట్టను!" మాట ఇస్తున్నట్టుగా అన్నాడు.

చంద్ర నవ్వింది.

"మనం ఎటూ కాబోయే భార్యాభర్తలం. మీ మీద నాకు నమ్మకం లేక కాదు. కానీ మా వాళ్లకు తెలిస్తే ఎలా అన్నదే భయం."

"నీ రూం ఎటూ ఒకపక్కగా ఉంది. కాబట్టి నా రాకపోకలు ఎవరికీ తెలియవు."

చంద్ర చివరకు ఒక నిశ్చయానికి వచ్చింది.

"భార్గవా .. అలాగే" తలవూపింది.

"థాంక్స్!" మృదువుగా అరచేత్తో ఆమె చెంప స్పృశించాడు. అతని వేళ్ళు తాకిడికి చంద్రకు షాక్ కొట్టినట్లు అయింది.

తన్మయంగా కళ్ళు మూసుకుంది.

భార్గవ సమక్షం ఆమెకు స్వర్గంలా ఉంటుంది.

ఆ రాత్రి చంద్ర సహాయంతో నిశ్శబ్దంగా భార్గవ చంద్ర రూమ్‌లోకి ప్రవేశించాడు.

చంద్ర గదిలో లైట్ తీసేసింది. భార్గవ కిటికీ దగ్గర ఛైర్ వేసుకుని కూర్చున్నాడు. అక్కడ నుండి చూస్తే మెయిన్‌గేట్ స్పష్టంగా కనిపిస్తోంది. ఆ ఇంట్లోకి ఎవరు వచ్చినా ఎవరు వెళ్లినా చక్కగా కనిపిస్తారు.

"నిద్రపోరా" అడిగింది.

భార్గవ నవ్వాడు.

"నిద్రపోవాలంటే మా ఇల్లు లేదా! నీ మీద హత్యాప్రయత్నం చేసిన వ్యక్తిని పట్టుకోవాలని కదా నేను ఇక్కడకు వచ్చాను."

"అవును" చంద్ర తలవూపింది.

"చంద్రా నువ్వు ఒక్కసారి అన్ని రూముల్లో తిరిగి ఇంట్లో అందరూ ఉన్నారో లేదో చూసిరా" చెప్పాడు.

చంద్ర తలవూపి గదిబైటకు వెళ్లిపోయింది.

భార్గవ చేతినున్న వాచీ చూశాడు. టైమ్ పదిన్నర కావస్తోంది.

అతని మస్తిష్కంలో పనసపూడి బస్‌స్టాండ్‌లో వేరుశనగకాయలు అమ్మే అతని మాటలే గుర్తు వస్తున్నాయి. చంద్ర తిరిగి వచ్చింది.

"ఇంట్లో అందరూ ఉన్నారు. ఎవరి గదుల్లో వాళ్లు పడుకున్నారు."

చంద్ర మరో కుర్చీ తెచ్చుకుని అతని పక్కగా వేసుకుని కూర్చుంది.

"భార్గవా. మీరు రాత్రంతా ఉన్నా ఫరవాలేదు. కానీ తెల్లవారుఝామున నాలుగు తరువాత ఇక్కడ నుండి వెళ్లిపోవాలి. ఐదు గంటలకు మా అమ్మ, పనివాళ్లు లేస్తారు" హెచ్చరిస్తున్నట్టుగా చెప్పింది.

"అలాగే వెళ్లిపోతాను" భార్గవ తలవూపాడు.

గదిలో నిశ్శబ్దత అలముకుంది.

చంద్ర కుర్చీలో కూర్చునే నిద్రపోతోంది. భార్గవ చంద్రవేపు చూశాడు.

బెడ్‌లైట్ వెలుగులో ఆమె పాలరాతి శిల్పంలా కనిపిస్తోంది.

చదువు సంస్కారం అందం అన్నీ కలబోసిన అపురూపమైన ఆమె తనకు స్వంతం. అతని గుండె ఒక్కసారి లయతప్పింది. ఆమెను ఒక్కసారి హృదయానికి హత్తుకోవాలనిపించింది.

అదురుతున్న రెండుచేతులూ ఆమె రెండు భుజాలమీద వేశాడు.

చంద్రకు చటుక్కున మెలకువ వచ్చింది. అంత దగ్గరగా ఉన్న అతన్ని చూసి ఆశ్చర్యపోయింది.

"చంద్రా ఐ లవ్ యూ." ఆమెను ఒక్కసారిగా హృదయానికి హత్తుకున్నాడు.

చంద్రకు ఆ కౌగిలి గిలిగింతలు పెట్టినట్టు ఉన్నా ఆమెలోని వివేకం మేల్కొంది. వయసులో ఉన్న యువతీ యువకులు ఒకే గదిలో ఎందుకు పడుకోకూడదు అని పెద్దలు ఆంక్షలు విధిస్తారో ఇప్పుడు అర్థం అయింది.

సున్నితంగా అతన్నుండి విడిపించుకుంది.

"భార్గవా ప్లీజ్. పెళ్లి అయ్యేవరకు మన హద్దుల్లో మనం ఉంటే బాగుంటుంది." ఆ మాటతో భార్గవ మైకం వదలిపోయింది.

"అయాంసారీ" అన్నాడు.

"ఫరవాలేదు" చంద్ర నవ్వింది.

"చంద్రా నిన్ను చూస్తూ నేను నిగ్రహం కోల్పోతానేమో. నువ్వు వెళ్లి

ఇంకో గదిలో పడుకో" చెప్పాడు. చంద్ర అతని ముక్కు పట్టుకుని ఊపింది.

"మీ మీద మీరే విశ్వాసం కోల్పోతే ఎలా. మనసు సుస్థిరంగా ఉంచుకోవడం నేర్చుకోవాలి."

"థాంక్స్" అన్నాడు.

చంద్ర వెళ్లి మంచంమీద పడుకుంది.

బెడ్‌లైట్ వెలుతురులో చాలా సేపు భార్గవను చూసింది. ఆమెకు త్వరలోనే నిద్రపట్టేసింది.

భార్గవ దాదాపు రెండుగంటల వరకూ కిటికీలో నుండి బైటకు చూస్తూ ఉండిపోయాడు.

రెండు గంటల వరకు అతను ఆశించిన సంఘటన ఏదీ జరుగలేదు. చివరకు ఇక నిద్ర ఆగలేదు. కళ్లు మూతలు పడిపోయాయి. కుర్చీలో తల వెనక్కి వాల్చి నిద్రపోయాడు.

చంద్రకు ఐదు అవుతుండగా మెలకువ వచ్చింది. నిద్రపోతున్న భార్గవను చప్పున లేపింది.

చంద్ర చూపించిన దారి నుండి భార్గవ బైటకు వెళ్లిపోయాడు.

భార్గవ ఇల్లు చేరేసరికి లక్ష్మి టీ కాస్తోంది. రాత్రంతా రాలేదే అడిగింది.

నైట్‌డ్యూటీ పడింది అక్కా అంటూ ఆమె ఇచ్చిన టీ తాగి మడత మంచం వాల్చుకుని నిద్రపోయాడు.

తిరిగి పదిగంటలు దాకా మెలకువ వచ్చింది. అప్పటికి పిల్లలు కాన్వెంటుకు, లక్ష్మి భర్త ఉద్యోగానికి వెళ్లిపోయారు.

ఇల్లంతా నిశ్శబ్దంగా ఉంది. లేచి మొహం, స్నానం పనులన్నీ కానిచ్చాడు.

లక్ష్మి అన్నం పెట్టింది. భార్గవ మళ్లీ మంచం ఎక్కలేదు. అక్కడ నుండి బస్‌లో శ్రీనివాసరావు ఆఫీసు దగ్గరకు వచ్చాడు. లోపలకు వెళ్ళక బైటే ఒకపక్కగా నిలబడ్డాడు. శ్రీనివాసరావు ఇంకా ఆఫీసుకు రాలేదు. వస్తే ఆఫీసు బైట అతని కారు ఆగి ఉంటుంది. ఇప్పుడు కారు లేదు.

అరగంట తరువాత శ్రీనివాసరావు కారు ఆఫీసు ఆవరణలోకి ప్రవేశించింది. కారు దిగిన శ్రీనివాసరావు సరాసరి లోపలకు వెళ్లలేదు.

గేట్‌దగ్గర గూర్ఖాను పిలిచి ఏదో చెప్పాడు. గూర్ఖా లోపలకు వెళ్లి మేనేజర్‌ను పిలుచుకొచ్చాడు.

శ్రీనివాసరావు మేనేజర్‌తో ఏదో చెప్పాడు. అతను వినయంగా తల వూపాడు.

శ్రీనివాసరావు తిరిగి కారు ఎక్కి స్టార్ట్ చేశాడు. అతని కారు ఆఫీస్ దాటి అతని ఇంటివేపుకాక మరోవేపు దూసుకుపోయింది.

భార్గవ చప్పున అక్కడే ఆగి ఉన్న ఆటో ఎక్కాడు.

ముందు కారును ఫాలోచెయ్యి చెప్పాడు ఆటో అతనితో. ఆటో అతను యువకుడు. మీటర్ సరిచేసి ఆటో స్టార్ట్ చేశాడు.

శ్రీనివాసరావు కారు అమీర్‌పేట దాటిపోయి ఇళ్లు తక్కువగా

ఉన్న ఒక ప్రదేశంలో ఆగింది. అక్కడ ఎక్కువ ఇళ్లులేవు. అక్కడ ఒకటి, అక్కడ ఒకటి బిల్డింగ్‌లు విసిరేసినట్టుగా ఉన్నాయి. వూరిపాకలు మాత్రం పది వరకు కనిపిస్తున్నాయి. శ్రీనివాసరావు కారుకు యాభైగజాల ఆవతలగా ఆటో ఆపించాడు భార్గవ.

నేను వచ్చేవరకు వెయిట్ చెయ్యి. అతనితో చెప్పాడు.

గట్టయితే వన్ అండ్ ఆఫ్ చార్జీ ఎక్కువ అవుతుంది సాబ్ ఆటోడ్రైవర్ అన్నాడు.

ఏ సందర్భంలో ఎవరి దగ్గర ఎలా డబ్బులు లాగాలో ఆటోడ్రైవర్లకు బాగా తెలుసు.

ఇస్తాను తలవూపాడు భార్గవ.

శ్రీనివాసరావు కారు దిగి చకచకా ఒక బిల్డింగ్‌లోకి వెళ్లాడు. తనను వెనుక భార్గవ అనుసరిస్తున్నాడన్న సంగతి ఆయనకు తెలియదు. అందుకే ఎటూ చూడకుండా సరాసరి ఆ బిల్డింగ్ లోపలకు వెళ్లిపోయాడు.

గేటుబైట గూర్ఖా అయన్ని చూస్తూనే సలాం చేశాడు. భార్గవ ఆ బిల్డింగ్‌ను బాగా గుర్తుపెట్టుకున్నాడు. తనూ అందులోకి వెళ్లాలంటే గూర్ఖా అడ్డగిస్తాడని తెలుసు. అందుకే అతను లోపలకు వెళ్లే ప్రయత్నం చేయలేదు.

వెనక్కి తిరిగి ఆటో దగ్గరకు వచ్చాడు.

చంద్ర ఆరోజు మొదటిసారిగా కోర్టులో వాదించబోతోంది.

కళ్యాణ సుందరంగారు ఒక చిన్న కేస్ అప్పగించాడు. ఆ ఉదయం తొమ్మిది కావస్తుండగా మేనమామ రూమ్‌లోకి వచ్చాడు. ఆయన స్నానం చేస్తున్నట్టుగా బాత్‌రూంలో నీళ్ల చప్పుడు వినిపిస్తోంది.

చంద్ర వెయిట్ చేస్తూ సోఫాలో కూర్చుంది.

మరి కాసేపటికి నడుంకు టర్కీటవల్ కట్టుకుని శ్రీనివాసరావు బాత్‌రూంలోనుండి బైటకు వచ్చాడు.

ఆచ్ఛాదనలేని అతని ఛాతీమీద అప్రయత్నంగా చంద్ర చూపుపడింది.

చంద్రను చూస్తూ కంగారుపడ్డాడు.

ఏమిటి చంద్రా అంటూ బీరువా దగ్గరకు వెళ్లి చటుక్కున షర్ట్ వేసుకున్నాడు. సాధారణంగా శ్రీనివాసరావు గదిలోకి ఎవరూ రారు. ఎవరయినా వచ్చినా కాలింగ్ బెల్ నొక్కి అతను పర్మిషన్ ఇచ్చాక వస్తారు.

చంద్రకూడా ఎప్పుడూ ఇలా సరాసరి రాలేదు. ఇప్పుడు కోర్టుకు వెళ్లాలన్న తొందరలో, మామయ్య ఆశీస్సులు తీసుకోవాలన్న ఆరాటంతో చప్పున లోపలకు వచ్చింది.

ఆమె అక్కడ ఉంటుందని ఊహించని శ్రీనివాసరావు బాత్‌రూంటవల్‌తోనే గదిలోకి వచ్చేశాడు.

మామయ్యా నేను ఈరోజు మొదటిసారిగా కోర్టులో వాదించబోతున్నాను. నీ ఆశీస్సులకోసం వచ్చాను అంటూ ఒంగి అతని పాదాలు స్పృశించింది.

శ్రీనివాసరావు ఆమెను రెండు

చేతులతో లేవనెత్తి విష్‌యూ గుడ్ లక్ మై బేబీ అంటూ ఆమె నుదుటిమీద చిన్నగా ముద్దుపెట్టుకున్నాడు.

చంద్ర కోర్టుకు వెళ్లిపోయింది.

ఆమె ఆశించినట్టుగానే కోర్టులో ప్రేక్షకులు కూర్చునే బెంచీల్లో ఒకచోట భార్గవ కూర్చుని ఉన్నాడు.

చూపు తనమీద పడగానే భార్గవ నవ్వుతూ చెయ్యి ఊపాడు.

చంద్ర మనసు ఆనందతరంగం అయింది. హుషారుగా వాదించింది.

ఆ కేస్ ఆరోజే ఫైనల్.

చంద్ర ఆరోజు విజయం సాధించింది. తన కేస్ అయ్యాకా తెలిసినవారి వద్ద సెలవు తీసుకుని కోర్టు ఆవరణలోకి వచ్చింది.

అక్కడ భార్గవ రెడీగా ఉన్నాడు.

హల్లో, చటుక్కున వెళ్లి అతని అరచెయ్యి అందుకుంది. చంద్ర మేనమామ కారు తెచ్చింది. ఆమె చెప్తే భార్గవ వెళ్లి స్టీరింగ్ ముందు కూర్చున్నాడు.

భార్గవా. మీతో ఒక ముఖ్య[illegible]ాలి. మనం ఏదైనా పార్కు[illegible] పోదాం.

ఇంత ఎండలోనా. నవ్వాడు.

టైం మధ్యాహ్నం రెండున్నర అవుతోంది

అలా అయితే హోటల్‌కు పోదాం. టిఫిన్ తిని తిరిగ్గా మాట్లాడుకుందాం చెప్పింది.

ఆమె కోరినట్టుగా ఒక హోటల్ ముందు కారు ఆపాడు. ఇద్దరూ ఫామిలీ రూంలోకి వెళ్లారు.

టిఫిన్‌తింటూ అతనితో ఏదో చెప్పింది.

భార్గవ నొసలు ముడిపడ్డాయి. తన మనసులో ఆలోచనలు కూడా చెప్పేశాడు.

భార్గవా, ఇందులో పోలీసుల సహాయం తీసుకుంటే బాగుంటుంది, చంద్ర మొహంలో కంగారు కనబడింది. చంద్ర చేతిమీద చెయ్యివేశాడు భయపడవద్దన్నట్టుగా.

చంద్రా రేపు మధ్యాహ్నం అక్కడకు వెళ్తాను. అంతా సవ్యంగా జరిగి పోతుంది. చంద్ర తలవూపింది.

మధ్యాహ్నం రెండుగంటలు దాటుతోంది.

భార్గవ ఆ బిల్డింగ్ చుట్టూ నాలుగుసార్లు రౌండ్ కొట్టాడు.

మెయిన్‌గేట్‌లో గూర్ఖానిలబడి ఉన్నాడు. అతనికి తెలియకుండా ఆ బిల్డింగ్‌లోకి ప్రవేశించాలి.

వెనకవేపు మామిడిచెట్టు ఒకటి ఉంది. దాని కొమ్మలు ప్రహరీమీద నుండి రోడ్ వేపుకు వేలాడుతున్నాయి.

భార్గవ వాటి సహాయంతో లోపలకు జంప్ చేశాడు.

పెద్ద బిల్డింగ్ అది. లోపల అతన్ని ఎవరూ అడ్డగించలేదు. నిరాటకంగా అన్ని గదులూ తిరిగాడు.

ఒక గదిలో ఉన్నారు ముగ్గురు వ్యక్తులు.

ఆ ముగ్గురూ ఎవరో తేలికగా గ్రహించాడు.

ఇక్కడ గూర్ఖానే కాకుండా కావలా వ్యక్తులు ఉండే ఉంటారని పించింది. బైట గూర్ఖాఉన్నాడు. ఆముగ్గురినీ తను ఇప్పటికిప్పుడు ఇక్కడ నుండి తీసుకు వెళ్ళడం అసాధ్యం పైగాఆ ముగ్గురూ బంధింపబడి ఉన్నారు. ఎవరో లోపలకు వస్తున్నట్టుగా అడుగులు చప్పుడు అయింది. ఉలిక్కిపడ్డాడు. మరోసారి బంధింపబడి ఉన్న వ్యక్తుల్ని చూసాడు ముగ్గురూస్పృహకోల్పోయినట్టుగా నేలమీదపడి ఉన్నారు. వాళ్ళను బంధించిన దుర్మార్గుల చేతుల్లో ముగ్గురూ చిత్రవధ అనుభవిస్తున్నట్టుగా అనిపిస్తోంది.

బైటనుండి అడుగుల చప్పుడు ఇంకా దగ్గర అయింది. భార్గవ చప్పున అక్కడున్న బీరువా చాటు కునక్కాడు. ఆ గదిలోకి ప్రవేశించారు ఇద్దరు వ్యక్తులు.

వీళ్ళు ఇక్కడున్నట్టు ఎవరికీ తెలియదు . ఎప్పటికీ తెలుసుకోలేరు కూడా! ఒకవ్యక్తి గర్వంగా అంటున్నాడు. వీళ్ళను సఫాచేయక ఇక్కడ ఎందుకు సార్! మరోవ్యక్తి అడుగుతున్నాడు.

సంతకాలు చేసేస్తే వీళ్ళను లేపేద్దాం. కానీ వీడు మొండి వెధవ. సంతకాలు చేయటంలేదు కింద పడున్న వ్యక్తిని కసిగా కాలితో నెట్టూ అన్నాడు.

ఆ తరువాత ఇంకా ఏవో మాట్లాడుకున్నారు. బీరువా చాటున నక్కిన భార్గవ అవి అన్నీ విన్నాడు. అతని గుండె వేగంగా కొట్టుకుంది.

ఆ ఇద్దరూ గదిబైటకు వెళ్ళిపోయారు.

అడుగుల చప్పుడు పూర్తిగా దూరం అయ్యాక భార్గవ తను లోపలకు వచ్చిన దారినుండి బైటకు వచ్చేసాడు. అతను ఎన్నో ఆలోచనలతో లక్ష్మి ఇల్లు చేరేసరికి యాదవ్ శారద, ఉన్నారు.

అక్కను చూడగానే భార్గవ చిన్నపిల్లాడిలా అయ్యాడు. చప్పున వెళ్ళి ఆమె ఒళ్ళో తలపెట్టుకున్నాడు. భార్గవా నీ గురించి ఎంత కంగారు పడ్డానురా. డబ్బు పంపించేస్తే చాలు అనుకున్నావా! యాదవ్ వచ్చి నీ గురించి చెప్పాక నాప్రాణం లేచివచ్చింది. ఇక ఒంటరిగా ఉండలేననిపించింది. ఆ అబ్బాయి వెంట వచ్చేసానురా! భార్గవ తల నిమురుతూ ప్రేమగా చివాట్లు వేసింది.

మంచి పనిచేసావు అక్కా! సంతోషంగా అన్నాడు. శారదక్కా వీడుపూర్తిగా మారిపోయాడు. పైగా అమ్మాయితో స్నేహంకూడా! యాదవ రిపోర్ట్ చేసాడు.

శారద భార్గవను నవ్వుతూ చూసింది.

ఏరా నిజమేనా! ఎవరో తాయారమ్మతో తిరుగుతున్నావంట. నువ్వు చెడిపోతున్నావని నాకు భయంగా ఉంది కోపం నటించింది.

అక్కా ప్రేమిస్తే చెడిపోయినట్టేనా! అంటూ లక్ష్మి వేపు తిరిగాడు.

లక్ష్మక్కా! యాదవ్ ఎవరినైనా ప్రేమిస్తే అట్లకాడకాల్చి వాతలు పెట్టు.

వాడిని ప్రేమించేది ఎవరు బాబూ! లక్ష్మి అంది. అందరు ఫక్కున నవ్వారు.

శారదకు చటుక్కున ఏదో గుర్తు వచ్చింది.

భార్గవా! రేపు గాంధీ జయంతి కదూ! వరంగల్ జైల్లో మంచి పరివర్తనకల ఖైదీలను ఐదుగురిని విడుదల చేస్తున్నారట.

ఆ ఐదుగురిలో మధుసూదన్ ఉన్నాడని తెలిసింది. జైల్ నుండి ఆయన లెటర్ రాసాడు.

భార్గవ మొహం దీప్తివంతం అయ్యింది.

అక్క ఇన్నేళ్ళుగా ఎవరి రాక కోసం నిరీక్షిస్తుందో అతనికి బాగా తెలుసు.

అక్కా! మన కష్టాలు తీరిపోయాయి సంతోషంగా అన్నాడు.

రేపు ఉదయం పది గంటలకు వదిలేస్తారట. మనం ఈ రాత్రే వరంగల్ వెళ్ళిపోయి ఉదయాన్నే జైల్ దగ్గరకు వెళ్తే బాగుంటుంది కదూ! శారద ఆశగా అంది.

ఈ రాత్రికా! భార్గవ గొంతులో వెలక్కాయ అడ్డు పడింది. ఈ రాత్రి చాలా ముఖ్యమైన రాత్రి.

అక్కా! రేపు పది గంటలకు కదూ మధుసూదన్ బైటకు వచ్చేది. రేపు ఉదయం బయలుదేరుదాం నచ్చజెవుతున్నట్టుగా అన్నాడు.

రేపు ఉదయం బయలుదేరి సమయానికి చేరుకోగలమా! నాకు అతన్ని ఎప్పుడు చూద్దామా అని తొందరగా ఉంది. అందుకే ఈ రాత్రే అక్కడకు చేరిపోతే ఉదయం తేలికగా జైల్ దగ్గరకు వెళ్ళొచ్చు.

అక్క మనసులో ఆరాటం అర్థంచేసుకోగలడు భార్గవ. కానీ ఇక్కడ అంతకంటే ముఖ్యమైన పని ఉంది.

అక్కా! నీ మాట కాదంటున్నానని కోపంతెచ్చుకోకు. రేపు పదిగంటల కల్లా మధుసూదన ముందు నిన్ను నిలబెడతాను. నచ్చజెవుతున్నట్టుగా అన్నాడు.

శారదక్కా! నేను ముందే చెప్పాను కదా! భార్గవ చాలా మారిపోయాడని యాదవ్ అన్నాడు.

భార్గవ యాదవ్ భుజంమీద చరిచాడు.

నేను మారానో, లేదో అక్కే కనుక్కోగలుగుతుందిలేరా. అక్కా! ఈ ఒక్క రాత్రి నన్ను వదిలెయి. ప్లీజ్! అర్థిస్తున్నట్టుగా అడిగాడు.

అవునండి. భార్గవ ఎంతో ముఖ్యమైన పని ఉంటే కానీ మిమ్మల్ని కాదనడు. అదీకాక వరంగల్ ఇక్కడనుండి గంటలోపే వెళ్ళిపోవచ్చు. ఉదయం వెళుదురు కానీ లక్ష్మి భార్గవను సమర్థిస్తూ అంది.

యాదవ్ తల బాదుకున్నాడు.

పేరుకు స్వంత అక్క నాకు. అయినా అద్దె తమ్ముడిని సపోర్ట్ చేస్తుంది.

లక్ష్మి తమ్ముడిని నవ్వుతూ చూసింది.

శారదా, భార్గవ చాలాసేపు కబుర్లు చెప్పుకున్నారు. ఐదు గంటల తరువాత భార్గవ అక్కడకు దగ్గరలో ఉన్న మెడికల్ షాప్‌నుండి చంద్రకు ఫోన్‌చేసాడు. చంద్రను ఇక్కడకు రమ్మని చెప్పాడు.

మరో అరగంటలో చంద్ర రానే వచ్చింది.

లక్ష్మి చంద్రను మర్యాదగా ఆహ్వానించింది.

శారదక్కా! నీక్కాబోయే మరదలు ఆవిడే యాదవ్ శారద చెవిలో గుసగుసలాడాడు.

భార్గవ చంద్రను అక్కకు పరిచయం చేసాడు. శారద చంద్రను ప్రేమగా పలకరించింది.

అక్కా! నా సెలక్షన్ ఎలా ఉంది గర్వంగా చూసాడు భార్గవ.

పాత చింతకాయ పచ్చడిలా ఉంది. అయినా దొంగకూ, లాయర్‌కూ పెళ్ళేమిటి. ఇక వీడు ఎవ్వటికి ప్రొఫెషన్‌కు పనికిరాడు యాదవ్ గొణుక్కున్నాడు.

చంద్ర ఒక అరగంట కూర్చుని వెళ్ళొస్తానంటూ లేచింది.

భార్గవ ఆమెతోపాటు కారు ఎక్కాడు.

చంద్రా! ఈ రాత్రికి నేను నీ గదిలో పడుకుంటాను.

చంద్ర బుగ్గలు సిగ్గుతో ఎర్రబడ్డాయి.

ఆ రాత్రి అతను తనను కౌగిలించుకోవడం గుర్తువచ్చి.

మాట్లాడు చంద్రా! నీకు ఈ ఒక్క రాత్రే ఇటువంటి ఇబ్బంది అడిగాడు.

అతని స్వరంలో అంతర్లీనంగా ఉన్న కంగారు చంద్ర కనిపెట్టలేదు.

మీరు అడిగితే కాదంటానా ఓ.కే. అంది.

థాంక్ గాడ్ ఇక్కడ ఆపేయి. నేను వెళ్ళిపోతాను అన్నాడు.

చంద్ర కారు ఆపింది.

తొమ్మిది తరువాత వస్తాను చెప్పాడు.

చంద్ర తలవూపి కారు ముందుకు దూకించింది.

భార్గవ ఇంటికి తిరిగి వచ్చేసాడు.

లక్ష్మి, శారద కలసి కబుర్లు చెప్పుకుంటూ వంటచేస్తున్నారు. లక్ష్మి భర్త పిల్లలకు చదువు చెప్తున్నాడు.

లక్ష్మిది చాలా కలుపుగోలు తత్వం. అందుకే భార్గవ ఇక్కడే ఉంటున్నా, శారధ వచ్చినా ఆమె విసుగు తెచ్చుకోలేదు.

మంచితనం మూర్తీభవించిన ఆ ఇద్దరినీ ఆరాధనగా చూసాడు భార్గవ.

యాదవ్ బావగారు తెచ్చిన ద్రాక్షపళ్ళు నీళ్ళలో వేసి కడుగుతున్నాడు.

ఒరేయ్ ఇవాళ వేటకు ఎటు వెళ్తున్నావు. భార్గవ చిన్నగా అడిగాడు స్నేహితుడిని.

యాదవ్ భార్గవను చిరుకోపంగా చూసాడు.

నీకేం బాబూ మంచి దారికి మళ్ళావు. నేను దొంగతనం తప్ప మరో పని చేతకాని వెధవను.

అది మానేయరా! నేను చంద్రతో చెప్పి మంచి ఉద్యోగం ఇప్పిస్తాను.

యాదవ్ కళ్ళు మెరిసాయి.

తప్పకుండా ఇప్పిస్తుందంటావా!

ఓ నేను ఏది చెప్పినా కాదనదు. ప్యార్! భార్గవ మాట ఇచ్చాడు.

సరే నువ్వు ఉద్యోగం ఇప్పించే వరకూ నన్ను ఇలా బ్రతకనీ గురూ!

అంటే! భార్గవ కనుబొమలు ముడిపడ్డాయి.

దొంగతనం మానవంటావా!

నువ్వు ఉద్యోగం ఇప్పించగానే మానేస్తాను. హామీ ఇస్తున్నట్టుగా భార్గవ చేతిలో చెయ్యి వేసాడు యాదవ్.

ఎనిమిది గంటలకు అందరూ కబుర్లు చెప్పుకుంటూ భోజనాలు చేసారు.

భార్గవా! ఇవాళ మీ ఇద్దరూ నా దగ్గర పడుకోండి. కబుర్లు చెప్పుకుందాం శారద భార్గవను, యాదవ్‌ను అడిగింది.

భార్గవ గతుక్కుమన్నాడు.

అక్కా! ఈ రాత్రి నాకు ముఖ్యమైన పని ఉంది. అన్నాను కదా.

అంటే ఇంట్లో ఉండవా ఎక్కడికి వెళ్తావు. యాదవ్ అనుమానంగా చూసాడు.

నీ వెధవ అనుమానాలు నువ్వు! విసుక్కున్నాడు భార్గవ.

అక్కా రేపు నీకు అంతా చెప్తాను. ఈ ఒక్కరాత్రికి మాత్రం ప్లీజ్! బ్రతిమాల్తున్నట్లుగా చూసాడు.

సరేరా నువ్వు ఎక్కడికి వెళ్తావో నాకు అనవసరం. రేపు ఉదయం ఆరు గంటలకల్లా నా కళ్ళముందు ఉండాలి. మనం వరంగల్ వెళ్ళాలి. శారద చెప్పింది.

అలాగే అక్కా! భార్గవ మాట ఇచ్చాడు.

భార్గవ లుంగీ, షర్ట్ తీసేసి ఫాంట్, షర్ట్ వేసుకుని లక్ష్మి, శారదతో చెప్పి బైటకు వచ్చాడు.

యాదవ్ కూడా భార్గవ వెంట కొంత దూరం వచ్చాడు.

యాదవ్ నువ్వింక వెనక్కి వెళ్ళు. పాపం నా. గురించి శ్రమ తీసుకుని ఇప్పటికే చాలా దూరం వచ్చావు. భార్గవ అన్నాడు.

గురూ ఈ రాత్రుళ్ళు నీ పయనం చూస్తే నాకు ఒకటి అనిపిస్తోంది. సందేహంగా అన్నాడు యాదవ్.

ఏమిటి. నవ్వుతూ ప్రశ్నించాడు భార్గవ.

నువ్వు చిల్లర దొంగతనాలు మానేసి ఏదైనా పెద్ద గాంగ్‌లో చేరావనిపిస్తోంది.

భార్గవ మొహం కోపంతో ఎర్రబడింది.

షటప్! అంటూ యాదవ్ మూతిమీద కొట్టాడు.

నీకు చెప్పకూడని రహస్యం కాదు. కానీ నీ నోట్లో నువ్వు గింజనానదు. అదీ భయం. రేపు ఉదయం అసలు సంగతి చెప్తాను. కానీ బుజ్జీ నువ్వు ఇవాళ్టికి వెళ్ళిపోమ్మా! యాదవ్ గడ్డం పట్టుకుని బ్రతిమాలాడు. సరే భార్గవను అనుమానంగా చూస్తూ వెనక్కి తిరిగాడు యాదవ్.

కర్మ వీడు ఇక మారడు నుదురుకొట్టుకుంటూ ముందుకు సాగాడు భార్గవ.

చంద్ర అతని కోసం ఎదురు చూస్తూ గది ముందు నిలబడింది.

భార్గవ లోపలకు రాగానే తలుపులు మూసేసింది.

ఇంట్లో అందరూ పడుకున్నట్టున్నారు. ఇల్లంతా నిశ్శబ్దంగా ఉంది.

మీ మామయ్య వచ్చారా! అడిగాడు.

వచ్చారు చెప్పింది.

భార్గవ చంద్ర బెడ్‌మీద పడుకున్నాడు.

చంద్ర దుప్పటి ఒకటి తెచ్చి అతనికి కప్పింది.

భార్గవ తలమీదుగా కప్పుకున్నాడు.

చంద్ర అది లాగేసింది.

తల మీదుగా ఎందుకూ! నేను ఇప్పుడే పడుకోను. కాసేపు మాట్లాడుకుందాం చిన్నగా చెప్పింది.

మాటలా నీకూ, నాకూ మాటలు ఏమున్నాయి! అందులోనూ పడుచు జంట రాత్రుళ్ళు మాట్లాడుకోరు చిలిపిగా కన్నుగీటాడు.

మరి, ప్రశ్నించింది.

ఇలా పడుకో చెప్తాను. తన పక్కన చెయ్యి పెట్టి చూపించాడు

చంద్ర మొహం సిగ్గుతో ఎర్రబడిపోయింది.

ఛా మీతో మాట్లాడటం బుద్ధి తక్కువ! అంటూ తను పక్క గదిలోకి వెళ్ళిపోయి అక్కడ పక్కవర్చుకుని పడుకుంది.

భార్గవ ఆమె గదిలో పడుకున్న సంగతి ఆ ఇంట్లో ఆమెకు తప్ప మరెవరికీ తెలియదు.

భార్గవ నిద్రపోయే ప్రయత్నం చేయలేదు.

చంద్రే తలుపులు తీసే వెళ్ళింది.

తలవరకూ కప్పుకున్న ముసుగులో నుండి ఎక్స్‌రే లాంటి కళ్ళతో చూడసాగాడు.

ఆ దుప్పటి చాలా పల్చనిది బెడ్‌లైట్ వెలుతురులో దుప్పట్లో నుండి స్పష్టంగా కనపడుతోంది గదంతా.

రెండు గంటలు గడచిపోయాయి.

హాల్లో ఉన్న గోడ గడియారం పన్నెండు గంటలు కొట్టింది.

ఊపిరి బిగబట్టి దుప్పట్లో నుండి చూస్తున్నాడు.

హఠాత్తుగా అతని మీద ఏదో నీడ పడినట్టు అయింది.

చప్పున ముసుగు తొలగించి చూసాడు.

కత్తి ఎత్తి భార్గవను పొడవబోతున్న ఆకారం కనిపించింది.

భార్గవ ముసుగు తీయగానే ఆ ఆకారం పొరపాటు గ్రహించింది.

భార్గవ మెరుపులా లేచి ఆ ఆకారం చెయ్యి గట్టిగా పట్టుకున్నాడు.

ఇద్దరూ చాలాసేపు పెనుగులాడారు.

చివరకు భార్గవే గెలిచాడు.

మంచంమీద సిద్ధంగా పెట్టుకున్న తాడు విప్పి ఆ ఆకారం రెండు చేతులూ కలిపి కట్టేసాడు.

ఆ ఆకారం వదిలించుకోవాలని గింజుకుంది. వీలుపడలేదు. కింద పడింది.

చంద్ర ఆ గదిలోకి వచ్చింది

చంద్ర లైట్‌వేసింది.

ఎదురుగా కనిపించిన వ్యక్తి ఎవరో చంద్రకు తెలియలేదు.

భార్గవా ఎవరు ఇతను. ఆశ్చర్యంగా అడిగింది.

ఇతన్ని ఆమె కనీసం ఒక్కసారైనా చూడలేదు. అటువంటిది ఇతను తన మీద హత్యా ప్రయత్నం ఎందుకు చేస్తున్నాడో ఆమెకు అర్థంకాలేదు.

చంద్రా ఇతను రాజేంద్ర చెప్పాడు భార్గవ.

అయినా చంద్రకు అర్థంకాలేదు.

ఉండండి మామయ్యను పిలుచుకు వస్తాను అంటూ కదలబోయింది.

మీ మామయ్య ఇక్కడలేరు ఆపాడు భార్గవ.

మరి చంద్ర కళ్ళు పెద్దవు అయ్యాయి.

అంతా వివరంగా చెప్తాను. నువ్వు ముందు పోలీసులకు ఫోన్ చెయ్యి చెప్పాడు.

చంద్ర పోలీసులకు ఫోన్‌చేసింది.

ఆమె మాటలకు తాయారుకు మెలకువ వచ్చింది. చంద్ర మేనమామ గదిలోకి వెళ్ళింది.

ఆ గదిలో శ్రీనివాసరావు లేడు. కానీ ఆయన ఫాంట్, షర్ట్, ఒక విగ్గు, మాస్క్ ఒకటి సోఫాలో కనిపించాయి.

వింతగా వాటిని పరిశీలించింది. ఆ మాస్క్ తన మొహం మీద పెట్టుకుని అద్దంలో చూసుకుంది.

శ్రీనివాసరావు మొహంలా ఉంది.

ఆమెకు అర్థం అయి, అవనట్టుగా ఉంది.

పోలీసులు వచ్చేశారు.

గోపాలరావు, శ్రీదేవి తాయారుకు ఏం జరిగిందో అర్థంకాలేదు.

ఇంట్లో వ్యక్తులు అయినా తమకు తెలియకుండా చంద్ర గదిలో ఇద్దరు మగవాళ్ళు ఉండటం, పోలీసులు రావడం అంతా ఆశ్చర్యంగా ఉంది.

పోలీసులు భార్గవ, చంద్ర దగ్గర స్టేట్‌మెంట్ తీసుకుని రాజేంద్రను అరెస్ట్‌చేశారు.

ఆ రాత్రే భార్గవ చూపించిన బిల్డింగ్‌మీద దాడిచేసారు పోలీసులు.

అందులో బంధింపబడి ఉన్నారు.

శ్రీనివాసరావు, మందాకినీ, నరేష్.

ముగ్గురినీ పోలీసులు హాస్పిటల్‌లో జాయిన్‌చేశారు.

ఆ బిల్డింగ్‌లో ఉన్న గూర్ఖాను, రాజేంద్ర అనుచరుడినీ అరెస్ట్‌చేశారు.

మిష్టర్ భార్గవా! పోలీస్ డిపార్ట్‌మెంట్ జోక్యంలేకుండా ఒక హంతకుడినీ మారువేషాలతో ఒక కుటుంబాన్ని నామరూపాల్లేకుండా చేయబోయిన కిరాతకుడిని మాకు అప్పగించావు. కంగ్రాట్స్.

సమాప్తం.

16 వ పేజీ తరువాయి

సీతాపతి భార్య కోటీశ్వరికి వెర్రిపిచ్చి ఉందని మూర్తి నమ్మకం. ఉదయమొకసారి వస్తుంది. రెండు మూడు నగలు లాకర్లో దాచుకోవాలన్నట్టు చెబుతుంది. తిరిగి మధ్యాహ్నం వస్తుంది. ఉదయం లాకర్లో ఉంచిన ఒక నగను తీసుకోవాలని చెబుతుంది.

మూర్తికి నమ్మకం కుదిరిపోయింది. కోటీశ్వరి ఎంత పిచ్చిది కాకపోతే లాకర్లో ఏం పెడుతున్నది. తనకెందుకు పూసగుచ్చినట్టు వివరిస్తోంది! అసలు ఏ కష్టమరూ తన రహస్యాలూ ఇతరులకి తెలియకూడదని కదా లాకరు తీసుకుంటాడు. మరి తనకెందుకు చెబుతున్నట్టు! ఆవిడ నవ్వు కూడా వెకిలిగానే ఉంటుంది.

"హ్హా హ్హా.... మీ బాంకు వంటి మంచి బ్యాంకు ఇంత వరకూ చూడలేదండీ. ఎంత మంచి సేవ చేస్తారండీ కష్టమర్లకు. హ్హా హ్హా హ్హా.... అంతే కాదండీ మాకు మీరు లాకర్ అద్దె వసూలు చేసేది వంద రూపాయలు మాత్రమే. కానీ వేం అందులో ఎన్ని లక్షల విలువైన బంగారమేనా దాచుకోవచ్చు హ్హా హ్హా హ్హా....

"ఇంతకీ మీరెన్ని లక్షలు దాచారు మాడం !"

"పాతిక లక్షల రూపాయల విలువైన బంగార. హ్హా హ్హా... అంతా మా వారి బలవంతం మీదే..... హ్హా.... వ్యాపారంలో ఆయన దివాలా తీశారు మీకు తెలుసా !యింట్లో ఉంటే అప్పుల వాళ్ళు బంగారం ఎత్తుకు పోతే ఏంచేయ వి దేవుడా... అందుకే.... మీ లాకర్‌లో బంగారం... హ్హా.... " ఒక్క క్షణం ఆగి "రెండు విలువ వజ్రాలు దాచాం !" అంది.

"ఏమాత్రం వుంటుంది కోటీశ్వరిగారూ ! వాటి విలువ ?"

తెలీదండీ ! మా వారికి ఈ మధ్య వజ్రాల పిచ్చి పట్టింది !"

"ఇన్స్యూర్ చేయించారా !"

"ఆ సంగతులన్నీ నాకేం తెలుస్తాయి చెప్పండీ ! హ్హా హ్హా ...."

మూర్తి లొట్టలు వేశాడు.

ఈ దేశంలో దాక్కోవడం సులువు. ఎంత సులువంటే పోలీస్ స్టేషన్ ప్రక్క యింట్లో దాక్కుంటే అసలెవడికీ అనుమానం రాదు.

"కోటీ నీజ ఆస్తి మొత్తం ఎగరేసుకు పోతాను చూడు.

"వజ్రాలు దాచాను కదా హ్హా హ్హా హ్హా..... వాటిని పూటకోసారైనా చూసుకుంటాను. మీ కభ్యంతరమా !"

"అబ్బే !...." గుటక వేశాడు మూర్తి.

"నువ్వు ఎన్నిసార్లు వస్తే మాకేమభ్యంతరం లేదు. ఆఫ్టాల్! నువ్వు లాకర్ తెరవడానికి వచ్చినపుడల్లా మాస్టర్ కీ తో నేను తయారవ్వాలి అంతేకదా ! ఏం ఫర్వాలేదు కోటీశ్వరీ ! నీ ఆస్తి మొత్తం ఎగరవేసుకు పోయేముందు. సాకాపాటి సర్వీసు చేయకపోతే ఎలా చెప్పు.... !

"హ్హా.... హ్హా.... హ్హా.... ఇలా అడుగుతున్నందుకు ఏమీ అనుకోవద్దండీ.... మాస్టర్‌కీ ఒక్కదానితో లాకర్ తెరుచుకోదు కదా !"

"అబ్బే !..."

"అమ్మ దొంగముండా ! నీ పొట్టలో ఎన్ని తెలివితేటలే !

లాకర్ తెరచి తన నగా నట్రా చూసుకొని తిరిగి వెళ్ళిపోయింది కోటీశ్వరి.

ఆమె వెళ్ళిపోయాక రాజా వచ్చాడు బాంక్ రద్దీ కూడా తగ్గింది.

మూర్తి రాజా కలిసి డూప్లికేట్ తాళం చెవులతో లాకర్ నెంబరు తెరిచారు. వాళ్ళ కళ్ళు చెదిరిపోయాయి. నగలు మిలమిలలాడుతున్నాయి. చిన్న పెట్టెలో ఎర్రటి ముఖమల్ మీద రెండు వజ్రాలు కళ్ళు మిరుమిట్లు గొలుపుతున్నాయి.

"మరో గంటలో సీతాపతి వస్తాడు.!" బాంబు పేల్చాడు రాజా.

వెళ్ళొద్దండీ

పరబ్రహ్మంకు మతి మరపు ఎక్కువ. ఒకరోజు
"ఏమేవ్ మాణిక్యం ఊళ్ళోకి ట్యూబెక్టమీ ఆపరేషన్ చేసేవాళ్ళు వచ్చారట."
ఎగురుకుంటూ వచ్చి చెప్పాడు.

ఖర్మ! అందుకనే మిమ్మల్ని వీధిలోకి వెళ్ళద్దనేది." కంగారు పడింది మాణిక్యం.

"సీతాపతి వస్తాడా! నీకెలా తెల్సు?"

"ఐదు వజ్రాలు కొన్నాడు."

"అబ్బర్ర్... నష్టాల్లో మునిగి తేలుతున్నట్లు చెబుతావు నీవు వజ్రాలు ఎలా కొన్నాడు."

"కోటీశ్వరికి మేనత్తద్వారా సంక్రమించిన పొలాలున్నాయి. వాటిని వజ్రాల్లోకి ఫిరాయించాడు. వాటిని కూడా కలుపుకుంటే మనకో కోటి రూపాయలు అవుతాయి."

"భలే బావుంది. డబ్బులేని కోటీశ్వరి సదరు మొగుడికి మిగిలిపోతుంది. కోటి రూపాయలు మనకి మిగిలిపోతాయి."

"ఫిఫ్టీ.... ఫిఫ్టీ...."

"నువ్వు వాళ్ళ ఇంట్లో ఏలినాటి శనిలా చేరడం ఎంత మంచిదయింది రాజా!" మూర్తి చటుక్కున రాజును కౌగలించుకున్నాడు. రాజుకూడా ఊరుకోలేదు. ఆ వుత్సాహం అలాంటిది.

"కానీ వాళ్ళకు తెలీదు. వాళ్ళిద్దరిలో ఒకరికి అది మృత్యు కౌగిలి."

* * *

సీతాపతి పెద్ద సూట్‌కేస్‌తో వచ్చి లాకరు వద్దకు వెళ్ళాడు. రాజు మారు వేషంలో కష్టమర్ల మధ్య కలిసిపోయాడు. మూర్తి తన వద్దనుండి మాష్టరు కీ తో లాకరు తెరచి తిరిగి తన ఛాంబర్‌లోకి వెళ్ళిపోయాడు.

మూర్తికి కాళ్ళూ చేతులూ ఆడడం లేదు.

పలాయనానికి పథకం సిద్ధమయ్యింది. ఫ్లయిట్‌లో కలకత్తా పారిపోతాడు తాను.

సీతాపతి పెద్ద సూట్‌కేస్‌తో ఎందుకొచ్చాడు? లాకర్ మొత్తం ఖాళీ చేయడంలేదు కదా! తన పలాయనం సక్సెస్ అవుతుందా?

ఏమో.... రాజుగాడు డబుల్ ప్లే చేస్తున్నాడేమో వెధవ.... డబుల్ క్రాస్ వెధవ! వాడిని నమమని ఎవడు చెప్పాడు. తానో బుద్ధి తక్కువ వెధవ! తన ఫ్లయిట్ కేన్సిల్ కాదుకదా!

పది నిమిషాల్లో సీతాపతి తన పని ముగించుకొని మూర్తి ఛాంబర్‌లోకి వచ్చాడు.

అతడి వెంట సూట్కేసుంది.

"అయిదు నిమిషాల్లో మా ఆవిడ వస్తుంది. పిచ్చిది. చూశారుకదా! నన్ను నమ్మదు! పూట పూటకే లాకర్ తేరచి చూసుకోవడం అంటే ఎంత ఇబ్బంది.... ఇటు మీకు అటు తనకు...."

"అబ్బే చెమటలు కక్కాడు మూర్తి.

లాకర్లో ఆస్తి ఉంది.... సీతాపతిని రాజునూ తాను అనవసరంగా అనుమానించాడు. తనతో చేయి కలిపితే కదా రాజుగాడికి లాభం!"

సీతాపతి చిలక నవ్వులు నవ్వి వెళ్ళిపోయాడు.

సీతాపతి చెప్పినట్లే అయిదు నిమిషాల్లో కోటీశ్వరి వచ్చింది.

"మా వారికి వజ్రాల పిచ్చి బాగా పట్టేసిందండీ –" మరలా అదే పిచ్చి నవ్వు.

"ఏం! మరలా వజ్రాలు కొన్నారా!"

"ఒకటా! రెండా! మొత్తమైదు కొన్నారు. ఇప్పటికి రెండు వజ్రాలున్నాయి కదా! ఇంకెందుకు చెప్పండి— హ్హీ హ్హీ హ్హీ...." ఉంగ ఫ్లయిట్‌లో కలకత్తా పారిపోతాడు తాను.

"లాకర్ తెరవమంటారా?"

"వద్దు.... హ్హీ హ్హీ....!"

"అదేమిటి! మరెందుకొచ్చారు?"

"మీతో ఒకసారి మాట్లాడాలి"

"ఏమిటండోయ్...."

"మీకు తెలివితేటలున్నాయి. సమర్థత ఉంది. మనం ఇద్దరం కలిస్తే...."

"మూర్తి గుటక వేశాడు.

ఏమంటోంది కోటీశ్వరి! ఇది బాగానే ఉంది. తాను రాజు గాడికి లెంపకాయ ఇచ్చి ఏకంగా కోటీశ్వరితో లేచిపోవచ్చు!

"గుడ్.... ఇంతకాలం నేను పిచ్చి నవ్వులు నవ్వాను కదూ!"

మూర్తి ఆమె కళ్ళలోకి ఆమె వంటి నునుపుల్లోకి మొదటిసారిగా చూశాడు.

కళ్ళు జిగేల్ మనిపించే అందం కోటీశ్వరిది!

డబ్బు కూడా ఉంది. పైగా తనంటే మోజు పడుతోంది. ఒక మగాడికి ఇంతకంటే ఏం కావాలి!

"లాకర్ నేను తెరవను: మన ఇద్దరి తరఫున మీరే తెరుస్తారు." అంది కోటీశ్వరి ముద్దుగా.

మూర్తికి ఈసారి డూప్లికేట్ తాళం చెవిని బంగాళాఖాతంలోకి విసిరెయ్యాలని పించింది. కోటీశ్వరి చేతిని తన చేతిలోకి తీసుకుని ప్రేమగా నిమిరాడు.

వాళ్ళిద్దరిలో ఒకరికది మృత్యు స్పర్శ!

అమితోత్సాహంగా లాకర్ తాళం కోటీశ్వరి దగ్గర తీసుకొని లాకర్ గదిలో తొమ్మిదో నెంబరు లాకరు తెరిచాడు మూర్తి.

లాకర్లో నగలు లేవు వజ్రాలు లేవు.

కానీ.... ఏమిటది..... గిలగిల ఎగురుతూ వచ్చి..... అరే అరే.... పై త్రుళ్ళి మొహం మీద ఒకటే పోటు.....

వ్రేలెడు లేదు.

నురగలు కక్కుతూ క్రింద పడిపోయాడు మూర్తి. చచ్చిపోయేముందు కూడా మూర్తికి అరుదైన విషసర్పం గురించి తెలియలేదు.

నిజానికి అతడి మరణం క్షణంలో వెయ్యోవంతులో కాటేసింది.

ఛాంబర్‌లో కోటీశ్వరి.

కష్టమర్ల మధ్య రాజు మూర్తితో చేసుకున్న ఒప్పందం గురించి కలలు కంటూ ఇంకా అలాగే వెయిట్ చేస్తున్నాడు.

ఎటొచ్చి కల నిజమయింది సీతాపతి ఒక్కడిదే!

కలకత్తా ఫ్లయిట్ కోసం ఎయిర్ పోర్టులో స్థంబం చాటున నిలబడ్డాడు సూట్‌కేసుతో.

పురాణం శ్రీనివాస శాస్త్రి కథ
'పల్లకీలో శవం' వచ్చే సంచికలో

అనువాద కధ



ముత్యాలు

మూలం:
సోమర్‌సెట్ మామ్

అనువాదం:
భార్గవీ. పి. రావు

నాకెందుకో గానీ మాక్స్ కెలెడీ అంటే ఇష్టం లేదు.

అతన్ని గురించి సాంతం ఏమీ తెలియకుంటేనే అయిష్టత ఏర్పడిపోయింది. అప్పుడే యుద్ధం ముగిసిన రోజులవి. ఓడల్లో అమితమైన రద్దీ ప్రయాణం చెయ్యాలంటే ఎన్నో అవస్థలు పడవలసి వచ్చేది. ఏజంట్ల మీద ఆధారపడి వాళ్ళు ఏర్పాటు చేసిన ఏదో ఒక ఓడలో, ఎటువంటి కాబిన్‌లోనైనా సర్దుకు పోవడం తప్ప గత్యంతరం ఉండేది కాదు. మనకంటూ ప్రత్యేకమైన కాబిన్ దొరకడం దుర్లభం. అలాంటి ఓ సందర్భంలో రెండు బెర్తులున్న ఒక కాబిన్‌లో నాతోపాటు మాక్స్ కెలెడా పేరుంధవగానే ఎంతో నిస్పృహగా దనిపించింది. ఆ తలపే ఊపిరి ఆడనట్లనిపించింది. ఒక అపరిచిత వ్యక్తితో పద్నాలుగు రోజులు ఒకే కాబిన్‌లో గడపడం అంత తేలిక కాదు. (నేను సాన్‌ఫ్రాన్సిస్కో నుండి యాకోహామా వెడుతున్నాను. కానీ అపరిచిత వ్యక్తి ఏ స్మిత్ అయినా బ్రెయిన్ అయినా కాని బావుండును.

నేను ఓడ ఎక్కి కేబిన్ చేరుకునేటప్పటికి మాక్స్ కెలెడా తన సామాన్లన్నీ సర్దేసుకున్నాడు.

అసమానుల వాలకం కూడా నాకు నచ్చలేదు. పెద్ద సైజు పెట్టి, బేడా అన్నిటి మీదా అవసరానికి మించినన్ని లేబిల్స్ వచ్చేట్లుగా అనిపించింది. తన టాయిలెట్ సామ్ఫాటినీ బయటకు తీసి అద్దం దగ్గర అమర్చేసుకున్నాడు. గెడ్డ గీసుకొనే సామాన్లు, తలకు రాసుకొనే క్రీము, సెంట్ సీసా, బ్రెష్, దువ్వెన, అన్నీ ఖరీదైనవే ! అవి అతని ఆడంబరాన్ని ఎలుగెత్తి చాటుతున్నట్లుగా అనిపించింది. నా కెందుకో కెలెడా అభిరుచులు నచ్చలేదు. కేబిన్ నుండి బయటకొచ్చి స్మోకింగ్ రూంలో కూచుని పేక ముక్కలు బయటకు తీసి పేషెన్స్ ఆడటం మొదలెట్టాను. అంతలో ఎవరో వ్యక్తి నా దగ్గరకు వచ్చి మీ పేరు ఫలానా కదా అని పలకరించాడు.

నేను మిస్టర్ కెలెడా అని పళ్ళన్నీ బయట పెట్టి నవ్వుతూ నా పక్కన కూచున్నాడు.

అలాగా, మనం కేబిన్ షేర్ చేసుకుంటున్నాం కదూ అన్నాడు.

అదృష్టవశాత్తు ప్రయాణంలో మనకెటువంటి తోడు లభిస్తుందో మనం ఊహించలేం కదూ? మీరు ఇంగ్లీషువారని తెలిసే టప్పటికి నాకు అమిత సంతోషం వేసింది నాకెప్పుడూ ఇంగ్లీషు వాళ్ళంతా కలిసి ఉండాలనిపిస్తుంది. నేనేం చెప్పదలుచుకున్నానో మీకు అర్థమయిందనుకొంటాను.

నేను కళ్ళెత్తి చూసి మీరు ఇంగ్లీషు వారా అన్నాను. ఏం నన్ను చూస్తే అమెరికన్‌లా కనిపిస్తున్నానా? నేను చూబిస్తున్నట్లుగా జేబులోంచి పాస్ పోర్టు తీసి నా మొహానికి దగ్గరగా ఊపాడు.

జార్జి ప్రభువు పాలనలో ఇంగ్లండులో చాలామంది పిచ్చివాళ్ళు ఉండేవారు. అందులో ఇతనొకడయి ఉండాలి. మిస్టర్ కెలెడా కొంచెం పొట్టిగా లావుగా ఉండేవాడు. రంగు కూడా నలుపే కాని పొడవాటి ముక్కు, పెద్దగా అనిపించే అతని కళ్ళు అతని ముఖానికి ఒక విధమైన చురుకుతనం కలిగించింది. అతని మాటల్ని హావ భావాల్ని చూస్తే ఇంగ్లీషు వాడిలా అనిపించడు. ఎందుకో అతని పాస్‌పోర్టుని ఇంకొంచెం పరీక్షగా చూడవలసిందనిపించింది.

మీరేం తీసుకుంటారు అని అడిగాడు కెలెడా. అతని వంక కొంచెం అనుమానంగా చూశాను. ప్రొహిబిషన్ గట్టిగా అమలు పరచడం వల్లేమో ఓడంతా డ్రైగా ఉంది. నాకు తాగాలని గట్టిగా అనిపించలేదు. అతను నన్నుచూసి తత్వవేత్తలా నవ్వాడు. విస్కీ సోడాతో కలిపి తీసుకుంటారా? లేక డైమార్టీనియా మీరు చెప్పడమే ఆలస్యం అంటూ రెండు జేబుల్లోంచి రెండు సీసాలు తీసి టేబుల్‌పైన పెట్టారు. స్టూవర్ట్‌ను పిలిచి గ్లాసులు, ఐసుముక్కలు తెప్పించాడు.

ఒక గుక్క తాగి మీరు కలిపిన కాక్‌టైల్ చాలా బాగుంది అన్నాను.

నా దగ్గర ఇంకా స్టాకు ఉంది. ఈ ఓడలో మీ వాళ్ళెవరైనా ప్రయాణం చేస్తుంటే చెప్పండి. మీ ఫ్రెండు కెలెడా దగ్గర అన్ని రకాల లిక్కర్లూ ఉన్నాయని.

మాక్స్ కెలెలెడా మాటకారి. అస్తమానం న్యూయార్కు గురించీ, శాన్‌ఫ్రాన్సిస్కో గురించీ మాట్లాడేవాడు. నాటకాలనీ సినిమాలనీ, రాజకీయాల్ని విమర్శించే వాడు. దేశభక్తి మాత్రం అందరికంటే ఓ పిసరంత ఎక్కువే అనిపించేది. అయినా అతనంటే నాకెందుకో అంతమంచి అభిప్రాయం కలగలేదు. నన్నెంతో ఎరిగున్నవాడిలా నా పేరు ముందు మిస్టర్ అని కూడా కలపకుండా పిలిచేవాడు నేదో పెద్దవాణ్ణనీ గొప్పవాణ్ణనీ కాదుగానీ నాకెందుకో అతని ధోరణి నచ్చలేదు. అతనితో ఏదో కాసేపు మాట్లాడాననిపించింది. మళ్ళీ పేషన్సు ఆడుకోసాగాను.

ఈ మూడు మీద నాలుగెయ్యండి అన్నాడు కెలెడా. పేషన్సు ఆడేటప్పుడు ఎవరైనా కల్పించుకొని ఆట పాడు చేస్తే చిర్రెత్తు కొస్తుంది.

చూశారా ముక్కలు ఎలా కలిశాయో! ఆ పది మీద జాక్‌పెట్టండి అని గట్టిగా అన్నాడు.

నా మనసులో కోపాన్ని నొక్కిపట్టి ఆటయిందనిపించాను. నా చేతిలోని ముక్కలు లాక్కొని మీకు పేక ముక్కల్తో ట్రిక్కులు చేయటం వచ్చా? అన్నాడు. నాకు అలాటి గమ్మత్తులు ఇష్టం ఉండవు అన్నాను నిర్దాక్షిణ్యంగా

సరే ఇదొక్కటీ చూడండి అంటూ ఒకదాని తరువాత ఒకటి మూడు ట్రిక్కులు చూపించాడు. నేనక్కడనుంచీ జారుకునే ప్రయత్నంలో డయినింగు రూంలోకెళ్ళి భోజనానికి టేబులు రిజర్వు చేస్తానని లేచాను.

నేనప్పుడే చేసేసాను. మనమొకే కాబిన్‌లో ఉన్నాం కదా టేబుల్ కూడా ఒకటే అయితే బాగుంటుందని అప్పుడే రిజర్వు చేసేసాను అన్నాడు ఉత్సాహంగా.

నాకు మాక్స్ కెలెడాను ఎలా తప్పించుకు తిరగాలో అంతుబట్టలేదు. అతను నాతో క్యాబినులోనే కాకుండా మూడు పూటలూ నాతోనే భోంచేసేవాడు. ఓడలో నేనెటు వెళ్ళినా నాతోనే వచ్చేవాడు. అతన్ని నేను ఇష్టపడటం లేదని అతనికెందుకు అర్థం కావట్లేదు. మనింటికొచ్చిన అతిథి అయితే ఏదో తిప్పలు పడి బయటికి పంపి తలుపేసుకోవచ్చు. కానీ ఇది అలా కాదు. ఇది ఓడ అయినా అతను నాతోటే కాదు. అందరితోనూ కలిసిమెలిసిగా ఉండేవాడు. అందరు ప్రయాణీకులతో పరిచయం చెసుకొని డబ్బులు కలెక్టు చేసి చిన్నచిన్న ఆటల పోటీలు పెట్టడం, నెగ్గిన వాళ్ళకీ బహుమతులివ్వడం ఆక్షన్లు, గోల్ఫ మాచ్‌లూ, పిల్లలకు ఫ్యాన్సీ డ్రస్సులూ సాయంత్రం పూట పాటకచేరీలు ఒకటేమిటి ఎక్కడ చూసినా తనే ఉండి అన్నిట్లోనూ వేలు పెట్టేవాడు. అందరూ అతన్ని తప్పించుకుని తిరిగేవారు. ఎవరో అతనికి 'మిస్టర్ నో-ఆల్' అని ముద్దుపేరు పెట్టారు. కొందరు అతన్ని అదే పేరుతో పిలవడం మొదలు పెట్టారు. కాని దాన్ని అతడు అవమానంగా భావించలేదు. అభినందనలా అందుకున్నాడు. కానీ భోజనాలప్పుడు మాత్రం అతన్ని భరించడం కొంచెం కష్టం అయ్యేది. ఓ గంట సేపు అందర్నీ ఊదరబెట్టేసేవాడు. గట్టిగా మాట్లాడుతూ, నవ్వుతూ జోకులేస్తూ, చిన్న విషయాల మీద పెద్ద వాదనలు పెంచేసేవాడు. అన్ని విషయాల్లో అందరికంటే అతనికే ఎక్కువగా తెలుసన్నట్లు మాట్లాడేవాడు. ఏ విషయాన్ని అక్కడికక్కడ వదిలేసేవాడు కాదు. జీళ్ళపాకంలా లాగిలాగి అందరూ ఆ విషయాన్ని తనదృష్టి కోణంతోనే చూడాలనేవాడు. తను తప్పుగా వాదిస్తున్నానేమో అన్న భావనే అతనికెప్పుడూ వచ్చినట్లు లేదు. కానీ నిజానికి అతనికి చాలా మంచి

సునీత రావులపల్లి కథ 'జాలి' వచ్చే సంచికలో

విషయాలు తెలుసు.

ఆ రోజు అందరం డాక్టరుగారి టేబిలు దగ్గర కూర్చున్నాం. ఏణ్ణష్టర్ కెలెడా ఏదో చెప్తున్నారు. డాక్టరుగారు బద్ధకంగా వింటున్నారు. నేను అసలు పట్టించుకోలేదు. కానీ అక్కడున్న వాళ్ళలో రామ్ సే కూడా ఉన్నాడు. అతనికి కెలెడా మొండిగా వాదించడం నచ్చలేదు. అన్నీ తెలుసుననే అతని అహంభావాన్ని ఖండిస్తూ మాటలు పెంచాడు.

రామ్‌సెకు అమెరికన్ కన్సలర్ సర్వీసులో ఉద్యోగం. కోచ్‌లో అతనికి పోస్టింగ్ రావడంవల్ల అతని భార్యను ఏడాదిపాటు న్యూయార్క్‌లోనే ఉంచాడు. ఇప్పుడు సెలవు పెట్టి తన భార్యను తీసుకు వెళ్తున్నాడు. రామ్‌సే పొడుగ్గా భారీగా రెడీమేడ్ దుస్తుల్లో పిటపిటలాడుతూ ఉంటాడు. అతని భార్య మంచి అందగత్తె. చక్కగా చమత్కారంగా మాట్లాడేది. రామ్ సే పెద్ద జీతగాడు కాదు. అందుకని ఆమె ఉన్నంతలోనె సింపుల్‌గా, ఒద్దికగా డ్రస్ చేసుకునేది. ఆమెలో అందరి ఆడవాళ్ళలో లేని ప్రత్యేకతేదో ఉంది. అందుకే ఆమె నా దృష్టి నాకగర్షించింది. కోటు మీద పెట్టుకున్న పువ్వులా ఆమె అందం కొట్టొచ్చినట్లు కనబడేది.

ఒకరోజు సాయంత్రం అందరం కూచుని కబుర్లు చెప్పుకుంటూండగా మాటలు ఎందుకో ముత్యాల మీదకు దొర్లాయి. ఆరోజు పేపర్లో జపనీస్ వాళ్ళు తయారు చేస్తున్న నకిలీ ముత్యాలను గురించిన వార్త మంచి ముత్యాల విలువను తగ్గిస్తుందేమోనని డాక్టరుగారు తన అభిప్రాయం వ్యక్తం చేసారు. వెంటనే కెలెడా అందుకుని ముత్యాలను గురించిన తన విజ్ఞానాన్నంతా మాపై కుమ్మరించాడు. రామ్ సేకు ముత్యాల గురించి అంతగా తెలిసినట్లు లేదు కానీ కెలెడాను ఊరికే పోనివ్వకూడదనుకున్నాడు. మరో ఐదు నిమిషాల్లో మాటలు పెరిగి పెద్ద వివాదంగా తయారయింది. కెలెడా ఎప్పుడూ గట్టిగా వాదించడం మా కలవాటే కానీ ఈసారి మరీ గొంతు పెంచి బల్ల గుద్ది:.

నేనేం మాట్లాడుతున్నానో క్షుణ్ణంగా తెలుసుకునే మాట్లాడుతున్నాను. నేను ముత్యాలు వ్యాపారంలో ఎన్నో ఏళ్ళ అనుభవం ఉన్న వాణ్ణి ఇపుడు కూడా అదే పని మీద జపాన్ వెడుతున్నాను. నాకు ముత్యాల గురించి బాగా తెలుసు నాకు తెలీని విషయాలేవన్నావుంటే అవి పనికి రాని విషయాలని గట్టి గా చెప్పగలను – అన్నాడు.

అతను ముత్యాలవర్తకుడని మాకందరికీ అప్పడే తెలిసింది. ఆ విషయం అతనింతవరకూ ఎప్పుడూ బయట పెట్ట లేదు. ఏదో పనిమీద జపాన్ వేడుతున్నట్లుగా మాత్రం చూచాయిగా చెపినట్లు గుర్తు. కెలెడా మాటలు ఆపి మా వంక గర్వంగా చూసాడు.

జపాను వాళ్ళు ఎంత తలక్రిందులైనా మంచి ముత్యాల లాంటి నకిలీ ముత్యాలు తయారు చేయు తీరు నాలాటి వాళ్ళు నకిలీ ముత్యాల్ని ఒక్క చూపుతో పోల్చుకోగలరు. అంటూ రామ్ సే భార్య తీసుకున్న ముత్యాల దండను చూపించి వీటిని చూడండి. ఎన్నేళ్ళయినా వీటి విలువ తరగదు. అన్నాడు.

మిసెస్ రామ్‌సే చిన్నగా నవ్వి తన ముత్యాల్ని

డ్రస్ లోపలికి వేసుకుంది. అంతలో ఆమె భర్త ముందుకు వంగి మమ్మల్ని చూసి నవ్వుతూ కెలిడాతో అన్నాడు.–

ఈ ముత్యాల దండ అందంగా ఉందికదూ ? చాలా బావుంది. నేను చూడగానే పోల్చుకున్నాను. అవి చాలా మంచి ముత్యాలని.

నేన్నూ కొనలేదు. కానీ ఈ దండ ఖరీదెంతో చెప్పగలరా అన్నాడు రామ్సే

మా చేతులు మారేటప్పుడు వీటిధర 15 వేం డాలరన్లు ఉంటుంది కానీ మీరు ఫిఫ్త్ అవెన్యూలోని పెద్ద షాపులో కొనేటప్పటికి ముప్పైవేల డాలర్లదాకా ఉంటుంది.

రామ్సే సీరియస్‌గా నవ్వాడు.

నేను దీని ఖరీదు చెప్తే ఆశ్చర్యపోతారేమో. దీని ఖరీదు 18 డాలర్లు మాత్రమే. మేము బయలు దేరటానికి ఒకరోజు ముందు నా భార్య దాన్ని న్యూయార్క్‌లోని ఒక డిపార్ట్‌మెంటు స్టోర్‌లో కొంది అన్నాడు.

కెలిడా మొహం ఎర్రబడింది.

అబద్ధం ఇవి మంచి ముత్యాలు. చాలా ఖరీదైనవే కాదు అరుదైనవి కూడా అని గట్టిగా చెప్పగలను అన్నాడు.

వందెం కాస్తారా ? ఇవి ఇమిటేషనువి అని నేను వంద డాలర్ల ఫందెం కాస్తాను అన్నాడు రామ్ సే. ఇద్దరూ సరే [illegible] సరే అనుకున్నారు.

రామ్సే భార్య గొంతు తగ్గించి మెల్లగా ఎల్మర్ ఎందుకీ సంతకాలు, పట్టింపులు ? – అంది.

నీ కెందుకు ఊర్కో తెరగా వంద డాలర్లు వస్తూంటే వదులుకునేంత తెలివితక్కువ వెధవ ననుకున్నావా ? నన్ను ?

"కానీ ఇప్పుడు నిజం ఎట్లా నిరూపించడం ? అతనవునంటే నేను కాదంటే సరిపోతుందా "

"ఏదీ ఒకసారి ఆ దండ ఇలా తీసి ఇవ్వండి. అది నకిలీది అవునోకాదో తేల్చేస్తాను. నాకు వంద డాలర్లు పెద్ద లెక్కలోనిది కాదు." అన్నాడు కెలిడా.

"తీసి ఇవ్వవోయ్. ఆ పెద్ద మనిషి ఎంత సేపు ఎలాగేనా పరీక్షించుకోనీ"

"మిసెస్ రామ్సే కొద్దిగా తటపటాయించింది. కొక్కెం పట్టుకుని ఇది సరిగ్గా రావడంలేదు. అంది. నా కెందుకో పరిస్థితి విషమిస్తోందనిపించింది. అయినా నే నేమీ మాటలు కలపక ఊరుకున్నాను.

రామ్సే లేచి – "నన్ను తియ్యనీ" అన్నాడు.

దండను అందుకొని మిస్టర్ కెలిడా తన జేబులోంచి భూతద్దం బయటకు తీసి ఆ ముత్యాల్ని పరీక్షగా చూసాడు. అతని ముఖం ఒక్కసారి విజయ గర్వంతో వెలిగినట్లనిపించింది. ఆ దండను వాళ్ళ [illegible] ఏదో చెప్పబోయాడు అంతలో అతని దృష్టి రామ్సే భార్య మీద [illegible]. ఆమె మొహం తెల్లగా పాలిపోయి [illegible]. కళ్ళలో [illegible] తొణికిసలాడు [illegible] కెలిడానే [illegible]. ఆ కళ్ళలో [illegible] అభ్యర్థన అంత [illegible] [illegible] [illegible] [illegible] కాదు.

మిస్టర్ [illegible] తన మాటలు ఆపేశాడు.

"నాది పొరపాటే!" ఇది చాలా నేర్పుగా చేయబడ్డ నకిలీ ముత్యాలు. భూతద్దంలోంచి చూసేవరకు నాకు తెలీలేదు. ఇది 18 డాలర్లకంటే ఖరీదు చేయదు." అంటూ తన పాకెట్‌లోంచి వంద డాలర్ల నోటు తీసి మాట్లాడకుండా రామ్సేకి అందించాడు. అతని చేయందుకో వణికింది.

"ఈసారి ఫందెం కాసేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని పాఠం నేర్చుకున్నారు కదా" అన్నాడు రామ్సే. మిసెస్ రామ్సే తలనొప్పి సాకుతో అక్కడ్నుంచి వెళ్ళిపోయింది.

సాయంత్రానికల్లా ఈ సంఘటన ఓడలోని వారికంతా తెలిసిపోయింది. మిస్టర్. నో–ఆల్ పందెం ఓడిపోయాడన్నది. అందరికీ గమ్మత్తుగా అనిపించిన వార్త.

మరునటిరోజు ఉదయం నేను లేచి గెడ్డం గీసుకుంటున్నాను. మిస్టర్ కెలిడా మేలుకొని మంచం మీదే సిగరెట్టు తాగుతూ పడుకున్నాడు. అంతలో తలుపుదగ్గరేదో చప్పుడయింది. తలుపు సందులోంచి ఎవరో ఒక కవరు లోపలికి తోశారు నేను తలుపు తీసి తొంగి చూశాను కానీ ఎవరూ కనిపించలేదు. నేను ఆ కవరు అందుకొని చూశాను. దానిపైన కెలిడా పేరు ఉంది. అతనికిచ్చాను.

ఎవరి దగ్గర్నుంచీ అని తెరిచి ఇదా ? అన్నాడు. ఆ కవరు నుండీ అతడు బయటకు తీసింది ఉత్తరం కాదు వంద డాలర్ల నోటు. అతని మొహం మరోసారి ఎర్రబడింది. నా వంక చూసి కవరు చింపేసి ఆ వంద డాలర్లనీ పర్సులో పెట్టుకున్నాడు. చింపిన ఆ కవరు ముక్కలు నా చేతికిస్తూ ఏమీ అనుకోకుండా వీటిని అలా పోర్టు హోలులో తోసెయ్యండి అన్నాడు.


ఏమిటి సంగతన్నట్టుగా అతనివైపు చూశాడు.

అందరిముందూ వెధవనిపించుకోవడం ఎవరికీ ఇష్టం ఉండదు అన్నాడు.

"ఆ ముత్యాలు నకిలీవి కావా ? మంచి ముత్యాలా" నాకే అందమైన భార్య ఉంటే నేను న్యూయార్క్‌లో ఉంటూ ఆమెను కోబ్‌లో ఏడాదిపాటు ఉంచేవాణ్ణికాదు -- అన్నాడు.

అప్పుడు మాత్రం నాకెందుకో కెలిడా అంటే అయిష్టత కలగలేదు జాగ్రత్తగా వంద డాలర్లను దాచుకొంటున్న కెలిడా వంక చూస్తూ వుండిపోయాను.

జ్యోతిష ఫలితాలు – ౬



మీకన్న బలవంతులతో కలహం పనికిరాదు.

తయారయ్యింది. ఏ తల్లయినా దయతల్చి సద్దిదో బొద్దిదో కూడు తగలేస్తే దాని మీదనే పొద్దు గడుపుతోంది. ఈరమ్మ.

ఆమెకు రేపు మీద ఆశలేదు. ఆమె లెక్కన నిన్నటికన్నా ఈ దినం కష్టం. రేపటి దినం నికృష్టం.

ఈరమ్మ కథ యింటూంటే నా ముందు బతుకు ఈపు తట్టింది. నాక్కూడా ఇసొంటి తిప్పల్లు ఎదురు కావచ్చు. అందుకే ఇప్పటి నుంచే రేపటి కోసరం జాగ్రత్త పడాలనుకున్నాను.

జాతరల గడ్‌బడ్ పెరిగింది. మంది ఇసకేస్తే రాలనంత వచ్చింద్రు. ఒకటే తొక్కులాట అందరం, చెట్టుకొకరం పుట్టకొకరమైనం. ఈరమ్మకు ఆసరాగా ఉందామనుకున్నగాని అది గూడ దూరమయింది.

తొక్కులాట ఎక్కువయ్యింది. తొక్కులాటల మంది సచ్చిపోయింద్రని యిన్న. కాసేపటికి తెరిపిచ్చింది. అందరూ పీనుగుల సుట్టూ జమయింద్రు. నేనుగూడ పోయిన సూడనీకి.

సచ్చిపోయిన మందిలో ఈరమ్మ పీనుగ గూడ ఉంది. ఎన్నాళ్ళకిందిదో కండ్లకెల్లి నీటి సుక్క జారిపడింది.

ఆమె కన్నీటి బతుకు ఇంత తొందరగా కతమైనందుకు కొంచెమంత ఖుషీ అయ్యింది.

నిజంగా ఈ దునియాల ఒకసారి నవాబులో బతికి మళ్ళా బికారిలా బతకడమంత దరిద్రమేదీ ఉండదు.

కథకుల గురువు చాగంటి సోమయాజులుతో ఓ ఆరు గంటలు.....

1. కవిగా శ్రీరంగం నారయణబాబుకు, శ్రీశ్రీకి మధ్యగల తేడా వివరిస్తా రా?

జ. ప్రారంభంలో ఇద్దరు భావకవులు. నారయణబాబు, కాళూరి నరసింగరావు గారితో కలిసి జంట కవిత్వం చెప్పేవాడు. (కాళూరి ని 'ఉగ్రం' అని పిలిచేవారు) వాళ్లిద్దరూ అవినాభావ సంభంధం గలమిత్రులు. వారిజంట కవితలు ప్రస్తుతం మనకు దొరక్కపోయినా నారాయణబాబు వల్ల ఉత్సాహపడి, తనకుతాను స్వతంత్రంగా 'ఉగ్రం' కవితలు రానేవాడు. నరసింగరా గారు 'ఎడ్వకేట్'గా విశాఖ వెళ్లిపోయి, స్థిరపడిన కారణం చేత వీరి జంట వ్యవహారం అంతమైపోయింది. నారాయణబాబుని ప్రస్తుతిస్తూ 'ఉగ్రం' మంచి కవితరాసారు. 'ఉగ్రం' ప్రబంధ కవులకి చెందుతారు. భావకవులకి చెందుతారు. ఆయన కవిత్వం ఆయనదే రెండూ కాదు. ఆయనకు సరైన పేరు అనాటి కవుల మధ్య ఎందుకు లేదో నాకు తెలీదు. ఇప్పటికి ఆయనకు ఎందుకు గుర్తింపు లేదో నాకు తెలీదు. వేదుల మొదలైన కవులకు తీసిపోని వృత్తరచన చేయగలడాయన.

ఉగ్రంగారు నారాయణబాబుకే కాకండా శ్రీశ్రీకి కూడా ప్రేమాస్పదుడే. శ్రీశ్రీని ఆయన బంధుమిత్రులు ఆ రోజులో 'బాబాయి' అని పిలిచేవారు. 'ఉగ్రం' గారు కూడ 'బాబాయి' అనే పిలిచేవారు. ఈయన, శుద్ధ గ్రాంధికంలోనే రానేవాడు. అయన వృత్తి కవిత్వాన్ని రాయనివ్వలేదు. శ్రీశ్రీ, నారాయణబాబు లిద్దరూ కృష్ణశాస్త్రి భక్తులు. కృష్ణశాస్త్రి కవితల మీద కావలసినంత వ్యతిరేకత సాహిత్యలోకంలో చెలరేగుతూ ఉండేది. వీరిద్దరు కృష్ణశాస్త్రిని ఆకాశానికెత్తుతూ అందరితోటీ వాదోపవాదాలు చేసేవారు. నారాయణబాబు భావ గీతాలు చాలా రాశాడు. పుస్తకం పేరు 'మిణుగురులు' అని పెట్టుకున్నాడు ఏ గీతమైనా 'మిణుగురులు' నుండి అని అచ్చు వేసేవాడు అనాటి వీరుభయుల కవితల్లోనూ కృష్ణశాస్త్రి ఛాయ తప్పకుండా కనబడుతుంది కానీ స్వతంత్ర కవులే.

ప్రశ్న : వారితో మీ బాంధవ్యం గురించి చెప్తారా?

జ : నాకు 15 ఏళ్ళు నిండగానే మొదట నారాయణ బాబుతో ఆ వెంటనే శ్రీశ్రీతో

'కవితా సమితి' ప్రధాన కవులందరితో బాంధవ్యమేర్పడింది. నేను రోణంకి అప్పల స్వామి విజయనగరంలో వాస్తవంగా సాహిత్య మిత్రులం. నాకు 18 ని॥ కు 18 ఏళ్ళు వచ్చిన దగ్గర్నుంచీ అప్పల స్వామి, నేను వామ పక్షానికి చెందిన వాళ్ళం వేమింగ్లీషులో రాసే వాళ్ళం. వృకు సమకాలికులైన ఆంగిర్ల టకవులు హౌడెన్. మొదలైన వాళ్ళ రచనలపై సమకాలికంగా వస్తున్న విమర్శలు అటు వామ పక్షానికీ ఇటు సాంప్రదాయ వాదులకూ ఇంగ్లండులో జరుగుతున్న చర్చలూ మేమాసక్తితో చదువుకునే వాళ్ళం. ఆనాడు ప్రచురించబడుతున్న బ్రిటిష్ సాహిత్య పత్రికలూ 'మెర్క్యూరీ' క్రైటీరియన్ మొదలు లండన్ టైమ్స్ సండే సాహిత్య ప్రత్యేక సంచిక వరకూ మహారాజావారి కళాశాల తెప్పించి లైబ్రరీ రీడింగ్ రూం టేబిల్ మీద ఉంచేవి దానికి మేము ప్రధాన పాఠకులం దాని వల్ల ప్రభావితమయ్యేమని నిశ్చయంగా చెప్పగలం.

శ్రీశ్రీ నారాయణ బాబులు మాకు స్నేహితులయిందగ్గర్నుంచీ మా వామ పక్ష భావాలతో సంఘర్షిస్తు వుండేవారు ఆ పత్రికలు చదివేవాళ్ళం. శ్రీశ్రీ నెలనెలా వచ్చేవాడు. రైల్లో టికెట్టు కొనకుండా ఆ పత్రికల కోసం వచే వాడు మాతో చర్చించడానికి వచ్చే వాడు. రాత్రి రెండు, మూడు గంటల దాకా వాదోపవాదం చేసుకోవడం, పుస్తకాలు చదువుకోవడం చేసేవాళ్ళం మాయింట్లో. వారుభయులూ వామపక్షానికి మొగ్గు చూపించాచరు. తాము రాసుకుంటున్న భావ కవిత్వాన్ని తావేనిరసించుకున్నారు. సాహిత్యానికీ రాజకీయానికీ సంబంధం ఉందన్న జ్ఞానం ఆ పత్రికలే కలిగించాయని నా నమ్మకం. ఆ తర్వాత విప్లవ వాదుల పక్షానికీ, ప్రజల పక్షానికీ చెందిన కవులుగా మారిపోయారు. మార్క్సిస్టు దృక్పధం కొంత ఉంది. వాళ్ళలో స్థిరమై ఉన్న విశ్వాసాలు కూడా కొన్ని ఉన్నాయి. ముఖ్యంగా నారాయణ బాబు బ్రహ్మ పదార్థాన్ని నమ్ముతాడు దేవుడు



లేడ.. అనడు మన యోగ శాస్త్రాన్ని నమ్ముతాడు. 'డీన్ ఆఫ్ కాంటర్‌బరీ' నాకు ఆదర్శం అనేవాడు. రుధిర జ్యోతి గీతాల్లో ఇవన్నీ స్పష్టంగా కనిపిస్తాయి. ఇందుకు శ్రీశ్రీ విశ్వాసాలు నారాయణ బాబుకు నూటికి నూరుపాళ్ళు సమానమే నారాయణ బాబు అశాస్త్రీయమైన దానిని ఒప్పుకోడు మోడరన్ సైన్స్‌ని ఒప్పుకుంటాడు బ్రహ్మ పదార్థాన్ని స్త్రీ మూర్తిగా అయితే మహాశక్తిగా, పురుష మూర్తిగా అయితే నటరాజుగా అతను బ్రహ్మ పదార్థాన్ని ఊహిస్తాడు.

నారాయణబాబు, శ్రీశ్రీ ఇద్దరూ ఫ్రాయిడ్‌కు అనుయాయులు. అందుకే

* 'అబ్బూరి' వారు కూడా భావ కవులకు మూలమే.

నారాయణ బాబులో మార్క్సిస్టు దృక్పధంతో, ప్రజా దృక్పధంతో, విప్లవ దృక్పధంతో, కవితలు కనబడతాయి. నేను ఫ్రాయిడియన్‌ని కాను. ఫ్రాయిడియన్ దృక్పధానికి మార్క్సిస్టు దృక్పధానికి సరిపడదు. అది నా నమ్మకం.

శ్రీశ్రీ చనిపోయే ముందు కూడా మార్క్సునీ ఫ్రాయిడ్‌నీ చదువుకోమని సలహా ఇచ్చాడు ఈ కారణం చేతే ఓ రోజున మాయింట్లోనే అతి వాస్తవికాలుగా రూపొందారు. నారాయణ బాబు కొన్నాళ్ళయిన తర్వాత అతి వాస్తవికతను ఒదిలి పెట్టేశాడు. శ్రీశ్రీకి అతి వాస్తవికత మీదున్న మమకా రర బతుకల్లా ఉందని అనుకొంటాను. ఏక కాలంలోనే వీరు మారుతూ వచ్చారు.

2. విశాఖపట్నంలో అబ్బూరి పురిపండా తదితరులు వారి స్నేహం వల్ల తనెంతో ప్రభావితుణ్ణయ్యానని శ్రీశ్రీ చెప్తారు. అదెంత వరకూ నిజం? విజయ నగరం ఊసు అసలెక్కడ 'అనంతం'లో లేదానికి మీరే మంటారు?

జ. విశాఖపట్నంలో అబ్బూరివారి ప్రభావం శ్రీశ్రీ మీద ఉంటుంది. ఆయనకు వామపక్షభాగం కాస్త కలిగి ఉన్నమాట నిజమే. ఆయన భావ కవిత్వాన్ని నారాయణబాబు శ్రీశ్రీలతో బాటు అబ్బూరే ఖండించారు. దీనికొక కారణం ఉంది. భావ కవులకు ఈట్ గురువుల్లో గురువు టాగూరు. గీతాంజలికి ముందు మాట రాసినవాడు మిత్రుడు. ఈట్స్ తొలిదశలో భావకవే. అతని కవిత్వంలో పలాయన వాదం స్పష్టంగా కనిపిస్తుంది. అయనకు ఆయనే ధానిని ఖండించి మరొక పద్ధతి కవిత్వం ప్రారంభించాడు. మొదట ఛందస్సులో రాసిన కవిత్వం వచనంలో రాశాడు. అతని కవిత్వమూ తరువాత 'ఫిలసాఫికల్' గా మారింది. (ఈయన వామపక్షాలకు విరోధి)

అలాగే అబ్బూరివారు భావకవిత్వాన్ని ఖండించారు. అంటే తన కవిత్వాన్ని తానే ఖండించుకున్నారు. భావకవులకు మూలం రాయప్రోలు వారని అంటారు. కానీ అబ్బూరివారు కూడా 'మూలకవే' అనే సంగతి బహిరంగ ప్రచారం చెయ్యకపోవడం కూడా అన్యాయమే. ప్రచారం బలీయమైంది కదా! అది రాయప్రోలుకు పోయింది. అబ్బూరి వారు వామపక్షానికి చెందినా, తత్సంబంధమైన కవిత్వం చెయ్యలేదు. మొదట రాసిందాంతో ఆపేశారు. మా లాంటి వాళ్ళం ఆయన దగ్గరకు విశాఖపట్నం వెళ్ళేవాళ్ళంగాని మాలాంటి వారితో ఆయన సాహిత్య సంబంధమైన చర్చలు చేసేవారు కాదు. కానీ ఆయన తొలి అభ్యుదయ రచయితల మహా సభలకు హాజరైన కొద్దిమంది తెలుగు వారిలో ఒకడు. అట్నుంచీ వచ్చి అభ్యుదయ రచయితల సంఘం నెలకొల్పాలని ప్రయత్నించాడు అభ్యుదయానికి ఆయన 'వర్ధమాన' అనే విశేషణం పెట్టాడు. ఆయన తెచ్చిన 'లండన్' మానిఫెస్టో 'తనని ప్రభావితం చేసిందని, శ్రీశ్రీ చెప్పున్నాడు. అంత వంకూ యదార్థమే. కాని శ్రీశ్రీని బలీయంగా మార్చింది. విజయనగరం మిత్రులు ముఖ్యంగా రోణంకి అప్పలస్వామి, మహారాజా కళాశాల బ్రిటీష్ సాహిత్య పత్రికలు శ్రీశ్రీకి ఆవూపునిచ్చాయి. రోణంకి అప్పలస్వామి దగ్గర శ్రీశ్రీ ఏం నేర్చుకున్నాడో చెప్పాలంటే పెద్ద వ్యాసమే అవుతుంధి. శ్రీశ్రీకి శిల్పం చాలా ప్రధానం అది మాత్రా ఛందస్సులతో సఫలం చేసుకున్నాడు. ఫ్రెంచి, ఇంగ్లీషు ఛందో రీతిలో అప్పలస్వామి దగ్గర అధ్యయనం చేశాధు. అతని వల్ల వామ పక్షానికి 'చాలా దగ్గరయ్యాడు.

* రా.వి.శాస్త్రి కథలు చాలా మంచివి

''అనంతం''లో ఇవ్వేవీ శ్రీశ్రీ చెప్పకపోడానికి గల కారణం నారాయణ బాబుతో అతనికున్న 'స్పర్థ'

తొలిరోజుల్లో ఇద్దరినీ బ్రాకెట్ చేసిన ఈ కవిత్వానికి మూల పురుషులనేవారు. అందులోంచి నారాయణ బాబుని విడదీసి 'తనొక్కడే అని స్థిరపరచుకోవడనికి శ్రీశ్రీ చేసిన ప్రయత్నం ఇంతా అంతా కాదు. నారాయణ బాబుని అత్యుత్తమ కవిగా అంగీకరించేవారు ముగ్గురు. అందులో

రోణంకి మొదటి వాడు శ్రీశ్రీ మొదటివాడు. చా. సో. మొదటివాడు శ్రీరంగం నారాయణ బాబు. రోణంకి అతనికన్నా చిన్నవాడయిన 'నా గురువురా'' అని నోరారా అనేవాడు. తను అతని దగ్గర చాలా నేర్చుకున్నాననేవాడు. శ్రీశ్రీకి కూడా రోణంకే గురువు. కానీ శ్రీశ్రీ అదెప్పుడూ ఒప్పుకోలేదు. నేర్చుకొన్నది మాత్రం చాలా వుంది.

కానీ నారాయణబాబు నేనే కాదని చెప్పడం వరకూ శ్రీశ్రీ ఎదగాడు. నారాయణ బాబు 'ఇమ్‌జనిస్ట్' కవి అది ఫ్రెంచ్, ఇంగీషు కవిత్వంలో మెండుగా మేం చదువుకునే వాళ్ళం. అందుచేత మేం నారాయణ బాబుని అభినందించే వాళ్ళం. శ్రీశ్రీ ఏది కొత్తది రాసినా విజయనగరం తెచ్చేవాడు. విజయనగరం మిత్రులు మెచ్చుకుంటూనే శ్రీశ్రీ సంతుష్టిగా ఉండేవాడు. కానీ ఆ కారణం చేత శ్రీశ్రీ విజయనగరాన్ని పూర్తిగా విస్మరించాడు. విజయనగరం కాలేజీ బ్రిటీష్ సాహిత్య పత్రికలను శ్రీశ్రీ ఉదాహరించి ఉంటే సంతోషించేవాళ్ళే.

3. కథకుడిగా, అభ్యుదయ వాదిగా మీరు, ఎదగడానికి దారి తీసిన పరిస్థితులు చెప్పగలరా ?

జ. కథకుడిగా అభ్యుదయవాదిగా మొదటి నుంచి ఎందుకో 'వామపక్షం' వేపే నా మొగ్గు అప్పుడు నేను చదువుకున్న పుస్తకాలు 'రష్యన్ విప్లవం' అప్పటి భారతీయ పరిస్థితి, వామపక్ష నాయకుల భావాలు చిన్ననాటి నుంచీ వామపక్ష భావాల వారి ఛాయలు ఇవన్నీ సహజంగా కారణాలు. అలాగే చిన్నప్పట్నుంచీ అలవడిన శాస్త్రీయ దృక్పథం, తార్కిక దృక్పథం నాతోపాటు పెరిగింది. వీటన్నిటికంటే ఎక్కువ రోణంకి అప్పలస్వామి స్నేహం.

4. రాచకొండ విశ్వనాథశాస్త్రిగారి నవలలు గొప్పవా ? కథలు గొప్పవా ?

జ. రత్తాలు, రాంబాబు రాజు మహిషి రెండూ అసంపూర్ణాలు. రాజు మహిషి పూర్తి చేస్తే చాలా మంచి నవల అయ్యేది. అందులో పాత్రీకరణ బాగుంది. రత్తాలు, రాంబాబు ఇంగ్లీషులో చెప్పాలంటే 'రిగ్మరోల్'. రాసిన కొద్దికే అది నవల పరిధులు దాటిపోయింది. నవలకు కావలసిన రూపకల్పన దాటిపోయింది. అదుపు తప్పిపోయింది. రావిశాస్త్రి కథలు చాలా మంచివి. తొలికథల్లో 'జరీ అంచు తెల్లచీర' 'సారాకథలు' చాలా మంచి కథలు. గోవులొస్తున్నాయి జాగ్రత్త ప్రతీక నేనామోదించలేను. గోవులు ఆ తిరుగుబాటు చెయ్యవు.

ఇంటర్వ్యూ : దాట్ల

5. నాటి నుంచి నేటి వరకూ 'కథ' మీద మీ అభిప్రాయం ?

జ. గురజాడ అప్పారావు ఒక విశిష్టమైన ప్రయోజనం ఆశించి సాహిత్యాన్ని సృష్టించాడు. ఆయన రాసిన ఐదే ఐదు కథలు ఐదు విశిష్టమైన మార్గాలో రాయబడ్డాయి. ఆయన చెప్పుకోదగ్గవి ఏవోపది కవితలు రాసారు. పదీ, పది మార్గాలను సృష్టించారు. పది విషయాల మీదకు వెళ్లారు. పది పద్ధతులను సృష్టించారు. అలాగే కథలను రాశారు. తర్వాతి వాళ్ళను ఈ పద్ధతిలో రాయమని పరోక్షంగా సూచించారు కథ, కవిత ఈ పద్ధతిలో రాయమన్నారు. ఆయన తర్వాత వచ్చిన వారిలో 'శ్రీపాద' వారు ఆ మార్గాన్ని పట్టుకున్నారు. చలంగారు, మొపాసా, లారెన్స్, ఆస్కార్ వైల్డ్ తదితరుల మార్గాలు పట్టుకొని పెడదారిన పోయారు. 'సెక్స్' మార్గానికి మళ్ళించారు తర్వాత వచ్చి

> * 'అనంతం'లో శ్రీశ్రీ కొన్ని విషయాలు చెప్పలేదు.



కుర్రవాళ్ళని సంఘ సంస్కరణ బలీయంగా ఆకర్షించింది. నేను కథలు రాయడం ప్రారంభించడం, అంతకుముందు కవితలు రాయడం మార్క్సిస్టు దృక్పథానికి అనుగుణంగా.

అభ్యుదయ రచయితల సంఘంలో నేను మొదటి కథకుని. ఆ తర్వాత కుటుంబ రావుగారు చేరారు. అభ్యుదయ కథకుల్లో బొమ్మరెడ్డిపల్లి సూర్యారావు, అవసరాల సూర్యారావు, మా గోఖలే, తెన్నేటి సూరి, నార్ల చిరంజీవి, విచ్చేస్వర రావు ఇంకా అనేకులున్నారు. ఇదీగాక ప్రత్యేకంగా తెలంగాణా కథకుల్ని చెప్పాలి. ఈ కోవకు చెందిన కథలు కాక కథలు రాసిన వారు, అభ్యుదయ భావాలు వ్యక్తం చేసిన వారు 'కరుణ కుమార', బాలగంగాధర్ తిలక్ అభ్యుదయ భావాలతో రాయలేదు కథకోసం కథ రాశాడు. కథ అందంగా మలచడంలో గట్టివాడు బుచ్చిబాబు. కానీ అతని ఫిలాసఫి నాకు విరుద్ధమైనది.

అంతర్జాతీయంగా కథకు చాలా పెద్ద పేరు తెచ్చాడని, కథకుడు పాలగుమ్మి పద్మరాజుని ఈ రోజుకి చెప్పుకుంటారు. ఆయనకు వచ్చిన న్యూయార్క్ ట్రిబ్యూన్ కథల పోటీలో ద్వితీయ బహుమతి ఆనాడు మనం గర్వించ దగ్గదే. గర్వించాం కానీ ఆయన కథలు అంతర్జాతీయంగా ఖ్యాతిని ఆర్జించలేదు. ఆయన కథలు పుస్తకంగా ఇంగ్లీషు తదితర భాషల్లోకి అనువదింపబడి ఆయా భాషల విమర్శకుల మన్ననలను పొందలేదు. అంతేకాదు. తెలుగు కథకుల కథల పుస్తకాలేవీ తోటి భారతీయ భాషల్లోకి అనువదించబడి ఇంత వరకు పేరు తెచ్చుకోలేదు. భారత దేశంలోనే మనకు పేరు లేదు. అంతర్జాతీయంగా మనకు ఖ్యాతి రాలేదు.

ఉదాహరణకు ప్రేంచంద్ రచనలు నూట పాతిక ప్రపంచ భాషల్లోకి అనువదించబడ్డాయి. ప్రపంచ సాహిత్యంలో ఉన్నతుడైన గురజాడ అప్పారావు పుస్తకాలు మన భారతీయ భాషల్లో దొరకవు. మన దేశంలోని ఇతర రాష్ట్రాల వారికి గురజాడ అప్పారావు ఉన్నాడని తెలియదు. అతడెంతటివాడో తెలియదు. తెలుగు సాహిత్యం తెలుగు ఎల్లలు దాటి అవతలకు వెళ్ళలేదు. అంచేత పాలగుమ్మితో మన కథకు అంతర్జాతీయ ఖ్యాతి వచ్చిందనుకోవడం హాస్యాస్పదం.

> * పద్మరాజు కథతో మనకు అంతర్జాతీయ ఖ్యాతి వచ్చిందనుకోవడం హాస్యాస్పదం.

ప్ర. ఈ తరం కవులు, కథకులలో మీరెవరినైనా ఒప్పుకుంటారా ?

జ. ఈనాడు మార్క్సిస్టు భావాలతో ఏ గ్రూపులకు చెందిన వారైనా మంచికథలు రాయడానికి రాష్ట్రం అన్ని ప్రాంతాలలోనూ కృషి చేస్తున్నారు. అత్యుత్తమైన కథలు యువకు(తు)లలోంచి వస్తుండడం నేను గమనిస్తున్నాను వీరు కాక 'త్రిపుర' మొదలైన మేధావి వర్గానికి చెందిన

రోణంకి మొదటి వాడు శ్రీశ్రీ మొదటివాడు. చా. సో. మొదటివాడు శ్రీరంగం నారాయణ బాబు. రోణంకి అతనికన్నా చిన్నవాడయిన 'నా గురువురా'' అని నోరారా అనేవాడు. తను అతని దగ్గర చాలా నేర్చుకున్నాననేవాడు. శ్రీశ్రీకి కూడా రోణంకే గురువు. కానీ శ్రీశ్రీ అదెప్పుడూ ఒప్పుకోలేదు. నేర్చుకొన్నది మాత్రం చాలా వుంది.

కానీ నారాయణబాబు నేనే కాదని చెప్పడం వరకూ శ్రీశ్రీ ఎదగాడు. నారాయణ బాబు 'ఇమ్‌జనిస్ట్' కవి అది ఫ్రెంచ్, ఇంగ్లీషు కవిత్వంలో మెండుగా మేం చదువుకునే వాళ్ళం. అందుచేత మేం నారాయణ బాబుని అభినందించే వాళ్ళం. శ్రీశ్రీ ఏది కొత్తది రాసినా విజయనగరం తెచ్చేవాడు. విజయనగరం మిత్రులు మెచ్చుకుంటూనే శ్రీశ్రీ సంతుష్టిగా ఉండేవాడు. కానీ ఆ కారణం చేత శ్రీశ్రీ విజయనగరాన్ని పూర్తిగా విస్మరించాడు. విజయనగరం కాలేజీ బ్రిటీష్ సాహిత్య పత్రికలను శ్రీశ్రీ ఉదాహరించి ఉంటే సంతోషించేవాణ్ణి.

3. కథకుడిగా, అభ్యుదయ వాదిగా మీరు, ఎదగడానికి దారి తీసిన పరిస్థితులు చెప్పగలరా?

జ. కథకుడిగా అభ్యుదయవాదిగా మొదటి నుంచి ఎందుకో 'వామపక్షం' వేపే నా మొగ్గు అప్పుడు నేను చదువుకున్న పుస్తకాలు 'రష్యన్ విప్లవం' అప్పటి భారతీయ పరిస్థితి, వామపక్ష నాయకుల భావాలు చిన్ననాటి నుంచీ వామపక్ష భావాల వారి ఛాయలు ఇవన్నీ సహజంగా కారణాలు. అలాగే చిన్నప్పట్నుంచీ అలవడిన శాస్త్రీయ దృక్పథం, తార్కిక దృక్పథం నాతోపాటు పెరిగింది. వీటన్నిటికంటే ఎక్కువ రోణంకి అప్పలస్వామి స్నేహం.

4. రాచకొండ విశ్వనాథశాస్త్రిగారి నవలలు గొప్పవా? కథలు గొప్పవా?

జ. రత్తాలు, రాంబాబు రాజు మహిషి రెండూ అసంపూర్ణాలు. రాజు మహిషి పూర్తి చేస్తే చాలా మంచి నవల అయ్యేది. అందులో పాత్రీకరణ బాగుంది. రత్తాలు, రాంబాబు ఇంగ్లీషులో చెప్పాలంటే 'రిగ్మరోల్'. రాసిన కొద్దీకే అది నవల పరిధులు దాటిపోయింది. నవలకు కావలసిన రూపకల్పన దాటిపోయింది. అదుపు తప్పిపోయింది. రావిశాస్త్రి కథలు చాలా మంచివి. తొలికథల్లో 'జరీ అంచు తెల్లచీర' 'సారాకథలు' చాలా మంచి కథలు. గోవులొస్తున్నాయి జాగ్రత్త ప్రతీక నేనామోదించలేను. గోవులు ఆ తిరుగుబాటు చెయ్యవు.

ఇంటర్వ్యూ : దాట్ల

5. నాటి నుంచి నేటి వరకూ 'కథ' మీద మీ అభిప్రాయం?

జ. గురజాడ అప్పారావు ఒక విశిష్టమైన ప్రయోజనం ఆశించి సాహిత్యాన్ని సృష్టించాడు. ఆయన రాసిన ఐదే ఐదు కథలు ఐదు విశిష్టమైన మార్గాలో రాయబడ్డాయి. ఆయన చెప్పుకోదగ్గవి ఏవో పది కవితలు రాసారు. పదీ, పది మార్గాలను సృష్టించారు. పది విషయాల

* 'అనంతం'లో శ్రీశ్రీ కొన్ని విషయాలు చెప్పలేదు.

మీదకు వెళ్లారు. పది పద్ధతులను సృష్టించారు. అలాగే కథలను రాశారు. తర్వాతి వాళ్ళను ఈ పద్ధతిలో రాయమని పరోక్షంగా సూచించారు కథ, కవిత ఈ పద్ధతిలో రాయమన్నారు. ఆయన తర్వాత వచ్చిన వారిలో 'శ్రీపాద' వారు ఆ మార్గాన్ని పట్టుకున్నారు. చలంగారు, మొపాసా, లారెన్స్, ఆస్కార్ వైల్డ్ తదితరుల మార్గాలు పట్టుకొని పెడదారిన పోయారు. 'సెక్స్' మార్గానికి మళ్ళించారు తర్వాత వచ్చి



కుర్రవాళ్ళని సంఘ సంస్కరణ బలీయంగా ఆకర్షించింది. నేను కథలు రాయడం ప్రారంభించడం, అంతకుముందు కవితలు రాయడం మార్క్సిస్టు దృక్పథానికి అనుగుణంగా.

అభ్యుదయ రచయితల సంఘంలో నేను మొదటి కథకుని. ఆ తర్వాత కుటుంబ రావుగారు చేరారు. అభ్యుదయ కథకుల్లో బొమ్మరెడ్డిపల్లి సూర్యారావు, అవసరాల సూర్యారావు, మా గోఖలే, తెన్నేటి సూరి, నార్ల చిరంజీవి, పిచ్చేస్వర రావు ఇంకా అనేకులున్నారు. ఇదీగాక ప్రత్యేకంగా తెలంగాణా కథకుల్ని చెప్పాలి. ఈ కోవకు చెందిన కథలు కాక కథలు రాసిన వారు, అభ్యుదయ భావాలు వ్యక్తం చేసిన వారు 'కరుణ కుమార', బాలగంగాధర్ తిలక్యుదయ భావాలతో రాయలేదు కథకోసం కథ రాశాడు. కథ అందంగా మలచడంలో గట్టివాడు బుచ్చిబాబు. కానీ అతని ఫిలాసఫి నాకు విరుద్ధమైనది.

అంతర్జాతీయంగా కథకు చాలా పెద్ద పేరు తెచ్చాడని, కథకుడు పాలగుమ్మి పద్మరాజుని ఈ రోజుకి చెప్పుకుంటారు. ఆయనకు వచ్చిన న్యూయార్క్ ట్రిబ్యూన్ కథల పోటీలో ద్వితీయ బహుమతి ఆనాడు మనం గర్వించ దగ్గదే. గర్వించాం కానీ ఆయన కథలు అంతర్జాతీయంగా ఖ్యాతిని ఆర్జించలేదు. ఆయన కథలు పుస్తకంగా ఇంగ్లీషు తదితర భాషల్లోకి అనువదింపబడి ఆయా భాషల విమర్శల మన్ననలను పొందలేదు. అంతేకాదు. తెలుగు కథకుల కథల పుస్తకాలేవీ తోటి భారతీయ భాషల్లోకి అనువదించబడి ఇంత వరకు పేరు తెచ్చుకోలేదు. భారత దేశంలోనే మనకు పేరు లేదు. అంతర్జాతీయంగా మనకు ఖ్యాతి రాలేదు.

ఉదాహరణకు ప్రేంచంద్ రచనలు నూట పాతిక ప్రపంచ భాషల్లోకి అనువదించబడ్డాయి. ప్రపంచ సాహిత్యంలో ఉన్నతుడైన గురజాడ అప్పారావు పుస్తకాలు మన భారతీయ భాషల్లో దొరకవు. మన దేశంలోని ఇతర రాష్ట్రాల వారికి గురజాడ అప్పారావు ఉన్నాడని తెలియదు. అతడెంతటివాడో తెలియదు. తెలుగు సాహిత్యం తెలుగు ఎల్లలు దాటి అవతలకు వెళ్ళలేదు. అందుచేత

* పద్మరాజు కథతో మనకు అంతర్జాతీయ ఖ్యాతి వచ్చిందనుకోవడం హాస్యాస్పదం.

పాలగుమ్మితో మన కథకు అంతర్జాతీయ ఖ్యాతి వచ్చిందనుకోవడం హాస్యాస్పదం.

ప్ర. ఈ తరం కవులు, కథకులలో మీరెవరినైనా ఒప్పుకుంటారా?

జ. ఈనాడు మార్క్సిస్టు భావాలతో ఏ గ్రూపులకు చెందిన వారైనా మంచికథలు రాయడానికి రాష్ట్రం అన్ని ప్రాంతాలలోనూ కృషి చేస్తున్నారు. అత్యుత్తమైన కథలు యువకు(తు)లలోంచి వస్తుండడం నేను గమనిస్తున్నాను వీరు కాక 'త్రిపుర' మొదలైన మేధావి వర్గానికి చెందిన

కథకులు మంచి కథలే రాస్తున్నారు. అయితే అవి మేధావులకు మాత్రమే పరిమితం ఈనాటి యువతర కవులలో కూడా మేధో ప్రధానమైన' కవితలు రాస్తునానరు. ప్రజాకవిగా, ప్రజల పక్షాన కనబడుతూ క్లిష్టమైన పద్ధతిలో బోధ పడకుండా రాస్తున్నారు. ఇటువంటి పరిస్థితి వామపక్షానికి చెందిన శివారెడ్డిలో కూడా కనిపిస్తుంది. కథల విషయం చూస్తే, ఈ మధ్య రాయలసీమ నుంచి చాలా మంచి కథలు వచ్చాయి. కళింగ ప్రాంతంలోంచి బాగా రాస్తున్నవారిలో చాగంటి తులసి, పంతుల జోగారావు, కె.ఎన్.వై. పతంజలి, దాట్ల నారాయణ మూర్తిరాజు, చాగంటి శంకర్, అర్నాద్ ఆదూరి సీతారామ మూర్తి మొదలైన వారి రచనలు ఆశాజనకంగా ఉన్నాయి. నాకు, రావి శాస్త్రికి మధ్య పూసపాటి కృష్ణంరాజు, కాళీపట్నం రామారావు, అల్లం శేషగిరి రావు, పెద్దిబొట్ల సుబ్బరామయ్య, భమిడిపాటి రామగోపాలం, మంధా వెంకట రమణా రావు మొదలైనవారు కనబడతారు.

*** శివారెడ్డిలో కూడా ఆ పరిస్థితి ఉంది.**

*** చాగంటి తులసి, పంతుల జోగారావు, కె.ఎన్.వై. పతంజలి, దాట్ల నారాయణ మూర్తిరాజు, చాగంటి శంకర్, ఆదూరి వేంకట సీతారామ మూర్తి, అర్నాద్ మొదలైనవారి రచనలు ఆశాజనకంగా ఉన్నాయి.**

'జ్యోతి' కోసం
త్రిపుర' రాస్తున్న కథ
అతి త్వరలో

నవ్వుకోండి



రూపాయికో నమస్కారం



ఇది శ్రావణ్ కథ

సుధీర్‌ని ఫ్రెండ్స్‌సర్కిల్‌లో అందరూ అదృష్టవంతుడంటారు.

కొన్ని అదృష్టాలు సకాలంలో అతన్ని వరించిన మాట మాత్రం వప్పుకోవాలి.

లేకపోతే ఆ రోజుల్లో గ్రాడ్యుయేషన్ అయిపోయిన యాడాది తిరక్కుండా ఓ పబ్లిక్ లిమిటెడ్ కంపెనీలో ఉద్యోగం సంపాయించడమంటే మాటలా?

కాదు కదా!

అంతే, ఆ ఊపుతో హైద్రాబాదు రైలెక్కేశాడు. దాని బ్రాంచి ఆఫీసు ఇక్కడ కూడా వుంది కాదా, పోస్టింగ్ ఇక్కడ ఇవ్వమని అడగరా అని తల్లి తండ్రి ఎంత పోరినా వినిపించుకోలేదు.

"ఇక్కడుంటే నేను బ్రతికుండగా ఆ సి.ఏ. పూర్తవదు. హైద్రాబాదు వెళితే... కాస్త స్టడీస్ చూసుకోవచ్చు...' అని ఓ హాండ్‌గ్రెనైడ్‌లాంటి స్టేట్‌మెంటు పారేశాడు.

దాంతో వాళ్ళిద్దరూ మరి మాట్లాడలేకపోయారు.

సుధీర్ అయిదున్నరడగుల ఎత్తు, తగ్గ పర్సనాలిటీ, కలర్, నొక్కుజుట్టు... వగైరా అమ్మాయిలు మోజుపడే నవలా నాయకుడి లక్షణాలన్నీ కాకపోయినా కొన్నయినా వున్నవాడు.

వీటికి తోడు అతనికున్న క్రీమ్‌కలర్ స్కూటర్ కూడా అరుణని ఆకర్షించి వుంటుంది!

అరుణ అనే ఇరవైరెండేళ్ళ చిన్నది సుధీర్ కొలీగ్ సుప్రియకి క్లోజ్ ఫ్రెండ్.

సుధీర్‌కి అరుణ సుప్రియ ద్వారనే పరచయమైంది.

సుప్రియా వాళ్ళింటి దగ్గర అరుణ, సుధీర్ తారసపడుతుండే వాళ్ళు.

తర్వాత-

తరచుగా తారసపడ్డం జరిగింది.

ముందుగా ఇద్దరి మధ్యా పొడిమాటలు కదిలాయి.

కొన్నాళ్ళకి మాటలు వాక్యాలయినాయి.

మరి కొన్నాళ్ళకి వాక్యాల స్థానే సంభాషణలు చోటు చేసుకున్నాయి.

ఇంకొన్నాళ్ళకి వాటిస్థానే చర్చలు, వాదనలు వచ్చాయి.

ఇప్పుడు వీళ్ళ సంభాషణల్లో సుప్రియ కేవలం ప్రేక్షకురాలై పోయింది.

దాంతో ఇక లాభం లేదని అరుణ, సుధీర్ మీటింగ్ పాయింట్ కూడా మార్చేశారు.

ఇపుడు కేవలం వాళ్ళు సొంత విషయాలే మాట్లాడుకుంటున్నారు.

పై మార్పంతా జరగడానికి ఓ సంవత్సర కాలం పట్టిందనుకోండి- అది వేరే విషయం.

ఇక్కడ కూడా అదృష్టం సుధీర్‌ని అరుణ రూపంలో వరించిందని చెప్పుకోవాలి.

ఎందుకంటే అరుణలాంటి అమ్మాయి అంటే మచ్‌సాట్‌ఆఫ్టర్‌బ్రయిడ్.

ఓ అయిదారు నెలల నలుగుడు తర్వాత ఓ శుభముహూర్తాన సుధీర్, అరుణల పెళ్ళయిపోయింది.

'హమ్మయ్య' అని గుండెల మీద చెయ్యేసుకున్నారిద్దరూ.

అనక ఆ గండెలని దగ్గర చేసుకున్నారు.

***

కొత్తగా పెళ్ళయిన జంటకి వెంటనే జంటనగరాల్లో చక్కని ఇల్లు దొరకడం అంటే సామాన్యమైన విషయమేమి కాదు.

చిన్న ఇల్లు-సపరేట్ హౌవున్-కేవలం ఆరొందలకి వాళ్ళకి దొరికింది.

చిన్నదైనా అన్ని హంగులతో, మంచి సెంటరులో వున్న ఆ ఇల్లు సుధీర్ దంపతులకే కాదు, ఆ ఇంటికొచ్చిన అందరికీ నచ్చింది.

బస్టాపుకు, సినిమాలకి, బజారుకి, అన్నిటికీ అందుబాటులో వున్న ఇల్లది!

యాడెడ్ ఎట్రాక్షన్ ఆ ఇంటి వోనరు అక్కడ వుండకపోవడం! చక్కని ఇల్లాలుతో పాటు ఇంటిని (అద్దె కేననుకోండి) సంపాదించడంలో కూడా సుధీర్ అదృష్టవంతుడే అనిపించుకున్నాడు.

***

కాలానికి వేగం హెచ్చిందా అన్నట్టుంది సుధీర్ దంపతుల పరిస్థితి.

ఓ రోజు మార్నింగ్ కాఫి సిప్ చేస్తూ "అప్పుడే మనం కాపురం పెట్టేసి ఆరునెలలు దాటిపోయిందిస్మా అని అనౌన్స్‌చేశాడు సుధీర్.

నిజమా అన్నట్టు కళ్ళింత చేసి చూసింది అరుణ.

"కాని చూడు! నిన్ననేలా వుంటుంది-మన పరిచయం, స్నేహం....పెళ్ళి వగైరా, వగైరా......"అంటూ ఆమెను ఒడిసి పట్టుకున్నాడు.

"అబ్బా...వదలండీ! పట్టపగలు కూడా ఏమిటిది!! అందామె సుతారంగా విడిపించుకుంటూ....

"బావుంది........పట్టపగలుకూడదని ఎవరు చెప్పారు?......అఫ్‌కోర్సు పురాణాల్లో రాశారులే... రాక్షసులు పుడతారని....కానీ ఈ రోజుల్లో మనకా భయంలేదు. మన ఇంటి వోనరు కూడా మనల్ని రక్షించాడు ఇక్కడుండి అస్తమానం మనల్ని డిస్టర్బ్ చేయకుండా....." అన్నాడామె పెదవులపై సుతారంగా నిమురుతూ.

" హౌస్ వోనరంటే గుర్తొచ్చింది....



గుడ్డలూడ నీయనందుకు శిక్ష

లండన్‌లో బర్నెట్ గ్రామీణ స్కూలులో ఓ పాకిస్తాన్ విద్యార్థి పూర్తిగా బట్టలూడదీసుకుని మిగతా విద్యార్థులతో కలిసి స్నానం చేయడానికి నిరాకరించడంతో ఆ విద్యార్థిని పాఠశాల నుంచి తొలగించారు
11 ఏళ్ళ హోషమ్ మహమ్మద్ తమ మతాచారం ప్రకారం ఇతరుల ముందు నగ్నంగా స్నానం చేయడం తప్పని ఉపాధ్యాయులతో చెప్పినప్పటికీ వారతని వాదనకు అంగీకరించలేదు. ఇది ప్రయివేటు పాఠశాల కావడంవల్ల దీనిపై ప్రభుత్వం చర్య తీసుకోలేదు. ఈ విద్యార్థి ప్రస్తుతం మరో పాఠశాలలో చేరాడు. ఆ పాఠలో అతనిష్ట ప్రకారం స్నానం చేయడానికి అనుమతి నిచ్చారు.

— ఎల్వు

నిన్న ఇంటి పన్ను కట్టాలట....బిల్లు వచ్చింది."

"ఎంతేమిటి?"

"హాఫ్ ఇయర్లీ....నాలుగొందల చిల్లర....."

" రామాయణంలో పిడకల వేట అంటే ఇదే....." అన్నాడామెను వదిలేస్తూ......

అరుణ కిచెన్‌లోకి వెళ్ళిపోయింది.

సుధీర్ న్యూస్‌పేపరు తిరగేస్తున్నాడు.

కొద్ది నిమిషాలు......

"అరుణా...అరుణా...." గట్టిగా కేకేశాడు.

"ఏమిటా గావు కేకలు??" ముందు గదిలో కొచ్చింది అరుణ.

"ఏంలేదు.... పై వాంటెడ్ కాలమ్ చూడు... నీ క్వాలిఫికేషన్‌కి కరెక్ట్‌గా సరిపోతుంది?.. అప్లయ్ చేస్తావేమిటి?"

"నేనుద్యోగం చేయదల్చుకోలేదు"

"అదేం?"

అయితే మీరు ఆదర్శ గృహిణిత్వం వెలగబెడతారన్నమాట!

"పోనీ అలాగే అనుకొండి..."

"సరే నీఇష్టం... ఉద్యోగం చేస్తావే..ఇంటినేలతావే..కానీ...అర్జెంటుగా ఓ వేడి కాఫీ పట్రా..."

కాస్సేపటికి కాఫీతోపాటు ఇంటి పన్ను డిమాండ్ నోటీసు కూడా అందించింది అరుణ.

కాస్సేపటికి మళ్ళీ వాకిట్లో కొచ్చి చూసింది.

గోడగడియారం ఉదయం తొమ్మిది దాటినట్టు చూపిస్తోంది

సుధీర్ ఇంకా ముఖానికి పేపర్ అడ్డం పెట్టుకునే వున్నాడు.

"ఏవండీ! తొమ్మిది దాటిపోయింది. త్వరగా తయారవండి...

ఈ రోజు ఆఫీసుకు వెళ్ళరా ఏమిటి?"

"అయ్యో! ఇవాళ వెళ్ళకపోవడమేమిటి! అసలే జీతాల రోజు కూడాను... ఓ పన్చేయ్... అర్జెంటుగా నీ ఖర్మ తలకి నూనె రాయి..."

"బానే వుంది....అవతల వంట ఫినిషింగ్ స్టేజిలో వుంది. మీరు చూడబోతే గెడ్డంకూడా నన్నే చేయమనేలా వున్నారు..."

" నువు చేస్తానంటే ఓ.కే...' నవ్వాడు సుధీర్.

"ఓ.కె...సిగ్గులేకపోతేసరి... ఏమిటా బద్ధకం...ఇకలేవండి పెళ్ళికిముందు పెద్ద గొప్పగా చెప్పారు, సి.ఏ. ఆర్టికల్స్ సబ్మిట్ చేసేశానని ....చదవరేమిటి?"

" ఎప్పుడు చదవమంటావ్?"

" అదికూడ నేనే చెప్పాలా? మీరు సి.ఏ. కంప్లీట్ చేస్తే. ఎంచక్క రెట్టింపు శాలరీ వస్తుంది."

"అయితే నీవు కూడా...మామూలు పిన్నిగార్లలా ఆలోచించడం మొదలెట్టావన్న మాట..."

"ఏం? తప్పేమిటి?"

"ఏం లేదు పెళ్ళయితే అమ్మాయిలు... ఓపిల్లాడు పుడితే ఇంక చెప్పక్కర్లేదు... అమ్మాయిలు అమ్మమ్మల్లా

తలొచిస్తారని ఎవరో అన్నార్లే... ఆమాటలు అక్షరాలా నిజం చేశావ్...

"తప్పని కాదుగాని, పొద్దస్తమానం మనిద్దరం చింతపండు, ఉల్లిపాయాలు, కిరసనాయిలు, జీతాలు, ఇంక్రిమెంట్లు, ఇన్‌స్టాల్‌మెంట్స్ గురించే మాట్లాడుకోవడం... వెరసి అదే జీవితమైనట్టు ప్రవర్తించడం, నాకస్సలు ఇష్టముండదు.... ఏం ఇప్పుడొచ్చే జీతం మనిద్దరికీ చాలదా?"

"బావుంది; ఎల్ల కాలం ఇద్దరమే వుంటామా?"

"కాదనుకో... కొంత కాలం వుంటాం...ఓకే...?"

"ఓ.కే...."

"చూడు అరుణా! మనది చాలా చిన్న జీవితం... దాంట్లో హాయిగా వుండడానికి ప్రయత్నించాలిగాని, రోజంతా పిచ్చి పిచ్చి లెక్కలు, అర్థంలేని కాలమానాలతో, జీతంతో రోజుల్ని, నెలల్ని కొలవడానికి ప్రయత్నిస్తూ బ్రతకడం నాకిష్టం వుండదు. ప్రతి విషయంలోనూ మనం లెక్కలు చూసుకుంటుంటే లైఫ్‌లో థ్రిల్ పోతుంది."

" పెద్ద లెక్చరిచ్చారు గాని నడవండి... అవతల టైమైపోతుంది." అంది అరుణ గడియారం కేసి చూస్తూ.

గబగబా ఆఫీసుకు తయారై స్కూటర్ బయటకు తీశాడు. సుధీర్.

అరుణ గుమ్మం దగ్గర కొచ్చింది.

కిక్ కొట్టబోతూ ఆగి "అరుణా! సాయంత్రం తయారై వుండు. మంచి ఇంగ్లీషు పిక్చరుంది... వెళదాం" అని స్కూటర్ స్టార్ట్ చేసుకుని వెళ్ళిపోయాడు.

అసలే ఫుల్‌టైమ్ గృహిణి అయిన అరుణ ఫస్ట్‌షో సినిమా అనేసరికి మహాసంతోషపడిపోయింది..

***

ఆ సాయంత్రం

సుధీర్ స్కూటర్ ఇంటి దగ్గరాపాడు.

రెండు సార్లు హారన్ కొట్టాడు.


కానీ అరుణ బయటకు రాలేదు.

మూడోసారి హారన్ కొట్టాడు.

అరుణ కిటికీలోంచి తొంగి చూసింది.

ఆమె ధోరణి సుధీర్‌కి అర్థం కాలేదు.

కారణం అప్పటికింకా ఆమె



ప్రయాణాలు ఆగిపోతాయి.

ఇలా కూర్చుంది!" -అనుకుంటూ స్కూటర్ లాక్ చేసి స్వీట్ పేకెట్, పూలపొట్లం తీసుకుని ఇంట్లో కొచ్చిడు.

"ఇంకా తయారుకాలేదా? సినిమాకి రావా? అదేమిటి చీకట్లో కూర్చున్నావు?! లైటు వేసుకోలేకపోయావా?" స్విచ్ వేశాడు.

లైటు వెలగలేదు!

"కరెంటు పోయిందా?"

"లేదు...కనెక్షన్ తీసేశాడు..."

"ఏం?"

"బిల్లు ఆరు నెలల పైగా కట్టడం లేదట... వెయ్యిరూపాయలు పైరకుంది...అన్జెప్పి తీసేశాడు. రేపొచ్చి కడతాం అని ఎంత చెప్పినా వినిపించుకోలేదు." అరుణ మాటల్లో దుఃఖం, నిస్సహాయత, చిరాకు మిళితమై వున్నాయి.

"ఏమిటి! వెయ్యిరూపాయలు కరెంట్ బిల్లా?" తెల్లబోయాడు సుధీర్.

వెయ్యంటే వెయ్యి కాదు; తొమ్మిది వందల డబ్బైఐదులో వుంది. ఇపుడు కరెంట్ స్లాబ్ పెరిగిందట... అదీ ప్లస్ పాతబిల్లుతో ఇంకా కట్టాల్సిందీ అంతా కలిపి ...ఆ ఎమౌంట్ అయింది." ఆమె గొంతు పూడుకుపోయినట్టు వస్తున్నాయి మాటలు.

"కనీసం కాండిల్ అయినా వెలిగించలేదేం?" జేబులోంచి అగ్గిపెట్టి తీసి కాండిల్ వెలిగించాడు.

కరెంట్ వాడిచ్చిన బిల్ ..ప్లస్...ఇంటిపన్ను బిల్ రెండు కాండిల్ వెలుగులో పాము పిల్లల్లా వుంది.

" ఏం చేద్దామనుకుంటున్నారు?"

" చేసేందుకేముంది. ఈ బిల్లులన్నీ కట్టేయాల్సిందే! తప్పదు. ఓ నెల ఆగమంటే ఎవరూరు కుంటారు?"

"అంటే వెరసి సుమారు పదిహేనువందలన్నమాట...పోతే.."

"పోతే, గీతే ఏంలేదు... నువ్వింక ఈ విషయంలో పాయింట్స్ తీయడం మానేసెయ్..."

"అంతే?!!" ఆశ్చర్యంగా చూసింది.

"అదికాదండి! ఈ నెల ఇంటి అద్దె ఆరొందలూ ఎమ్.ఓ. చేసేస్తే, మన దగ్గర వందకూడా మిగలదు."

"పిచ్చిదానా! అందుకే ఈ లెక్కలు వేయొద్దన్నాను వీటిలో తలదూర్చి మనసు పాడు చేసుకోవద్దని ముందే చెప్పేన్నీకు..."

"మరయితే ఈ నెల ఎలా గడుస్తుందండి?"

"మామూలుగానే గడుస్తుంది. ఏం? అందుకే నిన్నీ విషయాలు పట్టించుకోవద్దని చెప్పాను.

"బావుందండి! మీ భార్యనైనాక ఇంటి విషయాలు నేను పట్టించుకోకపోతే ఎవరు పట్టించుకుంటారు!"

"అయితే విను ఈ శుభసందర్భంలో యాడెడ్ ఎట్రాక్షన్‌లో మరో విషయం చెప్తున్నా... ఈడిసెంబరు నెలాఖరులోగా స్కూటర్ లైఫ్ టాక్స్ తొమ్మిది వందలూ కూడా కట్టాలి!

హ...హ...హ...హ..హ.."

"అదేమిటండీ నవ్వుతారు!"

"బావుంది...ఏడవమంటావా! స్కూటర్లున్న వాళ్ళందరూ బాగా బలిసిన వాళ్ళనుకుంటోంది ప్రభుత్వం. లోన్లు పెట్టుకుని, అప్పులు చేసుకుని బళ్ళు కొనుక్కుంటున్నారని తెలీదులా వుంది" ఆలకుండా అతని కంఠంలోనూ ఏడుపు జీర.

"రేపే ఈ పన్నులన్నీ కట్టేస్తాను. ఇంటి అద్దె వచ్చే నెలలో ఇద్దాం... మన బట్టలు సర్దేసెయ్...నెల్లాళ్ళ పాటు లీవ్...మీ మామగారింట్లో పదిహేను రోజులు, మా మామగారింట్లో పదిహేను రోజులు..." అంటూ జేబులు తడుముకున్నాడు.

"జేబులోంచి ఎర్ర రంగులో సినిమా టిక్కెట్లు వాళ్ళని వెక్కిరిస్తూ బయట కొచ్చాయి. వాటిని పరపరాచింపేశాడు.

అనుకున్నట్టుగానే ఆ ఇంటికి ఆ నెలంతా తళతళలాడే ...త్త తాళం కప్ప వేలాడింది!

అంకితం: కోట్ల కొద్దీ నల్లధనం కూడబెట్టి మామూలు జీవులు, జీవితాలు, జీతాల విషయం పూర్తిగా మర్చిపోయిన రాజకీయ నాయకులకి....కేవలం వారికే ఇది!....రచయిత.


నవ్వు నాలుగు విధాల చేటా ? నలభై విధముల లాభమా ? ఓ యువతీ యువకులారా ? ఆలోచన చేయుడీ





మత్తి భాను మూర్తి

నవ్వుల రసవేదిక 'హ్యూమర్ ఫీచర్' ప్రారంభం అతి త్వరలో....


జ్యోతి నవ్వులు







గలగలల గోల



ఇది సిద్ధం పెదబాబు కథ

సిరిమువ్వ గజ్జెలు
బాగుంటాయి. అందులోనూ
పండిన తమల పాకులాంటి
అమ్మాయిల పాదాలకు వెండి
గజ్జెలు బాగుంటాయి.
బంగారు పట్టీలు
బాగుంటాయి. ఘల్లు
ఘల్లుమని తిరిగే ఆ పాదాలు నట్టింట్లో
నడిస్తే గలగలా గోదారి
ప్రవహిస్తుంది. అవే పాదాలు
గోల గోల మని ఓ ఆఫీసులో తిరిగితే
ఏమైందో తెలిపే సరదా... కథ...

ఆది వేరు మోసిన ఒక పెద్ద కెమికల్స్ కంపెనీ. వేరైతే మోస్తోందిగానీ దాని వెనుక పెద్ద మొత్తంలో నష్టాన్ని కూడా మోస్తోంది. దాని వెనుక పెద్ద మొత్తంలో నష్టాన్ని కూడా మోస్తోంది దాని హెడ్డాఫీసు ఆ పట్టణం నది ఒడ్డులో దుర్గాదేవి రోడ్డులో ఉంది. అందులో మేనేజర్లూ, ఆఫీసర్లూ, అసిస్టెంట్లూ, జూనియర్ స్టాఫూ మొత్తంకలసి దాదాపు నూటా యాభైమంది పనిచేస్తున్నారు. అన్ని హంగులూ ఉన్న ఆ కంపెనీ మేనేజ్‌మెంట్ అతిరథులూ, మహారథులూ శాయశక్తులా ఆ నష్టాన్ని పూడ్చేందుకు కృషి చేస్తూనే ఉన్నారు పాపం! ఆ ఆఫీసులో ఉద్యోగులంతా మగవారే తప్ప ఆడవారు లేకపోవటం ఓ ప్రత్యేకత.

ఒకరోజు అలా దారిన పోతోన్న కొండదేవర కోయదొరకన్ను ఆ ఆఫీసు మీద పడింది. పడటమే తరువాయి ఆఫీసులోకి అడుగు పెట్టి తిన్నగా తలుపు తీసుకొని ఎం.డి. రూంలోకి చొరబడ్డాడు. అప్పుడే భోజనం ముగించుకొని భుక్తాయాసం తీర్చుకొటోన్న ఎం.డి. ఆ కోయ దొరను కూర్చో బెట్టి జాతకం చెప్పమన్నాడు. ఎం.డి. చేతిని అందుకొని, ఎముకలు విరిగిపోయేలా అష్ట వంకర్లూ తిప్పి, ఎక్కడలేని గజిబిజి రేఖలను చూపించి, ఏవేవో పనికిమాలిన కబుర్లు చెప్పి, ఏదో మురిగిపోయిన మూలికొకటి కట్టి, పెద్ద మొత్తంలో రాబట్టుకొని బయటకు నడిచాడు కోయదొర.

అయితే కొండ దేవర చెప్పిన లక్షా తొంభై విషయాల్లో, ఎం.డి.ని అత్యంతంగా ఆకట్టుకున్నవి రెండేరెండు విషయాలు. అది ఉన్న ఆఫీసు అడ్రస్ అన్ని నష్టాలకూ

మూలమట తిరుపతి గుండుకు నామాలు పెట్టినట్లు నూటపదకొండు అంకె ఆ కంపెనీకి అచ్చిరాలేదట. ఇకపోతే రెండో విషయం – అమ్మాయిల గజ్జెల సవ్వడి ఆ ఆఫీసులో వినిపిస్తోంటే తప్ప లక్ష్మీదేవి తాండవించదట. అమ్మాయిలను ఆఫీసులో చేర్చుకోవటం ఎంతో ముఖ్యమనీ, అప్పుడే సిరి దానంతట అది నడచి వచ్చి కంపెనీకి లాభాలు చేకూర్చగలదట. అందుకే వారం రోజులు తిరగ కుండానే టైపిస్టులూ స్టెనో గ్రాఫర్లూ, అసిస్టెంట్లూ, రిసెప్షనిష్టులకోసం ఇంటర్వ్యూలు పిలిచారు.

ఇంటర్వ్యూకి పదిహేను మందికి పైగా హాజరయ్యారు. కొంతమంది ఫ్రాకులు, మరికొంతమంది చీరెలూ ఇద్దరు ముగ్గురు పంజాబీ డ్రస్సులు వేసుకొని, ఒకరిద్దరు మోడ్రన్ డ్రస్సులు వేసుకొని సీతాకోక చిలకల్లా సింగారించుకొని ఉన్నారు. వారందరినీ ఒకేసారి ఇంటర్వ్యూ గదిలోకి పిలిపించి వరుసగా కుర్చీల్లో కూర్చో మన్నాడు అమ్మాయిలంతా వయ్యారాలు ఒలకబోస్తూ వెళ్ళి కుర్చీల్లో కూర్చున్నారు.

అయితే లోపల ఆర్భాటంగా అయిదారుగురు ఇంటర్వ్యూ చేసేవాళ్ళెవరూ లేరు. కేవలం ఇద్దరు మేనేజర్లు మాత్రం ఉన్నారు. ద్వైపాక్షిక సిద్ధాంతాలూ, డబుల్ ఎంట్రీబుక్ కీపింగుల గురించీ సబ్జక్టుక్కు సంబంధించిన వ్యవహారాలేమీ అడుగలేదు.

మలేషియా రాజధాని ఏది ?, ఆస్ట్రేలియా జాతీయ పక్షి ఏది? వంటి జనరల్ నాలెడ్జి ప్రశ్నలు వేయలేదు. అలాగని శ్రీదేవి ఎన్ని సినిమాల్లో నటించింది ?, అజారుద్దీన్ ఎన్ని సెంచరీలు కొట్టాడు ? అనే అవేర్‌నెస్ ప్రశ్నలు వేసి వేధించలేదు. ఇంటర్వ్యూలో వాళ్ళడిగింది ఒకటే విషయం – మడమల పై వరకూ వారి వారి డ్రస్సులు ఎత్తి కాళ్ళు చూపించాలి కొంతమంది 'ఆశ్చర్యపోతూ, మరికొంతమంది అనుమానంతోనూ, ఇంకొంతమంది భయం తోనూ, మిగిలినవారు బిడియంతోనూ, సిగ్గుతోనూ మొత్తానికి అందరూ తమ తమ కాళ్ళను మడమల వరకూ చూపించారు.


అంతే! అందులోంచి టకాలున నలుగురినీ ఏరి, తతిమా వాళ్ళందరికీ సెలక్టురాలేదు వెళ్ళిపొమ్మన్నారు. ఆ నలుగురికీ ఎందుకు ఉద్యోగం వచ్చిందో, తతిమా వారికెందుకు రాలేదో ఎవ్వరికీ అంతు చిక్కలేదు వారంరోజుల తర్వాత అందరికీ తెలిసిన రహస్యం ఏమిటంటే – కొండదేవర చెప్పిన మాటలు అక్షరాలా పాటించేందుకు కాళ్ళకు గజ్జెలుకట్టిన అమ్మాయిలను మాత్రమే ఎంపిక చేశారట.

మరుసటి రోజునుంచీ ఆఫీసు అమ్మాయిలతో నిండిపోయింది. 'ఏచెట్టూలేని చోట ఆముదం చెట్టే మహావృక్ష'మన్నట్లు. ఎడారిలాంటి ఆఫీసులోకి ఒయాసిస్సుల్లాంటి అందమైన అమ్మాయిలు చేరేసరికి ఆఫీసు పద్ధతులే మారిపోయాయి. మేనేజర్లనుండీ ఆఫీసు ప్యూన్ వరకూ అందరూ మరింత ట్రిమ్‌గా తయారై వేళకంటే ముందుగానే ఆఫీసుకి హాజరయ్యేవారు. ఇలా ఉన్నట్లుండి అటెండెన్సు రేటు పెరిగేసరికి ఒక్కసారిగా ఎం.డి.కి గుండాగినంత పనయ్యింది. ఇదంతా కోయదొర మహిమేనని తెగ మురిసిపోయాడు అదే కోయదొర మళ్ళీ కనిపిస్తే ఘనంగా సత్కారం చేయాలని కూడా నిర్ణయించుకున్నాడు.


ఆఫీసంతా నూతనోత్సాహం పెల్లుబుకింది. ఘల్లుమనే గజ్జెల చప్పుడుతో నిండిపోయింది. అక్కడి ఉద్యోగుల గుండెలను ఝల్లుమనిపించింది.


కాలం గిర్రున తిరిగింది. రోజులు వారాలై, వారాలు నెలలై ఏడాది గడిచేసరికి నాలుగుకోట్లు నష్టంతో నడిచిన కంపెనీ నలభై నష్టానికి చేరుకుంది. నలుగురమ్మాయిలూ చేసిన గజ్జెల చప్పుడు కారణంగా నలభైమంది ఉద్యోగులకీ మతిపోయిందనే విషయం చాలా ఆలస్యంగా తెలుసుకుంది. హయ్యర్ మేనేజ్‌మెంట్ ఆ తర్వాత జుట్టు పీక్కొని, గుడ్డలు చించుకొని, క్రిందపడి దొర్లి, ఇసుకు మీదేసుకొని, గుక్కపెట్టి ఏడ్చినా ప్రయోజనం లేకపోయింది పాపం! ప్చ్!

హాస్యపు జల్లు









గదిలో మధుర వాసనలు విరజిమ్ముతున్నాయి. కలల పగలు కౌగిలి రాత్రిలో కరగడానికి సిద్ధమయింది.

అప్పుడాగదిలోకి రెండు పసిడి పారాణి పాదాలు అడుగు పెట్టాయి.

సాధన నెమ్మదిగా గదిలోకి అడుగు పెట్టింది.

ఆమె తలలో నవ్వుతున్న మల్లెలు. ఆమెకళ్ళల్లో చిందులేస్తున్న సిగ్గులు

లోలోపల కదలాడే కోరికల రాపిడికి ఇక ఆగలేమంటూ ఊగిసలాడే గుండెలు.

గాలి తోసుకు వచ్చి అగరువత్తుల ధూపాన్ని పలకరిస్తే చెదిరిపోతోన్న సువాసనలు

సాధన మెత్తగా నడుస్తూ కిటికీ దగ్గర నిలబడ్డ బాబ్జీని సమీపించింది.

ఇప్పుడామె చేతిలో పాలగ్లాసు ఉంది.

అతి సన్నగా వినిపించిన గాజుల రవళి

బాబ్జీ తలత్రిప్పి చూశాడు. అతణ్ణే చూస్తున్న ఆమె తల దించుకుంది. కళ్ళల్లో కోరికని రెప్పల ముసుగు క్రింద కప్పుతూ... చేతిని ముందుకు చాచింది.

బాబ్జీ సూటిగా సాధనను చూస్తూ నిలబడ్డాడు రెండు క్షణాలు.

అతని చూపుల్లో కోరిక లేదు. పైగా అదోలాంటి విరక్తి భావం

సాధన చేతిలోంచి పాల గ్లాసు అందుకొని కిటికీలో పెట్టేశాడు.

"నాకు ఈ పెళ్ళి ఇష్టం లేదు." బాబ్జీ నోటమ్మట వచ్చిన మాట.

కెమేరా మళ్ళీ సాధన ముఖం పైకి వాలింది.

ఆమె ముద్విభ్రాంతి, ఆశలు, కలలూ, నింపుకున్న కళ్ళల్లో దెబ్బతిన్న అభిమానం తాలూకు నీడలూ.

తొలి కౌగిలి నాశించి వచ్చిన వేళ ఎదురైన అవమానం. పెదవి వణుకుతోంది దుఃఖాన్ని ఆపుకుంటూ.

ఏడుపుని పైకి రానివ్వని బింకం.

సాధన అందరిలాలటి అమ్మాయే కావచ్చు. కాని ఆమె మనస్తత్వం మాత్రం విభిన్నమైంది.

అందుకే బాబ్జీ అన్నమాటకు బెదిరిపోయి బావురుమనలేదు. రెచ్చిపోయి మాట్లాడనూ లేదు.

ఈజీగా మళ్ళీ అదేమాట బాబ్జీనోట.

"నాకు ఈ పెళ్ళి నిజంగా ఇష్టంలేదు."

ఈసారి సాధనలో విభ్రాంతిలేదు.

నిర్లక్ష్యంగా నవ్వుతూ. తన నవ్వు నిండా నిర్లక్ష్యాన్ని ఒలకబోస్తూ....

ఈ పెళ్ళి ఇష్టంలేదా లేక నేనిష్టంలేదా ?" అనడిగింది.

గదిలో ధూపం ఆరిపోతున్న అగరు వత్తులు, జడలో వాలుతున్న మల్లెలూ.... సింబాలిగ్గా షాట్‌గా చూపుతున్నారు.

"కట్!" సుధాంశ కెమేరా దగ్గర్నుంచీ ఇవతలకువచ్చాడు.

చాలా ప్రశాంతంగా మరెంతో చక్కగా వచ్చింది సీను. దాని తాలూకు సంతోషం అతడి ముఖంలో ప్రతిఫలిస్తూ ఉంది.

"వెల్‌డన్ సాధనా! కీపిటప్ బాబ్జీ!" ప్రశంశించాడు వాళ్ళిద్దరినీ

సాధన చిత్రం షూటింగ్ రాత్రి వేళల్లో జరుగుతోంది. పగలంతా సుధాంశ మిగిలిన పిక్చర్లతో బిజీ. అతడు అవన్నీ ముగించి ఈ చిత్రం వెయ్యాలను కోవడం లేదు అందుకే..... పైగా నటీ నటులందరూ ఇతరత్రా ప్రెషర్స్ లలేని వాళ్ళు కావడంతో తమ పాత్రలమీద సంపూర్ణంగా దృష్టిని కేంద్రీకరిస్తున్నారు.

సెట్స్ పైకి వచ్చి సీను తెలుసుకోవడం లేదు సాధన మిశ్రాను అడిగి స్క్రిప్ట్ ఇప్పించుకుంది. డైలాగులూ.... నటన.... అంతా ఎప్పటికప్పుడు ఇంట్లో ఎప్పుడూ ప్రాక్టీసు చేసుకుని కెమేరా ముందుకు వస్తుంది. అందుకే "కట్" అన్నమాటకు, సెకండ్ టేకూ, థర్డ్ టేకులకు అవకాశం లేదు.

ఇక బాబ్జీ.... అతడికి ప్రత్యేకంగా కోచ్ ఉన్నాడు. బాబ్జీ నటించాల్సిన పాత్ర లక్షణం స్వభావం రచయిత, దర్శకుల ద్వారా ముందే తెలుసుకొంటాడు. అందుకు తగిన సూచనలిస్తాడు. కోచ్ దగ్గర ఎన్నో రిహార్సల్స్ చేసి వచ్చిన బాబ్జీకి సెట్స్ మీద సీను పై నల్లా ఉంటుంది. అందుకే తడబాటు, దిద్దుబాటు ఉండవు.

నెక్స్ట్ షాట్ కోసం సిద్ధం చేస్తున్నారు.

సుధాంశ చల్లగాలికోసం ఫ్లోరు బయటకు వచ్చాడు.

బాబ్జీ, సాధనా ఒక చోట కూర్చుని కిలకిలా నవ్వుకుంటూ కబుర్లాడు కోవడం లేదు.


స్క్రిప్ట్ ముందుంచుకొని శ్రద్ధగా చదువుకొంటోంది సాధన.

కోచ్ చెప్పున్నది ఏకాగ్రతతో వింటున్నాడు బాబ్జీ.

లోపల సెట్‌లో దగ్గరుండి లైట్ ఎఫెక్ట్స్ చూస్తున్నాడు తిలక్. చాలా సాధారణమైన సెట్ అయినా సహజత్వం ఉట్టిపడేలా అమర్చిన ఆర్టు డైరెక్టర్ శ్రద్ధగా చూస్తున్నాడు ఏమైనా పొరపాటు జరిగిందేమోనని.

సుధాంశ కళ్ళకు అది ఓ స్టూడియో ఫ్లోర్‌లా కనిపించటంలేదు.

శ్రద్ధగా పాఠాలు వల్లెవేసే విద్యార్థులున్న క్లాస్ రూంలా ఉంది.


ఈ వారంలో మీకు వాహనయోగం వుంది.

ఎవరి పనిలో వాళ్ళం. ఏకాగ్రతతో నిండిపోయి – సుధాంశం లోలోపల నవ్వుకొన్నాడు.

ఒక్క సీను పిక్చరైజ్ చెయ్యాలంటే నిర్మాత ఎంతఖర్చు పెడతాడో, దర్శకుడూ, నటీనటులు, టెక్నీషియన్స్ ఎంత కష్ట పడతారో సినిమా చూస్తున్నవాళ్ళకి అర్థం కాదు.

రెండున్నర గంటల కాలక్షేపం వెనక వున్నశ్రమా, సాధనా తెలుసుకోలేని ప్రేక్షకలోకం.

బాగుంది, బాగలేదు

అన్న ఒక్క ముక్కతో సినిమా భవిష్యత్తును తేల్చి పారేస్తుంది.

వాళ్ళ దగ్గర్నుంచి సత్ఫలితం అందుకోడం కోసమే ఈ తాపత్రయమంతా!

ఆర్ట్ ఫిలిమ్ తీసినా, ఆవారగా తీసినా తీస్తున్న సన్నివేశం పట్ల అవగాహనా, ఆసక్తి వుండాలి. అప్పుడేఅది మనసుకు పడుతుంది.

ఆకర్షణతో సినిమాను నింపేసి ప్రేక్షకుల్ని వెర్రివాళ్ళను చేసిన సుధాంశ. ఇప్పుడు తీస్తున్న ఈ చిత్రం ఏమవుతుందో. సుధాంశలోని చవుకబారు తనాన్ని మళ్ళీ కోరుకుంటారో, లేక ఈ మర్పును బ్రతికిస్తారో – అంతా వాళ్ళమీదే ఆధారపడి వుంది.

'రమాకాంత! ఒక్క నీ ఒక్కడికోసం కాదు. నీలాంటి ఎందరో మార్పు కోరుకొంటున్నారు. అన్న రియలైజేషన్‌తో నేను చేపట్టిన చిత్రం జయాపజయాలు తెచ్చుకోవలసింది మీ వర్గం వాళ్ళే సుమా!

చాలా రోజులకు ధైర్యంగా రమాకాంత్‌ను గుర్తు చేసుకున్నాడు సుధాంశ.

సార్! షాట్ రెడీ!

అసిస్టెంట్ వచ్చాడు.

"ఒకే వస్తున్నాను.

* * *

25

"చాలా పొరపాటు చేశారు మీరు." లలిత చనువుగా అన్నాడు. నెయిల్ పాలిష్ మెరుపు చూసుకుంటున్న వాహిని ఆశ్చర్యంగా కళ్ళెత్తి అడిగింది.

"ఏమిటీ ?"

"సుధాంశగారూ 'సాధన' పాత్రకి ముందుగా మిమ్మల్నే అడిగారటగా ఎందుకు వద్దన్నారు ?"

"అదా. హీరోని మార్చమంటే ఒప్పుకోలేదు అందుకే నేను ఒదులుకున్నాను." నిర్లక్ష్యంగా నవ్వింది.

"ఏం అంత డీప్‌గా అడుగుతున్నారు ?"

"సాధన చాలా మంచి కేరక్టర్. అది మీరు చేసి ఉంటే మీకు గొప్ప పేరు వచ్చేది. ఒక విధంగా మీరా ఆఫర్ వదులుకోవడం మీకూ నష్టమే.".

"..... ...."

"అవును వాహినీ! కొత్త హీరోయిన్ చాలా చక్కగా చేస్తోంది. ఆమె పెర్‌ఫార్మెన్స్ సిమ్లీ సూపర్బ్. రేపు 'సాధన' హిట్ అయి సాధనకు కేరీర్ స్టార్ట్ అది మీకు పెద్ద బ్లో".

"నిజంగానా ?" వాహినీలో ఇందాకఉటి నిర్లక్ష్యం లేదు.

"నేను మొన్న రాత్రి ఇంట్రస్టుకొద్దీ పిక్చర్ షూటింగ్ చూశాను నిజంగా గొప్పగా ఉంది. సుధాంశగారి ఆశ వమ్ముకాదు. 'సాధన' బికమ్స్ రియల్లీ ఎ గుడ్ మూవీ."

వాహినీ, లలితల సంభాషణకు సెట్లోంచి పిలుపు రావడంతో బ్రేక్ పడింది.

లలిత చెప్పిన విషయం తేల్గిగా విని మరచిపోలేదు వాహిని. తీవ్రంగా ఆలోచించసాగింది.

ఇప్పటిదాకా తను నలభై మూడు చిత్రాలలో నటించింది. తెలుగు, తమిళ, కన్నడ భాషలు కలిపి లెక్కకి నలభై మూడేకాని.... అందులో ఏ ఒక్కటీ చక్కటి పాత్రలు లేవు అన్నీ హీరోగారికనుగుణంగా ఆవి పాడిన బొమ్మలే! ఇప్పుడిప్పుడే తనకు గ్లామరస్ రోల్సు పైన ఇంట్రస్టు తగ్గి నటన పట్ల ఆసక్తి

పెరుగుతుంది. సినిమాకు అలంకారంగా మిగిలిపోయే కేరక్టర్స్ కాకుండా, తన నట జీవితంలో మణి పూసలుగా మిగిలే పాత్రలు ధరించాలి.

స్టారుగా కాదు యాక్టరుగా తను గుర్తింపబడాలి. ఎందుకంటే తారకు ఆయుర్దాయం తక్కువ. అదే నటికయితే ఆ సమస్య లేదు. గ్లామరూ, వయసు ఉన్నంతకాలం హీరోగారి ప్రక్కనుంటుంది. అది తగ్గు ముఖం పట్టాక కథకు ముఖ్యపాత్ర అవుతుంది. ఇంకా చేతిలో పదహారు పిక్చర్లు ఉన్నాయి. ఊఁ అంటే మరో పదిహేను ఆఫర్లు వస్తాయి. పూర్తవుతూ ఉన్నవి నాలుగు. ఈ నెలలో రిలీజ్ కానున్నవి రెండు. ఇవన్నీ కూడా తనలోని నటిని ఎస్టాబ్లిష్ చేసిన పాత్రలు కావు. అన్నీ హీరోగారి ప్రక్కనుండి ఫ్యాన్సీ దాతలా తళుకుమనే తరహాకి చెందనవే!

లలితన్నమాటే నిజమై సాధన రాక తనకేరీర్‌కు దెబ్బనే అవుతే..... అయినా కావచ్చు. అందం + నటన సామర్థ్యం ఉన్న నటి ఒట్టి అందం మాత్రమే ఉన్న తారకంటే ఎప్పుడూ అధికురాలే! సాధన చక్కటిదని తాను ఒప్పుకుంటుంది. దానికి తోడుగా సుధాంశ చేతిలో పడింది. ఆమెలోని నటననేకాదు, అందంనూ వెలికితీయ గలడు అతడు. అదే జరిగితే.... సాధన తనకు పోటీ అవుతుందా!

ఊహూఁ, కాదు, కాకూడదు. ఫీల్డులో ఉన్న వాళ్ళందరినీ దాటుకొని ముందు వరసలో ఉన్న తను... అష్ట్రాల్ రాబోయే నటి ముందు తగ్గిపోవడమా? వీల్లేదు.

సాధన ఒక్కతే కాదు. తానూ నటించగలననీ, నటించగల సత్తా తనలోనూ ఉందనీ అది ఆడియన్స్‌కి చెప్పాలి. కాదు.... తనలో నిర్దాణమైన నటనను వాళ్ళకు చూపించాలి. అంతకంటే ముందు దర్శకులు తనను గ్లామర్ తారగా కాక నటిగా గుర్తించాలి.

అవును, తను నటించాలి.

వాహిని స్థిర నిశ్చయానికి వచ్చిన దానిలా.... అనుకుంది.

* * *

"ఎన్నాళ్ళకెన్నాళ్ళకు!" సుధాంశ సంభ్రమంగా ఆహ్వానించాడు. "ఏమిటి ఉన్నట్టుండి ఈ దీనుడి మీద ఇంత దయ పుట్టుకొచ్చింది."

"రాక రాక వచ్చిన అనుకోని అతిథిని. ఎలా సత్కరించుకొంటావో" వాహిని నవ్వుతూ అంది.

"అతిథి, సత్కారం.... మర్యాద, మన్నన.... ఇవి మన మధ్య ఉండదగ్గవేనంటావా వాహినీ?" ఆమె భుజాలపై చేతులు వేసి సోఫాలో కూర్చోబెడుతూ "నిజంగా నీకు నానుంచి అవే కావాలా?".

వాహిని అతణ్ణి అభిమానంగా చూసింది.

అదే సుధాంశా..... కేరీర్ ప్రారంభంలో ఉన్నప్పుడు ఎలాంటి వ్యక్తిత్వం అతడిలో చూసిందో ఇప్పటికీ అంతే!

అదే మనస్తత్వం అదే మాట తీరూ.....

ఎక్కి కూర్చున్న ఎత్తులో తనలో ఇంత గర్వం, అహంకారం తెచ్చినా..... సుధాంశలో కించిత యినా మార్పు రాలేదేం!

"ఏమిటి అంత దీక్షగా చూసు న్నావు. కొత్తగా కనిపిస్తు న్నానా?"

"కొత్తగా కనిపిస్తే వింతేమీ లేదు అలాకనిపించ వేమిటా అని చూస్తు న్నాను.... సుధాంశ చెయ్యందుకుంది. "బాగా ఆకలిగా ఉంది సుధా నీతో కలిసి భోం చేదామని వచ్చాను. కొంపదీసి నువ్వు తినెయ్యలేదుగా."

"ఇంకా లేదు.... అయినా అంత ఆకలి వేయడానికి మధ్యాహ్నం భోంచెయ్యలేదా, లంచ్ బ్రేక్‌లో ఏంచేశావ్?"

"ఎందుకో ఇవ్వాళ కేరియర్ రాలేదు. నీకు తెలుసుగా ఆ సమారాధన భోజనాలు నేను తినలేను అందుకే ఈ రాత్రికి డైటింగును బై చెప్పేసి...."

"పద తింటూ మాట్లాడుకుందాం...."

"అంటే తినడం అయిపోయినా. మాట్లాడ్డం అయిపోయినా వెళ్ళిపొమ్మనా అర్థం."

"అర్థాలూ, నానార్థాలూ తియ్యకు." సుధాంశ డైనింగ్ టేబుల్ మీద ఆసీను డయ్యాడు.

"రాత్రి పది దాటిపోవడంతో వంటావిడ వెళ్ళిపోయింది. హాట్‌పాక్‌లో ఉంచిన పదార్థాలు పొగలు గక్కుతున్నాయి. సుధాంశ కొసరి కొసరి తినిపిస్తూ ఆడే వంటలో కన్నా వడ్డనలోనే చక్కగా తెలుస్తున్న రుచి.

వాహిని పెరుగు వేస్తున్న సుధాంశ చెయ్యి పట్టుకుని ఆర్ద్ర స్వరంతో అంది —

"సుధా! ఆఫర్లూ, ఇన్‌కమ్ అడుగుతూ అన్నం పెట్టేవాళ్ళే తప్ప ఆకలెరిగి అన్నం పెట్టేవాళ్ళు లేని నాకు ఈ రాత్రి నీ యింటి భోజనం కొన్నేళ్ళపాటు కడుపు నింపుతుంది.

"సుధాంశ చెయ్యి విడిపించుకున్నాడే తప్ప మాట్లాడ లేదు?"

"ఏం సుధా! మాట్లాడవు?"

"ఏం మాట్లాడమంటావ్?" బలవంతంగా నవ్వాడు.

"వాహీ! నేను విన్నది నిజమేనా?"

"ఏం విన్నావ్?"

"అదే తరుణ్‌తో నీ పెళ్ళి గురించి వస్తున్న రూమర్లు....."

"రూమర్లు అంటూ నువ్వే అంటున్నావ్‌గా, ఇక నిజానిజాల ప్రసక్తి దేనికి?"

"అదికాదు నువ్వూ, అతను కలిసి డార్జిలింగులో హోటల్ గదిలో గడపటం: నిన్నతడు పెళ్ళి చేసుకోబోతున్నట్టుగా స్టేట్‌మెంట్ ఇవ్వడం.... ఇవన్నీ....."

"ఇవన్నీ వార్తలు నీకు తెలియందేముంది. ఈ రాత్రి నీ యింటి ముందు ఆగిన నా కారు రేపు కొన్ని కాగితాల రాతలకి కారణమవుతుంది. అలాగే ఇదీనూ...."

"అంటే మీరు....?" సందిగ్ధంగా ఆగాడు.

"డార్జిలింగుకి నేను తరుణ్ కోసం వెళ్ళలేదు సుధా! షూటింగుకి వెళ్ళాను. యాక్సిడెంటల్‌గా అతడు కలిశాడు. ఒకే ఫీల్డులో వాళ్ళం కనుక కలిసి డిన్నర్ తీసుకున్నాం అదీ.... అతని రూంలో.... అంతే అంతకు మించి ఏమీ లేదు."

"మరి తరుణ్ అంటున్న మాట, అతను చేస్తున్న ప్రచారం?"

"అది నిజమే, అతడికి నా పట్ల ఆ అభిప్రాయం ఉంది. నేనే ఎటూ చెప్పలేకుండా ఉన్నాను. నువ్వు చెప్పు. ఏం చెయ్యమంటావ్ నన్ను?"

"ఇందులో నేను చెప్పేదేముంది నువ్వే ఆలోచించు మరో స్త్రీ భర్తను పంచుకోవడంలో నీకు సుఖం, సంతోషం దక్కుతాయన్న నమ్మకం నీకుందా?"

వాహిని యూష్కలు కోస్తున్నదల్లా ఆగి అతనిని సూటిగా చూసింది.

గమనిక:

మార్చి నెలకు సంబంధించి వివిధ పత్రికలలో వచ్చిన కథల్లో ఏ కథా 'అత్యుత్తమంగా' లేదని నిర్ణయించినందువల్ల ఈ నెల "అత్యుత్తమ కథ"ను ప్రచురించడంలేదు. ఏప్రిల్ నెల అత్యుత్తమ కథను వచ్చేనెల ప్రచురిస్తామని మనవి.

— ఎడిటర్

"సుధా! ఎవరి మీదో సానుభూతి చూపించి, నాకు అంది వచ్చిన అవకాశం పోగొట్టుకోమంటావా? తోడూ, జోడూ లేని ఒంటరి బ్రతుకుతో పోరాడి, పోరాడీ..... అలసిపోతున్నాను ఇక ముందైనా నాదైన జీవితం నాదంటూ ఓ చిన్ని ప్రపంచం నిర్మించుకోవద్దా నేను?"

"నీ కోరిక తరుణ్ వల్ల తీరుతుందని నువ్వు నమ్ముతున్నావా?"

"తప్పదు, నమ్మకంతోనో, అపనమ్మకంతోనో... ఓ స్టెప్ వెయ్యక తప్పదు. ఒకవేళ నా కోరిక తీరకుండా, అతడు నాకందించే జీవితం.... ఇప్పటి ఈ ఒంటరితనంకంటే దుర్భరమైందనుకో, ఉండనే ఉన్నాయిగా విడాకులు."

"బావుంది. విడాకులకు మానసికంగా సిద్ధపడి పెళ్ళి చేసుకుంటావన్నమాట."

"అది మనకేం కొత్తకాదు. పెళ్ళి, మాంగల్యం, పవిత్రబంధం ఏడడుగుల అనుబంధం – ఇవన్నీ మన పెదవులు వల్లించే చిలక పలుకులు. తెరమీద జన్మ జన్మల బంధాల డైలాగులకు విలువనిచ్చే మనం.... తెర వెనుక ఎంతమాత్రం ఈ అనుబంధాలకు లొంగి ఉంటామో ఎవరికీ తెలియని విషయం కాబట్టి."

సుధాంశ వాహిని వైపు జాలిగా చూశాడు.

"సున్నితమైన, సుకుమారమైన ఆడదాన్ని ఈ ఫీల్డులోకి వచ్చి ఎంత రాటుదేలి పోయావు వాహీ?"

"ఎవరికోసం నేనీ ఖురదలో దిగబడ్డానంటావ్?" వాహిని నిట్టూర్చి అడిగింది. "అనగనగా ఓ అమాయకమైన ఆడపిల్ల ఎదురింటి అబ్బాయిని మెచ్చి మనసిచ్చింది. ఆ కంటి చూపులూ, చిరునవ్వుల సందేశాలూ చూచాయగా నైనా అర్థం చేసుకోలేని మొద్దబ్బాయి మరో అమ్మాయికి భర్తయిపోయాడు. కాలం ముందుకు సాగింది. అబ్బాయి అతనయ్యాడు, అమ్మాయి ఆమెయ్యింది. అతను పిల్లల తండ్రి అయ్యాడు. కానీ ఆమె మాత్రం అతడి మీద మమతను చంపుకోలేక....." వాహిని కళ్ళలో నీళ్ళు నిండాయి.

"వాహీ! ప్లీజ్" సుధాంశకు గుండె గొంతుకకు అడ్డం పడ్డ వేదన.


"ఏం సుధా! గతం చేదుగా, బాధగా ఉందా?" కన్నీళ్ళ మధ్య నవ్వింది. సుధాంశ బదులివ్వలేదు.

"పోన్లే నా గొడవకేం కాని నీ విషయం చెప్పు. ఇంకా ఎన్నాళ్ళు ఈ ఒంటరితనం నిర్మల ఎప్పుడొస్తుంది?"

"ఏమో, ఎప్పుడయినా రావచ్చు. అసలు రాకనూ పోవచ్చు."

"అదేమిటి?"

"అవంతే, నిమికి ఈ వాతావరణం



నచ్చదు. తనకు నచ్చని వాతావరణంలో పిల్లలనూ ఉంచదు. అందుకే మా మధ్య ఈ దూరమూ తప్పదు."

సుధాంశకు ఆ విషయం మాట్లాడ్డం ఇష్టం లేనట్టుగా అతని ముఖమే చెప్తోంది.

వాహిని టైం చూసుకుంది. 11 - 45. వచ్చి ఇంత సేపయినా వచ్చిన మాట బయట పెట్టలేదు. ఇకనయినా మనసు విప్పాలి.

"సుధా! ఎంత వరకూ వచ్చింది పిక్చర్?"

"చేతిలో ఆరు పిక్చర్లున్నాయ్ దేన్ని గురించి నువ్వడిగేది!"

"ప్. అర్థం కానట్టుగా వేషాలెయ్యకు." వాహిని తల విదిలించింది. "ఏ పిక్చరుకోసం నువ్వు నీ మేధస్సును ధారపోస్తున్నావో ఏ చిత్రం పూర్తి కావడాన్ని నువ్వు యజ్ఞంలా భావిస్తున్నావో.... అదే!"

"ఓ... సాధనా! అవుతూ అవుతూ ఉంది."

"సుధా! నిన్నో కోరిక కోరనా?"

"నన్నా కోరిక." సుధాంశ పకపకా నవ్వాడు. "నీ కోరిక తీర్చేపాటి శక్తి నాకెక్కడిది?"

"ప్లీజ్ సుధా! బి సీరియస్." వాహిని తల దించుకొని మెల్లగా అంది. "నాకు నీ పిక్చర్లో... సాధన క్యారక్టర్ చెయ్యాలని ఉంది."

"ఏమిటి?" ఆశ్చర్య పోయాడు.

"అవును. హీరో ఎవరైనా ఫర్వాలేదు అప్పుడేదో అవివేకంగా వద్దనేశాను. ఇప్పటిదాకా పిక్చరుకయిన ఖర్చూ, రీషూటింగ్‌కయ్యే ఖర్చూ కావాలంటే... నేను..."

"ప్లీజ్, వాహీ!" సుధాంశ వినలేని వాడిలా మధ్యలో అడ్డు పడ్డాడు.

"సుధా!" నువ్వు కాదనవనే నా....."

"సారీ వాహీ! ఐయామ్ సారీ!"

"సుధా!"

"యూ ఆర్‌యూ లేట్." సుధాంశ లేచి నిలబడ్డాం.

అర్ధరాత్రవుతోంది. ఇక ఇంటికి వెళ్ళు."

"సుధా!"

సుధాంశ ఆమె పిలుపు సైతం వినిపించుకోని వాడిలా తల తిప్పుకున్నాడు.

"నిన్ను బాధ పెడితే నన్ను క్షమించు. కానీ, నువ్వడిగిన కోరిక మాత్రం తీరేది కాదు."

* * *

26

"గుడ్ మార్నింగ్ సర్!"

రాత్రి తొమ్మిది గంటల వేళ ఫ్లోర్‌ముందు కారు దిగుతూ సుధాంశను విష్ చేశాడు బాబ్జీ.

"యామై లేట?"

"ఇటాల్‌రైట్", సుధాంశ ప్రక్కగా వున్న ఛైర్ చూపించాడు. అందరూ హాయిగా నిద్రను కోరుకున్న వేళ "సాధన" కోసం సమిష్టిగా కృషి చేస్తున్న వాళ్ళంతా.... నిద్రను మరచిపోయిన వాళ్ళలా ఉన్నారు.

బాబ్జీ రావడం కోసమే ఎదురు చూస్తున్నారు. అతడు రాగానే షూటింగ్ మొదలు పెట్టారు.

ఆ రోజు చిత్రీకరిస్తున్నది పతాక సన్నివేశం. ఆ రోజు వర్క్‌తో బాబ్జీ వర్క్ కూడా అయిపోతుంది.

హాస్పిటల్ సెట్ వేశారు. వరుసగా ఐదారు మంచాలు, రోగుల్లా నటిస్తున్న వేషధారులంతా నిద్రనభినయిస్తున్నారు.

బాబ్జీ ఒక్కడూ మంచం మీద మోకాళ్ళ మధ్య తలదాచుకుని కూర్చుని వుంటాడు. వరండాలో వెలుగుతున్న ట్యూబులైటు కాంతి వుండి వుంటే అతడి మీదకు ప్రసార మవుతోంది.

'మీరు అప్పగించిన పని నేను మొత్తం చెయ్యలేక పోయాను. నన్ను క్షమించండి సార్!' అంతరంతరాలలో వినిపించే తిలక్ మాటలు వినలేని వాడిలా శాంతిగా తల కదిలించాడు బాబ్జీ.

"సాధనా! ఎందుకు సుభాష్ అభ్యర్థన త్రోసి పుచ్చావ్. ఎందుకు జీవిత మంతా మోడులా బ్రతుకు తావ్?" బాబ్జీ ఆవేదనగా అనుకున్నాడు.

అంతలో అడుగుల చప్పుడు. నైట్ డ్యూటీ నర్స్ ఇదే వేళకి వస్తుంది రోజూ.

"గుడ్‌మార్నింగ్ సిస్టర్!" బాబ్జీ ఆమె ముఖర చూడకుండా దీక్ష చేశాడు. సిస్టర్ వేషంలో వచ్చిన సాధన అతన్ని చూడగానే ఉబికిన కన్నీ ళ్ళు దాచుకుంటూ తలాడించింది. చీకటిగా ఉన్న గది ఆమె రాకతో వెలుగు నింపుకుంది.

ఒక్కో బెడ్ దగ్గరకు వెళ్ళి కేస్ షీటు చూస్తూ నెమ్మదిగా బాబ్జీ మంచం వరకూ వచ్చింది. బాబ్జీ అప్పటికి పడుకున్నాడు నుదుటిపై ఆనిన చెయ్యి క్రింద మూత పడని కళ్ళు.

సాధన అతడి దగ్గరే నిలబడి అతన్నే తదేకంగా చూస్తూ... మెల్లగా వణుకుతున్న చేత్తో అతడి కళ్ళను కప్పిన చేతిని తొలగించింది.

"ఇప్పుడిప్పుడే నిద్ర పట్టించుకుందుకు ట్రై చేస్తున్నాను సిస్టర్! మీకు తెలుసుగా...." బాబ్జీ అప్పుడు చూశాడు సాధనని. "సాధనా! నువ్వా, నువ్వెందుకొచ్చావ్?" విభ్రాంతిగా మంచంపై లేచి కూచున్నాడు.

"మీకోసం." సాధన మెల్లిగా నవ్వుతూ అంది.

"మీరు ఈ సాధనను తప్పించుకుని ఎక్కడికీ వెళ్ళలేరు. ఆఖరుకు చావు దగ్గరకైనా సరే!"

"సాధనా!"

"ఇంకేమీ మాట్లాడకండి. నేను ఎప్పుడూ మీ ప్రక్కనే ఉంటాను అన్నది మరచిపోవద్దు" సాధని అతణ్ణి వెల్లకిలా పడుకో బెట్టి దుప్పటి కప్పుతూ ఉండగా....

"కట్!" సుధాంశ మాట వినగానే వీలు చుట్టుకున్నదల్లా ఆగింది.

మళ్ళీ మొదలైన ఫ్యాన్ రెక్కల చప్పుడు. బాబ్జీ అలసటగా ముఖంపై లైట్ ఫోకస్ కాంతి వల్ల పట్టిన చెమట ఒత్తుకుంటూ బయటకు వచ్చాడు. సాధన అసిస్టెంట్ డైరెక్టర్ దగ్గర చేరి ఏదో సలహా అడుగుతూ నిల్చుంది.

ఇంకో పదిహేను నిమిషాల షాట్ మిగిలింది. కాస్త రెస్టు తర్వాత మళ్ళీ ప్రారంభించాలి.

"బాబ్జీ! హౌ డూయూ ఫీల్ దిస్ కారెక్టర్?"

సుధాంశ టీ కప్పు స్వయంగా బాబ్జీకందించాడు.

'నైస్ మీకెలా వుంది నా పర్‌ఫారమెన్?'

"ఇట్స్ ఆల్ నైస్."

సుధాంశ ఒక్కో గుక్క టీ చప్పరిస్తున్నాడు.

"అయిపోతూంది. అనుకున్నదానికంటే కూడా వేగంగా వర్కు జరుగుతోంది. ఒక మధ్య తరగతి యువతి నిత్య జీవితంలో ఎదుర్కొనే సమస్యలూ, వాటికి మనస్థైర్యంతో ఆమె ఎన్నుకునే పరిష్కార మార్గాలూ సాధన కథకి ఆధారం అదే అంశమే బాబ్జీకున్న ప్రోబ్లమ్స్ దృష్ట్యా ముందు బాబ్జీతో ఉన్న సీన్సు షూట్ చేస్తున్నాడు. ఈ రోజంతో బాబ్జీ పాత్రతో పని ముగిసినట్లే. డబ్బింగ్ చెప్పే దాకా అతడితో అవసరం ఉండదు."

"సార్!" అసిస్టెంట్ వచ్చాడు.

మళ్ళీ షూటింగ్ మొదలు పెట్టారు.


"ఇంకేమీ మాట్లాకండి నేను ఎప్పుడూ మీ ప్రక్కనే ఉంటాను అన్నది మరచిపోవద్దు"

అన్న సాధన డైలాగుతో మొదలు.

రీలు చప్పుడు కాకుండా చుట్టుకుంటూ ఉంది. సుధాయిశ రెప్ప వాల్చక చూస్తున్నాడు.

రాత్రి మొత్తం నిద్రను ఒదులుకొని అక్కడ చేరి షూటింగ్ చూస్తుందా అన్నట్టుగా ఫ్లోర్ బయట స్టూడియో నిండా కమ్ముకున్న చీకటి.

(మిగతా వచ్చే సంచికలో).



జ్యోతి ఇంటింటి మాసపత్రిక, జూలై 1989

అమ్మాయిలూ మీరెలా నడుస్తారు.

అమ్మాయిలు కేవలం ముఖాన్ని అందంగా తీర్చి దిద్దుకుంటేనే గాని సరిపోదు. ఆకర్షణీయంగా తీర్చి దిద్దుకుంటేనే సరిపోదు. ముఖంతోపాటు మరెన్నో విషయాల మీద శ్రద్ధను కనబరచవలసి ఉంటుంది. మాట్లాడడంలోనూ, లేవడం, కూర్చోవడం, నడవడం, భోజనం చెయ్యడంలాంటి విషయాలెన్నింటి మీదనో అత్యంత శ్రద్ధను కనబరచవలసి ఉంది.

వీటిల్లో నడక కూడా ఎంతో ప్రాధాన్యత వహిస్తుంది. అందువల్ల పడతులు తమ నడక పట్ల ఎంతో శ్రద్ధను కనబరచవంసి ఉంది.

పడతులు ఎగిరెగిరి, కాళ్ళు నేలకు కొడుతూ, కాళ్ళు నేలకు రాస్తూ పరిగెడుతున్నట్లుగ్గా, కాళ్ళను వంకరటింకరగా పెడుతూ నడవ కూడదు. అయితే చాలా వరకు పడతుల నడక పైన దృష్టినిపోనివ్వరు. ఈ నడకతీరు వ్యక్తిత్వం మీద ఎంతో ప్రభావాన్ని కలిగిస్తుంది. వికారంగా నడిచే విధానం వ్యక్తిత్వం మీద దెబ్బ తీస్తుంది.

కొందరు యువతులు ఛాతీ భాగాన్ని ముందుకు చాచి నడుస్తుంటారు. పరేడ్ మైదానంలో నడుస్తున్నట్లుగా –

కాగా కొందరు యువతులు ముందు భాగాన్ని పూర్తిగా వంచి, నేలకు చాచి నడుస్తుంటారు. ఇవి చూడడానికి ఎంతో వికారంగా కనిపిస్తుంది. ఇక కొందరు యువతులు ఎవరితోనో బాగా దెబ్బలు తిని వస్తున్నట్లుగా నడుస్తారు.

మరికొందరు నడుస్తూ అలాగే పడిపోతారు. వారి నడక తీరు మనకు తెలుస్తూనే ఉంటుంది. కొందరు కాళ్ళకు ఏదో మోయలేని బరువును కట్టుకున్నట్లుగా నడవలేక నడవలేక నడుస్తున్నట్లుగా నడుస్తుంటారు. గర్భం ధరించినప్పుడు మహిళలు ఇలాగే నడుస్తారు.

ఇలా వింత వింతగా నడిచే తీరు వల్ల పడతుల వ్యక్తిత్వం మీద ఎంతో ప్రభావం పడుతుంది.

యిక కొందరి నడక తీరును వారు ధరించే చెప్పుల తీరు. అవి అరిగే తీరును బట్టి పోల్చుకో వచ్చును. కాగా నడక తీరులో ఏమాత్రం అసహజత్వం చోటు చేసుకున్నా చెప్పుల రింగులు, వాటి పట్టీలు వెంటనే తెగిపోతాయి. షూ బాటమ్స్ ఏదో ఒకవైపే అరిగిపోయినందువల్ల స్లిప్పయి పడిపోతుంటారు.

ఒకొక్కసారి పెద్ద హోదాల్లో వున్నవారూ, ఉద్యోగాల్లో వున్నవారూ నడిచే తీరు మనను వింత గొలుపుతుంది. నడక తీరునుబట్టి వీరు యింతటి హోదాలో ఉన్నవారేనా? యింత పెద్ద వారేనా? అనిపిస్తుంది.

ఈనాటి నవీన యుగంలో పడతులు అతి వేగంగా గాని అతి నెమ్మదిగా గాని నడవక మధ్యేరకంగా నడవాలి. పాదాలను నేలకు రాస్తూ దేన్నో తన్నుతున్నట్లుగా దుమ్మును రేపుతూ నడిస్తే! అసలది నడకే కాదు.

అందువల్ల పడతులు ఒకసారి తమ నడక మీద కూడా దృష్టిని పోనివ్వాలి. లోపాలేమైనా కనిపిస్తే వాటిని సరి చేసుకోవాలి లోపాలను ఏదో విధంగా రూపుమాపడానికి బాగా కృషి చెయ్యాలి.

ఒకసారి అద్దం ముందు నిలబడితే మనం నిలిచే విధానం, అది సరియైందీ కానిదీ కూడా తెలిసిపోతుంది. సరియైనది కాకపోతే దాన్ని మార్చుకోవాలి.

నడిచేప్పుడు భుజాలను పైగెవేసి నడవకూడదు. కాళ్ళను, చేతులను రాస్తూ నడవకూడదు. కాస్త ధైర్యంగా, పటిష్ఠంగా నడవాలి. ముఖం మీద ఎలాంటి విచారాన్ని, వికారాన్ని ప్రదర్శించకూడదు.

నడకలో ఇలాంటి కొన్ని నియమాలను పాటిస్తే ఆ నడక ఎదుటి వారినందరినీ ఆకర్షిస్తుంది. వారి వారి వ్యక్తిత్వాన్ని తీర్చి దిద్దుతుంది.

— ఎ.పండరినాథ్



ఇది శారదా అశోక వర్ధన్ కథ.



టీ కప్పులో తుఫాన్

టెలిగ్రాం...

కేకలిని పరుగెత్తుకెళ్లాడు పరశురాం.

కంగారుగా సంతకం చేసి కవరు చింపి చదివాడు.

సంతోషంతో కళ్లు పెద్దవయ్యాయి.

చిరునవ్వుతో చివాల్న లేచి వెళ్ళి ఒక్క ఉదుటులో లావణ్యని కౌగిలించుకుని గట్టిగా ముద్దుపెట్టు కున్నాడు. "ఏంటిరాం? ఏమైంది? ఇంత సంతోషంగా వున్నావ్? ఆశ్చర్యంగా అతని వైపు చూస్తూ అడిగింది లావణ్య.

"లావీ!..... ఐ...యామ్... వెరీ హేప్పీ! ఎంత సంతోషంగా ఉందంటే, మన కాపురాల మెట్టిన మొదటి రోజున నేను బజారుకెళ్ళి కూరలు పట్టుకొస్తే, మాలతీచందూర్‌గారి వంటల పుస్తకం చదివి నువ్వు చేసిన, ఆలూ కూర్మా, పూరీ, బిరియానీ, కూరల్లో ఉప్పెక్కువయిందని నువ్వు తర్వాత చెప్పినా, నాకుమాత్రం పరమ రుచిగా అనిపించి నీకు కాస్తంత మిగిల్చి సంతోషంగా గిన్నె ఖాళీ చేసేశాను. జ్ఞాపకంవుందా? అంత సంతోషంగా వుందిప్పుడు అన్నాడు. పరశురాం, ఆనాటి అనుభూతులు జ్యోతుల్లా ముఖంలో వెలుగుతూ ఆనందాన్ని ప్రవర్తిస్తూ వుంటే.

"ఏంటబ్బా! అంత సంతోషకరమైన విషయం?" అతని పట్టు విడిపించుకుంటూ అడిగింది లావణ్య.

పరశురాం ఉత్తరాన్ని లావణ్యకిచ్చాడు.

గబగబ చదవడం మొదలెట్టింది.

ఆమెకళ్ళూ ఆనందంతో మెరిశాయి.

"ఎంత మంచివార్త ఎన్నాళ్ళకి? కదూ!" అన్నాడు పరశురాం.

ఆమెచేతిలోనుంచి ఉత్తరాన్ని తీసి లాక్కుని.

"ఊఁ... మరే!" అంది లావణ్య.

"గెస్టురూం బాగా దులిపించి, కడిగించి, అక్కడంతా శుభ్రం చేయించాలి. అదైతే అమ్మకి బాతురూం కూడా దగ్గర్లోనే వుంటుందికదా! అమ్మకి ఏలోటూ రాకుండా చూసుకోవాలి!

ఇన్నాళ్ళూ తనకోసం కష్టపడిన అమ్మని తనిప్పుడు సుఖపెట్టాలి. లావణ్యా! నాకు తెలుసు నీ మనసులోనూ అదే భావం వుంది. అయినా చెప్తున్నాను ఏమీ అనుకోకు! అమ్మకి ఏ లోటూ రాకుండా చూసుకోవాలి! లావి! నాకు నాన్నెవరో ఎలావుంటారో గుర్తులేదు. నేను కళ్ళు తెరిచేలోగానే ఆయన కన్ను మూశారు. అమ్మ నన్నింతవాణ్ణి చేయడానికి ఎన్ని కష్టాలు పడిందో చెప్పలేను! అప్పడాలొత్తి అమ్మి, నా స్కూల్ ఫీజు కట్టింది. మిషను కుట్టి, నాకు బట్టలు కొనిపెట్టింది! తాను సగం కడుపుకి తిని, నా కడుపు నింపింది. అమ్మ అంత కష్టపడుతూ ఉంటే నా అన్న వాళ్ళెవరూ పట్టించుకోలేదు. అసలే ఆత్మాభిమానంగల అమ్మ అయిన వాళ్ళెవరి దగ్గరా చెయ్యి చాపలేదు. గతం కళ్ళముందు కదలాడుతూంటే కామెంట్ రీల్‌లాగా చెప్పేకు పోతున్నాడు పరశురాం.

"ఏమండీ! ముందు మన బాబీగాణ్ణి హాస్టల్లో పడేయండి. ఆవిడొచ్చాక కుదరదు. వీడు చేసే అల్లరికి ఆవిడకి రెస్టుండదు." అంది లావణ్య "కరెక్ట్ అసలే వీడు ఆంజనేయుడి వారసుడు! ఇంకేదో చెప్పేలోపలే అతనిమాట పూర్తికాకుండానే ఫకాలున నవ్వింది లావణ్య. "ఎందులా నవ్వుతున్నావ్" అడిగాడు పరశురాం. "అంటే మీరు ఆంజనేయులా?" కడుపు చేత్తో పట్టుకుని గుక్క తిప్పుకోకుండా నవ్వుతున్న లావణ్యని చూస్తే తనకీ నవ్వొచ్చింది. ఓస్! అంతేకదా! నేను కోతినీ, అని అంటావ్ అయితే నువ్వు ఆడకోతివన్నమాటేగా అన్నాడు. ఆమె నవ్వులో శ్రుతి కలుపుతూ పరశురాం. ఇద్దరూ తృప్తిగా నవ్వుకున్నారు.

* * *

కారు దిగి లోపలికొచ్చిన కనకవల్లి లావణ్య కొంగు పట్టుకొని వెనకే నుంచున్న

అనిరుధ్ని చూసి 'ఒరేయ్ మనవడా! దాదా, దాదా..... ఇలాదా.... ఎంత నీట్గా ఉన్నావురా నాయనా ..... సూటూ, బూటూ దొరబాబులా ఉన్నావ్!" అంటూ వాణ్ణి పట్టుకొని ముద్దుల వర్షం కురిపించేసింది. "ఈ ఉంగరాల జుట్టు అచ్చు మీతాతగారిదిరా! పోతే ఆయన పక్కా రంగు మాత్రం నీకు రాలేదులే. మీ నాన్నలాగా పసిమి రంగు" అంటూ పరశురాం కేసి, లావణ్యకేసి చూసి పకపకా నవ్వింది.

"ఏయ్ కోడలు పిల్లా!.... నీ పోలికలేవీ లేవంటున్నా ననుకుంటున్నావా? అవీ ఉన్నయ్! బొద్దుగా ముద్దుగా అంతా నీ పోలికే అంది ఓరగా కొడుకునీ కోడలునీ చూస్తూ....

పరశురాం గట్టిగా నవ్వాడు ఆమెమాటలకి లావణ్య కొరకొరా చూసింది చిరుకోపంతో పరశురాంని. కనకవల్లి లోపలికెళ్ళి తనకని చూపిస్తే పెట్టించింది. తనతో తెచ్చిన పెద్ద చక్కెకేళీ అరటి పళ్ళగెల సున్నుండలు, చక్కిలాలూ, జీడిపాకం, ఒక్కొక్కటీ డబ్బాలు లావణ్య చేతికందిస్తూ "ఒరేయ్ అనిరుధ్గా!ముందు నువ్వు రుచి చూడరా!" అంటూ వాడి నోట్లో వేసింది. సున్నుండా జీడిపాకం బిళ్ళా నోటి నిండా కుక్కుని తింటూ ఉంటే సంతోషంగా, "ఎలా ఉన్నాయ్రా బామ్మ తెచ్చిన అప్పచ్చులు" అడిగింది కనకవల్లి.

"చాలా బాగున్నాయ్!" అన్నాడు నోటి ండా ఉన్న జీడి పాకాన్నీ, సున్నుండన్నీ నములుతూ అనిరుధ్! మళ్ళీ గట్టిగా ముద్దెట్టుకుంది వాడి బుగ్గల్ని.

"బాబూ అనిరుధ్! ఇంక బామ్మకి "టాటా" చెప్పి బయల్దేరమ్మా అంది బాబుని చూస్తూ అత్తగారికి కాఫీ అందిస్తూ లావణ్య.

"ఇప్పుడొద్దమ్మా కాఫీ, ఏకంగా స్నానం చేసొచ్చాక టిఫిన్ తిని తాగుతాను" అంటూ స్నానాల గదికి వెళ్ళింది కనకవల్లి బట్టలు తీసుకొని.

"టా.... టా! బామ్మా....." అంటూ బయలు దేరాడు అనిరుధ్.

దీపాలు పెట్టేవేళయినా అనిరుధ్ ఇంటికి రాకపోయేసరికి ఆదుర్దాగా అడిగింది కనకవల్లి బాబెప్పుడొస్తాడని!

లావణ్య చెప్పిన మాటలకి నెత్తిన పిడుగు పడ్డట్టనిపించింది కనకవల్లికి.

వెన్నులో పొడిచినట్లనిపించింది.

పిచ్చిదానిలా నిశ్చేష్టురాలై చూస్తూ ఉండిపోయింది. అంతే అంత వరకు ఆమె మాటలతో ప్రతిధ్వనించిన ఆ ఇల్లు ఒక్కసారిగా నిశ్శబ్దంగా మారిపోయింది. కళ్ళు మూసుకుని మంచంమ్మీద పడుకున్న కనకవల్లి, మంచినీళ్ళకి కూడా మంచం దిగలేదు. ఎవరు పిలిచినా పలకలేదు పరశురాం కంగారు పడిపోయాడు..

"ఒంట్లో బాగోలేధా అమ్మా" దీనంగా కంగారుగా అడిగాడు.

"డాక్టర్ని పిలవమంటారా అత్తయ్యా" కళ్ళ నీళ్ళు పెట్టుకుంటూ అంది లావణ్య.

వాళ్ళిద్దర్నీ మార్చి మార్చి చూసింది కనకవల్లి దుఃఖం ముంచుకొస్తూ ఉంటే మాటరాక బేలగా చూసింది. ఆమె కంట్లోంచి ధారగా కారుతున్న కన్నీరు చూసి "అమ్మా!ఎందుకమ్మా ఏడుస్తున్నావ్? నీ భాధేమిటో చెప్పు నిన్నెంతో సుఖ పెట్టాలనీ, సంతోష పెట్టాలనీ ఏవేవో అనుకున్నాం. నేనూ లావణ్యా కానీ, నీకంట ఇలా కన్నీరు వానలా కురుస్తూంటే నా గుండె ఉండ చుట్టుకు పోతున్నట్టుగా ఉందమ్మా! పసివాడిలా ప్రాధేయ పడ్డాడు. కన్నీళ్ళని కళ్ళలోనే దాచుకోవడానికి ప్రయత్నిస్తూ పరశురాం.

"అత్తయ్యా చిన్నవాళ్ళం మావల్ల ఏదైనా తప్పు జరిగితే మన్నించండి, మందలించండి మరోసారి ఆ తప్పు జరక్కుండా చూస్తాం అంతేకానీ ఇలా పచ్చి మంచి నీళ్ళయినా ముట్టుకోకుండా, ఉపవాసాలు చేస్తూంటే మా కడుపు తరుక్కు పోతోంది. గలగలా మాట్లాడే మీరు ఇలా మౌనం వహిస్తే, మా మనసుల్లో

మధురాంతకం రాజారాం

*

గెస్ట్ ఎడిటోరియల్ ఇంటర్వ్యూ వచ్చే సంచికలో

*

సుడిగుండాలేర్పడినట్టుగా ఉన్నయ్. చెప్పండత్తయ్యా మీ బాధేమిటో చెప్పండి." అంటూ కళ్ళ నీళ్ళు పెట్టుకుంది లావణ్య.

కొడుకూ కోడలి బాధని భరించలేక పోయింది కనకవల్లి.

"ఎందుకర్రా ఆ కుర్రకుంకని హాస్టలులో చేర్పించారు. అదీ నేనొస్తున్నానని తెలిసి!..... "మెల్లగా మాటలు కూడబలుక్కుని అడిగింది కనకవల్లి. కళ్ళు తుడుచుకుంటూ నిశ్చేష్టులై పరశురాం, లావణ్యా ఒకరి మొహాలొకరు చూసుకున్నారు. వెంటనే తేరుకుని, ఓస్!.... అదా అమ్మా నీ బాధ? అనిరుధ్ పెంకి ఘటం. ఒకసారి నువ్వు దగ్గరికి తీశావా అంటే ఇంక నీ నెత్తినెక్కుతాడు వాడి అల్లరి నువ్వు భరించలేవు. ఇన్నేళ్ళ తర్వాత మా దగ్గరికొచ్చిన నువ్వు హాయిగా విశ్రాంతి తీసుకోవాలనీ, నీకేబాధా ఉండకూడదనీ నేనూ లావణ్యా ఆలోచించి వాణ్ణి హాస్టలులో వేశాం అంతే!అన్నాడు పరశురాం తల్లి నుదురు మీద చెయ్యివేసి, మరో చేత్తో ఆమె కన్నీళ్ళు తుడుస్తూ!

ఒక్కసారి ఆమె లేచి కూర్చుంది కొండంత బలం వచ్చినట్టు, "అత్తయ్య ఒళ్ళు వేడిగా ఉంది. డాక్టర్ని పిలిచాను మీరు లేవకండి" అంది ఆమె బుజాలు పట్టుకొని లావణ్య నుదుటి మీద చెయ్యివేసి చూసి కనకవల్లి లావణ్యని చూసి చిన్నగా నవ్వింది. వేడిగా ఉన్నది నా ఒళ్ళు కాదమ్మా!... నా మనసు! మీరెంత పిచ్చిగా ఆలోచించారు? సుఖం, సంతోషం, విశ్రాంతి అనేవి కేవలం తిని తాగి పడుకోవటంలో లేవు. నేనూ, నా వాళ్ళూ అంటూ తన కుటుంబంతో కలిసి ఉన్నప్పుడే అవుంటాయి. నా మనవడి అల్లరి నాకు బరువా ఆ భడవతో మాట్లాడాలని, వాడితో ఆడుకోవాలనీ, కబుర్లు చెప్పాలనీ కదూ నేనొచ్చిందిక్కడికి. లేకపోతే ఈ తిండి, ఈ విశ్రాంతి నాకక్కడ లేవనా? వ్యవసాయం, ఇంటద్దెలూ, ఈ వ్యవహారాలతో విసిగిపోయాను. అవన్నీ ఇక నువ్వూ, మీ ఆయనా చూసుకోండి. నా వల్లకాదు. నాకు కావలసిందీ ఈ చివరిదశలో నా మనవడితో ఆడుకుంటూ, పాడుకుంటూ, వాడి చిలిపి చేష్టలు చూసి ఆనందిస్తూ గడపటమే." అంది పకపకా నవ్వుతూ కనకవల్లి.

ఆ నవ్వులూ పద్మశ్రీ భానుమతి పాటలాగా ప్రతిధ్వనించాయి ఆ ఇల్లంతా!

తేలికగా నిట్టూర్చారు పరశురాం, లావణ్య. వెంటనే బయల్దేరి వెళ్ళాడు పరశురాం, అనిరుద్ధుని తీసుకొచ్చెయ్యడానికి!

కనకవల్లి గబగబా మంచం దిగి, బట్టలు తీసుకుంది పెట్టిలోంచి, స్నానం చేసి ముస్తాబై మనవణ్ణి ఎదుర్కోవడానికి!

లావణ్య తృప్తిగా నవ్వుకుంది.

పర్సనల్ ఎఫైర్స్



ఆ అమ్మాయి అంటే నాకిష్టం...


మా వీధిలో. ఓ అమ్మాయి ఉండేది. ఆ అమ్మాయి రోజూ మా యింటి మీద నుంచే వెళ్ళడంవల్ల మా ఇద్దరి చూపులూ కలుసుకొని, కొన్నాళ్ళకు ఇద్దరి మధ్య ఆకర్షణగా మారింది. ఇలా ఓ ఏడాది గడిచింది. ఓసారిఆమెతో మాట్లాడాలని ప్రయత్నించాను. ఏమీ మాట్లాడలేదు. కానీ రోజు నా వేపు చూడడంమానలేదు. ఓ రోజు వాళ్ళింటికి మా పెద్దవాళ్ళను పంపాను. ఆ అమ్మాయి, తండ్రి ఇద్దరూ నాతో పెళ్ళికి సమ్మతించారు. కాని వాళ్ళమ్మగారు మాత్రం 'తనకీ సంభంధం ఇష్టం లేదని తెలిపారు. వాళ్ళమ్మగారి మాటతోఆ అమ్మాయి కూడ 'మా అమ్మ ఒప్పుకుంటేనే నేనూ ఒప్పుకుంటానని' కూర్చుంది. ఈ విధంగా ఆ అమ్మాయి ఎందుకు మాట్లాడిందో, తెలీడంలేదు నేను చాలా మానసికంగా భాధపడుతున్నాను.ఈ విషయం ఆమె సన్నిహితులకు, నా సన్నిహితులకు కూడ తెలిసిపోయింది. కాని ఇంత జరిగినా ఆమె మా ఇంటి మీదనుంచి వెళ్ళినపుడు నా వేపు చూస్తూనేవుంటుంది. ఆమె మనస్తత్వం నా కర్థం కావడం లేదు. ఈ పరిస్థితులో నేనేం చేయాలి. మీరే సరైన సలహా ఇవ్వండి.

మిస్టర్ వినోద్,

చూపులు కలుసుకోవడం, ఆకర్షణ పెంచుకోవడం, ఆశపడటం అంతాబాగానే-వుంది. ఆ అమాయి మీరు ఎప్పుడైనా ఇద్దరూ ఏకాంతంగా మాట్లాడుకున్నారా? ఒకరి మనస్సుఒకరు తెలుసుకున్నారా? ఇంతకీ మీరు నిరుద్యోగా? ఉద్యోగా? ఆ అమ్మాయి మిమ్మల్ని వ్యతిరేకించడానికి ఏదైన ప్రత్యేక కారణముందని మీరను కొంటున్నారా? ఈ విషయాలేవి స్పష్టంగా మీరు రాస్తే బాగుంటుంది. మరో గమనిక మీ ఎడ్రస్ వేం ప్రచురించడం కానీ మీ పూర్తి ఎడ్రసు రాయాలి.

ఈ ఇద్దరికి పెళ్ళయి ఏడేళ్ళవుతుంది. మాకు ఇద్దరమ్మాయిలు. ఆయనకు గవర్నమెంటు ఆఫీసులో ఆఫీసరుద్యోగం. నాతో బాగానే ఉంటారు. నాతో బాగానే ఉంటారు. కానీ గత మూడు నెలలుగా ఆయనలో ఏదో కొంత మార్పు నాకు కనిపిస్తోంది. ఇంతకు పూర్వం వారానికి రెండుసార్లయినా నన్ను వారు కోరుకునేవారు. నాకిష్టం లేక పోయినా నన్ను ఒప్పించేవారు. కాని ఇటీవల పదిహేను, ఇరవై రోజుకొకసారి వారికి నేను జ్ఞాపకం వస్తున్నాను. అదే కాకుండా ఆదివరలో రాత్రి తొమ్మిది గంటలకు వచ్చే ఆయన ఇటీవల పదకొండు గంటలకు వస్తున్నారు. ఎందు లేటైందని, నేను ఏమైనా అడిగితే చికాకు పడుతున్నారు. నాకేదో అనుమానంగానూ భయంగానూ, బెంగగానూ ఉంది. అలిగి పుట్టింటి కెళ్ళిపోదామంటే, ఇన్నేళ్ళ కాపురం తర్వాత ఆయన మీద అలగడం ఏమిటని ఓబాధ. మీరే దీనికి సంశయ నివృత్తి చేస్తారని ఆశిస్తున్నాను. దయచేసి నా పేరు ప్రచురించవద్దని మనవి. 'జ్యోతి'.లో ఈ శీర్షిక నాలాంటి వారికి చాలా ఉపయోగకరం.

అమలాపురం





శ్రీమతి – గారికి !

ఇన్నేళ్ళ సాహచర్యం తర్వాత మీవారిలో కనిపించిన మార్పుకు మీరు బాధపడడం సహజం కానీ ఆ బాధపడడం వెనక నిజమైన కారణాలున్నాయా అని మీ మనసును మీరు అడిగి తెలుసుకుంటే బాగుంటుంది. మంచి సమయం చూసి మీవారిని అడిగి, మీ బాధను తీర్చుకుంటే మంచిది. ఉత్తుత్తి అనుమానాల్ని, బెంగల్ని, భయాల్ని పెంచుకుంటూ పోతే బతుకు దుర్భర మవుతుంది. గమనించండి. సుసాధ్యమైన సమస్యల్ని సునాయాసంగా పరిష్కరించుకోవడంలోనే 'ఇంటి ఇల్లాలు' తనం ఉందని గమనించండి.

> **పాఠకులకో గమనిక ::**
>
> మా చిరునామా :.
> 'పర్సనల్ ఎఫైర్స్' శీర్షికకు :.
> ఎడిటర్, జ్యోతి (ఇంటింటి మాసపత్రిక).
> చిక్కడపల్లి హైదరాబాద్ - 20

నేను ఈ మధ్య ఆయనకు జ్ఞాపకం రావడం లేదు..

నేను యూనివర్సిటీ హాస్టలులో ఉంటున్నాను. నా వయస్సు ఇరవై ఎనిమిదేళ్ళు నేను పెద్దగా అందంగా ఉండను. అందంగా ఉండాలనే కోరిక ఉంది. మాది మధ్య తరగతి కుంటుంబం నేను అందంగా ఉండాలని. నన్ను ఏ అమ్మాయైనా ఒకమ్మాయి ప్రేమించాలని నా ఆరాటం. కానీ ఏ ఒక్కరూ నన్ను ప్రేమించడం లేదు. కాలేజీలో నా క్లాస్ మేట్లలో ఏ ఒక్కరూ.... నా వేపు ఆకర్షణీయంగా చూడరు.... అభిమానంగా మాట్లారు. వాళ్ళు సాదాగా మాట్లాడినా నాకిష్టం ఉండదు. నా కళ్ళెదురుగానే ఎంతోమంది అబ్బాయిలూ, అమ్మాయిలు కలిసి తిరుగుతుంటారు. కానీ నా వేపు ఏ అమ్మాయీ చూడదు.... ఇప్పుడు నా పరిస్థితి ఎలా తయారైందంటే.... హాస్టలులోంచి బయట పూరిగుడెసెల్లో నివసించేవారి వేపు చూడడం.... వారు స్నానం చేస్తుంటే దొంగచాటుగా చూడడం. లేదా రాత్రి వేళల్లో ఎవరో స్నేహితుల ద్వారా అమ్మాయిల దగ్గరకు డబ్బులిచ్చి పోవడం... అయినా నాకు సంతృప్తి కలగడం లేదు. నిరంతరం నా మనస్సులో ఇవే ఆలోచనలు... చదువు సక్రమంగా సాగడం లేదు. ఏదో అశాంతి.... నా సమస్యకు మీరే పరిష్కారం చూపాలి....

మీ పాఠకుడు
ఎం.చంద్రశేఖర్.. వాల్తేరు

బాబూ శేఖర్ !

నీ సమస్య అర్థమయింది. నీకున్న ముఖ్యమయిన సమస్య నీవనుకుంటున్నట్టుగా అందమూ కాదు. మధ్యతరగతి బతుకు కాదు. నీ వయస్సు వాళ్ళలో ప్రధానంగా కలిగే శారీరక వాంఛలే కారణం. నీలో ఉన్నది. మామూలు అందరికంటే ఎక్కువ వాంఛలని నీ సుదీర్ఘలేఖ చూస్తే అర్థమవుతోంది. నీ వేపు ఏ అమ్మాయి చూడడం లేదని నువ్వు పడే బాధ నిజంగా బాధ కాదు. నీ కోరిక. స్త్రీ కాంక్ష. అందుకే నీకు ఏ అమ్మాయైనా ఒకటే.... ఇందుకు నువ్వు పేర్కొన్న ఉదాహరణలే కారణం. ముందు నువ్వు డాక్టర్ని సంప్రదించు. ఆ తర్వాత నిగ్రహాన్ని పాటించు. అతి కోరిక ఎప్పుడూ ప్రమాదకరం. జాగ్రత్త అమ్మాయిల దగ్గరకు డబ్బులిచ్చి పోవడమంటే... నీ ఆరోగ్యాన్ని వంతుల వారీగా హారతి చేసుకోవడం అనేది మరవకు.



యువతరం చేతుల్లోనే ఉంది.

సాహిత్యంలో తీరు తెన్నులు ఎప్పుడూ కాలాను గుణ్యంగా మారుతూనే ఉన్నాయి.

విశ్వనాథ సత్యనారాయణ గారి రచనలలో ఆనాటి సమకాలీన సమాజం ధోరణులు, స్థితిగతులు ప్రతిబింబించాయి. ఆనాటి భాష కూడా మేు.


క్రమంగా భాష, రచనా పద్ధతులు కూడా మారుతూ వచ్చాయి. కొడవటిగంటి కుటుంబ రావు, ముళ్ళపూడి వెంకట రమణ వంటి వారు సమకాలీన సమాజంలోని సంఘటనలనే హాస్యా ధోరణిలో ప్రతి బింబింప చేశారు అటువంటి వారిలో భానుమతీ రామకృష్ణ ఒకరు.

ఈ సమయంలోనే కొందరు రచయిత(త్రు)లు పెద్దగా ప్రయోజనం లేని ప్రేమ కథలు రాశాయి. పత్రికలలో ఇవే ఎక్కువగా వస్తూండేవి. ఆనాటి యువతరం వాటినే ఎక్కువ ఇష్టపడేవారు. ఇలాగే నవలలు – అందం, ఆస్తి, చదువు, సంస్కారం వుండి ఎంతో ఉన్నత భావాలు కలిగిన నాయకుడో, నాయకురాలో (వీలయితే ఇద్దరూ) వుంటారు. (ఇటువంటి వారు నిజ జీవితంలో ఎక్కడా ఉండరు) వారితో రకరకాల సంఘటనలు సృషిస్తూ కథ (సంవత్సరాల తరబడి ప్రచురణ జరిగేది. పొడిగించి, ఎడబాట్లు సృష్టించి ఆఖరికి వారిద్దరినీ కలపడం, కొన్ని సందర్భాల్లో మాత్రం చంపడం జరుగుతూ ఉంటుంది. ఇటువంటి నవలతే సినిమాలు తీయడం, ప్రేక్షకులు ఆహా, ఓహొఅనడం జరిగేది. ఇప్పటికి కొందరు ఈ తీరులో ంరాస్తున్నారు.



కాని, ఇటువంటి నవలల వల్ల ప్రయోజన మేమిటి? అమ్మాయిలు తీరిగ్గా ఇటువంటి నవలలు చదివి తనకు కాబోయే భర్త అలా నవలా నాయకుడిలా వుండాలని వూహించుకుని అలా లేకపో (ఉండదు) ఇక రోజూ ఏడుస్తూ, మొగుణ్ణి సాధిస్తూ సంసారం నరకంగా మార్చుకున్నవారు ఎందరో ఉన్నారు. అలా మారకపోయినా తాము జీవితంలో దేనినో పోగొట్టుకున్నట్లు నిరాశతో జీవచ్ఛవంలా జీవిస్తున్నారు.

సాహిత్యం ఎప్పుడూ సంఘం మీద చెరగని ముద్ర వేస్తుంది. ఆ విషయం దృష్టిలో పెట్టుకుని వ్రాయాలి. కత్తికన్నా విలువ వుంది. కలానికి, వీరేశలింగం, గురజాడ వంటి వారెందరో తమ కలంతోనే సమాజోద్ధరణకి పాటుబడ్డారు. అప్పట్లో



తిలకం

మహిళా పాఠకులకో గమనిక

మీ 'జ్యోతి' ఈ నెల నుంచి మహిళా పాఠకులకోసం 'తిలకం' అనే శీర్షికను ప్రారంభిస్తోంది. ఈ శీర్షిక మహిళలు, యువతులకోసమే. ఈ శీర్షికలో మీరు చెయ్యాల్సింది. మీకు నచ్చిన, నచ్చని, విషయం మీద మీరు "డిస్కస్" చేయాలనుకుంటున్న ఏదైనా విషయం ఉంటే ఆ విషయం మీద మూడు అరఠావు పేజీలకు మించకుండా (ఒక ప్రక్క వ్రాయాలి. మీ అభిప్రాయాన్ని రాసి పంపండి. నచ్చితే ప్రచురిస్తాం.

మీ ఫోటో కూడా జత చేయాలి.

మా చిరునామా :
'తిలకం' శీర్షికకు:
ఎడిటర్ 'జ్యోతి' మాసపత్రిక
చిక్కడపల్లి, హైదరాబాద్ – 20.






కొందరు వారిపై కత్తి దూసినా క్రమేపీ ఆ కలాల విలువ అర్థం చేసుకుని సమాజంలో మార్పు తేగలిగారు.

ఆనాడు, ఈనాడు, ఏనాడూ సమాజంలోని లోపాలు వెల్లడి చేస్తూ విప్లవ ధోరణిలో కలం దూసేవారికి సమాజంలో ఎదురు దెబ్బలు తప్పవు. వారి విలువ సమాజం గ్రహించలేదు. గ్రహించినా మిన్నకుంటుందే తప్ప ప్రోత్సహించలేదు. కొంత కాలం జరిగాకే వాటి విలువ, రచయిత విలువ సమాజానికి తెలుస్తుంది. అప్పటికా రచయిత కన్ను మూయవచ్చు.

అభూత కల్పనలు, అసహజాలు ఆకర్షణీయంగా రాయగలిగిన రచయిత (త్రు)లకే పట్టంగడుతోంది సమాజం. రాసేవారూ ప్రచురించే వారూ కూడా వ్యాపార దృష్టితోనే ఆలోచిస్తున్నారు. డబ్బు చేసుకోవచ్చుగానీ శాశ్వతమైన కీర్తి ప్రతిష్ఠలు మాత్రం లభించవు. కొద్ది కాలానికే వీరి పేరు, వీరి రచనల పేరూ కూడా సమాజంలో మాసిపోవడం ఖాయం.

ఒకనాడు డిటెక్టివ్ సాహిత్యం సమాజంలో విపరీతంగా చలామణీ అయ్యింది. తరువాత కాలంలో క్రమేపి ఆ సాహిత్యం చదివే వారిని సమాజం చిన్నచూపు చూసింది. అయితే తిరిగి ఈనాడు మరికొన్ని కొత్త రంగులు పులుముకొని అదే సాహిత్యం సమాజంలో చలామణీ అవుతుంది. ఎంతకాలం ప్రభావాన్ని చూపుతుండో వేచి చూడాల్సిందే!

ఒకనాడు సినిమాలు సంఖ్యలో ఎక్కువైనా కథలో నీతి సహజత్వం ఉండేది. పాటలు బాగుండేవి. ఈనాటి సినిమాల్లో కథ ఉండదు. పాటలు బాగుండవు. దెయ్యాలలాగా ఇక్కడ మాయమై అక్కడ ప్రత్యక్షమవడాలు, ఒకేపాట గుర్రాల మీద, ఓడ మీద, విమానాల్లోను, ఫారిన్‌లోనూ, పదిడ్రస్సుల మార్పులతో పాడడం అర్థం పర్థం లేని ఫైటింగులూ ఆకాశంలో ఎగరడాలు. 'డిషుం డిషుం అని శబ్దాలూ' తప్ప హీరోగానీ, విలన్‌గానీ సహజంగా దెబ్బలాడుతున్నట్లు ఉంటుందా? ఇటువంటి ఎన్నో అసహజాలతో కథ లేకుండా డాన్సులతో తీసే సినిమాలు అసంఖ్యాకంగా తయారవుతున్నాయి. వ్యాపార దృష్టిలో సినిమాలు తీస్తున్నారు. సినిమాలను దృష్టిలోపెట్టుకొని నవలలు రాస్తున్నారు. →



కాలక్షేపం కోసం నవలలు చదివే వారు, కాలక్షేపం కోసం సినిమాలు చూసేవారు ఎక్కువవుతున్నారు. చూస్తున్నారు. ఎన్ని సినిమాలు చూస్తే అంత గొప్ప అనుకునేవారు కొందరైతే ఒక్కొక్క సినిమా ఎన్నిసార్లు చూస్తే అంతగొప్ప అనుకునేవారు కొందరు. ఏదో ఒక సంఘటన కోసమో హాస్యం కోసమో, ఫైటింగ్ కోసమో పదే పదే చూసేవారు నెలకి కనీసం నాలుగు సినిమాలైనా చూడకపోవడం అవమానకరం అనుకొని చూసేవారు కొందరు. ఇటువంటి వారివల్ల అటువంటి సినిమాలు డబ్బు చేసుకుంటున్నాయే తప్ప ఆ సినిమాల్లోని సాహిత్యానికో, సంగీతానికో, సహజత్వానికి విలువనిచ్చి చూసేవారివల్ల కానే కాదు.


సాహిత్యం సమకాలీన సమాజాన్ని ప్రతిబింబింప జేస్తూ, అందులోని లోటుపాట్లని ఎత్తి చూపుతూ, వీలయితే పరిష్కార మార్గాలు చూపుతూ సమాజాన్ని ముందుకు నడిపించేదిగా ఉండాలి. సమాజ శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని సాహిత్యం నడిపించాలి. మూఢ నమ్మకాలు పెంపొందించేవిగా, చెడు మార్గాలు పట్టించేవిగా ఉండకూడదు. ఇటువంటి రచనలు తాత్కాలికంగా పేరు ప్రతిష్ఠలు, డబ్బు తెచ్చి పెట్టినా అది సమాజ శ్రేయస్సు మీద దెబ్బ తీస్తుందనడం నిర్వివాదాంశం. రచయిత(త్రు), కలం నడిపేముందు ఈ విషయం ఆలోచించాలి.



పాఠకులలో, ప్రేక్షకులలో విచక్షణా జ్ఞానం కలిగి ఆలోచనా శక్తి పెంపొందిన నాడు ఇటువంటి సాహిత్యానికి ఆదరణ లభించదు. ఆనాడు మంచి సాహిత్యం వెలువడుతుంది. మంచి సినిమాలు చూడగలుగుతాం. ఆ రోజులు త్వరలోనే వస్తాయని ఆశిద్దాం. శృంగారం పేరిట అశ్లీలతకి ప్రాధాన్యమిచ్చే కథలు, నవలలు, చిత్రాలు రూపుమాసి పోగలవని కలలు కందాం! లాటరీ టిక్కెట్టుకొని లాటరీ వస్తుందని కలలు కన్నట్లే – మంచి సాహిత్యం వస్తుందని కలలు కనేవారి కలలు తీరతాయా? అన్నది సందేహాస్పదమే! అది ఎక్కువగా సినిమాలని, నవలలని ఆదరించే యువతరం చేతుల్లోనే ఉంది. వారే సాహిత్యంలో మార్పు తెచ్చేందుకు సమర్థులు

— ఆర్.ఎస్.హైమావతి.

అద్దం జాగ్రత్త



ఇది హితశ్రీ కథ.

భరత్ బజార్లో నడుస్తున్నాడు.

బజార్లో నడుస్తున్నంత సేపూ అతని కి రోడ్డూ రెండుపక్కలాఉన్నదుకాణాల్లో కి చూడడం అలవాటు.

ఆరోజు అలాగే చూస్తునడుస్తున్నాడు. అతనుచూసేది దుకాణాల్లోని వస్తువులుకాదు. ఆవస్తువులపట్లఅతనికేం ఆసక్తిలేదు. నిజానికి ఏ దుకాణాల్లో ఏ వస్తులువున్నాయో కూడా అతనికిగమనం ఉండదు. భరత్ చూసేది దుకాణాల అద్దాలు షోకేసుల అద్దాలు బీరువాల అద్దాలు, నిలువటద్దాల లు ఆ అద్దాల్లో తన ప్రతి బింబాలు! కొన్ని అద్దాలు స్పష్టంగా ,కొన్న అస్పష్టం గాఅతనిరూపాన్న ప్రతిఫలింపచేస్తూన్నాయి. కొన్ని అద్దాల్లో అతను పూర్తి గా,కొన్నిట్లో నడుందాకా, కొన్ని ట్లో తలవరకే చూసుకోగలుగుతున్నాడు.

అలా రకరకాల అద్దాల్లో రకరకాలుగా తను ప్రతి భింభంచూస్తుంటే భరత్ వినోదంగా చూస్తూ నడుస్తున్నాడు. అతనికి అకస్మాత్‌గా ఓ చిత్రమైన అనుభూతి కలిగింది. ఆదుకాణాలన్నింటిలోంచి తను నడిచి వస్తు న్నట్లుగా , ఆదుకాంఅలన్నీ తనవే అయినట్టుగా అనిపించిందతనికి భరత్ నవ్వుకున్నాడు.

నాన్నవేదాంతం కొంచెం వంటబడుతున్నట్టుంది!

సంపదలో కింది మధ్యతరగతి స్థాయి నుంచి ఎదగకపోయినా తత్వసంపదలో సామ్రాజ్యాధినేత! ఆయన ఏంమాట్లాడుతున్న తర్కవచనాలు వడగళ్లలాదొర్లి పడుతుంటాయి. భరత్ గుర్తుచేసుకుంటున్నాడు.

అంతా బ్రహ్మాండమే నాన్న చతురుడు కూడా ,ఎవరినయినా విశదంగాచెప్పమంటే" ఏముందా అంతాఅద్దంమయం" అంటాడు. అదెలాగంటే " అద్దంలో అందరం కనిపిస్తామా , మరి అద్దం మనందరిలో ఉంది, నాకళ్ళలో చూడండి ,ఎవరుచూస్తే వారు కనిపిస్తున్నారా, లేదా?" అంటాడు నవ్వుతూ

భరత్‌కి ప్రయత్నంగా ఎదురుగా ఉన్న దుకాణంలోని అద్దంలోకి చూస్తే విరు నవ్వు నవ్వుకొన్నాడు

అంతటాతమకనిపిస్తున్నాడు.

అతనికేదో తమాషాగా ఉంది. ఆనందంగా ఉంది. తెలియని ఆప్యాయత ఏదో అలు ముకొంటున్నట్టుగా ఉంది.

భరత ఉన్నట్టుండి ఉలిక్కిపడ్డాడు.

ఏదురుగా కేకలతో, చిందులో అల్లరిగా నడుచుకొస్తున్న ఓగుంపు కనిపించింది. భరత్ పరకాయిచిచూశాడు. గుంపులో విద్యార్థులూ ఇంకా ఎవరెవరో ఇతరులు కనిపించారు. తన క్లాస్ మేట్స్కొందర్ని పోల్చు కొన్నాడు . తనకి ఫస్ట పీరియడ్ కాకపోవటంవల్లకొంచెం ఆలస్యంగా కాలేజీకి బయల్దే రాడు. ఏంజరిగిందో.

కిందటి సంవత్సరందాకా భరత్ కి రాజకీయలు లేవు.కాని బి.ఏ.థర్డ్ ఇయర కి వచ్చేసరికి అతను అనేక ప్రభావాలవల్ల రాజకీయాలుడిగుండంలో ఇ రుక్కున్నాడు పూర్వపు వివేకం ఆలోచనల స్థానాల్లో ఆవేశం అసహనం చోటు చేసుకున్నాయి . విషయం తెలియకుండానే అతనికీ ఎదురుగా వచ్చే గుంపులోని ఆవేశంకొంత సోకింది.

గుంపు అతని దగ్గరికి రాగానే అతన్ని చూసిన క్లాస మేట్స్ అతనికి విష యం చేప్పేశారు. వాళ్ళ వర్గంలోని ఎవరిమీదో ప్రత్యర్ధి వర్గంవాళ్ళుకొందరు ఆ పొద్దునే దాడి జరిపారు. దానికివిరసనగా ఉరేగింపు జరుపు తున్నారు ట .భరత కూడా గుంపులో కలి సిపోయాడు.

ఊరేగింపు కొంత సేపు ప్రశాంతం గానే సాగింది. కాని ఏంజరిగిందో ఏమో అ కస్మాత్తుగా సోడాబుడ్లు, రాళ్ళురంగప్రవేశం చేశాయి. గందర గోళం గలభా ,అరుపులు, ఉద్రేకాలు రాజ్యమేలసాగాయి. దుకాణాల మీద రాళ్లు పడు తున్నాయి. కొంతమంది చవ్వు చప్పున షట్టర్లు వేసే స్తున్నారు. ఈలోగానే షో కేసుల అద్దాలు,బీరువాల అద్దాలు,నిలువుట ద్దాలు,రాళ్ళుతగిలితువాతునా కలైపోతున్నాయి.

భరత్ ఎవరికీ తీసిపోలేదు . ఆవేశంలో ఊగిపోతున్నాడు. చేతిలోరాళ్ళు రివ్వు మంటు న్నాయి. ఇంతకీ ముందులా అతను అద్దాల్లో కిచూడటం లేదు. అద్దాల వైపు చూస్తూ రాళ్ళురువ్వుతున్నాడు.

"భరత్, ఇది మనప్రత్యర్ధులదుకాణాం. డోంట్ స్పేర" అన్నాడా మిత్రుడు దుకాణం ముందు పెద్దషోకేసు,అందులో వస్తువున్నప్రతి ఫలింపచేస్తూ పెద్ద నిలువుటద్దాలు.

భరత్ ఉద్రేకంలో రాయివిసిరాడు మిత్రులతోపాటు. విసిరిన క్షణమే అద్దం లోకి చూశాడు. అదేక్షణాన తమవిసిరినరాయి అద్దం లోతనఫాలభాగం ప్రతిభించే స్థలంలో బల గాగిలి అద్దంముక్కలైపోయింది.

భరత్‌కి కళ్ళు తిరిగినట్లయింది. తట్టు కోలేక పడిపోయాడు. "ఏమిటో భరత్ ఏమ యింది. ? మిత్రుడు లేవదీస్తూ అదుర్దాగా అడిగాడు. భరత్ తల తడుముకున్నాడు. "ఎవ రోరాయి విసిరారు. తలపగిలినట్టుంది."అన్నాడు భరత్ హీన స్వరంతో "లేదుభరత్ నీకేం దుకో కళ్లుతిరగాయి అంతే " అన్నాడు మిత్రుడు.


"అంతేనా?"అన్నాడు భరత కొంచెం విస్మయంతో.

"అవును. నాలుగడుగులేస్తే రిక్షాదొర. కుతుంది. మీ ఇంటిదగ్గిర దిగ బెడతాను. నాబుజం పట్టుకొనినడవగలవా?" అన్నాడు మిత్రుడు పద అన్నాడు భరత.

మిత్రుడి ఆసరాతో నెమ్మదిగా అడుగు వేస్తూ భరత్ రోడ్డుకి రెండు పక్క లా చూడసాగాడు, అలవాటుగా తన ప్రతి వించం చూసుకో వాలని అద్దా ల్లోకి చూడటానికి ప్రయత్నించాడు. కాని అవన్నీ పగిలి ,లేదా బీటలు వారి ఉన్నాయి.ఎక్కడాతన ప్రతి బింబం కనబడటంలేదు.భరత్ విచారంతో చూ పులు మళ్లించాడు. తనెక్కడో అదృశ్య మైపోయాడా! తనలోకితనుకుదించుకుపో యాడా!తననితనే అంతంచేసుకొన్నాడా?.

త్వరలోనే రిక్షా దొరికింది. మిత్రుడు భరత్‌ని రిక్షాలో కూర్చోపెట్టడు. భరత సర్దుకొని కూర్చునేలోపలే ఎవరో అద్దంవైపు విసురుగా విసిరిన రాయి గురితప్పిభరత్

జ్యోతిషపరితేటు — 7



కోర్టు కచేరీ వ్యవహారాలలో మీ మాటకు విలువ పెరుగుతుంది.

డింపుల్ సన్నీల ప్రేమ



సన్నీ, డింపుల్‌ల రోమాన్సుల కొత్తదేమీకాదు. ఈ ఇద్దరూ వీరి రొమాన్సును గూర్చి ఖండిస్తూ వస్తున్నారు. దీనికి వ్యతిరేకంగా వీరి రొమాన్సు నడుస్తూనే ఉంది.

ఈ మధ్యే నటరాజ్ స్టూడియోలో 'ఘాయల్' చిత్ర షూటింగ్ జరిగింది. సనీ గూడా ఆ రోజు షూటింగ్‌లో పాల్గొన్నాడు. సనీ వెంట ఓ విలేఖరి కూడా ఉన్నాడు.

విలేఖరి సనీని ఇంటర్వ్యూ చేస్తున్న సమయంలోనే డింపుల్ అక్కడికి వచ్చింది. సనీ వెంటనే విలేకరిని తనవెంట మేకప్ రూంలోకి తీసికెళ్ళాడు. ఆ స్థితిలో సనీ ఇంటర్వ్యూ ఇవ్వలేకపోయాడు. విలేఖరి లేచి వెళ్ళిపోయాడు.

మరి సనీ, డింపుల్‌ల రొమాన్సు ఎలాంటిదో !

— ఎ.పి.నాధ్

తలకి తగిలింది. "అబ్బా అంటూ అతమ రి• క్షాలోపక్కకి వాలి పోయాడు.

భరత్‌కి మళ్ళి స్పృహ వచ్చేసరికి ఇంట్లో పక్కమీదపడుకొని ఉన్నాడు. పక్కన అమ్మకూర్చుని ఉంది. అతనికిజరిగింది. కొద్ది కొద్దిగా గుర్తుకిరాసా గింది. నెమ్మదిగా తల తడుముకొన్నాడు.


"బాండేజ్ వేసారు బాబూ " అంది భరత్ అమ్మదుఃఖంతో "ఎందుకు? అన్నాడు "ఎరో బజార్లోరాయివిసిర్తే గురితప్పనీకు తగిలిందిట. మీ ఫ్రెండ్స్ ఎవరో పుణ్యాత్ముడు హాస్పిటల్‌కి తీసుకువెళ్లి మాకు కబురుచే ... ఇంతకీ లేచినవేళమంచిది. లేకపోతే ... ఉండేవో!అంతా భగవంతుడిదయ" ...మె.

...మ్మా "అన్నాడు భరత్

...బాబూ" అందామె. "ఓసారి అద్దం తెచ్చిస్తావా?." "ఒద్దుబాబు పెద్దదెబ్బకాదులే తగ్గిపోతుందిగా " అతను భయపడతాడేమో నని ఆమె సంకోచించింది. కాని భరత్ పట్టుబట్టాడు. ఆమె చేసేదిలేక, ఇంట్లో అందరూ వాడుకునే అద్దం తెచ్చి అతని చేతికిచ్చింది.

భరత అద్దంలో చూసుకొన్నాడు. తలకి బేండేజీ ఉంది. గుర్తుపట్టలేనట్టుగా ఉంది తన ప్రతిబింబం. అద్దంమెరస్తోంది. మెరస్తూ,నవ్వుతూ ఏదో చేబుతున్నట్టు అతనికి అనిపిస్తోంది.నువ్వునాకుగుర్తే , నువ్వుభరత్ వే "అంటున్నట్టుం ది. "నువ్వునా లోని వాడివే "అంటున్నట్టుంది. ఆఅద్దంలో అమ్మా,నాన్న ఇంకా ఎందరెందరో చిరునవ్వులతో కనిపిస్తున్నారు. భరత్ ముఖం వికసించ సాగింది.

అమ్మా,ఇదగో అద్దం జాగ్రత్త" అన్నాడు భరత్ అద్దం ఆమెకి అందిస్తూ.



లో వెలుగు



ఇది వాద్రేవు వీరలక్ష్మీ దేవి కథ

'వసుంధర రావ్'

నా చేతిలో ఉన్న స్లిప్ మీది పేరు అది. చూడగానే ఒక్క క్షణం ఒంట్లోంచి ఆవిరి పైకి ఉబికినట్టనిపించింది. ఒక్క క్షణమే. తిరిగి మామూలుగా నా సీట్లో 'కూల్'గా నేను. అది నా శిక్షణలోని ఒక భాగం.

లోపలికి పంపమని ఆదేశించాను. లేత రంగు షర్ట్ వేసుకుని, కళ్లజోడుతో, నున్నగా దువ్విన తలతో ఆ కుర్రవాడు లోపలికి వచ్చి, తడబాటు లేకుండా నాకు నమస్కారంచేసి, కుదురుగా కూర్చున్నాడు, కూర్చోమని నేను సంజ్ఞ చేశాక.

ఈ గదిలో ప్రవేశించి తడబాటు పడకుండా నమస్కారం చెయ్యని వారు అరుదు. అది ఈ ఛాంబర్ హోదాకి, దాని కంటె ఎక్కువగా నా ముఖంలో కనిపిస్తున్న మరొక దానికి దేనికో గుర్తు అయి ఉండవచ్చు.

కానీ ఈ కుర్రవాడు తొణకలేదు.

"చెప్పండి" అన్నాను.

"మేడమ్! నేను మిమ్మల్ని అడ్మైర్ చేస్తున్నాను." అన్నాడు వెంటనే.

నేనే ఒక్క క్షణం తొణికాను. తమాయించుకున్నాను. ఈ విషయం నా నోటితో నేను చెప్పినా అతను నమ్మడు. అటువంటి ముఖభావాన్ని నా జీవితం ఇన్నేళ్లలో నాకు అలవరచింది. అది నాకు ఎంతో గౌరవప్రదం అయింది కూడా.

బట్. . . . ఇన్నేళ్ల జీవితంలో ఈ మాట వినడం కూడా ఇదే మొదటిసారి. ఇలా వినలేక పోవడానికి కారణం కూడా నా మొహమే. కొంచెం కూడా అందమైనది కాదు. మరి.

అతను. నా మౌన గాంభీర్యానికి కించిత్తు కూడా జంకలేదు. "ఈ రోజు కాదు మేడమ్. నా చిన్నప్పటి నుంచి నేను మిమ్మల్ని ఆరాధిస్తూనే ఉన్నాను. మా నాన్నగారు మీ గురించి ఎప్పుడూ చెప్పేవారు. పట్టుదల, దీక్ష, రేజర్ షార్ప్ బ్రెయిన్ - మా నాన్నగారు మీ నాన్నగారి దగ్గర చదువుకున్నారు. మా నాన్నగారూ హైస్కూల్ టీచరే. మీరే నా గురువు. దీక్షతోనే ఈ ఇంటర్వ్యూ పూర్తి చేశాను."

ఈ చాకులాంటి యువకుడు - రేపు ఇంటర్వ్యూలో సెలెక్ట్ అయితే ఏ జిల్లాకో కలెక్టరుగా వెళ్లవలసిన వాడు . . నేను . . ఆదర్శం - ! నన్ను . . ఎడ్మిరేషన్.

ఒక్క క్షణంలో ఎంత పొరబడ్డాను - ?

"ఓ.కె. నిన్ను అభినందిస్తున్నాను. బట్ . . నాకెవరూ ఆదర్శం లేరు ఆ రోజుల్లో. ఎనీహౌ . . నన్ను దాటి వెళ్లాలి నువ్వు. మళ్లీ కలుద్దాం." అన్నాను.

అతను - మాటల్లో చెప్పలేని ఒక భావం కళ్లనిండా నిండగా లేచి, తిరిగి నమస్కరించి, వెళ్లిపోవడం గుర్తుంది నాకు.

తెల్లవారింది మొదలు గొన్ని వందల మందిని కలుస్తాను. ఎవరని గుర్తు - ?

కానీ . . . ఆ . . పేరు - ?!!

ఈ పెద్ద భవనం. ఇందులో నేను. నౌకర్లు, ఘూర్కా. . . అలమరల నిండా ఎందరో సాహితీవేత్తలు, కవులు, శాస్త్రజ్ఞులు. తత్వవేత్తలు. బీరువా నిండా ఎందరో సంగీత విద్వాంసులు.

ఈ భవనం గవర్నమెంటువారిది. ఇందులో నేను.

ఆరు బయట శ్రద్ధగా పెంచిన లాన్ల మధ్య తిరుగుతూ ఉంటే ఈ ఉదయపు. . . ఆ.

పేరు. . .

ఈ తోటలో లతలు కూడా బలంగా పూసిన పూలతో ధృఢంగా ఉంటాయి. చలిగానే ఉంది. సన్నటి మంచుకూడా వెన్నెల వెలుగుతో కలిసే ఉంది.

నాకు చలి వెయ్యడం లేదు. ఈ చల్లదనం నాకు చాలా హాయిగా ఉంది. ఆకాశంలోకి చూసాను. నక్షత్రాలు చలికి వణకడమూలేదు

బాల - జీవులు

స్నానం వల్ల దేహం శుభ్రం కావడమే కాకుండా మనసుకు ఉల్లాసాన్ని కలుగ చేస్తుంది. దాంతోపాటు వీర్య వృద్ధి, ఆయుర్వృద్ధి, బలం కలుగుతుంది. చన్నీళ్ళస్నానం ఉదయం చేస్తేనే మంచిది. భోజనం వల్ల స్నానం చేయడం వల్ల భోజనం సరిగ్గా జీర్ణం కాదు వర్షం రోజుల్లో రాత్రివేళ అభ్యంగన స్నానం చేయకూడదు. అజీర్ణం, మూర్ఛ నీళ్ళ విరేచనాలు, వాత రోగాలు, జ్వరం ఉన్నవారు అభ్యంగనం, శిర స్నానం చేయడం మంచిది కాదు.

— పి.కృష్ణాది శేషు

- మిణుకు మిణుకు మనడమూలేదు. వెన్నెల వెలుగుతూ ఉన్నా, అది తమదైన మెరుపుతో చిత్రమైన కాంతులు ఈనుతూనే ఉన్నాయి.

. . .నా గుండెలోంచి ఒక పేరు. ఆ అబ్బాయిని మీరు అనకుండా 'నువ్వు' అని ఎందుకన్నాను - ? 'మీరు' అనడం ఇష్టంలేని చోట తెలుగులో మాట్లాడని నేను - ?!

వసుంధర రావు అన్న పేరు నాకు ఏకవచనంలో వినిపిస్తుందా? అంత దగ్గరైన పేరా? అది - !

నాకెవరూ ఆదర్శం లేరు - అన్నాను కదా!

అవును. 'అతను' నాకు ఉత్త ఆదర్శం కాదు. అసలు ఆదర్శమన్న మాటే కుదరదు. 'అతను' నాకేమీ కాడు. కానీ నాలోని ఈ ఊటలూరుతున్న జీవశక్తి, ఈ వుత్సాహం, ఈ మాధుర్యం, ఇవన్నిఎలా వచ్చేయి నాలోకి -?

ఎవరు ప్రేమించేరు నన్ను - ? ఇన్నేళ్ల ఈ జీవితంలో ఎవరినుంచి అయినా 'ప్రేమ' అన్నమాట వినగలిగేనా?

ఇందాకా ఆ కుర్రాడు 'ఎడ్మిరేషన్' అన్నాడు. ఎదురుగా కాకపోయినా, కొన్నివేల మంది అని ఉండవచ్చు ఆమాట నన్ను - ?

కానీ నా హృదయం ప్రేమకోసం ఎంత ఆరాటపడిందీ. దానికి నా భౌతికరూపం ఎంత నిర్దాక్షిణ్యంగా సహకరించనిదీ. . .

ఎస్. సమన్వయపరచుకోగలిగేను - నేను దీక్ష, పట్టుదల, శిక్షణ ఇవి ఉత్తమాటలా? ఇవన్నీ నాలో భాగాలై, అవన్నీ ఏకమై, ! నేనై.

ఎలాగ జరిగిందది - ?

నా హృదయం రసజ్వలితంగా ఉండేది అప్పుడు. పూలు ఉల్లాస పరిచేవి. గాలి ఉత్సాహపరిచేది. సంగీతం సమ్మోహ పరిచేది. హృదయం ప్రేమ భావంతో పులకించిపోతూ ఉండేది. అందరిమీదా అకారణ స్నేహభావం కలిగేది, కానీ ఒంటరిగా ఈ సౌందర్యానుభూతిని నెమ్మదిగా లోపలికి ఇంకించుకోవాలనీ ఉండేది. ఎవరినైనా ఈ హృదయపు రసజ్వాలలో ప్రకాశింపజెయ్యాలనీ ఉండేది.

ఆడపిల్లని. అందమైన దాన్ని కాదని నాకు నెమ్మది నెమ్మదిగా స్పష్టమౌతూన్నా, వీడని భ్రమలు. ఆడపిల్ల అన్ని విలువలకూ కేంద్ర భౌతిక రూపమే అన్న సంగతి ఇంకా స్పష్టం కాని లేత వయసు.

అవును. అలాగే ఉన్నాను అప్పుడు - ఆరోజు కూడా. . .

సర్టిఫికెట్ల ఎటెస్టేషన కోసం ఆ మెట్లు ఎక్కుతున్నప్పుడూ, ఆ స్వింగ్ తలుపుముందు నిలబడి లోనికి రానిచ్చే పర్మిషన్ అడుగుతున్నప్పుడూ కూడా, పందొమ్మిదేళ్ల గ్రాడ్యుయేట్‌గా చిన్న ఉద్యోగంతోనే ఉన్నాను.

లోపలనించి 'కమిన్' అన్న స్వరం.

నెమ్మదిగా తలుపుతోసి లోపలికి అడుగుపెట్టగానే నావెనకే వేగంగా చప్పుడు చేస్తూ మూసుకున్న స్వింగ్ డోర్‌కి కంగారు పడ్డాను.

నా కంగారు చూసి 'అతను' చిన్నగా నవ్వాడు.

అతను. . . ఆ ఆఫీసర్. . . నా సర్టిఫికేట్లు ఎటెస్ట్ చెయ్యవలసిన ఆ ఉన్నతోద్యోగి. . .ఇంత చిన్నవాడా? కంగారులోంచి ఆశ్చర్యంలోకి. నమస్కారం చెయ్యడంలో తత్తరపాటు.

"కూర్చోండి" అన్నాడు.

అతని టేబుల్‌కి ఇటువేపు ఉన్న కుర్చీలలోని ఒక కుర్చీలో కూర్చున్నాను. చేతుల్లో వణుకు. మాట పెగలి వచ్చేలా లేదు. సర్దుకునే ప్రయత్నం చేస్తున్నాను.

నా పరిస్థితి కొంత తెలిసినట్టుంది. "ముందు కొంచెం మంచి నీళ్లు తీసుకోండి". అని మూత తీసి నీళ్ల గ్లాసు ముందుకి జరిపాడు.

వద్దంటే బావుండదేమోనని, తీసుకోబోవడంలో వణికే చేతిలోంచి కొన్ని నీళ్లు కిందకి వలికాయి. ఫైల్స్‌మీద అక్కడున్న పేపర్లమీద పడ్డాయి.

కంగారుగా చేత్తో తుడవబోయాను. "అరరె. ఎందుకు. అలా ఉంచండి - ఫర్వాలేదు." అంటున్నా వినకుండా.

అతను గబుక్కున నా చెయ్యి పక్కకి తోసి బ్లాటింగ్ పేపర్ ఆ నీళ్లమీద వేసి వత్తేసాడు.

నేను ఇంకా కంగారు పడిపోయాను.

అతను నన్ను చూడలేదు. తడిసిన బ్లాటింగ్ పేపర్ తీసి డస్ట్ బిన్‌లో పడేస్తూ, తలెత్తి చూసేసరికి - కళ్లనీళ్లతో నేను.

నా హృదయం దుర్బలమో, రసవంతమో నాకే తెలీదు. ఏం జరిగిందీ తెలీని ఈ స్థితిలో భయంతో కళ్లనీళ్లు వచ్చేసాయి. ఎంత ఆపినా ఆగకుండా బుగ్గల మీదకి జారేయి.

అతను నెమ్మదిగా తన సీట్లోంచి లేచి నా కుర్చీవైపు వచ్చేడు. ఏ ఆలోచనా, సందేహమూ లేకుండా నా చేతిని తన చేతిలోకి తీసుకున్నాడు.

హడలిపోయాను.

అతను అదేమీ గమనించకుండా "మీరెవరో నాకు తెలీదు కానీ - బొత్తిగా చిన్నపిల్లలా ఉన్నారు. ఏం బావుండలేదు ఇలాగ. కళ్లు తుడుచుకోండి"- అని కర్చీఫ్ ఇచ్చి, వెళ్లి తన సీట్లో కూర్చున్నాడు.

నేను గబగబా చేత్తోనే కళ్లు తుడిచేసుకున్నాను. నా దగ్గరున్న నోట్ బుక్‌లోంచి సర్టిఫికేట్లు తీసి, టైప్ చేసిన కాపీలతో కలిపి అతని ముందు ఉంచాను. అతను పెన్ కేప్ తెరుస్తూ వాటి వైపు చూడగానే నన్ను నేను సంబాళించుకోడానికి ప్రయత్నించాను.

ఒక్కొక్క సర్టిఫికేట్టూ చూస్తూ, సంతకాలు చేస్తుంటే అతని మొహామే చూస్తూ కూర్చున్నాను. చాలా తెలివిగా, తేటగా, శ్రద్ధగా ఒరిజనల్స్‌తో టేలీచేస్తూ "గుడ్. చాలా మంచి మార్కులు వచ్చేయే. ఎక్కడ చదివేరు - "

అద్దంలో 'నువ్వు'

"సార్ జూపార్క్‌లో కొత్తగా ఒక కొండముచ్చుని పెట్టారంట. ఎక్కడసార్." జూ అధికారి వెంటపడ్డాడు వామనరావు.

"అలా ముందకెల్తే అక్కడో పెద్ద అద్దం ఉంటుంది. అందులో చూడండి." కోపంగా అన్నాడు. చాలా మందికి జవాబులిచ్చి విసిగిపోయిన అధికారి.

అనడిగేడు.

చిన్నగా ఒక్కొక్క వివరమూ చెప్పేను.

"ఏం చేస్తారు తర్వాత - ?"

ఏమో? నేనేమీ ఆలోచించి పెట్టుకోలేదు కానీ నా ఆనందలోకాలలోకి ఒక ద్వారం తెరిచి ఉండడం తెలుసు నాకు. అవసరానికి ఒక చిన్న ఉద్యోగం చేస్తాను తప్ప ఇంక పరీక్షలు - చదువులు. ఇవి లాభంలేదు నాకు. చిన్నగా, అస్పష్టంగా చెప్పేను.

"అదేమిటి? ఇన్ని మార్కులతో - ఒక్క పరీక్ష రాస్తే మీరూ ఈ సీట్లో కూర్చోవచ్చు నాలాగ. అంత తెలివైన వారని ఇవి చెప్తున్నాయి. అని చిన్న నవ్వు నవ్వాడు. ఆ నవ్వు ఎందుకో నాకు చిలిపిగా తోచింది.

"ఒక్క చిన్న గమ్మత్ చూపించనా" అన్నాడు. నా భయం, కంగారు, ఆశ్చర్యం తగ్గి కుతూహలంలోకి దిగాను.

అతనే స్టాంప్ వేసి సర్టిఫికెట్లు నా వైపు తోసాడు. తీసి చూసేను. ఆకు పచ్చని రంగులో 'వసుంధర రావ్' అన్న ఆ పేరు - ఆరోజు.

నేను. . . మరి. . . 'వసుంధర'ను.

ఒక వింత అయిన థ్రిల్‌తో ఒక్కొక్క సర్టిఫికేట్‌లోనూ ఆసంతకం చూస్తూ, పైన నాపేరు చూసుకుంటూ, అదొక అద్భుత విషయంగా భావిస్తూ. . .


ఇంతలో ఎవరో విజిటర్ వచ్చాడు అతని కోసం.

సెలవు తీసుకుని, కృతజ్ఞతలు చెప్పి వచ్చేసాను.


అద్దంలో నా మొహం మాయమయింది. కనకాంబరాలు పెట్టుకునేదాన్ని. ఓణీలు దాచేసి, లేతరంగు చీరలు ధరించేదాన్ని. ఎంత ఓర్పుగా నేర్చుకున్నాను - ! చీర అందంగా అమరినట్టు కట్టుకోవడం - !

అతను తాకిన ఈ చెయ్యి గాజులతో గలగల లాడేది. కుడిచేతికి మారింది వాచి.

ఆ జేబురుమాలు ఆ టేబుల్ మీదే వది



మడిపడగ శ్రీకాంత్. కత్తిరింపు చిత్రం



మడిపడగ శ్రీకాంత్ కత్తిరింపు చిత్రం

లేసినందుకు ఎంతో చింతించేను. గుండెపట్టని ఉద్వేగం. సాయంత్రాలు సన్నటి నడక ఆ ఆఫీస్ వైపుగా లోపలికివెళ్లే కారణం ఏమీ లేక గుండె బరువుతో వెనక్కిరావడం. ఎన్నిరోజులు అలా ఉద్వేగ భరితంగా గడిపేను -

"గమ్మత్ చూపించనా?" అనే అతని కన్నుల్లో మెరుపు వెన్నెలలో కూచుంటే వచ్చి తాకేది. ఇద్దరి పేర్లలోని దగ్గరితనం మనసుని హత్తుకునేది.

"ఒక్క పరీక్షరాస్తే ఈ సీట్లో కూచుంటారు."

ఏం పరీక్ష రాస్తే ఈ సీటు అది.? తన సీట్లోనా? తన పక్కనా?

ప్రణయభావం లాంటిదేదో మైకంలా కమ్మినట్టుండేది. గుండెలు గుబ గుబ లాడుతున్నంట్లుండేది.

ఏదో ఒక సాయంత్రం రోడ్‌మీద నడుస్తుండగా, ఆ వైపునించి ఎదురయ్యేవాడు. అప్రయత్నంగా రెండు చేతులూ జోడించేది తను. కళ్లతోటే నవ్వి, విష్ చేసినట్టుగా తలవూపి పక్కనున్న వాళ్లతో కబుర్లలో నడిచి వెళ్లిపోయేవాడు.

ఆనవ్వు, ఆ తల వూచిన ప్రశంస, నన్ను ఎన్ని రోజులో వెంటాడేవి - మళ్లీ తిరిగి కనించి మళ్లీ మరొక రీతిలో పలకరించే వరకూ.

అయిదారు నెలలు గడిచాయి. అయిదారు సార్లు కూడా కనిపించి ఉండడు అతను. ఆరోజు తర్వాత ఏనాడూ పల్కరించలేదు కూడా. కానీ నేను అణువణువునా రాగభరితమైన హృదయంతో నిలువెల్లా పూచి ఉన్నాను. అతని మాటలను కొన్ని లక్షల సార్లు స్మరించేను. అతని చూపులను కొన్ని కోట్ల సార్లు మననం చేసుకున్నాను.

నా ప్రపంచమంతా మత్తిల్లి, మూర్ఛపోయింది.

అప్పుడు జరిగిందది.

ఆ క్షణంలో షాక్ అయినా, అది నాకు బాధా కారణం కాదని - నాకు ఆరోజే ఎక్కడో తట్టింది.

ఆమె - పసిపాపతో - పక్కన అతను. నెమ్మదిగా నడుస్తూ. . .

రోడ్ క్రాస్ చేసి ఈ వైపుకి వచ్చి, అదే స్నేహభరితమైన చిరునవ్వుతో నన్ను చూపించి పరిచయంచేస్తూ -

నా మత్తిల్లిన ప్రపంచంలోకి పారిపోయాను. గగ్గోలు పెట్టి ఏడ్చాను.

మర్నాడు నా మొహం నాకు అద్దంలో ప్రత్యక్షమయింది. నా హృదయం కరిగి నీర

ుంది. విషం కాలేదు. ఆలోచించగా నాకు తోచిన సత్యం నన్ను నిలబెట్టింది.

అతని స్నేహ పరిమళపు చిరునవ్వులో ఏ రంగూ లేదు. ఆరంగులు నా భ్రాంతి. నేను సృష్టించుకున్నవి. ఆ రంగుల హరివిల్లు నా హృదయంలో విరిసినది.

హరివిల్లు, దుఃఖ వర్షం, జలదభీషణ గర్జ.

అద్దం చూసుకోవడం మానేసాను. పుస్తకాలలోనే ముఖం చూసుకునేదాన్ని. ప్రవాహం లాంటి ఈ హృదయపు ఆ వేగాన్ని మహోధృతమైన శక్తితో ఎటో మరల్చాలి.

ఏక దీక్ష. విశ్రమించదల్చుకోలేదు.

ఎన్ని ప్రశంసలు - ? ఎంత గౌరవం - ? ఎంత హోదా? అంత చిన్న వయసులో ఉన్నతోద్యోగి అయిన అతనిని ఏకవచనంలో ఎలా సంబోధించుకున్నాను - ?

ఆ వయసుకి అంత కంటె పెద్దస్థానం లోకి వెళ్లేను.

కర్తవ్యం భారంగా ఉన్న బరువుగా తోచేది కాదు. ఎంతో తృప్తిగా ఉండేది.

ఎంత ప్రేమ బలం నాలో - !

వాచీ కుడి చేతినే ఉండేది. గాజులు తీసేసినా ఎడమ చెయ్యి శూన్యంగా తోచేదికాదు. అఫిషియల్‌గా ఉండేది.

ఎంత మందిని ప్రేమించి, ఆదుకుని, రక్షణ కల్పించే వీలు నాకు ఈ స్థానంలోంచి.

పెళ్లి వేవు ఆలోచించే తీరిక లేని పని.

ఇన్నాళ్లకి, ఇన్నేళ్లకి ఎప్పుడేనా అద్దంలోకి చూస్తుంటాను. చిన్న నవ్వు - నా నవ్వు నాకే మనోహరంగా కనిపిస్తుంది. ఈ రోజు అలాగే. ఎంత హాయిగా, అహ్లాదంగా ఉంది నా నవ్వు నాకే.

ఎన్ని ప్రశంసలు, ఎడ్మిరేషన్లు - !

ఇన్ని ఏళ్లలో ఎవ్వరూ నన్ను ప్రేమించలేదు. కానీ ఈ ఉదయం ఒక్కటి స్ఫురించింది.

ఎవరూ ప్రేమించలేదన్న చింత నా హృదయంలోంచి ఎలా పోయింది - ? ఇంత నిండుగా, ఇంత తృప్తిగా, ధైర్యంగా గుండె ఎలా మారింది - ?

ఇతరుల ప్రేమ ఎంత గొప్పదయినా నా అహాన్ని, తృప్తి పరిచి ఉండును. అంతే.

ఈ సాయంత్రం ఇంట్లో పొడుగాటి అద్దం ముందు నిల్చుంటే నా అంద వికారమైన ముఖంలో కళ్లలోనూ, బుగ్గలమీద, పెదాలపైన పరిమళంలా పాకిన నవ్వు - నాలోంచి, నాలేత యవ్వనంలో వికసించి, దీక్షగామారి, కర్తవ్యంగా ధృఢమై, నన్ను నిరంతరమూ వాడని పువ్వులా ఉంచిన నా ప్రేమ, నాలోని ప్రేమ.

యస్. వసుంధరా !

ఇదీ ప్రేమానుభవం అంటే.

మనలాంటి మనిషి

సన్నగా, పొడవుగా, యంగ్‌గా, యాక్టివ్‌గా – ఇంకా చదువుకుంటూన్న స్టూడెంట్లా అనిపిస్తా రాయన.

– ఆయన పేరు డాక్టర్ సుధాకర కృష్ణమూర్తి.

ఆయన మొహంలోకి చూస్తే విజ్ఞానం నింపుకున్న అర్ణవంలా అనిపిస్తాడు.

– ఆయన పేరు డాక్టర్ సుధాకర్ కృష్ణమూర్తి. సృష్టికి ప్రతిసృష్టి చేయగల ఆయన చేతి వేళ్ళను చూస్తే అనాటి (ఈనాటిది కాదు) విశ్వామిత్రుడు జ్ఞాపకం వస్తాడు.

– ఆయన పేరు డాక్టర్ సుధాకర కృష్ణమూర్తి.

చాలా వివరంగా, చక్కగా, చిన్న పిల్లాడికి చందమామ కథ చెప్తున్నంత ఓపికగా విషయ పరిజ్ఞానాన్ని బోధిస్తున్న ఆయన్ని చూస్తే .....

అవును ప్రశ్నలడక్కుండా ఉండ లేక పోయాను. అదే ఆయన గొప్పతనం –

ఆయన గొప్పాయనే డాక్టర్ సుధాకర కృష్ణమూర్తి.

ప్ర : డాక్టర్‌గారూ – మీకిష్టమైన సబ్జెక్టు గురించి.....

డా : నా సబ్జెక్ట్ ఆండ్రోలజీ –

గత ఐదు సంవత్సరాల్లోనే ఈ సబ్జక్టు వెలుగులోకి వచ్చింది. ఇండియలో అయితే ఇప్పుడిప్పుడే పరిచయం చేయబడుతుంది. మగవాళ్ళకి సంబంధించిన లైంగిక సమస్యలన్నిటికీ పరిష్కారం చూపిస్తుంది నా సబ్జెక్ట్.

ప్ర : ఈ సబ్జక్టు గొప్పదనమేమిటో కాస్త వివరంగా....

జ : ఆడవాళ్ళకి సంబంధించిన అన్ని సమస్యలకీ పరిష్కారం చూపించేది గైనకాలజీ – ఇది గత వంద సంవత్సరాలుగా బహుళ ప్రచారంలో ఉంది.

దురదృష్ట వశాత్తు మొగవారిలో సంతానోత్పత్తి గురించి విశ్లేషించిన శాస్త్రం ఇన్నాళ్ళు లేకపోయింది. ఇప్పుడే ఆండ్రోలజీ అనే ఈ సబ్జక్టు వెలుగులోకి వచ్చింది.

ఇంత వరకూ పురుషుల లైంగిక సమస్యల పట్ల వాటి పరిష్కారం పట్ల ఏమాత్రయ అవగాహన లేని నకిలీ డాక్టర్లు ఎన్ని రకాలుగా జనాన్ని మోసం చేయగలరో అంతా చేశారు.

ఆండ్రోలజీ నకిలీ డాక్టర్లపట్ల శాపంలా, లైంగిక సమస్యలున్న పురుషుల పట్ల వరంలా వెలుగులోకి వచ్చింది. భవిష్యత్తులో పురుషులకి గొప్పహామీ ఆండ్రోలజీ !

ప్ర : ఏ విధంగా ?

జ : ఇది పురుషుల లైంగిక వ్యవస్థకి సంబంధించిన అన్ని సమస్యలకీ పరిష్కారం చూపిస్తుంది. ఉదాహరణకి – నపుంసకత్వం, సంతానం లేకపోవడం, సుఖ వ్యాధులు, అంటు వ్యాధులు – పురుషుల అన్ని లైంగిక సమస్యలకీ ఆండ్రోలజీ పరిష్కారం సూచిస్తుంది.

ప్ర : వారు ఇటువంటి సమస్యలన్నిటికీ చికిత్స చేస్తామని పత్రికల్లో ప్రకటనలిస్తుంటారు. మరి వాళ్ళ సంగతి.

జ : అవన్నీ నకిలీ డాక్టర్ల మోసపూరిత ప్రకటనలు. ఆదంతా ఆదేవు దౌర్భాగ్యం. దురదృష్ట వశాత్తు చదువుకున్న వాళ్ళు కూడా కొందరు. ఆ ప్రకటనలు నమ్ముతారు. అంతెందుకు? నలభై రెండేండ్ల బ్యాంకు ఆఫీసర్ ఒకాయన తనకేదో సమస్య వస్తే అలాంటి నకిలీ డాక్టర్ దగ్గర కెళ్ళాడు. నా దగ్గర కొచ్చేసరికి అతని పరిస్థితి బాగా క్షీణించి పోయింది. కొద్ది రోజులకే అతను చనిపోయాడు.

ఆమ్ పిటీ హిమ్.

చదువుకున్నవారు కూడా ఈ దేశంలో మోసపోతున్నారు.

ప్రశ్న : మొగవారివల్ల సంతానం కలగకపోవడం గురించి చెప్తా రా? దంపతుల్లో.

జ : 10 నుంచి 15 శాతం వరకూ పిల్లలు కలగక పోవడానికి కారణం పురుషుల్లో లోపంవల్లే కానీ దురదృష్ట వశాత్తు మన దేశంలో పురుషులు ఈ విషయం తెలుసుకోకుండా భార్యల్ని అవమానించడం నిందించడం చేస్తుంటారు.

ప్ర : ఆండ్రోలజీ ద్వారా దీన్ని సరి చేయగలరా?

జ : ఆఁ! చెయ్యొచ్చు. స్పెర్మ్ కౌంట్ నిల్ ఉన్న వాళ్ళకి కూడా ఆపరేషన్ ద్వారా క్యూర్ చేసాం.

ప్ర : నపుంసకత్వం రావడానికి కారణాలు?

జ : నపుంసకత్వమనేది చాలా చాలా సాధారణ సమస్య ఇది రావడానికి రకరకాల కారణాలున్నాయి.

డయాబెటిస్ వల్ల రావచ్చు బ్లడ్ ప్రెషర్‌కి వాడే కొన్ని మందుల వల్ల రావచ్చు. హార్మోన్లకీ, నరాలకి, మతి భ్రమణం లాంటి వ్యాధులకి ఉపయోగించే మందులవల్ల రావచ్చు. ఇంతే కాకుండా ఎక్కువగా ఆల్కొహాల్, మత్తుమందులు ఉపయోగించే వారికి నపుంసకత్వం వచ్చే అవకాశం ఉంది.

నపుంసకత్వం నూటికి తొంభై మందికి మానసిక కారణాలవల్ల వస్తుందని పూర్వం నమ్మేవాళ్ళు. కానీ ఈ మధ్య ఆండ్రోలజీ ద్వారా చేసిన పరిశోధనలవల్ల 70 నుంచి 80 శాతం వరకూ మానసికమైన కారణాలవల్ల నపుంసకత్వం వస్తుందని తెలిసింది.



డాక్టర్ సుధాకర్ కృష్ణమూర్తి

ప్ర : అయితే ఏ రకమైన లైంగిక సమస్యలు వచ్చినా పురుషులకు ఆండ్రోలజీ పరిష్కారం చూపిస్తుందా?

జ : ఖచ్చితంగా చూపిస్తుంది. నపుంసకత్వంతో సహా అన్నింటికీ.

ప్ర : ప్రత్యేకంగా మగ వాళ్ళకి మీరేదైనా చెప్పాలనుకుంటున్నారా?

జ : యస్ – ఆండ్రోలజీ అనే ఓ గొప్ప సబ్జక్ట్ ఉంది. ఇన్నేళ్ళూ పరిష్కారాలు లేని అనేకానేక సమస్యలకి కొత్త వెలుగుని ప్రసాదిస్తుంది. నకిలీ డాక్టర్ల దగ్గరకెళ్ళి అమూల్యమైన మీ ఆరోగ్యాన్ని, అంతకంటే అమూల్యమైన మీ మనశ్శాంతిని నాశనం చేసుకోకండి. ప్రత్యేకంగా ఈసబ్జక్ట్‌ని స్పెషలైజ్ చేసిన డాక్టర్ దగ్గరకెళ్ళండి.

పురుషుల్లారా! మీ ఆరోగ్యాం మీ చేతుల్లోనే ఉంది. దాన్ని కాపాడుకోండి.

ఇది నా సలహా.

– విద్యాసాగర్



జూలై 1

తిలక్ సంస్మరణ,

సందర్భంగా

శ్రీమతి మాగంటి మాణిక్యాంబ దేవిగార్కి

రాత్రి అంతా చిత్రమైన నిద్ర. సగం మెలకువ. సగం స్వప్నం. ఏదో మాధుర్యం. మళ్లా అందులోనే – అందులోనే – అశాంతి.

వేకువ తొలిజామునే మెలకువ వచ్చింది. చీకటి లొత్తిగిల్లి మెత్తని వెల్తురు తూర్పున ఆడదాని అనురాగం లాగా వ్యాపిస్తోంది, నక్షత్రాలు కాంతి విహీనమై గాజు పూసల్లాగా ఉన్నాయి. అక్కడక్కడా ఒక మబ్బు. ఏ అప్సరస ఒంటి మీద నుండి జారిన చీర కొంగులాగా గాలిలో తేలిపోతూ వుంది. మనోహరమూ, శాంతమూ అయిన ఆ ప్రకృతిలో లీనమౌతున్న నా మనసుకు మళ్ళీ అశాంతి,

కాని ఒక్కటి మాత్రం నిజం. దుఃఖానికీ, బాధకీ కరుగలేకపోతే ఈ బాల గంగాధరుడు తన కవిత్వాన్నీ తన ప్రాణాన్నీ కూడా బంగాళా ఖాతంలో విసరిపోతాడు. ఇప్పటికీ నాకు జ్ఞాపకము.

నా చిన్నతనంలో ఒక వృద్ధుణ్ణి ఒక జీర్ణ దేహుణ్ణి ఆకలితో అరుస్తున్న వాణ్ణి చూసి ఎంత ఏడ్చాననీ! ఒక నయనం నుండి ఉబికే భాష్పాన్నీ తుడువ గలిగితే ఒక్క అధరంమీదికి హాస్యాన్ని రప్పించగలిగితే జీవితం ధన్యమౌతందని నా ఉద్దేశ్యం కరుణ సౌందర్యం మానవత్వం ఈ మూడు ప్రాతిపదికలుగా నా ఆదర్శాన్ని ఆలోచనల్నీ నిర్మించుకున్నాను నా రచనలూ నా జీవితమూ ఈ భావనను వ్యక్తీకరించకపోతే నేను జీవచ్ఛవాన్ని అన్నమాట – లక్షలాది ఈ మధ్యతరగతి మూర్ఖులలాగ.

జీవితమంటే ఏమిటి? సృష్టి పరమార్థం అంటే ఏమిటి? అన్న తాత్విక చింతన నాలో చిన్నప్పటి నుండీ రేగుతూనే ఉంది. ఎంతో చదివాను అంతకన్నా ఎంతో దీర్ఘంగా ఆలోచించాను. మద్రాసు లయోలా కాలేజీలో చదువుతున్నపుడు జరిగిన రెండు సంఘటనలు నన్ను అంతర్ముఖుణ్ణి బాధా విచలితుణ్ణి చేశాయి.

(1) ఒకసారి పార్కు టౌను స్టేషనుల దగ్గవస్తుంటే పేవ్‌మెంటు మీద ఉన్న ఇద్దరు ముగ్గురు 'బాబూ! మాట' అని పిలిచారు. "ఏమిటా అని దగ్గరకు వెళ్ళాను చటుక్కున అక్కడ ఉన్న ఒక వస్తువు మీద నుండి తెల్లని గుడ్డను తొలగించారు. 'శవం' భయంకరమైన వికృతమైన శవం. జడుసుకున్నాను. వాళ్ళు దహనానికి చందా అడుగుతున్నారు. జేబులోంచి వచ్చినంత డబ్బు తీసి వాళ్ళకి పడవేసి నా గదికి వెళ్ళిపోయాను. ఒళ్ళంతా ఏదో అయిపోతున్నట్లు భయం. అప్పటికి నాకు పదహారు – పదిహేడేళ్ళు. ఎందుకు మానవుడు బ్రతుకుతాడు? ఎందుకు చచ్చిపోతాడు? చచ్చి ఏమౌతాడు? ఈ ఆనందం ఈ ఆశలూ ఈ బాంధవ్యాలూ ఏమౌతాయి? అంతా పెద్ద అబద్ధంగా మోసంగా మిధ్యగా అనిపించింది. నాకు బ్రతుకు కూడా విరక్తి కలిగింది.

తిలక్ లేఖ

ఇంకొకసారి నేనూ ఇద్దరు ముగ్గురు మిత్రులూ సినిమాకి వెడుతూ మౌంట్ రోడ్డు మీద నడుస్తున్నాం ఒక ఎనిమిదేళ్ళ పిల్ల మా వెనకాలే వచ్చి బాబూ, ఆకలిగా ఉంది. డబ్బు లిమ్మంది – ఆ పిల్ల ఎంతో అందంగా ఉంది. తెల్లగా ఉంది. చిరిగిన మాసిన బట్టలు చింపితల అయినా ఆమె నల్లని వాలిక కన్నులూ ఎర్రని అమాయకమైన పెదవులూ గొప్ప సౌందర్యానికి, యౌవనానికీ పునాదులు వేసుకుంటున్న ఆమె చిన్నారి దేహమూ నన్ను ఆకట్టి వేశాయి. నా మిత్రులు ఆమెను విదిలించుకొని ఛీ అని తోసివేశారు. సభ్యత కోసం వాళ్ళతో సమాన హోదా ప్రదర్శించడం కోసం నేను విదిలించి పారవేశాను. కానీ ఆబాలిక నా కళ్ళ వెనుక జాలినీ అభిమానాన్ని చూసింది. కాబోలు నన్ను వదలలేదు. నా కోటు అంచు పట్టుకొని – బాబూ, ఈ రోజంతా ఏమీ తినలేదు. మా అమ్మకి తిండి లేదు. ఒక్కణా, కాలణా



అయినా ఇవ్వండి. బ్రతిమాలుతోంది. నా మిత్రులందరూ నవ్వారు. అభిమానంతో నేను కూడా చీదరించుకొని ఆమెను విదిలించుకొన్నాను. ఆమె తెల్లబోయి నుంచుంది. ఆమె కళ్ళలో ఎంత బాధ మెలికలు తిరిగింది! ఎంత కన్నీరు కళ్ళ వెనుక పొంగింది. మాటలు రాని మాటలు లేని ఆమె మౌన శాపం నాకు అర్థ మయింది. ఆ రోజు రాత్రంతా ఆ బాలిక నా కన్నుల ముందు కట్టింది. జేబులో పది రూపాయలు వేసుకొని ఆ తర్వాత రోజున మౌంటు రోడ్డుకు వెళ్ళాను. అదే స్థానానికి. కానీ ఆమె లేదు. వరుసగా మూడు రోజులు వెళ్ళాను. కనబడలేదు. నాకు శాంతి లేకపోయింది. ఆమె ఏ శ్రీమంతుని కుమార్తె అయినా ఎలా వుండును? జిగేల్‌మని మెరిసే దుస్తులు చదువు నృత్యమూ సంగీతమూ అభ్యసిస్తూ గొప్ప భవిష్యత్తును గూర్చిన కలలు కంటూ. ఈనాడు ఆమె అందమూ సొగసైన కళ్ళూ ఆ బాల్య చాపల్యమైన మనస్సు ఏ ధూళిలో ఏ బాధలో ఏ మంటలో దినదినమూ కాలిపోతున్నాయి. ఎవరు దీనికి కారణం? ఎంత రాక్షసుణ్ణి నేను! అనుకున్నాను విలవిలలాడిపోయాను. ఆమె నా చెల్లెలే అయితే అలా చీదరించుకునే వాణ్ణా?

నెల్లాళ్ళ తరువాత ఆమె రొట్టె తింటూ ఒక సందు మొగలు కనపడింది. పిలిచాను, వచ్చింది. ఆమె చిన్నారి కళ్ళల్లో నేనింకా గుర్తున్నట్లు ఒక మెరుపు మెరిసింది. ఎవరైనా చూస్తారేమో అన్న సిగ్గుతో జేబు నుంచి ఆరు రూపాయలు తీసి ఆమె చేతికిచ్చాను. 'ఈ రోజు కడుపునిండా తిను. అన్నాను. ఎక్కడుంటున్నా వన్నాను. ఏదో జవాబు చెప్పింది. కానీ కార్ల రొదలో సరిగ్గా వినబడలేదు. గబగబా నడిచి వెళ్ళిపోయాను ఏదో తప్పు చేసినట్టు అసభ్యంగా ప్రవర్తించినట్టూ. ఇది మన నాగరికత, మన సంస్కారమూ.

ఒకసారి వీరిలా అన్నారు.

ఎవణ్ణయినా బ్రతికున్నప్పుడే వీలయినంత వరకూ కనికరించాలి. సాయం చెయ్యాలి కానీ, చచ్చింతర్వాత నినాదాలు చెయ్యటం చందాలు వెయ్యడం ఘోరం. 'శవం విలువ' అన్న కథ రచయిత స్వర్గీయ యస్ నటరాజన్‌గారు అనిపిస్తాడు. ఒక పాత్ర పూర్వకంగా. ఎంత విచిత్రం. అంత ఘోరం జరిగింది. 'శారద' మరణించాడు. సందేశాలకూ, సానుభూతికీ లోటు లేదా. కానీ అతడు జీవించి అవస్థలు పడుతున్న రోజుల్లో అతడి ఆత్మ సంస్కారం, అతడి శక్తి సంపదలు గ్రహించి ప్రోత్సాహించిన వారు లేరు. కడకు 'అవస్థల'తోనే జీవితం విరమించాల్సి వచ్చింది. ఇదే ప్రపంచం.

శ్రీ రామ శాస్త్రి
కృష్ణా పత్రిక 1955.

ఒకసారి వీరిలా అన్నారు.

ఒక కవిగారికి ఓసారి ఏమీ తోచక తన మానాన తాను ఏదో పాడుకుంటున్నారట. ఆ పాట విన్న ప్రజలు అక్కడికి వచ్చి 'బావుంది బావుంది.' అన్నారట. దాంతో ఆయన ప్రజలను తప్పించుకొందామని ఓ మూల నున్న కంచు గంగాళంలో కూచుని పాట పాడు తున్నాడట. ఒకడు వచ్చి దాని మూత వేశాడట. కవిగారు పాడుతూనే ఉన్నారట. ప్రజలు 'చాలా బావుంది' అన్నారట. ప్రజా సమూహంలో మరింత తెలివైన వాడు మరొకడు వచ్చి గంగాళం అడుగున ఇంత గడ్డి వేసి మంట పెట్టాడట. ఈ వేడికి, ఉక్కకూ కవిగారు ఆక్రందనలు చేస్తూ పెద బొబ్బలు పెడుతూ అరుస్తూంటే, ఈ ఏడుపు ప్రజలకు మధురాతి మధురమైన కవిత్వంగా వినిపించి 'శభాష్ ఎంత బాగుంది. అన్నారట.

— శ్రీశ్రీ

ఈ రెండు సంఘటనలూ మరపురాని ముద్ర వేశాయి. నాటి నా బాల్యహృదయంలో ఒక ప్రక్క సాహిత్యమూ, కీట్సూ, షెల్లీ, కృష్ణశాస్త్రి, మరొక ప్రక్క మార్క్స్, లెనిన్, నెహ్రూ, జయప్రకాష్, ఎంతెంత చదివానో ఎంతెంత ఆలోచించానో? ఈ జీవితానికి, సమాజానికి, అర్థం తెలుసుకోవడానికి, ఒక అర్థమివ్వడానికి, ఒక ఆదర్శ జ్వాలలో నా బ్రతుకును చుట్టబెట్టి తోడులేని ఈ దారిని నాటి నుండీ ప్రయాణం సాగించాను.

ఈ ప్రయాణం నేను ఒక్కడినే సాగించాను ఎన్నో ఏళు మిలాగా అనేక బాధలతో, అనారోగ్యంతో అలమటించాను. ఎన్నో గాయాలు, గొప్పులు మనుష్యుల వల్ల విధివల్ల తగిలి ఏకాంత రాత్రులతో ఆర్తనాదం చేశాను అలాగే గొప్ప అనుభవాన్ని ఆదర్శాన్నీ కవిత్వాన్నీ పొందాను. మధురమైన ఈ హృదయాన్ని మనస్సునీ లోకాలోకం చుట్టు తిప్పి సౌందర్యాన్ని అవలోకించి, ఆస్వాదించాను. కొందరు యువతులు బాలలూ నన్ను చూసి నా రచనలు చూసి – నువ్వు నవ మన్మథుడివి నీ విరహంలో చచ్చిపోతున్నా రా! ఒక్కసారి – అని మహోద్రేకంతో నాకు రాయడమూ నన్ను పిలవడమూ ఎరుగుదును. ప్రశస్త మిత్రులు – కృత్రిమ గౌరవాలు – రక్త బంధువులనబడే స్వార్థపు శుంఠలు వీరిని అనుభవించాను. కానీ నా హృదయంలోని శూన్యవలాగే ఉండిపోయింది. ఈ చీకటిలో ఈ గతుకుల బాటలో ఒక్కణ్ణే నా విషాదంలో నా ఆనందంలో నేనే దాగి నీరసంగా ప్రయాణిస్తున్నాను. మురికి కాల్వల్లో దోమలకన్నా పాకీ దొడ్ల చుట్టూ ఉన్న పందులకన్నా వాన కురవగానే బయటపడే దరిద్రపు కాతరపు వాన పాములకన్నా కుత్సితులూ, అల్పులూ, చేతకాని వాజమ్మలూ, మూర్ఖులూ అయిన వీళ్ళ మధ్య నుండి తప్పించుకొని నిజమైన వెలుగు కోసం విషాదం అంచుల మీద ప్రయాణం చేస్తున్నాను.

ఏళ్ళ తరబడి సృష్టించుకున్న మౌఢ్య భావాల్ని, సంకెళ్ళనీ పగల గొట్టడం నాకు సరదా. నలభై కోట్ల మంది నా దేశీయుల దరిద్రానికి నేను తల్లడిల్లిపోతాను. వీళ్ళ మౌఢ్యానికి అసహ్యించుకుంటాను. నా దేశంకన్న గొప్ప దేశం లేదు. ఇది ఋషుల దేశం. ఆధ్యాత్మిక దేశం అని పాటపాడేవాళ్ళకు ఎప్పుడో మనసులు మూసుకు పోయాయి. వీళ్ళు చీమల్ని చంపటానికి సందేహిస్తారు. మనుష్యులు ఆకలితో దరిద్రంతో వందలకొలది చచ్చిపోతూంటే వీళ్ళకి ఆ చీమ కుట్టినట్లయినా ఉండదు. అన్నదమ్ముల మధ్య ఒక పూచిక పుల్లకోసం తగాదాపడి హైకోర్టుదాకా వెళతారు. బ్లాక్ మార్కెట్ చేస్తారు. రాత్రి పడేటప్పటికి పెళ్ళాల కళ్ళు కప్పి చాటుమాటుగా ఏడుస్తారు. కానీ ఒక ధైర్యవతి అయిన బాలిక తాను ప్రేమించిన వాడితో వెళ్ళిపోయినా పెళ్ళి చేసుకున్నా దాన్ని కులట అని, కులంపోయిందని, సంఘ బహిష్కారం చేస్తారు. సత్యాన్ని వీళ్ళెప్పుడూ పలకరు, రాయరు కూడా. మన దేశంలో ఉన్నంత మంది ఘోర్జరీ ప్రవీణులు మరే దేశంలోనూ ఉండరేమో స్త్రీని ఈనాటికి భోగ వస్తువుగా, బానిసగా చూసే దేశం ఇదే ఇక్కడి భార్యలు ఒక చీర కోసం ఒక పకోడీ పొట్లం కోసం తమ భర్తలతో వ్యభిచరిస్తారు. మధ్య తరగతిలో కుళ్ళిన మురిగిన సాంప్రదాయాలూ అలవాట్లూ అబ్బబ్బ! దుర్గంధాన్ని భరించలేను. నాకు స్వేచ్ఛ ధైర్యమూ ఉన్నత నైతిక ప్రమాణాలు కావాలి! దరిద్రులు, దొంగ సన్యాసులు జీవితం బుద్బుద ప్రాయమంటూనే ఆశగా ఆడదాని కేసి కాంచనం కేసి చూసి లొట్టలు వేసే దొంగ వెధవలు పుట్టుకతోనే ముసలి ఆలోచనలతో ముసలి కంపుతో బ్రతికే వాళ్ళూ తిర్యక్ ద్రుక్కులు. పాశ్చాత్ గమనులూ మడికట్టుకొని తలుపులు బిగించుకొని క్రొత్త గాలికి వెలుతురికి షాక్ తగిలి చచ్చిపోయే గత కాలపు దయ్యాలూ వీళ్ళు లేని ఒక గొప్ప భవిష్యత్తు కావాలి. మనిషి సంఘమూ దేశమూ విశ్వమూ ఈ సర్వ జగత్తూ జ్ఞాన సరస్సులో విరిసిన ప్రేమ పద్మం లాగా సత్యం శివం సుందర శీలమై వుండాలి.

సోమవారం రాత్రి అంతా ఇవే వూహలు. మంగళవారం ఉదయమే నాలుగు పేజీలు వ్రాశాను. ఈ రోజున ఉదయం తక్కినవి పూర్తి చేశాను.

ఎంత పెద్ద ఉత్తరమైంది. ఎంత కనపడని ఉద్రేకం వుంది నాలో? మీతో ఇదంతా ఎందుకు చెప్తున్నాను. ఇదంతా ఒక రకమైన ఆత్మీయత కాబోలు. ఇది చదివి మీరు చాలా అలసిపోయి వుంటారు. ఇక ముగిస్తాను, శెలవు.

9-5-61
ఉదయం 7గం.లు.

ఇట్లు
బాలగంగాధర తిలక్.

నాడూ నేడూ



ఇది పట్నాల ఈశ్వర రావు కథ.

అదో చీమలు దూరని చిట్టడివి. ఏ సూర్యకిరణాలు సోకని ఆ చిక్కటి చీకటి వేలమీంచి వాళ్లద్ద రూ పరిగెడుతున్నారు.

89 నల్లని శరీరాలు, మీద దట్టంగా పెరిగిన వెంట్రుకలు, అట్ట కట్టిన జడలతో చీకటి మసి పూసుకున్నట్టు, బరిసెల్లాంటి ఆయుధాలు చేతబుచ్చుకుని వాళ్లిద్దరూ అలా పరిగెడుతూనే ఉన్నారు.

వాళ్లిద్దరూ తండ్రి కొడుకులు. తమ మధ్య రక్త సంబంధం ఉందని తెలియని మనుషులు. ఆటవిక జీవనంలో తనకు జన్మనిచ్చింది ఆ పెద్దవాడేనని ఆ చిన్న వాడికి తెలియదు. పున్నామ నరకం నుండి రక్షించే పుత్రుడు ఆ చిన్నవాడేనని ఆ పెద్దాడికీ తెలియదు.

అయినా వాళ్లిద్దరూ కలిసే ప్రయాణం చేస్తున్నారు. ఆహారం కోసం, బ్రతకడం కోసం ఓ గమ్యం లేకుండా రోజుల తరబడి అలా సాగిపోతూనే ఉంటారు. వాళ్లకి ఇళ్లులేవి. బట్టలంటే తెలియవు.

అదేం దురదృష్టమోగాని, ఆవేళ ఎంత తిరిగినా వాళ్లకి ఎక్కడా జంతువు జాడ కనిపించడం లేదు. నల్ల కలువలాంటి ఆ కుర్రాడి లేత శరీరం బాగా అలసి పోయింది. ఆ దశలో తాగడానికి నీరు కూడా దొరక్క నీరసంతో, నిస్సత్తువతో స్పృహ కోల్పోయాడు. ఆ కుర్రాడి ప్రాణాలు ఝామ్మోస్తూ అనంతవాయువుల్లో కలిసి పోయాయి.

తన కళ్ల ముందే తనతో పాటే వచ్చిన తన లాంటి మనిషి నేలకొరిగి పోయాడు ఆకలితో దాహంతో తన స్థితీ దాదాపు అలాగే ఉంది. శవంగా మారి, తన ముందే పడి ఉన్న ఆ చిన్నవాడిని చూసాడా మోటు మనిషి.

మౌనంగా ఆ మృత దేహాన్ని తన భుజం మీద వేసుకుని వెనక్కి మరిలాడు. దహన సంస్కారాల కోసం కాదు. ...తామెప్పుడో దాటి వచ్చిన నీటి ఒడ్డున తన ఆకలి తీర్చుకోడం కోసం.

కొన్ని వేల యేళ్ల క్రితం నాటి ఆదిమ సమాజాన్ని, నాటి మానవ ప్రవృత్తిని, జీవన విధానాన్ని తెలియపరచడానికి హిస్టరీ లెక్చరర్ ఉదాహరణగా చెప్పే ఓచిన్న కథ అది.

కాని రాధిక ఆ వాస్తవాన్ని భరించలేక పోతోంది. ఆ కథ గుర్తొచ్చినపుడల్లా ఆమె ఒడలు అసహ్యంతో జలదరించి పోతోంది. తేళ్లూ, జెర్రులు పాకుతున్న ట్టు ఏదో కొండ చిలువ తన ఒంటిని చుట్టుకున్నట్టవుతుంది.

ఏ యుగం కాని, ఏలాంటి సమాజం కానీ, మనిషిని మనిషి పీక్కుతినడాన్ని ఆమె హరాయించుకోలేక పోతోందని.ఆకలికోసమో, సుఖంకోసమో, ఐశ్వర్యంకోసమో , అందలాల కోసమో అనుబంధాల్ని తెంచి, ఆప్యాయతల్ని మరచి మనిషి పశువులా ప్రవర్తిస్తాడంటే నమ్మలేక పోతోంది.

తను అలాంటి యుగంలో పుట్టనందుకు ఎంతో ఆనందించింది. ఇవాళ మానవుడు సాధించిన నాగరికతను ప్రగతిని చూసి మురిసి పోతోంది.

కాలేజీ నుండి వచ్చి ఇంటి మెట్లెక్కు

గుర్తుపట్టి తయితే....

"ఆపరేషన్ చేసేటప్పుడు డాక్టర్లంతా అలా మొహాలకు గుడ్డలు కట్టుకుంటారెందుకు ?" అడిగాడు రాధాకృష్ణ.

"ఆపరేషన్‌లో ఎవరు పొరపాటు చేశారో పేషంటు గుర్తు పట్టకుండా ఉండేందుకు" చెప్పాడు శ్రీను

— పద్మశ్రీ (మాణిక్యారం).

తున్న రాధికకి నాన్న గారి గొంతు వినిపించేసరికి ఆశ్చర్యమయ్యింది.

ఈ సమయంలో ఈయన యింట్లో ఉన్నారేంటబ్బా అనుకుని హాల్లో అడుగు పెట్టే సరికి తల్లి తండ్రులతో పాటు, అన్నయ్య, ఇంటి పురోహితుడు కూడా ఉన్నాడు. అప్పుడు అసలు సంగతి బోధ పడింది.

చదువుకుంటాను మొర్రో అంటున్నా వీళ్లు నన్ను చదవనిచ్చేట్టు లేరనుకుంటూ మౌనంగా తనగదిలోకి వెళ్లిపోయింది. ఏదో చెప్పలేని చిరాకు విసృత్తున ఆవహించటంతో మంచం మీద వాలిపోయింది. వాళ్లేదో వాళ్ల గొడవలో ఉన్నారు. కళ్లు మూసుకు నిద్ర పోదామనుకున్నా ఏవేవో ఆలోచనలు, ఆకారాల నీడలు కళ్లముందు కదలాడుతున్నాయి.

దట్టంగా అల్లుకున్న చెట్ల మధ్య చిక్కగా పరుచుకున్న చీకటితో కూడిన అడవి. ఆ అడవిలో ఒకదానినొకటి వెంట తరుముతున్న అడవి జంతువులు. పులినోట చిక్కి గిజ గిజ లాడుతున్న లేడి పిల్లా, పొంచి వున్న వేటగాడు సినిమా రీలులా కదలి పోతున్న భయంకర దృశ్యాలు. తన గొంతు నెవరో నొక్కేస్తున్న అనుభూతి వద్దంటున్నా తన మెడకురి బిగిస్తోన్నట్టు నోట మాట రాక, అరి చే శక్తి లేక కొయ్యబారినట్టు.

"సంజ వేళ నిద్రేవిటే!?"- తల్లి పిలుపుతో తెలివొచ్చి కల నిజం కానందుకు వెయ్యి ఏనుగుల బలం వచ్చినట్టయింది. మెల్లగా కళ్లెత్తి చూసింది తల్లివైపు.

"వాళ్లెళ్లి పోయారా?" కాఫీ చప్పరిస్తూ అడిగింది.

" ఆ! ఇదిగో ఈ ఫోటో చూడు! " అంది జానకమ్మ.

నిరాసక్తంగా అందుకుని ఫొటో చూసింది రాధిక. తన కళ్లను తనే నమ్మలే కపోయింది. విస్తుపోయి తల్లి వైపు చూసింది.

"ఎవరమ్మా ఈ అమ్మాయి?" ఆశ్చర్యంగా అడిగింది రాధిక.

" అమలాపురం వాళ్లు. వచ్చే వారం వెళ్తాం. అమ్మాయి బాగుంది కదూ! మీ అన్నయ్యకి వచ్చింది. నలభై వరకు ఇస్తారంట! " అంది తల్లి.

"అన్నయ్యకా...?" నమ్మలేక పోతోంది. ఆ మాటే అనేసింది తల్లితో.

తల్లి తనవైపు విచిత్రంగా చూసినట్టనిపించింది.

"అదేవిటే! పిచ్చిమొహమా? వాడు మగాడు కాదూ! పెళ్లి చేసుకోడూ!..." దీర్ఘం తీస్తూ అందామె.

"అది కాదమ్మా! రేణుని అనుకున్నాం కదా!"

"అనుకుంటే! అనుకున్నవన్నీ అయిపోతాయా?" కసుకుకుంటూ జవాబిచ్చింది జానకమ్మ.

ఇలా మాటాడుతోంది తన తల్లేనా? నమ్మలేక పోతోంది. తల్లి అంతరంగాన్ని అర్థం చేసుకోలేకపోతోంది.

తనకు ఊహ తెలిసినప్పటినుంచి రేణు వదిన, మాకోడలు - మాకోడలు అని అమ్మ అనడం... ఇవాళ మామయ్యకు వ్యాపారంలో నష్టం వచ్చి ఆర్థికంగా దెబ్బ తినడంతో ప్లేటు ఫిరాయించడం, తల్లి దండ్రులు ఆత్మీయతల కంటె డబ్బుకు ప్రాధాన్యత నివ్వడాన్ని అంగీకరించ లేక పోతోంది రాధిక.

"మామయ్య కట్నం ఇవ్వలేడనేనా రేణూని వద్దంటుంది?" విసురుగానే అడిగింది.

"ఏవిటే నీ ఉద్దేశ్యం? ..." అని క్షణ కాలం కూతురి ముఖంలోకి చూసి "సరే అలాగే అనుకో" అంటూ అక్కణ్ణుంచి విస విసా వెళ్లిపోయిందా తల్లి.

చేష్టలు దక్కి మాటలు రాని బొమ్మలా ఉండిపోయింది రాధిక తల్లి వెళ్లిన వైపే చూస్తూ.

తన తల్లి అకారణ కోపానికి ఏ విధమైన భాష్యం చెప్పుకోవాలో అర్థం కాలేదు ఆమెకు.

అన్నయ్యకు వదినంటే ప్రేమ. అయినా అతడే పెళ్లికి అంగీకరిస్తున్నాడట.

రాధిక ఆలోచిస్తూనే ఉంది.

తన పెళ్లి జరగవలసుందన్నది నిజం.

తను వద్ద డబ్బులేదన్నదీ నిజమే. అయితే మాత్రం??

రాధిక ఇంకా ఆలోచిస్తూనే ఉంది.

కల్పితం

"మీ నవలలో హైదరాబాదులో తుఫాను వచ్చినట్లు రాశారేమిటి ?" ఆశ్చర్యంగా అడిగాడు ఆనంద్; రచయిత్రి సరోజను.

"అందుకేగా చివర్లో 'కల్పితం' అని రాశాను." టక్కున జవాబిచ్చింది సరోజ.

ముద్దు నోరు మూత...

"భార్యలను రోజంతా ఎక్కువ సేపు నోటిలో నోరు పెట్టి ముద్దు పెట్టుకోవాలిరా"

"ఛ... ఛ.... అలాయితే లోకువయిపోతామేమో"

"కాదురా బాబూ... వాళ్ళను కాసేపయినా నోరు మూయించాలంటే అంతకంటే వేరే మార్గం లేదు.

--కె.వి.మధుసూదనరావు

ధృతరాష్ట్రపతి పాలన



ఇది మృణాళిని కథ

దుర్యోధన్ కొలువు తీర్చిఉన్నాడు. అతనికి ఎడమ వైపు దుశ్శాసన్ కుడివైపు కర్ణ్ కూర్చుని ఉన్నారు. అధికార పక్షమైన తక్కిన 98 మంది తమ్ముళ్ళు, కుషన్ కుర్చీల్లో కూర్చున్నారు. ప్రతిపక్ష నాయకుడు ధర్మరాజుకు మాత్రం గాద్రేజ్ కుర్చీ వేసి, అతని తమ్ముళ్ళను ఇతర బలగానికి బెంచీలు వేశారు. భీమసేన్ కూర్చో గానే బెంచీ విరగటం వల్లఅతనికి ఈజీ ఛైరు వేశారు. అదీ విరగడంతోఒక అరుగు నిర్మించి దాని మీద కూర్చోమన్నారు. వయో వృద్ధులైన కారణంగా శాసన సభ్యత్వం కోల్పోయిన భీష్మ, ద్రోణ్, కృపాచార్య, అశ్వద్ధామలను గ్యాలరీలో కూర్చుని ఊరికే సభాకార్యక్రమాలను చూడమన్నారు. కానీఅశ్వద్ధామ తను చిరంజీవిని కనక తనకు వయసు లేదనివాదించి స్పీకర్‌గా కూర్చున్నాడు.

అశ్వద్ధామ స్పీకరైతే తన శాసన సభ్యత్వానికి రాజీనామా చేస్తానని కర్ణ్ ప్రతిజ్ఞ చేశాడు. దుర్యోధన్ ఎలాగో కర్ణ్‌ని సముదాయించి ఊరుకో బెట్టాడు. డిప్యూటీ స్పీకర్‌గా శకుని కూర్చున్నాడు.

ద్వాపరయుగంలో ఎన్నికలు లేవు. ఎవరు ఏ రోజుముందు వచ్చి ఏ కుర్చీలో కూర్చుంటే అదే దక్కుడు. పాండవుల మాత్రం ఎంత పొద్దున్నే లేచినా మార్షల్స్ లోపలికి రానీరు కనుక వాళ్ళు తెల్లవారు ఝామున నిద్ర లేవడం మానేశారు.

ఈ రోజు దుర్యోధన్ చాలా ఆనందంగా ఉన్నాడు. ఇవాళ తను ప్రవేశపెట్టబోతున్న బిల్లు వల్ల దేశం మొత్తంలోజూదం ఆడే హక్కు కౌరవ పార్టీకే ఉంటుంది. వాళ్ళు ఎవర్ని ఆటకు పిలిస్తే వాళ్ళు ఆడితీరాల్సిందే. అంతే కాదు, విధిగాఓడిపోవాలి.

దుర్యోధన్ కనుసైగతోదుశ్శాసన్ లేచి బిల్లులోని ముఖ్యాంశాలు చదివాడు.

"ఇంత వరకు ఏదేశంలోనూ ప్రవేశపెట్టని అసాధారణమైన బిల్లు ఇది. రాజ్యంలోజూదం విచ్చలవిడిగా పెరిగిపోతూ, ప్రజాబాహుళ్యాన్ని వ్యసనపరులుగా మార్చేస్తోంది. దీనితో కళవళ పడిన మా అన్నగారు...అదే మన నాయకుడు దుర్యోధన్ గారు ఈ అద్భుతమైన ఆలోచన చేశారు. ఇక నుంచి కౌరవ పార్టీకి మాత్రమే జూదమాడడానికిఅర్హత వుంది. వేరెవరు ఆడినా, భారతీయ శిక్షాస్మృతి క్రింద ఆరు నెలలునుంచి రెండేళ్ళ వరకు జైలు శిక్ష, పదివేల జరిమానా చెల్లించాల్సి వుంటుంది. ఇకదీనిపై చర్చ జరిగే అవకాశం తక్కువ కనక, బిల్లును ఆమోదించినట్లు ప్రకటించాలని స్పీకర్ అశ్వద్ధామ గారినికోరుతున్నాం",

అర్జున్ లేచి నిలుచున్నాడు. గాండీవం ముందుకురికింది. ధర్మరాజు కుషన్ కుర్చీలోనుంచి లేచి వచ్చి గాండీవం అర్జున చేతినుంచి బయటకు వచ్చేయకుండా పట్టుకున్నాడు.

"శాంతం అర్జున్, శాంతం." అర్జున్ గొంతు సరిచేసుకున్నాడు. ధర్మరాజును మృదువుగాపక్కకు నెట్టి గాండీవం సంధించాడు. స్పీకర్ కాళ్ళ దగ్గర నమస్కార బాణం వేశాడు.

"స్పీకర్ గారు! మీ అనుమతి తో ఈ బిల్లు పై చర్చ ప్రారంభిస్తున్నాను. ఇది చాలా దారుణమైనబిల్లు. మనిషికి అన్నం తినేందు

కు ఆట లాడుకునేందుకు స్వేచ్ఛ ఉన్నప్పుడు అది ప్రజాస్వామ్యమౌతుంది. జూదం ఒక మోదం. దాన్ని ఆడుకునే హక్కు ప్రపంచంలో ఎవరికైనా ఉండి తీరాలి."

కర్ణ్ లేచాడు.

"అర్జున్ గారు మీరు పొరబడుతున్నారు. మీరు ప్రజాస్వామ్యాన్ని గురించి మాట్లాడుతున్నారు. మనదేశం గురించి మాట్లాడితే మరికొంత సమంజసంగా ఉంటుంది. ఇది దుర్యోధన్ స్వామ్య ప్రభుత్వం. ఆయన చెప్పినట్లు నడుచుకుంటే ఆటోమేటిక్‌గా ప్రజాస్వామ్య మౌతుంది."

అశ్వద్ధామ "ఆర్డర్, ఆర్డర్" అన్నాడు.

"మీరిద్దరు అసలు విషయం వదిలేసి ప్రజాస్వామ్యం గురించి మాట్లాడుతున్నారు. కర్ణ్ గారు, మీరు వోర్చుకోండి. అర్జున్ కానివ్వండి"

కర్ణ్ ఒక్క వుదుటున వచ్చి మైకు పట్టుకున్నాడు.

"ఈ స్పీకర్ అధికార పార్టీ వాడా? కాదా? ఎప్పుడు మల్నే వోర్చుకోమంటే వేమసహించను,దుర్యోధన్" అని అరిచాడు.

ధర్మరాజు కర్ణ్ దగ్గరికి వెళ్ళి భుజం తట్టాడు. "శాంతం కర్ణ్, శాంతం. స్పీకర్ ఏ పార్టీవాడు కానక్కర్లేదు"

దుర్యోధన్ హుంకరించాడు. "ధర్మరాజ్, నీకబుర్లు కట్టి పెట్టు. కర్ణ్‌కి బుద్ధులు చెప్పడానికి నువ్వెంతవాడివి?"

"ఏవిటోయ్ తెగ నీల్గుతున్నావు? మా అన్నమదుర్భాషలాడతావా?" భీమసేన్ అరుగుమీదనుంచి ఓ దూకు దూకి వేదిక పైకి వచ్చి కర్ణ్ చేతిలోని మైకువిరక్కొట్టేశాడు.

దుర్యోధన్ తన సింహాసనం మీద నుంచి ఓ దూకు దూకి గదను ఎత్తాడు.

గ్యాలరీలోకూర్చున్న ధృతరాష్ట్రకు ఏమి బోధపడలేదు.

"ఏమిటవుతోంది, విదుర్? ఎవరా అరువులు? ఏమిటో విరిగినట్లున్నాయి? మా దుర్యోధన క్షేమమే కదా?"

"అందరూ క్షేమమే, అన్నగారు. ఇంకెంత సేపు క్షేమంగా వుంటారో తెలియదు కాని .... చూద్దాం" విదుర్ కుతూహలంగా గేలరీ నుంచి చూస్తున్నాడు.

"ఆర్డర్... ఆర్డర్" అశ్వద్ధామ లేచి నించున్నాడు. "మిమ్మల్నందర్నీ పేరు పెట్టి పిలుస్తానంతే. సమంగా చర్చిస్తారా. అందర్నీ వెళ్ళగొట్టనా?"

కాస్సేపు అందరూ మౌనం వహించారు. నకులు డు లేచి నించున్నాడు.

"అధ్యక్షా! నాదోక సందేహం. ఈ బిల్లులో కౌరవ పక్షం వారు ఎవర్ని జూదానికి పిలిస్తే వారు తప్పక ఆడాలి, పైగా ఓడిపోవాలి అన్నారు కదా. ఓడిపోకపోతే ఏమౌతుంది?"

స్పీకర్ అశ్వద్ధామ దుశ్శాసన్ కేసి చూశాడు. "వ్యసనాల మంత్రి మీరే కదా" అన్నాడు. దుశ్శాసన్ మైకు చేత్తో పట్టుకున్నాడు.

"ఓడిపోకపోతే ఏమౌతుందంటారా? కౌరవ పార్టీ పిలవకుండా జూదమాడ్డం ఎంత నేరమో, ఆడి గెలవడం అంత నేరం. రెండింటికీ జైలు శిక్ష జరిమానా తప్పదు."

ధర్మరాజు లేచి నిలుచున్నాడు. "ఈ బిల్లు ప్రజాస్వామ్యానికే వర్తిస్తుందా? శాసనసభ్యులకుకూడానా?"

దుశ్శాసన్ గంభీరంగా నవ్వాడు.

"శాసనసభ్యులకు ఇంకా ముఖ్యంగా వర్తిస్తుంది. మీరు ప్రజా ప్రతినిధులు కదా మరి..."

అర్జున్ గాండీవం విసిరేసి ముందుకు వచ్చాడు.

"ఇది అన్యాయం. ధర్మరాజుగారి జీవించే హక్కుని మీరు కాలరాస్తు న్నారు. జూదమంటే ఆయనకెంత ప్రియమో ప్రపంచానికి తెలుసు. ఆయన వంటి ప్రజల స్వేచ్ఛను హరించే ఈ బిల్లు పాస్ కావడానికి వీల్లేదు"

అంటూ అంటూ భీమసేన్ కేసి చూశాడు. భీమసేన్ ఖాళీ కుర్చీలు రెండింటిని విసిరాడు. దుర్యోధన్‌కు ఒళ్ళు మండింది.

"నా ప్రజల ధనంతోకొన్న కుర్చీలు. విరక్కొడతావా?"

అంటూ టేబిల్‌ని భీమసేన్ మీదవిసిరాడు. మరో ఐదు నిమిషాల్లో శాసన సభ కురుక్షేత్ర భూమిగా మారింది.

"అన్నగారు...పోరు బ్రహ్మాండంగా సాగుతోంది. భీమసేన్ ఇప్పటికి నాలుగు....కదా ....కాదు ఆరుమైకులు విరక్కొట్టాడు. దుర్యోధన భీముని కొడుతున్నాడనుకోని ఇద్దరు మార్షల్స్‌ని చావ బాదాడు. వాళ్ళిద్దర్ని తక్కిన మార్షల్స్ స్ట్రెచర్ పైన తీసుకు వెళ్తున్నారు. శకుని, ధర్మరాజు ఓ మూల కుర్చుని పాచికలు ఆడుతున్నారు. ఇంకా బిల్లు పాస్ కాలేదుగా...దీపముండగానే ఇల్లు చక్క బెట్టుకోవాలని ధర్మరాజు ప్రయత్నం."

విదుర్ ధృతరాష్ట్రకి ఇస్తున్న రన్నింగ్ కామెంటరీని చూపు మందగించిన ద్రోణ్, భీష్మ, కృపాచార్య, కూడా శ్రద్ధగా వింటున్నారు.


చెవులు దద్దరిల్లేలా పాలక ప్రతి పక్షాలు చేస్తున్న రంకెలు, చేస్తున్న హింస మధ్య హఠాత్తుగా ఆరునొక్క స్థాయిలో అశరీరవాణి వినిపించింది.

"రాజ్యం లో అరాచకం ప్రబలుతోంది. పాలించవలసిన వారు పీడిస్తు న్నారు. ఈ దుస్థితిని జగన్నాధుడు చూశాడు. ఆగ్రహించాడు. ఈ క్షణం నుంచి దేశంలో రాష్ట్రపతి పాలన విధిస్తున్నట్టు శ్రీ కృష్ణ భగవాన్ ప్రకటించారు."

పాఠకులకో గమనిక :.

శ్రీ సరిత నారాయణ్ రాసిన 'అతడు + ఆమె = మనిషి' సీరియల్‌ను అనివార్య కారణాలవల్ల ప్రచురణను నిలిపివేసిన కారణంగా పాఠకులకు రచయితకు కలిగిన అసౌకర్యానికి చింతిస్తున్నాం

— ఎడిటర్



నేరంగస్థలం

—నల్లబెల్లి రంగయ్య

మరోరూపం

మనిషి ఒక వింతప్రాణి. చెడువడవడివల్ల కలిగే చెడుఫలితాలను భయంకర చావులను కళ్ళతో చూచాకకూడా వాటిని మానుకోడు. 1988 ఆగష్టు 12వ ఢిల్లీకి చెందిన పటేల్‌నగర్ బ్లాకులోని సర్వీస్ లైన్‌లో మోకాళ్ళవరకు నరకబడినమనిషి రెండుకాళ్ళు కనబడ్డాయి. పోల్తిన్ సంచిలో కట్టబడివున్న ఆ కాళ్ళు పోలీసులకు ఒక సవాల్‌గా ఎదుర య్యాయి . పటేల్‌నగర్ ఠానాపోలీస్ అధికారి, ఢిల్లీలోని ఇతర పోలీ స్ఠానాలకు ఆ వార్తతెలుపుతూ శవసంబంధిత మిగతా శరీరభాగాలు ఎక్కడయినా తమకు వెంటనే తెలుపమని కోరారు. 24 గంటలు గడి చినాకూడా ఆ శవతాలూకు సమాచారం ఎవరికీ అందలేదు.

ఆగష్టు 13వ ప్రితంపూర్, ఇవ్‌కంటాక్స్‌కాలనీనుండి ఇందర్‌సింగ్ అనువ్యక్తి, పోలీస్ఠానాకు ఫోన్‌చేసి ప్లాట్‌నెంబర్ 127లో బల్జిత్‌కార్ అనుఆవిడ మా అన్న సురేందర్‌సింగ్‌ను హత్యచేసిందని, శవాన్ని ముక్క లుముక్కలుగా నరికి ఒక పెట్టెలో పెట్టిందని, మీరు తొందరగా రండని తెలిపాడు.

"శవం కాళ్ళున్నాయా" అని అడిగాడు. ఇన్‌స్పెక్టర్ జగజీత్‌సింగ్. "కాళ్ళులేవుగాని ముక్కలుముక్కలుగా నరికిన మిగతా శరీరాంగాలున్నాయ ని" తెలిపాడు ఇంద్రజిత్‌సింగ్.

జగజీత్ ఈసంగతి తన ఉన్నతాధికారులకు తెలిపి, కానిస్టేబుల్స్‌ను తీసుకొని హత్యజరిగినచోటకి చేరుకున్నాడు. శవతాలూకు బంధువులు అక్కడ ఘోరుఘోరున ఏడుస్తున్నారు. కాని బల్జిత్ కౌర్ మాత్రం నిశ్చిం తగా ఒక మూలన కూర్చుని ఉంది. శవముక్కలన్నీ ఒక ట్రంకు పెట్టెలో ఉన్నాయి. దుర్వాసనవల్ల అందరూ ముక్కులుమూసుకొనివు న్నారు. ఇన్‌స్పెక్టర్ శవసంబంధిత ముక్కలన్నీ స్వాధీనపర్చుకుని సురేం దర్‌సింగ్ హత్యసందర్భంలో బల్జిత్‌కౌర్‌ను అరెస్టుచేశారు.

19 ఏళ్ళక్రితం, 25 యువ్వనిగా కనబడుతున్న 35 ఏళ్ళవయసు గల బల్జిత్‌సింగ్‌కౌర్ పెళ్ళి రంగులవ్యాపారంచేసే దర్యాంసింగ్‌తో జరి గింది. చిన్నవయసులో పెళ్ళికావడంవల్ల లైంగిక కోరిక మామూలుకంటే కాస్త ఎక్కువగానే ఉండేడిది. ఆరంభంలో కొన్నిరోజులు తప్పితే లైంగిక అసంతృప్తి తో బాధపడుతూ ఆమె భర్తతో ఎప్పుడూ పోట్లాడుతుండే డిది.మొత్తంపై ఆమె క్రమంగా నలుగురిపిల్లల తల్లికూడా అయింది.

సురేందర్‌సింగ్, బల్జీత్‌సింగ్ కౌర్‌కు కాస్త దూరపుబంధువు. అతడప్పుడప్పుడు వారింటికి వస్తుండేవాడు. అందంతోపాటు ధృఢంగా కూడా ఉన్నాడతడు. క్రమక్రమంగా సురేందర్, బల్జీత్‌సింగ్ కౌర్ ఒకరికొకరు దగ్గరయ్యారు. ఈ అక్రమ సంబంధం ఎన్నిరోజులుంటుంది రహస్యంగా. ఒకనాడు దర్యాంసింగ్ భార్యను మందలించాడు. కాని, ఆమె ఎదురుతిరిగింది. తన ఇష్టానుసారం నడుచుకుంటానన్నది. అతడు తలెత్తుకుతిరగ లేకపోయాడు. మరోసారి హెచ్చరించాడు. బల్జీత్‌సింగ్‌ను అపుడు అంటే అయిదేళ్ళ క్రితం ఆమె శాశ్వతంగా ధర్యాంసింగ్‌ను వదిలిపెట్టి, ప్రీతంపూర్ ఇన్‌కంటాక్స్‌కాలనీలోని 127వ నెంబర్ ఫ్లాట్‌లో మకాం పెట్టింది. నిర్భయంగా సురేందర్‌సింగ్‌తో జీవితం గడపసాగింది.

కొన్నిరోజులు హాయిగానే గడిచాయి. ఆతరువాత ఆర్థిక ఇబ్బందులు మొదలైనాయి. సురేందర్‌సింగ్, హాంకాంగ్, సింగపూర్ మొదలగు ప్రాంతాలకు వెళ్ళి ఎలక్ట్రికల్ పరికరాలుతెచ్చి చాందినీచౌక్, సదార్‌బజార్లలో మారువ్యాపారం చేస్తుండేవాడు. అతడు బల్జీత్‌సింగ్ కౌర్‌ను కూడా తన పార్ట్‌నర్‌గా చేసుకొని వ్యాపారం మొదలెట్టాడు. ఇద్దరూ చెట్టా పట్టాలేసుకొని హాంకాంగ్ మొదలగు పట్టణాలకెళ్ళి హోటల్‌లో బసచేస్తూ విలాసంగా రోజులు గడపసాగారు. ఇలా అయిదేళ్ళు గడిచిపోయాయి. తరువాత సురేందర్‌సింగ్ మరో అమ్మాయితో తిరుగుతున్నాడన్న వార్త అందిందిబల్జీత్‌సింగ్ కౌర్ కు.

'నేను నీకోసం, నా పెళ్ళిమొగణ్ణి, అయిదు కన్నెపిల్లల్ని వదిలివచ్చా. నీవు మరో అమ్మాయితో తిరిగితే మాత్రం సహించను" అని హెచ్చరించింది కౌర్ సురేందర్‌సింగ్‌ను అతని చొక్కాకొలర్ పట్టుకొని. "అబ్బే, అలాంటిదేమీలేద" ని తప్పించుకున్నాడు ఆనాడు. కాని, సురేందర్ సింగ్ ఒక అమ్మాయితో తిరగడమేకాదు, ఆమెను పెళ్ళిచేసుకోబోతున్నాడన్న చెడువార్తకూడా ఒకనాడు బల్జీత్‌కౌర్‌కు అందింది. ఆమెకానాడు ఎంతో బాధకలిగింది. భర్తను, పిల్లలను విడిచివచ్చినందుకు చింతించింది. ఆమెకు తన భవిష్యత్తు చీకటిమయంగా కనబడింది. సురేందర్‌సింగ్ చేజారిపోతున్నాడని ఖచ్చితంగా తెలుసుకుంది.

'నేనుఆఖరిసారిగా చెబుతున్నా నీవు ఆ అమ్మాయితో సంబంధం మానుకో. నేను సర్వస్వం విడిచిపెట్టి వచ్చా. నీవు మానకపోతే నేను నిన్నేమిచేస్తానో నాకే తెలియదు. నేను నిన్ను మాత్రం ఇంకెవరికీ కానివ్వను. నేను నా మరోరూపాన్ని చూపేలా నన్ను రెచ్చకొట్టకు" అని

హెచ్చరించింది బల్జీత్ కౌర్ సురేందర్‌సింగ్‌ను. ఆనాడు ఆగస్టు9.

'నేను తొందరలోవున్నా, 10న వస్తాను. అప్పుడు వివరంగా మాట్లాడుకుందాం" అని చెప్పివెళ్ళిపోయాడు సురేందర్‌సింగ్. ఆగస్టు 10న, 10 గంటలరాత్రికి సురేందర్‌సింగ్ ఒక సారాబాటిల్ పట్టుకొని బల్జీత్‌సింగ్ కౌర్ ఫ్లాట్‌కు చేరుకున్నాడు.

"డార్లింగ్, నాకీనాడు బ్లూఫిలిం చూడాలనివుంది" అని అన్నాడు సింగ్. కౌర్‌కు కూడా బ్లూఫిలింలపై మోజు ఎక్కువే. "తీసుకురా" అని అంది బల్జీత్ కౌర్ కొస్త విషపునవ్వుతో.

సురేందర్‌సింగ్ ఒక బ్లూఫిలిం, వి.సి.ఆర్ అద్దెకు తెచ్చాడు. వి.సి.ఆర్‌పై బ్లూఫిలిం వేశాడు సురేందర్. బల్జీత్‌కౌర్ సురేంధర్‌కు పెగ్‌పై పెగ్ ఇవ్వ సాగింది. ఇంతకుముందే పీకలదాకా మందుపట్టించివున్నాడు సురేందర్. కౌర్ అందించిన సారాతాగి పూర్తిగా స్పృహతప్పి పడిపోయివున్నాడు సురేందర్. ఇదే సమయమనుకుంది కౌర్. అతని రెండుతొడల్ని, రెండు కాళ్ళను కదలకుండా తాళ్ళతోకట్టేసింది. తరువాత ఒక దిండు అతని నోటిపైపెట్టి తనబలాన్నంతా పుంజుకొని గట్టిగా ఒత్తింది. సురేందర్ విలవిల కొట్టుకున్నాడు.

"స్త్రీ తనవాడని అనుకొనిన మనిషిని మరోచేతికి పోనివ్వదు. స్త్రీత్యాగ రూపాన్ని మాత్రమే లోకం చూస్తున్నది. ఆమెకు మరోరూపం కూడా ఉంది అంది. దానినే నేను ప్రదర్శిస్తున్నా" అని అంది బల్జీత్‌కౌర్ వికటంగా నవ్వుతూ.


కొన్ని క్షణాల్లోనే సురేందర్‌సింగ ప్రాణం వొదిలాడు. అయినా ఆమె కసితీరలేదు బ్లేడు తీసుకుంది. తలవెంట్రుకలు, ముక్కు, చెవులు, పెదవులు మొదలగునవి అన్నీ ఒక్కొక్కటీ కోసి అతని ఆకారం గుర్తించక చేసేసింది. మోకాళ్ళకింది రెండుకాళ్ళను గొడ్డలితో నరికింది. వాటిని పోర్టిన్‌బాగ్‌లో కట్టింది. ఇలాగే తొడలవరకు మిగతాభాగాలను నరికింది. తొడలనుండి తల భాగంవరకు రెండుముక్కలుచేసింది. వాటన్నింటినీ వేర్వేరుబ్యాగుల్లో కట్టి వాటిని ఒక ఇనుపపెట్టెలో పెట్టి ఆ రాత్రి నిశ్చింతగా నిద్రపోయింది.

ఆగస్టు 11న ఆమె త్రీవీలర్ స్కూటర్‌లో ఎవరికీ అనుమానం కలగకుండా రిపేరుకు తీసుకెళ్తున్నట్లుగా తన టీ.వీని రెండుకాళ్ళ సంచినీ అందులో పెట్టుకొని పటేల్‌నగర్‌కు వచ్చి సర్వీస్‌లైన్‌లో దాన్ని పార


వేసింది. ఆ రాత్రి అక్కడికి దగ్గరలో ఉన్న తన స్నేహితురాలింట్లో గడిపింది. ఒక్కొక్క పంచీ తీసుకెళ్ళి, ఏర్పడకుండా; అక్కడక్కడ పార వేయాలన్నదే ఆమె ప్లాన్. కానీ, కాళ్ళసంచీ పారేయగానే ఆమెలోని ధైర్యం సన్నగిల్లింది. పోలీసులు పట్టుకుంటారని భయపడింది. 13వ తేదీ వరకు ఆమె తనింటికి పోలేదు. ఆ రాత్రి చీకటివేళ ఇల్లు చేరుకొని, ఏమిచేయాలో తోచక శవముక్కలన్నీ కుమిలి దుర్వాసనతో ఉన్నందున ఆ గదికి తాళంవేసి మరోగదిలోకి వెళ్ళి గడియవేసుకొని ఎంచక్కా నిద్రపోయింది.

సురేందర్ 13వ తేదీవరకు కూడా ఇంటికిరానందున కుటుంబ సభ్యులంతా భయపడ్డారు. ఇంద్రసింగ్‌కు తన అన్న బల్జీత్‌కౌర్ ఇంటికి పోయినది. తెలుసుకావున, అతడు హుటాహుటిగా ఆమె ఇంటికి వెళ్ళ తలుపు తట్టాడు. కౌర్ తలుపులుతెరిచి భయంతో వణకసాగింది. "మా అన్నయ్య ఏడి" అని అడిగాడు ఇంద్రసింగ్.

"నీవు రావడంవల్ల నాకు కొస్త ధైర్యంవచ్చింది. మొన్నరాత్రి మీ అన్నయ్య తనతోపాటు ఎవరినో తీసుకొచ్చారు. వాళిద్దరూ బాగాతాగారు. పోట్లాడుకున్నారు. కొత్తగా వచ్చినవ్యక్తి మీ అన్నయ్యను చంపాడు. శవంపడివుంది. దాన్ని అవతల పారేయ్ లేదా..." అని మరేమో చెప్పబోయింది కౌర్. కాని, ఇంద్రసింగ్ లోనికెళ్ళాడు. శవముక్కల్ని చూశాడు. అన్న వేలివుంగ రాన్ని గుర్తించాడు. కొస్త కోపంగా గద్దించి అడగ్గా, జరిగిన విషయాన్ని దాచకుండా చెప్పేసింది. ఇంద్రసింగ వెంటనే పోలీసులకురిపోర్ట్ ఇచ్చాడు. పోలీసులు అరెస్టుచేసి, కోర్టులో కేసుపెట్టారు. ఆమెను జైలుకు పంపారు.



యామినీ పద వ్యూహం - 27




పాఠకులకో గమనిక :

'పదవ్యూహం - 26'కు సం ... పాఠకుల నుంచి ఎంట్రీలు సకాలంలో ఛూకు అందని కారణంగా విజేతల లిస్టును ... యించ లేకపోతున్నాం. వచ్చే నెల 29 పదవ్యూహం 27 విజేతలతో పాటు ప్రచురిస్తాం.

– ఎడిటర్.

అడ్డం


1. సంతోషము (6)
5. బ్రాహ్మణ సంబంధం (2)
7. జనకుడికి తన యజ్ఞ భూమిలో దొరికింది. (3).
8. ఏడుపు (4)
10. ఓమము (2)
11. రాక్షసుల చోటు.
14. శివుడు.
15. ఇదీ తోకా లేకపోతే దండుగ (2)
17. వారిని వీరు చేసేది. (4).
19. విషయం చెప్పడానికి పిలుపు (3)
21. శాసనం అమలు జరగకుండా (2)
22. సహకార ముద్రేకాని శాశ్వత బంధం (6).





నిలువు

1. తత్సంబంధమైన (3)
2. అచ్చయింది. (4)
3. ఒక రచయిత్రి (2)
4. మామిడికాయ పప్పుకు మంచి కాంబినేషన్ (5).
6. అణచిపెట్టడం (5).
9. పగటిది (2).
12. చివరికి మనం వీటికి నిచ్చెనలతో ఎక్కాలిట. (5).
13. పాట తిరగేస్తే తంచనుగా వచ్చేస్తుంది. (5).
15. ఆత్రుత (4).
16. అగ్ని ప్రవాహం (2)
18. కూడిక (3)
20. మనదాంట్లో పేక ముక్క (2).



ఉత్తమ అబద్ధాల పోటీ

మొదటి ఉత్తమ అబద్ధం

ఎన్టీఆర్ 'విశ్వామిత్ర'ను 'వ్యూ' చేసిన విధానం విశిష్టమైనది.

– నాగ భైరవ కోటేశ్వర రావు.
(జ్యోతిచిత్ర 23 - 6 - 89)
– ఎ.వి.పార్వతీశం

రెండో ఉత్తమ అబద్ధం

ప్రపంచపు ఎనిమిదవ వింత
కాంగ్రెస్ (ఐ).

– ఆ పార్టీ కార్యదర్శి
వి.ఎన్.గాడ్గిల్
డక్కన్ క్రానికల్. ఏప్రిల్ 30.
– డి.వి.విజయ భాస్కర్.

మూడో ఉత్తమ అబద్ధం 'హైదరాబాద్'

నా పెళ్ళయితేనే గాని పుకార్లు ఆగవేమో.

– క్రికెటర్ రవిశాస్త్రి
(ఈనాడు 19 - 5 - 89
కె.సన్నీ, అనకాపల్లి.

నాలుగో ఉత్తమ అబద్ధం :.

మా చిత్రాల కెప్పుడూ గిల్టు నగలు వాడం. వెండి, బంగారు నగలే వాడతాం.

– ఎన్టీఆర్ (ఈనాడు - 4 - 6 - 89)
బొబ్బిలి శ్రీనివాసరావు.
ద్రాక్షారామం.

ఇది సంగం బండ జగన్నాథ రెడ్డి కథ



దేవుడు

దొంగ సన్యాసులున్నట్టే దొంగ వైద్యులూ ఉంటారు. దొంగ వ్యక్తులున్నట్టే దొంగ వ్యక్తిత్వమూ ఉంటాయి. ఆ వ్యక్తిత్వం వెనక ఓ అసలు కథ.

డాక్టర్ ప్రభంజన్. ఆ పేరు వినని వారు ఆంధ్ర దేశంలో లేనే లేరు. అతడు ఎం.డి. చేసి విదేశాలలో సెక్స్ సైకాలజీ ప్రత్యేక కోర్సులో అపార ప్రావీణ్యతను సమకూర్చుకొని వచ్చి గత పదిహేనేళ్ళుగా నగరంలోని కాచిగూడాలో ప్రయివేటు ఆసుపత్రి నడుపుతూ యావదాంధ్ర ప్రజలచేత ఆప్తుడుగా – ఆరాధ్యుడుగా కొనియాడబడుతున్నాడు.

ఎన్నో పత్రికలు ఆయన చేత పాఠకులకు ఉచిత సలహా లందింపజేసి తమ సర్క్యులేషన్లు పెంచుకుంటున్నాయి. అతడికంతటి క్రేజ్ పెరగడానికి ప్రబల కారణం అతడు కేవలం దాంపత్య జీవనానికి సంబంధించిన సమస్యలు తీర్చడమే కావచ్చు. అతడు కీర్తితో బాటు డబ్బును కూడా దండిగానే వెనకేసుకున్నాడు.

నగరంలోని నకిలీ సెక్స్ స్పెషలిస్టులకు అతడంటే ఎంతో కోపం కానీ అందుకు కారణం అతడు సెక్స్ భయాందోళనల గూర్చి పత్రికల్లో సరళమైన భాషలో అరటి పండు వలచి అరచేత పెట్టినట్టు వివరిస్తుంటాడు. అందువల్ల యువత అమాయకత్వాన్ని ఆసరా చేసుకొని దోచుకొనే వారికి అతడంటే హడల్. ఎనలేని జలస్.

అతడి సమతా క్లినిక్ నూనూగు మీసాల యువకుల నుండి సెక్స్ పటుత్వం సన్నగిల్లిన వయోవృద్ధుల వరకూ వస్తుంటారు. అరమరికలు లేకుండా నిస్సంకోచంగా తమ తమ సెక్స్ లోపాలను డాక్టర్‌తో చెప్పుకునే జంటలతో అతని ఆసుపత్రి సదా కలకలలాడుతుంటుంది.

ప్రభంజన చికిత్స మానసికంగానే అధికంగా ఉంటుంది. ఎందుకంటే శృంగార

ఎవరి మనసులో ఉప్పొంగుతుంది. కాబట్టి శారీరకంగా దానికంత ప్రాధాన్యత లేదని అతడి థియరీ. అతడి చెంతకొచ్చి అతని మాటలు, సలహాలు విని స్వాంతన చేకూరినవారు వందలు. వేలైతే అతడు రచనల ద్వారా ప్రభావితం చెందేశారు. లక్షోపలక్షలు.

ఏబదేళ్ళు పైబడ్డా సదా చెరగని చిరునగవుతో పసిపాపలా ప్రసన్నంగా అగుపిస్తుండడి మోము అందుకే అతడి మిత్రులు, అభిమానులూ అతడిది బేబీ ఫేస్ అంటుంటారు. తన విశాలమైన ఏ.సి.గదిలో అతడు కూచొని ఉండగా అతడి దగ్గరి కొచ్చేవారికి అతడు హితుడిలా, వైద్యుడిలా, దేవుడిలా అగుపిస్తుంటాడట.

ఎప్పటిలా ఏడు గంటలకల్లా ఎర్రటి మారుతిలో రివ్వున వచ్చి కారును పెట్లో పార్కు చేసి కుర్రవాడిలా తాళం చెవి తిప్పుతూ మెట్లు గెంతుతూ వస్తున్న వాడల్లా అల్లంత దూరం నుంచే తన కోసం ఎదురు చూస్తున్న యువ జంటను చూసి చిరునవ్వు చిందిస్తూ 'బావున్నారా' అంటూ ఆప్యాయంగా పలకరించాడు డాక్టర్ ప్రభంజన్.

ఆ యువతీ యువకులు లేచి భక్తితో నైమోడ్చి 'మీ దయవల్ల మేము క్షేమంగానే ఉన్నాం సార్' బృంద గానంలా ! ఒకేసారి పలికారు యుగళంతో.

'రండి లోపలికి' కర్టెను తొలగించుకొంటూ తన గదిలో అడుగుపెట్టాడు ప్రభంజన్.

ఆయన జంట ! డాక్టరు గదిలోకి వెళ్ళగానే చేతులు కట్టుకు నుంచున్న ఆ ఇద్దరు మళ్ళీ స్టూలుపై కూర్చుండిపోయారు. వచ్చిన వారిని వరుస క్రమంలో పంపడం అతని విధి.

ప్రభంజన్ కూర్చోండన్నట్లు ఎదురుగా ఉన్న సీట్లకేసి చేయి చూపగానే ఇద్దరూ కూర్చున్నారు.

వారి కెదురుగా ఉన్న డాక్టర్ 'చెప్పండి ప్రాబ్లమ్స్ ఏమి లేవుగా ప్రశ్నించాడు.

'నో ప్రాబ్లమ్ సర్! మీరేమా దైవం. పెళ్ళయి పది నెలలైనా దాంపత్య సుఖానికి నోచుకోని మాకు మీ థెరపీ వల్ల ప్రతి రాత్రి తొలి రాత్రిగానే హాయిగా గడిచిపోతుంది..." జవాబిచ్చాడు. యువకుడు.

ఆ యువతి కూడా అక్కడకు లోగా భర్తతోపాటు వచ్చి తమస్యలను అరమరికలు లేకుండా చర్చించుకొన్నందుకు డాక్టర్ మూడో వ్యక్తి అనే భావన లేకుండా అదురు బెదురు లేక నూచుంది.

'నేను దైవాన్ని కాదు. దైవాంశ సంభూతుణ్ణి అసలేకాదు. నేను - వైద్య విద్యను పదుగురి మేలు కొరకు వాడుతు చేస్తున్నానంతే ! అందుకే మన దేశంలో కూడా విదేశాలలోలా విద్యతోబాటు సెక్స్‌ను కూడా పాఠ్యాంశంగా బోధిస్తే సెక్స్‌పట్ల ప్రజలకు అంధ విశ్వాసాలు సమూలంగా తొలగిపోతాయని నా అభిప్రాయం."

'మీరొప్పుకోక పోయినా గాఢాంధకారంలో మగ్గిన మా జీవితాలకు వెలుగు రేఖను ప్రసాదించిన మీరే మా దైవం' అంది యువతి ఆనందాతిరేకం పుట్టపడగా

యువకుడు జేబులో నుంచి 20 వంద రూపాయల రూపాయల కాగితాలను తీసి టేబిల్ పై వుంచి 'మా చిరు కానుకను స్వీకరించండి సార్" అన్నాడు కృతజ్ఞతా భావం నిండిన నేత్రాలతో --

తన దగ్గరకు వచ్చే పేషంట్లకు ట్రీట్మెంట్ పూర్తి అయిన తర్వాతే ఫీజు తీసుకోవడం డాక్టరు నిబంధన. ఆ నిబంధనను తప్పక అమలు జరుపుతుంటాడు. అందువల్ల వలన అడగక పోయినా వారు ఫీజు అడక్కుండానే ముట్టజెప్పుతుంటారు. అంతే కాదు, సారహీనమైన తమ జీవితాన్ని ఆరాధ్య పరమార్థాన్ని ప్రసాదించాడు కాబట్టి ఆ ఫీజు వారికి భారమనిపించదు. పైగా చాలా మంది కానుకలు కూడా ఇస్తుంటారు. అతడు చెంతకొస్తుంటారు.

టేబిల్ పైనున్న కాగితాలను ... ఏమి

కోకుండానే అందులోకి తోసి మూశాడు డాక్టర్ ప్రభంజన్.

ఆ దంపతులిద్దరూ వెళ్ళొస్తా మన్నట్టు సెలవివ్వమన్నట్లు -- లేచి చేతులు జోడించి నిలుచున్నారు.

"మంచిది వెళ్ళి రండి ఇక మీదట మీకు ప్రతీ రాత్రి తీయని రాత్రిగానే ఉంటుంది లెండి. మీకేమైన సమస్యలెదురైతే ఉత్తరం రాయండి. రిప్లయి రాస్తాను లేదా వీలుంటే అప్పుడప్పుడూ కనిపిస్తుండండి."

కుడి చేతిని పైకెత్తి అభయమిస్తున్న ధోరణిలో ఆశీర్వదిస్తున్న రీతిలో వెలువడిన అతడి మాటలు వారికెంతో సంతృప్తి నిచ్చాయి.

మరోసారి నమస్కరించి వెళ్ళిపోయారా దంపతులు.

వెళ్ళిపోయిన ఆ దంపతుల సమస్య వారికెంతో క్లిష్టమైనది. కానీ, డాక్టరు ప్రభంజనానికెంతో తేలికైనది. వివాహమై దాదాపు సంవత్సరం కావస్తున్నా శోభనం రాత్రి మొదలు వారికి సుఖ సంగమమే జరుగ లేదట. అన్య మనస్కంతో, విపరీత భయాందోళనలతో తల్లడిల్లి ఆ అమ్మాయి కలవడానికి భయపడి సహకరించలేక కడుతీయనైన వారి తొలిరేయి ఆ అమ్మాయి కన్నీటి ధారలతోనే తెల్లారింది. కొంత కాలానికైనా తమ కలయిక మధురంగా ఉంటుందేమోనని ఎదురు చూసినా ఫలితం లేకపోయింది.

అతడు సమీపించగానే ఆమె నిలువెల్లా వణికేది. అదో నరకంగా భావించేది. ఇక వేసారిన ఆ యువకుడు డాక్టర్ ప్రభంజన్ దగ్గరకు. భార్యతో వచ్చాడు. అంతా విని ప్రభంజన్ వారికి పవిత్రమైన సృష్టి కార్యానికి భయాలు, సమస్యలు ప్రక్కన పెట్టి సిద్ధం కావాలని బాధకు ఉపశమనమైన మార్గం చెప్పి పంపాడు. అంతే వారికిపుడు ప్రతీ రాత్రి మధుర రాత్రే. ప్రతి కలయిక సుఖ ప్రదం. మధుర రాత్రి మధురం భర్త సమీపిస్తే ఆమె పూర్వంలా నిలువెల్ల వణికిపోదు. సరిగదా



టాప్ !కు చేరాలనుకుంటున్న దీప్తి.

దీప్తి నావల్ ప్రతాప్ ద్వారా పైతే చేసుకుంది కానీ ఇప్పుడు బాధపడుతున్నట్లు కనిపిస్తున్నది. ప్రతాప్ రూ తనకోసమైనా సినిమాలు తీస్తాడనీ, తనను తారస్థాయికి చేరుస్తాడనీ అనుకుంది దీప్తి.

కానీ అలా ఏమాత్రం జరగలేదు. ఇప్పుడు ప్రతాప్ రూ పేరు వినబడటం లేదు. దీప్తి పూర్తిగా తెర మరుగై పోయింది. దీప్తి ఆశలన్నీ అడియాసలై పోయాయి.

ఇప్పుడు దీప్తి మరో తగిన భర్త వేటలో ఉంది. తనను తారస్థాయికి తీసుకు వెళ్ళే భర్త కావాలని కోరుకుంటున్నది.

ఈ విషయంలో ఈ మధ్యే ఒకాయన హాస్యోక్తి ని వదిలాడు.

దీప్తి టాప్‌కు చేర వచ్చును. బొంబాయిలోని ఓ బిల్డర్‌ను పెళ్ళి చేసుకుంటే ఎత్తయిన భవనమొకటి కట్టించి అందులోని పై అంతస్తును ఈవిడకు కేటాయిస్తే దీప్తి అపుడు టాప్‌కు చేరుకుంటుంది ! ఇంకా టాప్‌కు చేరాలనుకుంటేపై అంతస్తు కప్పు మీదికెళ్తే సరి !

--- ఎ వినాథ్

అనిర్వచనీయమైన ఆనందం కలిగి గాలిలో తేయాడుతుంటుంది. అందుకే తనను దైవంగా భావించి ప్రస్తుతానికి రెండు వేలు సమర్పించుకుని వెళ్ళారు.

టేబిల్ పై ఇన్విటేషన్ కార్డు అగుపించగానే అతడి ఆలోచనలకు అడ్డుతెర పడింది. ఆ సాయంకాలం నాలుగు గంటలకు సామూహికంగా రవీంద్ర భారతిలో జరిగే కులాంతర వివాహాలకు ముఖ్య అతిధిగా తను ఆహ్వానింపబడ్డాడు. ఈవినింగ్ తొందరగానే ఆస్పత్రి నుండి వెళ్ళిపోవాలనుకున్నాడు.

లోపలకు మరోజంట రావడంతో వారిని మందస్మిత వదనంతో ఆహ్వానిస్తూ విధినిర్వహణలో లీనమైపోయాడు.

* * *

ఆదర్శ వివాహాలకు వెళ్ళి రాత్రి ఎనిమిది గంటలకు ఇల్లు చేరుకొన్న డాక్టర్ ప్రభంజనం మనసెంతో హాయిగా ఉంది. కార్యక్రమానికి అధ్యక్షత వహించినా సాంఘిక సంక్షేమ మంత్రి కార్యక్రమ నిర్వాహకులైన సంఘ సేవకులు తమ తమ ప్రసంగాలలో తనను విను వీధి కెగరేశారు ఎందరో అజ్ఞానం వల్ల, అమాయకత్వం వల్ల తమ దాంపత్య జీవితాలను బాధామయం చేసుకుంటూంటే సైకో థెరపీ ద్వారా వారి జీవితాలలో వెలుగు నింపే డాక్టర్ ప్రభంజన్ ఆశీర్వచనాలతో మీ వివాహాలు నిర్వాహకులు జరుప తలపెట్టాడు. నిజంగా ఈ కొత్త దంపతుల అదృష్టమనే చెప్పాలి. వారి అభినందనలతో మీ వైవాహిక జీవనం అమర సుఖాలతో తేలియాడుతుందని చెప్పడానికి నేనేమీ సాహసం చెయ్యక్కరలేదు అని మంత్రిగారు చెప్పిన మాటలు తనకు పదే పదే జ్ఞప్తికి వస్తున్నాయి.

నౌకరు తెచ్చిన కాఫీని అందుకుంటూ 'అమ్మాయి ఏది ?' ప్రశ్నించాడు.

'ఏమో బాబూ ఉదయం టిఫిన్ చేసి స్నేహితులదగ్గరకెళ్ళొస్తానని చెప్పి వెళ్ళింది. ఇంత దాకా రాలెదు." అంటూ ఇంట్లో కెళ్ళిపోయాడు నౌకర్.



మరో మౌన పోరాటం

ఆ మధ్య ఒరిస్సాలో ప్రేమించినవాడు తిరస్కరిస్తే ఏడాదిపాటు 'సతి' ఆగ్రహం చేపట్టి, తన పంతం నెగ్గించుకున్న 'సబిత' కథ ఇంకా మనం మరచిపోలేదు. ఆ 'సబిత' కథ ఆధారంగా 'మౌనపోరాటం' చిత్రం కూడా వచ్చిన విషయం పాఠకులకు తెలిసిందే.

అలాంటిదే మరోకథ ఒరిస్సాలోని కటక్‌లో మళ్ళీ పునరావృతమయ్యింది. కటక్‌కు చెందిన ఇరవై రెండేళ్ళ రేణు బాలకు సంతోష్ అనే కుర్రాడికి 1987 జూన్ 5న పెళ్ళయింది. పెళ్ళయిన రేణు బాలకు అత్తింట అడుగు పెట్టే అవకాశం రాలేదు. దానిక్కారణం వరకట్నం పాతికవేల్ని కట్నమిస్తేనేగాని రేణుబాల సంసారం సాగదు. ఆ కట్నమివ్వడానికి రేణు బాలకు తండ్రి లేడు. ఆదుకునే నా అన్నవారు లేరు.

పెళ్ళయ్యాక మళ్ళీ వస్తానని ఇంటికి వెళ్ళిన సంతోష్ మళ్ళీ రాలేదు. అదే కాకుండా అతడు వేరే అమ్మాయిని మళ్ళీ పెళ్ళి చేసుకున్నాడన్న వార్త కు రేణుబాల హృదయం ముక్కలయింది. సంతోష్, అతని కొత్త భార్య ఎక్కడున్నారో తెలియదు. కానీ తెలిసిన సంతోష్ తల్లిదండ్రుల ఇంటి ఎదుట రేణుబాల 'ధర్నా' మొదలెట్టింది. నీకు న్యాయం చేస్తామని పోలీసులు చెప్పినా ఆమె ఆ మాటల్ని పట్టించుకోలేదు. ఆమెను చూడడానికి తండోపతండాలుగా మన జనం... మామూలే.

జ్యోతి కోసం
చావా శివకోటి
ప్రత్యేకంగా రాస్తున్న
సీరియల్
వివరాలు
వచ్చేసంచికలో

తల్లి లేని ఏకైక కూతురు మమతను అల్లారు ముద్దుగా పెంచాడు తను. ఆడ మగ స్నేహితుల వెంబడి షికార్లు కొడుతూ అర్ధరాత్రి ఇల్లు చేరినా ఏమీ అనబోడు. పైగా అది అతడికి కల్చరు. డిగ్రీ ఫైనల్ చదువుతున్న తన కూతురుకు పరిపూర్ణమైన స్వేచ్ఛ నిచ్చాడు.

ఖాళీ కప్పును టీపాయ్ మీద పెడుతున్న ప్రభంజన్ ఎదురుగా కనిపించిన దృశ్యాన్ని చూసి నిర్ఘాంత పోయాడు.

ఆగ్రహంతో ఊగిపోయాడు.

ఎంత నిగ్రహించుకోవాలనుకొన్నా కోపాన్ని నిగ్రహించుకోలేకపోతున్నాడు.

తండ్రి మోములో మారుతున్న రంగులకు మమత ఆశ్చర్యపోయినా ముందుకు వచ్చి 'డాడీ మమ్మ ఆశీర్వదించండి' అంటూ తన తోటమాలి కొడుకు రవితో బాటు మెళ్ళో పూలమాలలు వేసుకొని ముందుకు వచ్చింది.

"ఛీ.... అక్కడే ఆగు" దాదాపు అరచినంత పని చేసాడు.

మంచి మనసుతో తమను అర్థం చేసుకొని ఆశీర్వదిస్తాడనుకొన్న తండ్రి నిప్పులు గ్రక్కడంతో నివ్వెర పోయింది మమత. అలా తండ్రి తనను గానీ మరెవరినిగానీ కోప్పడడం చూచి ఎరుగదు. అది కలలోనైనా జరగని సంఘటన ఆమెకది అనూహ్యం.

డాక్టర్ ప్రభంజన్ తన స్టేటస్‌కు తగిన సంబంధాన్ని కూతురికోసం చూసే వుంచాడు. అబ్బాయి స్టేట్‌లో ప్రొఫెసర్ అతడికి కూడా అది ఊహించిన సంఘటనే అందుకే అంతగా చలించిపోయాడు.

"అమ్మను పోగొట్టుకున్న నన్ను ముద్దు మురిపాలతో పెంచి కోరినదే తడవుగా అన్ని సమకూర్చిన మీరు నేను కోరి ఆదర్శ వివాహం చేసుకుని ఇంటికి వస్తే కొంపలంటుకున్నట్టు కేకలు వేస్తారెం ?."

"నువ్వు కోరితే ఇప్పించడానికి ఇదేం విదేశీ కారా ? డైమండ్ నెక్లెసా ? నువ్వు వలచావని తోటమాలితో నన్ను వియ్యమంద మంటావా ? వాడి అంతస్తేమిటి మన అంతస్తేమిటి ఆ పూలమాలలు తెంచి ఇలారా ? వాడి ముఖాన

లక్ష రూపాయలు కొట్టి ఈ వ్యవహార మెక్కడా ప్రాకకుండా చేసి స్టేట్‌లో ఉన్న ప్రొఫెసర్‌తో నీ వివాహం జరిపిస్తా !"

"అవు డాడీ! ఇలాంటి దేదైనా జరుగుతుందనే నీకు చెప్పకయే ఆదర్శ వివాహం చేసుకొచ్చా. అమెరికా అల్లుడు నీకు దొరికేదు కానీ నాకు తోటమాలి అప్పన్న కొడుకు మనసున్న రవియె తోడూ నీడా అన్నీ.. త్రికరణ శుద్ధిగా అతడే నా భర్త. లక్షలాది అభిమానుల హృదయాలలో ఎంతో విశాల భావాల వాడిగా ముద్ర వేసుకొన్న నీవు ఇంత సంకుచిత మనస్కుడివా? పత్రికల్లో సమాధానాలిస్తూ ఎందరో గొప్పింటి అమ్మాయిలు అనుకోకుండా నేను మా ఎదురింటి పేదబ్బాయి ఆకర్షణలో పడ్డాను. అతడు నాకు శారీరకంగా ఎంతో తృప్తినిస్తున్నాడు. మా ఇంట్లో వాళ్ళ నెదిరించి అతడిని పెళ్ళాడాలనుకుంటున్న నాకు మీకు సలహా ఏమిటంటే— లైంగిక తృప్తి అనేది దైవికమని ధైర్యంగా నిరభ్యంతరంగా అతడిని పెళ్ళాడి సుఖించమని జవాబులిస్తున్న నువ్వే ఇలా....

అంతేకాదు కొందరు కన్యలు, వితంతువులు కోరికలను ఆపుకోలేక శారీరక తృష్ణ తీర్చుకోవాలనిపిస్తుందని రాస్తే – శారీరక వాంఛ తీర్చుకోవటంలో తప్పు లేదని అది శరీర ధర్మమని నీతులు చెప్పే నువ్వే కన్న కూతురు కోరికట్టుకుంటుంటే అడ్డుతగులు తున్నావా?

మధ్యలో రౌద్రంతో అడ్డుకొని 'అవు నీ ఉపన్యాసం ప్రసంగం పిల్ల కాకివి నీకేం తెలుసు'. డబ్బు హోదాల విలువలు అవి లేనిదే సమాజంలో గుర్తింపు ఉండదు. జీవనం సాఫీగా గడవదు. నా మాట విని ఆ పూమాల విసిరి ఇంట్లోకి రా! మిగతా కథ నేను చూసుకుంటా' అన్నాడు.

"నాన్నా! ఇన్నాళ్ళు నేను నీ ఉపన్యాసాలలాగే నువ్వు సంఘ సంస్కరణాభిలాషివని, గొప్ప వ్యక్తివని, మేధావివనే అనుకున్నాను.

నీ ముసుగు బయట పెట్టి ప్రజలకు నీపై గల భ్రమ తొలగిస్తా నీ పేరెత్తితేనే వాడు బెదిరించుకునేలా చేస్తా. నీ పాపపంకిలమైన డబ్బులో నాకు చిల్లి గవ్వ కూడా అక్కరలేదు. పద రవీ ఇంకా ఇక్కడ ఒక్క క్షణం కూడా ఉండడానికి వీల్లేదు." అని రవి చేతిని తన చేతుల్లోకి తీసుకుంది.

"ఒరే రాస్కెల్ నా ఉప్పుతిని నాకే ఉపద్రవం తలపెడతావ్రా ఉండు నీ అంతు తేలుస్తా" పళ్ళు పటపటా కొరుకుతూ ఫోన్ వైపు నడిచాడు.

"చూడండి డాక్టరుగారూ అనవసరంగా అరచి బి.పి. తెచ్చుకోకండి. మీరు పోలీసులకు ఫోన్ చేసినా ఫలితం శూన్యం మీ అమ్మాయి పుట్టినరోజు మొన్నే. అంటే మొన్నటికే ఆమె మైనారిటీ తీరి 18 సంవత్సరాలు నిండాయి. ఇక ఆఖరున నా మాట కూడా ఆలకించండి. మీ అమ్మాయి బోయ్ ఫ్రెండ్సు వెంట తిరిగితే అదో కల్చర్. రాత్రులు ఇంటికి రాకుండా తనకు నచ్చిన పేదవారితోనైనా ధనవంతుడితో నైనా గడిపినా మీకేమభ్యంతరం లేదు. పైగా అది నవ నాగరీకం అని సరిపెట్టుకుంటావు. కానీ పెళ్ళి మాత్రం నీ హోదాకు తగిన వారితోనే జరగాలంటావు. అయితే అది నీకు ఆదర్శం కావచ్చు. నా దృష్టిలో నీచాతి నీచం. నేను మీ అమ్మాయిని నీ డబ్బు చూసి ప్రేమించలేదు. నా శక్తితోనే నా భార్యను పోషించుకోగల సత్తా నాకుంది. మా స్వచ్ఛమైన ఆదర్శంతో నీ పాప సొమ్ము నాశించకుండా జీవిస్తాం నీకు నీ ఆదర్శానికి గుడ్‌బై -- వస్తాం. – అన్నట్టు మరిచాను మేం మళ్ళీ నీ గుమ్మమే తొక్కం. ఆవేశంతో అంటూ మమత భుజంపై చేయి వేసి నడిపించుకుంటూ కదిలాడు.

ఈ విషయం తెలుసుకున్న సకల డాక్టర్ల బృందం ఆనందంగా విందు చేసుకున్నారు.

ఈ షాక్ నుండి తేరుకోలేక డాక్టర్ ప్రభంజన్ జీవితంలో తొలిసారిగా మందు నాశ్రయించాడు.

తోటమాలి అప్పన్న పూరింట్లో మమత రవి గాఢ పరిష్వంగంలో ఉన్నారు ●

పావురాలు

సరికొత్త సీరియల్ గురించి :

ఎన్నో కథల్లోనూ.... నవలల్లోనూ క్షుద్ర శక్తుల గురించి అనేకమంది రచయిత(త్రు)లు అనేక విధాలుగా రాయడం చదివాను. కానీ 'బ్లూ మూన్' లోని చిత్రమైన శైలి చాలా బాగుంది. సన్నివేశాలు చాలా బాగున్నాయి. సహజమైన భాష, సహజమైన 'కల్పన' ఉత్కంఠ భరితంగా ఉంది. కీపిట్ అప్.

— రాజేంద్ర ప్రసాద్
సినీమా ప్రొడ్యూసర్

దెయ్యాలు భూతాలు గురించి కట్టు కథలు కాకుండా 'అవాహన'ను అనుభూతిలోకి తెచ్చిన 'బ్లూమూన్' ప్రారంభం సూపర్బ్ నేటి యువతరానికి కావలసిన సీరియల్ అందిస్తున్న 'జ్యోతి' గెటప్ చాలా బాగుంది. ముఖ్యంగా ముఖ చిత్రం – జ్యోతి వార పత్రిక కోసం ఎదురు చూస్తున్నాం.

–కె.రమణీమణి
రాజమండ్రి.

చప్పగా, డల్‌గా ఉన్న సీరియల్స్ ప్రపంచంలో 'బ్లూమూన్' సీరియలే కాకుండా, పేరు గూడా ఎట్రాక్టివ్‌గా ఉంది. కృత్రిమత లేని భాష, హత్తుకునే దృశ్యాలు.... ఫెంటాస్టిక్.... రచయిత అందివ్వబోయే 'దెయ్యాల కథల' గురించి ఎదురు చూస్తున్నాం.

— వి.ఆనంద మోహన్
గుణదల, విజయవాడ

'బ్లూ ఫిలిమ్' రచయిత 'బ్లూ మూన్' ప్రారంభం చాలా చాలా బావుంది. సీరియల్‌కు 'జ్యోతి' ఇచ్చిన గెటప్ చాలా బావుంది. ఈ తరం పాఠకులకు ఏం కావాలో దాన్ని వినూత్నంగా అందిస్తున్న మారిన 'జ్యోతి'కి, జ్యోతి సంపాదకులకు మా అభినందనలు.

– వి.వారిజ, వి.నీరజ
ఏలూరు.

'బ్లూ మూన్' సీరియల్ ప్రారంభం చదివి 'షాక్' అయ్యాం. 'సెక్స్'ను భయంకరంగా, భీభత్సంగా వర్ణించాల్సిన సంఘటనలు ఉన్నా, ఏమాత్రం సంశయనం కోల్పోకుండా, అతి నిగ్రహంగా కథకు ఏ మాత్రం వర్ణించాలో ఆ మాత్రం వర్ణించి, భాష ద్వారా, భావం ద్వారా, శైలి ద్వారా, శిల్పం ద్వారా మమ్మల్ని ఆకట్టుకున్న మరో సెన్సేషనల్ రైటర్ శ్రీ దంతూరి పండరీనాథ్‌కు, ఆయనను పాఠకులకు అందించిన 'జ్యోతి' ఎడిటర్‌గారికి మా వందనాలు.

– డి.అనూరాధ, ఎమ్.ఆనందిని
డి.అరుణ.ఎమ్.కమల
సోల్జర్ పేట, విశాఖ.



'బ్లూ మూన్' చాలా బాగుంది. రచయిత శ్రీ దంతూరి పండరీనాథ్‌గారి చేత 'ముఖాముఖి' ఏర్పాటు చేయమని 'జ్యోతి' ఎడిటర్‌గారికి విజ్ఞప్తి చేస్తున్నాం.

—కె.వీరినాయుడు
అనకాపల్లి.

బ్లూమూన్ సీరియల్ ప్రారంభం సూపర్బ్ ఆ రచయిత చెప్పబోయే కథలకోసం వెయ్యి కళ్ళతో ఎదురుచూస్తున్నాం.

— ఎమ్.జగన్నాధ రెడ్డి
కర్నూల్.

'జ్యోతి వార పత్రిక'

జూన్ నెల 'జ్యోతి' మాసపత్రికతోపాటు అందించిన 'వీక్లీ' సర్వే షోల్డర్ పత్రికా ప్రపంచంలో ఒక కొత్త ఆలోచన. 'జ్యోతి' వీక్లీ నిర్వహణలో పాఠకులకు కూడా భాగస్వామ్యం చేస్తూ వారి అభిప్రాయాల్ని ఆహ్వానించాం పాఠకుల పై జ్యోతికున్న గౌరవానికి కృతజ్ఞతలు.

— పి.రఘురామయ్య
గుంటూరు.

'జ్యోతి' సంస్థ నుంచీ, 'జ్యోతి' వీక్లీ రావడం అనే వార్త వినగానే చాలా ఆశ్చర్యంతోపాటు ఆనందం కూడా కలిగింది. పాఠకుల అభిప్రాయాలు కోరుతూ నిర్వహించిన కలర్ 'సర్వే' అద్భుతం. కొత్త పత్రికకు కొత్త ఎడిటర్‌కు శుభాహ్వానం.

— పి.అరుంధతి.
మార్కాపురం.

ఉత్తమ కథ గురించి....

జూన్ సంచికలో చలసాని ఎంపిక చేసిన 'బండి' కథ చాలా బాగుంది. రచయిత చెప్ప దలచుకున్న విషయం సూటిగా వివరించారు. గొప్ప కథలు. గొప్పవారి దృష్టినుండి తప్పించుకోలేవనడానికి 'బండి' కథే తార్కాణం చక్కని కథను ఎంపిక చేసిన చలసాని గారికి, మంచి కథను రాసిన అక్కినేని గారికి, ఉత్తమ కథల్ని అందిస్తున్న నవతరం సంపాదకులు దాట్ల నారాయణ మూర్తి రాజుగారికీ, నా కృతజ్ఞతలు.

— వేదాల వేణుగోపాల్.
హైదరాబాద్ - 60

ఇంటింటి మాస పత్రిక 'జ్యోతి'కి సరిగ్గా సరిపోయింది. 'బ్లూ మూన్' ప్రారంభంలోనే థ్రిల్‌గా ఉంది. మామిడి చెట్టు. మాధవీలత కథ సహజంగా ఉంది. కార్టూన్‌లు, జోకులూ చాలా బాగున్నాయి. వడ్డాది పాపయ్యగారితో ఇంటర్వ్యూ బాగుంది. మిగతా వార మాస పత్రికలతో పోలిస్తే 'జ్యోతి' చాలా భిన్నంగా. సాహిత్యంగా ఉంది. కొత్త రచయితలకు 'జ్యోతి' అవకాశ మిస్తుందని ఆశిస్తాం.

— చోడవరపు నాగేస్వర రావు, రమాదేవి,
లక్ష్మీ శశాంక, రాధా కుమారి, లక్ష్మీ కాంతారావు
హనుమంతా రావు, సుబ్బలక్ష్మి, భ్రమరాంబ, సాయి
అనూరాధ
శైలజ, శ్రీనివాసరావు, విజయకుమార్;
హైదరాబాద్ - 44

జూన్ సంచికలో 'వాట్ - 69' కథ బాగుంది. మంచి మంచి పాత కథల్ని ఎంపిక చేసి ప్రచురిస్తున్న 'జ్యోతి'కి నా అభినందనలు.

— పి.సత్యనారాయణ.
వరంగల్ - 12

PRINTER & PUBLISHER :
BHOGADI VENKATA RAYUDU.

EDITOR :
DATLA NARAYANA MURTY RAJU

PHONE : 64104.
NO.K.1038/PRESS - SB/35/89
DATED : 10 - 2 - 1989.



JYOTHI, JULY 1989. ISSUE REGD. NO. H/SD.73.

